# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

గురువారము, మార్చి 6, 2003

11వ శా. స. X స. వాల్యూం -- III నంబరు --2

శక సంవత్సరము - 1924, ఫాల్గుణం - 15

**THURSDAY, THE 6th MARCH, 2003**

**11 L.A. X S. VOL-- III No. - 2**

15 - PHALGUN , 1924 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

సభాపతి : శ్రీమతి కె. ప్రతిభా భారతి

| | | |
|---|---|---|
| ఉప సభాపతి | ః | శ్రీ కె. హరీశ్వరరెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు<br>శ్రీమతి బి. శోభానాగిరెడ్డి<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>డా. కె. హరిబాబు |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి.కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణ రావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎం .ఎ.సిద్దిఖి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ<br>శ్రీ జి . నారాయణరెడ్డి<br>కుమారి బి.కె.ఆర్.లక్ష్మి<br>శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎం. పాండురంగాచార్య |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( పదవ సమావేశము )
## గురువారము, మార్చి 6, 2003
## సభ ఉ. గం. 8.30 ని.లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

----------

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
   (అనుబంధము-1)
3. లఘుచర్చ
   రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితి గురించి

(కొనసాగింపు)

4. ప్రభుత్వ తీర్మానం

కరువు పీడిత ప్రాంతాలలోని రైతులను ఆదుకోవడానికి కొన్ని చర్యలను తీసుకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతు

(ఆమోదించబడినది)

--------

## సభా కార్యక్రమము

(సభ సమావేశమవగానే కాంగ్రెస్, బి.జె.పి.,సి.పి.ఐ.(ఎం) పార్టీల సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిల్చుని, తమ తమ వాయిదా తీర్మానాలను చర్చకు అనుమతించవలసిందిగా కోరారు)

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట): అధ్యక్షా, రాష్ట్రంలో లక్షలాది మంది విద్యాధికులైన నిరుద్యోగులు వున్నారు. లక్షలాది బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ వున్నాయి. ఆ పోస్ట్‌లను ఫిలప్ చేయాలని మేము ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము. దానిని పరిశీలించండి.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రేకల్) : మేడమ్, ఎ.పి.పి.ఎస్.సి. నైనా రద్దు చేయమనండి, లేకపోతే ఆ పోస్టులనైనా ఫిలప్ చేయమనండి.

శ్రీ గద్దె బాబూ రావు (చీపురుపల్లి): మేడమ్, ఎ.పి.పి.ఎస్.సి. ఆఫీస్‌కు రౌడీలను పంపించారు, నానా గందరగోళం చేయించారు.

శ్రీ కాగిత వెంకట్రావు (మల్లేశ్వరం): ఆ విధంగా దౌర్జన్యం చేయించడం మీ కాంగ్రెస్ పార్టీ సంస్కృతి, విధానం.

MADAM SPEAKER: Adjournment Motion given notice of by Dr. Y.S. Rajasekhara Reddy and others regarding failure of the Government for not providing enough jobs in the State for the educated un-employed and also the APPSC has not cleared theback-log posts which are lying vacant since several years has been disallowed. Second Adjournment Motion given notice of by Sri N. Indrasena Reddy and others regarding non-filling up of back-log posts by APPSCfrom several years leading to agitation among the educated un-employed has been disallowed and third Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah and another regarding failureof the Government in not providing jobs for lakhs of highly educated un-employed youths in the state has been disallowed. I request all of you to come in another form, so that I will allow you to discuss on that.

శ్రీ పి.వేణుగోపాల రెడ్డి (రాయదుర్గ్)ః మేడమ్, మేము కూడా ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము.

MADAM SPEAKER : I have read it.

శ్రీ గద్దె బాబూ రావు ః మేడమ్ స్పీకర్, నిన్న ఎ.పి.పి.ఎస్.సి. చైర్మన్ గారి చొక్కా చింపేసారు, అక్కడ ఫర్నిచర్‌ను పగలగొట్టారు. ఏమిటండీ ఈ అన్యాయం ? అలాగేనా వారు ప్రవర్తించవలసిన పద్ధతి ?

శ్రీ వై.రామకృష్ణుడు ః నిన్న ఎ.పి.పి.ఎస్.సి. కార్యాలయం మీద యూత్ కాంగ్రెస్ వారు దాడి చేసిన ఇన్‌సిడెంట్‌కు సంబంధించి, కావాలంటే మేము స్టేట్‌మెంట్ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాము, డిస్కస్ చేయడానికీ సిద్ధంగా వున్నాము. మీరు టైమ్ ఫిక్స్ చేయండి. డ్రాట్‌కు ముందర కాని, తరువాత కాని పెట్టండి, వుయ్ ఆర్ రెడీ టు డిస్కస్ ఇట్.

Dr.Y.S.RAJASEKHAR REDDY(Pulivendula) : Madam, first let me make a submission to the House. నిన్న యూత్ కాంగ్రెస్ వారు ఎ.పి.పి.ఎస్.సి. మీద దాడి చేసారని అన్నారు, అంతకంటే అసత్యమైన విషయం మరొకటి లేనే లేదు. పొట్ట చేతపట్టుకుని ఎ.పి.పి.ఎస్.సి. దగ్గరకు వేకెన్సీలు ఫిలప్ చేయమని అడగడానికి వెళితే, వారిని అంత దారుణంగా పోలీసులు హింసించడమే కాదు, అరెస్ట్ చేయడమే కాదు, పెద్ద పెద్ద మర్డర్ కేసుల మాదిరి కేసులు పెట్టి జైళ్లకు పంపించారు. బ్యాక్‌లాగ్ వేకెన్సీలను ఫిలప్ చేయమని అడగడం తప్పా అని అడుగుతున్నాను. ఈ అసెంబ్లీలో అన్ని పోస్ట్‌లనూ ఫిలప్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోక పోవడం తప్పేనని చెప్పడం తప్పా అని అడుగుతున్నాను.

అన్నార్తుల ఆకలి ఆర్తనాదాలను ఎ.పి.పి.ఎస్.సి. ముందు వినిపించడానికి యూత్ కాంగ్రెస్ వారు అక్కడకి వెళితే, వారు ఎ.పి.పి.ఎస్.సి. మీద దాడి చేయడానికి వెళ్లారని అనడం కంటే దుర్మార్గం ఇంకొకటి లేదు. వారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. నిన్న జరిగిన ఇన్‌సిడెంట్ గురించే కాదు, గడచిన 5 సంవత్సరాలుగా ఎన్ని పోస్టులను ఫిలప్ చేసింది, దానితోపాటు బ్యాక్‌లాగ్ పోస్ట్‌లకు సంబంధించి ఇవ్వవలసిన ఉద్యోగాలు ఎన్ని వున్నాయి అనే మొత్తం డిటెయిల్స్‌తో సహా స్టేట్‌మెంట్ ఇవ్వమనండి, we will go to it.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, చాలా సంవత్సరాల నుంచి ఈ రాష్ట్రంలో ఎడ్యుకేటెడ్ అన్‌ఎంప్లాయ్డ్ ఉద్యోగాలు లేక ఖాళీగా వున్నారు. ఆ విషయంలో ఎ.పి.పి.ఎస్.సి. కి మనం ఇచ్చిన పోస్ట్‌లు ఎన్ని, ఎన్ని ఖాళీగా వున్నాయి, వాటిని ఎప్పుడు ఫిలప్ చెస్తారు అనేది చెప్పాలి. ఆ విషయం మీద నిరుద్యోగులలో చాలా ఆందోళన కూడా వుంది, కాబట్టి ప్రభుత్వం ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

ఉ.8.40

అదే సమయంలో నిన్న ఇన్సిడెంట్ ఎందుకు జరిగింది, దానికి ఎవరు కారణం, ఏ రకంగా జరిగింది, ఈ విషయాలన్నీ చర్చించాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు స్టేట్మెంట్ ఇస్తామంటున్నారు సంతోషం. వారు మంత్రిగారు కాబట్టి ఇవ్వాలి. దాని పూర్వాపరాలు ఏమిటి? అసలు ఎందుకు భర్తీ చేయడం లేదు. ఉన్నత చదువులు చదివినినిరుద్యోగులు పొట్ట చేత పట్టుకుని అన్ని కోచింగ్ సెంటర్లలో 25 సంవత్సరాల నుండి ఉన్నారు. దానికి కారణం ఏమిటి? ఈ ప్రభుత్వం నాలెడ్జ్ సొసైటీఅని అంటూ ఉంటుంది, అంటే ఈ విధమయిన నాలెడ్జ్ సోసైటీనా? అక్కడ దాడి చేశారంటే, దాడి చేసిన దానికి స్టేట్మెంట్ ఇస్తామంటే వారిని ఎవరు వద్దంటున్నారు. మేము ఆపము. ఏపిపిఎస్ఇకి సంబంధించిన ఈ పోస్టులను ఎప్పటివరకూ భర్తీ చేస్తారు. ఎందుకంటే అనేకమంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఉత్తీర్ణులయిన విద్యార్థులకు ఇంతవరకు పోస్టింగ్స్ ఇవ్వడం లేదు. ఇంత దయనీయమయిన పరిస్థితి ఎందుకు?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అపోజిషన్ పార్టీ లీడర్ రాజశేఖరరెడ్డిగారు కొన్ని సంధర్భాలలో ఏ విధంగా తప్పు చేసిన వ్యక్తులను వెనకేసుకు రావడం, బలపరచడం చేస్తున్నారు అనేదానికి ఇదొక నిదర్శనం. నిన్న జరిగింది అన్ని పేపర్లలో వ్రాశారు. యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ 40 మంది జనాలను తీసుకొని వెళ్లి న విషయం పేపర్లలో వ్రాశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో లైవ్‌గా చూపించారు. అయినా వారు పొట్ట చేత పట్టుకొని ఏదో అడగడానికి వెళ్లారని ఎంతో వినయంగా చెబితే ఇంకెవరు నమ్ముతారు. కావాలంటే తమరే చూడండి. ఒక ఇన్సిడెంట్ జరిగింది. వారు ఏమేమో గొడవలు అక్కడ చేశారు. వారి వ్యక్తులందరూ కలిసి బీభత్సం సృష్టించారు. ఏ పద్ధతిలో అక్కడ ప్రవర్తించారు అనేది మనం డిస్కస్ చేసుకుందాము. రాజకీయ పార్టీ ఏ విధంగా బిహేవ్ చేస్తున్నది ప్రజలకు తెలియాలి. ఏదయినా ఇష్యూ ఉంటే, ఆ ఇష్యూ రీకాల్ చేసుకోవడానికి పద్ధతులు ఉన్నాయి. ఈ పద్ధతులు వదిలిపెట్టి ఈ విధంగా దౌర్జన్యాలు చేసి ఇష్టానుసారంగా బిహేవ్ చేసుకునే పద్ధతిలో వారి పార్టీవ్యక్తులు వారి అనుచరులు ఆ విధంగా చేశారు. ఒకసారి టైమ్ ఇవ్వండి. We will place all the facts before the house.

మేడమ్ స్పీకర్ః ఈ ప్రశ్నకు సంబంధించి ఏపిపిఎస్‌సికి సంబంధించిన క్వశ్చన్ గుమ్మడి నర్సయ్యగారు లాస్ట్ వీక్‌లో వేయడం జరిగింది. మెంబరు రిక్వెస్ట్‌పై నేను పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. ఒకసారి పోస్ట్‌పోన్ జరిగిందన్న తరువాత మెంబర్ వారి ప్రియారిటి చూసి చేసుకున్నట్లే. ఏది ఏమయినప్పటికీ కూడా, ఆ క్వశ్చన్, ఆ ఇష్యూ ఇంపార్టెన్స్‌నుబట్టి వచ్చేవారానికి పోస్ట్‌పోన్ చేస్తాను. సెకండ్ ఇష్యూ హోమ్ మినిస్టర్ చెప్పారు. దాని పైన if he is to give a statement I won't mind.

శ్రీ పై. రామకృష్ణుడుః రాజశేఖరరెడ్డిగారు చెప్పింది ఎలా ఉందంటే, ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసినట్లుంది. పాపం ఆఫీసు ముందు పంపించారు. అందరిని కొట్టించారు. ఫర్నీచర్ పగులగొట్టించారు, అన్నీ చేశారు. ఇప్పుడేమో కాదంటున్నారు. మా ఉద్దేశ్యం ఏమీ లేదు. దీనిని డిస్కషన్‌కు పెట్టండి. తమరు ఎప్పుడు పర్మిషన్ ఇస్తే అప్పుడు హోమ్ మినిస్టర్‌గారు స్టేట్మెంట్ ఇస్తారు. దాని మీద అభ్యంతరం లేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసే స్వభావం మాకెప్పుడూ లేదు. ఈ హౌజ్‌లో ఇప్పుడు ఇక్కడే జరిగింది. యూత్ కాంగ్రెస్‌వాళ్లు అక్కడకు వెళ్లారని చెప్పాను. కాదని నేను చెప్పానా? నేను అలా చెప్పలేదు. మీరే చెప్పండి. వారు నూటికి నూరు పాళ్లూ మా వాళ్లే. యూత్ కాంగ్రెస్‌వాళ్లు. ఏపిపిఎస్ఇ మీద దౌర్జన్యానికి పోలేదు. పొట్ట చేతపట్టుకొని మాకు రావలసిన ఉద్యోగాలు ఇప్పించండని అక్కడికి వెళ్లారుతప్ప మరొకటి కాదు. వారిని పోలీసులచే హింసించారు. పోలీసులతో లాఠీ ఛార్జీ చేయించారు. ఎన్నో రకాల ఇబ్బందులు కలిగించడమేకాక వారి మీద పోలీసులతో దౌర్జన్యం చేయించారు. అదే కాక వారి మీద కేసులు పెట్టారు. మర్డర్ కేసులలాంటి కేసులు పెట్టారు. కానీ ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసే స్వభావం

మాకు లేదు. నూటికి నూరు పాళ్లు వారికే ఉంది. నిన్న జరిగిన ఏపిపిఎస్ఇ ఇన్సిడెంట్ని హౌజ్‌లో పెడితే మాకు ఏ విధమయిన ఇబ్బంది లేదు. దాని మీద చర్చిద్దాము. కానీ దానితోబాటు ఇంతకుముందు తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు [**]★★ చేసిన విషయం కూడా చర్చకు పెట్టమని చెప్పండి. అది కూడా డిస్కస్ చేద్దాము. తెలుగుదేశం పార్టీవారు ఈహౌజ్‌లో ఒక శాసన సభ్యుణ్ణి కొట్టించారు. దానికి సంబంధించి కూడా స్టేట్‌మెంట్ పెట్టమనండి. దాని మీద కూడా డిస్కస్ చేద్దాము.

శ్రీ కాగిత వెంకటరావు: ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఏపిపిఎస్ఇ మీద యూత్ కాంగ్రెస్ దాడి చేసిన దాని మీద ఇచ్చారు. మేము దాడి చేసిన మాట వాస్తవం. మా వాళ్లని రాజశేఖరరెడ్డిగారు, ప్రతిపక్షనాయకులు ఒప్పుకుంటున్నారు, సంతోషం . మనకు కొన్ని విధానాలు ఉన్నాయి. నేను మనవి చేస్తాను. ఎలక్షన్ కమీషన్, సర్వీస్ కమీషన్ ఇవి కాన్‌స్టిట్యూషనల్ బాడీస్. వాటిని గౌరవించవలసిన పరిస్థితిలో మన ప్రజాస్వామ్యంలో ఈ విధమయిన పరిస్థితిని నెలకొల్పితే వారి సంస్కృతేమో అర్ధమవుతుంది. [**]★★ రాజశేఖరరెడ్డిగారు ఈ రోజు ఈ రకమయిన మాటలు మాట్లాడుతూ, శాసన సభను పూర్తిగా తప్పుదోవ పట్టిస్తూ ఉంటే, ఈ రోజు పూర్తిగా తప్పు చేసి తప్పును సమర్ధించుకోవడానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. దయ్యం వేదాలు వల్లించినట్లుగా ఈ రోజు శాసనసభలో చెబుతూ ఉన్నారు. ప్రజలంతా లైవ్‌గా టి.విలో చూస్తున్నారు. అసలు రక్షణ ఎక్కడ? గవర్నర్‌కి రక్షణ ఎక్కడుంది, స్పీకర్‌కి రక్షణ ఎక్కడుంది? ఎవరికి ఉంటుంది. ఈ రకంగా ఉంటే ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ పార్టీ తరఫున అపాలజి చెప్పాలి. క్షమాపణ చెప్పేవరకూ మేము వదిలే పరిస్థితి లేదు.

మేడమ్ స్పీకర్: అన్ని నోటీసులు ఇవ్వండి. ఏ ఇష్యూ మీద మాట్లాడాలని అనుకుంటే, డిస్కస్ చేయాలని అనుకుంటే దాని మీద నోటీస్ ఇవ్వండి. I will allow you to discuss.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అసలు కాగిత వెంకటరావుగారు ఇన్ని అసత్యాలు మీ ముందు మాట్లాడుతున్నారు. మేము ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ యూత్ కాంగ్రెస్‌వారు ఏపిపిఎస్‌సి దగ్గర వెళ్లిన దాని గురించి ఇచ్చారని ఆయన చెప్పారు. ఇంతకన్నా అసత్యమయిన విషయం ఏమయినా ఉందా? As a Chief Whip ఈ హౌజ్‌ని వారు ఇంత తప్పు దోవ పట్టిస్తారా? మీ కళ్ల ముందే ఇలా చేస్తూ ఉంటే ఇది న్యాయం కాదు. ఇంకొక విషయం మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. పి.వి. నరసింహారావు మీటింగ్‌లో చెప్పులు విసిరిన సంఘటనకు సంబంధించి ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి. దానితోబాటు ★★ వైస్రాయి హోటల్ ★★ సంఘటన మీద కూడా స్టేట్‌మెంట్ ఇప్పించమనండి. మాకు ఏ విధమయిన అభ్యంతరం లేదు. ఎవరెవరు చెప్పులు వేశారో ఏమో కదా, అది కూడా చెప్పమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: ఈ ఇష్యూలో మూడు విషయాలు ఉన్నాయి. 1. అన్‌ఎంప్లాయిమెంట్‌కి సంబంధించిన విషయంలోఅడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దానికి కన్‌ఫైన్ అవ్వమనండి. 2. నిన్న వారి పార్టీకి సంబంధించిన వారు దౌర్జన్యం చేశారు. దాని విషయంలో స్టేట్‌మెంట్ ఇస్తే డిస్కస్ చేద్దాము. అటువంటిది ఏమయినా ఉంటే తప్పకుండా ఖండించవలసినదే. ముఖ్యమయిన ఇష్యూ ఏమిటంటే, డెప్యూటీ స్పీకర్, స్పీకర్‌కి సంబంధించిన విషయంలో మనం హౌజ్‌లోమాట్లాడేటప్పుడు కొన్ని మాట్లాడాలా, వద్దాఅనే విషయంలో మాట్లాడిన తరువాత ఆ విషయంలో చర్చ చేస్తాము. ★★ వారి గురించి జనరల్‌గా ఈ హౌజ్‌లో ఎటువంటి డిస్కషన్ చేయము. అసలు అది జరిగిందో లేదో మాకు తెలియదు. అనవసరంగా రికార్డ్‌లోకి వెళ్లింది. ఆ ఇష్యూని ఆక్సెప్ట్ చేసినట్లు చేయడంఅనేది కరెక్ట్ కాదు. దానినిడిస్కస్ చేయవద్దని అనడం లేదు. డిస్కస్ చేయాలంటే చేయమనండి. ముందు బిఏసిలో లేదా ఫ్లోర్ లీడర్స్ అందరితో డిస్కస్ చేద్దాము. ఒక వేళ అది కూడా చేయమంటే ఇక్కడ డిస్కస్ చేద్దాము. మన డిమాండ్స్‌లో లెజిస్లేచర్‌కి సంబంధించి లేదా, జడ్జ్‌స్‌కి సంబంధించి, గవర్నర్‌కి సంబంధించి మనం హౌజ్‌లో

---

[**] Expunged as ordered by the Chair.
[**] Expunged as ordered by the Chair.

డిస్కస్ చేయము. అసలు వారి మీద దౌర్జన్యం చేశారా లేదా అనేది మాకు తెలియదు. అటువంటిది ఉంటే ముందు నిర్ణయం తీసుకున్న తరువాత డిస్కస్ చేయమంటే చేద్దాము. ఇక్కడ ముందే చెప్పడం సరయినది కాదు. అటువంటిది ఉంటే నేను రాజశేఖరరెడ్డిగారిని, మిగతా మెంబర్స్ని కోరేదేమంటే, ముందు బిఏసిలో కూర్చుని డిసైడ్ చేసి డిస్కస్ చేస్తే బాగుంటుంది. కాబట్టి ఆ మాటలు రికార్డ్లో లేకుండా చేస్తే బాగుంటుంది.

Madam Speaker: I will expunge from the records.
ఉ.8.50

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, తమరి ద్వారా అధికార పక్షానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అడ్జర్న్మెంట్ మోషన్కి సంబంధించి ఇప్పుడే చెప్పాము. అడ్జర్న్మెంట్ మోషన్కి సంబంధించి హోం శాఖ మంత్రి గారు, శాసనసభ వ్యవహారాల మంత్రి గారు, మీరేదో అన్న దానికి కౌంటర్ చేయడం కాదు. మీరు సమస్యను సమస్యా పూర్వకంగా చర్చించుకోవాలి. సభా సమయం వృధా అవుతోంది. ** ★★ అసలు సమస్యపై మాట్లాడాలని కోరుతున్నాను.

మేడమ్ స్పీకర్ :- ఎ.పి.పి.ఎస్.సి. కి సంబంధించి గుమ్మడి నర్సయ్య గారు ఇచ్చిన ప్రశ్న ఉంది. కాబట్టి దానిని పోస్టుపోన్ చేస్తున్నాను. చేశాను. నేను వచ్చే వారం పోస్ట్ చేస్తాను. మిగిలిన ఇష్యూలు థరోగా శాసనసభలో డిస్కస్ చేయాలంటే, మీరు నోటీస్ ఇవ్వండి I will allow you to discuss.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I have a submission. According to the scheme of discussion, we raise issues which are current now. Now what is happening, Narasimhaiah says వెన్నుపోటు పొడిచారని అంటారు. వారి పార్టీ వారే ఆ పిరియడ్లో టి.డి.పి. కి సపోర్టు చేశారు. ఆయన వెన్నుపోటు అంటారు. రాజశేఖరరెడ్డి గారు ఏమంటున్నారు that there was some misbehaviour couple of years back . మేము పెద్ద గుండాలం, మీకు గుండాతనం రాదని అర్థం వచ్చేట్లు చెపితే, ఎలా అర్థం చేసుకోవాలి. The issue is being sought to be diverted. తమరు రైట్ పర్స్పెక్టీవ్లో తీసుకోవాలి. స్టేట్మెంట్ ఇవ్వాలి. My submission is that those people who are anti social elements should be hung. There is no short cut to it. It should happen and also the Government of the day is accountable to the House of the day. You have rightly pointed out here that there was a question of Public Service Commission. Nobody in the Ruling Party asked for postponement. They have asked for postponement and now they are trying to bring this issue. ఇది జరిగి రెండు రోజులు కూడా కాలేదు.

(అంతరాయం)

MADAM SPEAKER : I will post next week.

శ్రీ నోముల నర్సింహయ్య :- అధ్యక్షా, అశోక గజపతి రాజు గార్ని ఉద్దేశించో, లేక మరొకరిని గురించి ఉద్దేశించో అన్నది కాదు. మనం ఇచ్చిన అడ్జర్న్మెంట్ మోషన్ గురించి వాయిదా తీర్మానానికి సంబంధించిన అంశాల గురించి మీరు చెప్పారు. మీరు ★★ మీ పార్టీ విప్ గారు అన్నారు.

(కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరారుం)

MADAM SPEAKER : I will not allow it.

** Expunged as ordered by the Chair.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :- అధ్యక్షా, బాధ్యతగల వ్యక్తులు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడితేనే సమస్య వస్తోంది. అశోకగజపతి రాజుగారు, వారి పార్టీ సభ్యులు ఏమి మాట్లాడినా తప్పు అనిపించదు, ఏమి చేసినా తప్పు అనిపించదు. కానీ, కాంగ్రెస్ పార్టీ పరంగా ఏమీ మాట్లాడక పోయినా, మేము మాట్లాడినట్లు, మేము అన్న మాటలు మా నోట్లో పెట్టి తప్పుగా పుస్తకాలు చూపిస్తున్నారు. పి.వి. నర్సింహారావు గారి గురించి చీఫ్ విప్ చెప్పినప్పుడు, ఏ అంశం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారో కూడా తెలియని పరిస్థితుల్లో చీఫ్ విప్ ఉండి ఈ సభలో బిహేవ్ చేసినప్పుడు, అటువంటి బాధ్యతా రాహిత్యమైన మంత్రులు, బాధ్యతలు తప్పి మట్లాడుతుండడం వల్లే ఈ సమస్యలు వస్తున్నాయి. చీఫ్ విప్ కి, మంత్రులకు, ఈ సభలో ఎట్లా బిహేవ్ చేయాలో మీరు నేర్పండి. మరీ ముఖ్యంగా అశోకగజపతిరాజు గార్కి అని తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, స్టేట్‌మెంట్ ఇవ్వడానికి ఎప్పుడు టైమ్ ఇస్తే అప్పుడు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ కాగిత వెంకటరావు :- అధ్యక్షా, ఈ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ బ్యాక్‌లాగ్ పోస్టులపై ఇచ్చిన మాట వాస్తవమే. బ్యాక్‌లాగ్ పోస్టులపై ఎ.పి. సర్వీస్ కమీషన్‌పై జరిగిన దాడి రెండూ కూడా సైమల్టేనియస్‌గా ఒకే విషయం. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడుతూ, మా వారే, కాంగ్రెస్ పార్టీ వారే అని చెప్పారు. ముందు కాదని అన్నారు. కన్‌ఫర్మ్ చేసుకొని మా వారే అన్నారు. రికార్డులు చూడండి. కన్నా లక్ష్మీనారాయణ గారు బాధ్యతా రాహిత్యం గురించి మాట్లాడారు. ఎవరు బాధ్యతా రాహిత్యంగా మాట్లాడారో నర్సింహయ్య గారు చెప్పారు. ★★ కాంగ్రెస్ పార్టీ, సి.పి.ఐ.ఎమ్. పార్టీలు క్షమాపణ చెప్పాలి. దౌర్జన్యంగా, అటానమస్ బాడీగా ఉన్న దానిపై దాడి చేశారు. రేపు కోర్టు ల మీద, సుప్రీమ్ కోర్టు మీద, గవర్నర్ కార్యాలయంపై ఏదైనా అవుతుందేమో. ఆ విధంగా ఈ రోజు కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యం చేస్తున్నది. అలా చేస్తూ ఉంటే ఊరుకొనే పరిస్థితి లేదు. దయచేసి కాంగ్రెస్ పార్టీ క్షమాపణ చెప్పాలి. రాజశేఖరరెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ తరపున క్షమాపణ చెప్పాలి.

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- కన్నా లక్ష్మీనారాయణ గారి పేరు చీఫ్ విప్ పేరు మెన్షన్ చేశారు. That is why I gave permission to Sri Venkat Rao.

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, ఈ విషయంపై తర్కించుకొంటూ సమయం వృధా చేయడం మంచిది కాదు. మీరు టైమ్ ఇవ్వండి. మేము స్టేట్‌మెంట్ ఇస్తాము. దానిపైన డిస్కస్ చేద్దాము. మీరు చెప్పేవి మీరు చెప్పండి, మేము చెప్పేవి మేము చెపుతాము. కరువుపై చర్చించాల్సి ఉంది. క్వశ్చన్ అవర్ అయిపోయిన తరువాత డ్రౌట్ విషయం తీసుకొంటే బాగుంటుంది. ఇవన్నీ మాట్లాడుకోవడం మంచిది కాదు. మంత్రి గారు స్టేట్‌మెంట్ ఇస్తారు. అపుడు ఇవన్నీ మాట్లాడదాము. ప్రస్తుతం సమయం లేదు కాబట్టి అజండా ప్రకారంగా ఉన్న అంశాల్లోకి వెళదాము.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, హౌజ్ జనరల్‌గా ఎట్లా జరుగుతోందంటే, ఇక్కడ సి.పి.ఐ.ఎమ్. పార్టీ ఫ్లోర్ లీడర్ నర్సింహయ్య గారు మాట్లాడుతుంటే ఆలోచన లేకుండా మైక్ కట్ ఔతోంది.

మేడమ్ స్పీకర్ :- మైక్ ఎవరు కట్ చేశారండి. He spoke.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అక్కడ వారికి( తెలుగుదేశం), ★★

ఉ.9.00

మేము కనీసం బ్యాక్‌లాగ్ వెకెన్సీస్ అయినా ఇవ్వండి దళితులకు, వెనుకబడిన కులాలు, తరగతులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులను ఫిలప్ చేయండని అడిగితే, అవి ఫిలప్ చేసే దమ్ములేక, ఆ తత్త్వం లేక మీరు ఇష్టం వచ్చినట్లు ఇష్యూను డైవర్ట్ చేసే కార్యక్రమం చేస్తున్నారు. ఆ విధంగా కార్యక్రమం చేస్తున్నది మీరు కాని మేము కాదు.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- రాజశేఖర రెడ్డి గారూ, నేను లెజిస్లేచర్ మినిస్టర్ గారికి అవకాశం ఇచ్చాను. రెవిన్యూ మినిస్టర్ క్వశ్చన్ కాబట్టి వారికి అవకాశం ఇవ్వడం జరిగింది. అలాగే మినిస్టర్ ఫర్ ది హోం స్టేట్‌మెంట్ కోసం వారికి అవకాశం ఇచ్చాను. అలాగే చీఫ్ విప్ పేరు కన్నా లక్ష్మీ నారాయణ మెన్షన్ చేశారు కాబట్టి నేను చీఫ్ విప్‌గారికి అవకాశం ఇచ్చాను. అంతేతప్ప ఇతరులు ఎవరికి ఇచ్చాను? వేణు గోపాల రెడ్డి గారి పేరును ఎవరూ మెన్షన్ చేయలేదు. వారికి మీరు అవకాశం ఇవ్వండి అంటే ఎలా? మీరు ఈ విధంగా స్పీకర్ మీద ఎట్రిబ్యూట్ చేస్తే ఎలాగండీ?

శ్రీ నోముల నర్సింహయ్య :- అమ్మా, నా మనవి ఏమంటే , కాగిత వెంకట్రావు గారేమో చూడకుండా సిపిఎం పార్టీ రౌడీయిజం చేస్తున్నది. కాంగ్రెసు పార్టీ తో కలసి అన్నారు. నేను అడిగేది మేము పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించమని చెప్పాము. అంగీకరించిన అంగన్ వాడీ వర్కర్స్ కోర్కెలు తీర్చమని చెప్పాము. కరువుతో అల్లాడే వారిని రక్షించమని అన్నాము. నిరుద్యోగులకు సంబంధించిన సమస్యలను తీర్చమని అడిగాము. మరి కాల్చి చంపింది ఎవరు? గుర్రాలతో తొక్కించిందెవరు? ఇవన్నీ చేస్తూ వుంటే రౌడీ రాజ్యం కాదా? అడగడమే రౌడీ రాజ్యం అవుతుందా? వారు చేయడం రౌడీ రాజ్యం కాదా? వారు ఏది చేసినా రౌడీ రాజ్యం కాదు. మేము ఆకలయి అన్నమని అడిగితే రౌడీయిజం అవుతుందా? ఆకలి ఎక్కువయి ఆకలికి ....

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- నేను ఎంతమందికి ఇవ్వాలండీ? ఈ ప్రొవకేషన్ ఎందుకండీ? ఇప్పుడు మీకు ఇస్తాను. మీరు చెబుతారు. మళ్లీ వారికి ఇవ్వాలి. వారు చెబుతారు. ఆ తర్వాత మళ్లీ మీకు ఇవ్వాలి. ఇదేమిటండీ? ఇదెలాగండీ? ఈ ప్రొవకేషన్ ఎందుకండీ? మీకు మైకు ఇస్తాను. మీరు చెబుతారు. తర్వాత వారికి ఇవ్వడం వారు చెప్పడం . మీకు ఇవ్వడం, వారికివ్వడం ఇదేమిటండీ? అందువల్ల మైక్ వుండ కూడదు. నేను ఎలవ్ చేయను.

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, కాంగ్రెసు పార్టీ గురించి గానీ, కాంగ్రెసు పార్టీ నాయకుల గురించి గానీ కొత్తగా చెప్పేదేమీ లేదు. ఎందుచేతనంటే ప్రజలందరికీ వాళ్ల సంస్కృతి, వాళ్లు పెంచిన కరప్షన్ యాక్టివిటీస్, వారి చరిత్ర , వారు చేసింది చెప్పులు విసరడం , అదే విధంగా డబ్బులు సంపాదించడం అన్నవి వారు చేశారు. కాబట్టి రాష్ట్రంలో , కేంద్రంలో అధికారంలోకి రాకుండా ప్రజలు గుణపాఠం చెప్పారు అన్న సంగతి అందరికీ తెలుసు. దీని గురించి మనం వేరే చర్చించవలసిన అవసరం లేదు. ఈ నాడు చిత్త శుద్ధితో సరైన పరిపాలన ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నది. ఈ సందర్భంగా రౌడీలను తీసుకు వచ్చి, రౌడీ రాజ్యాన్ని, రౌడీయిజాన్ని సృష్టించాలనుకుంటే ఈ తెలుగు దేశం ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. ఎందుకంటే ఒక ప్రశాంత వాతావరణం కలిగినటువంటి, ప్రశాంతయుతమైన జీవితాలను ప్రజలకు కల్పించాలన్నదే ఈ ప్రభుత్వ లక్ష్యం . మీ సంస్కృ తిని మాకు అంటగట్టకండి. మీ సంస్కృతి తెలుసు కనుకనే

ప్రజలు మిమ్మల్ని అక్కడ కూర్చోబెట్టారు. ఎప్పటికీ కూడా ఇంకా అక్కడే కూర్చోపెడతారు. ముఖ్యమైన ఎజెండా వుంది. దాని గురించి వెడదాము. మీరు పర్మిషన్ ఇస్తే స్టేట్‌మెంట్ చేస్తారు. అప్పుడు మీ సంస్కృతి ,సంప్రదాయాల గురించి మా వాళ్లు ఇంకా బాగా చెబుతారు.

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, నర్సింహయ్య గారు మాట్లాడితే ప్రొవకేట్ స్పీచ్ అంటారు. యనమల రామకృష్ణుడు మాట్లాడితే ప్రొవకేటివ్‌గా మీకు అనిపించదా? మేము ఏమి చేయాలి? ఆయన మాట్లాడింది మీకు ప్రొవకేటివ్‌గా మీకు అనిపించదు..

( అంతరాయం )

ఫ్లోర్ లీడర్‌గా నర్సింహయ్యగారు మాట్లాడుతూ వుంటే వారి స్పీచ్ మధ్యలో మీరు మైక్ ఆపుచేయడం అన్నది పూర్తిగా అన్యాయం, అమానుషం . ఆయన గారికి మైకు ఇచ్చి ఆయన ఏమి మాట్లాడతారో వారిని మాట్లాడనీయండి. ఆయనకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి. ఆయన మాట్లాడినది ప్రొవొకేటివ్ అని మీకు అనిపించి మీ వద్ద వున్న స్విచ్‌తో మీరు మైక్ కట్ చేశారు. యనమల రామ కృష్ణుడు మాట్లాడితే ప్రోవకేటివ్‌గా మీకు అనిపించకపోవడం మా దురదృష్టం . We very strongly urge upon you to give facility for Nomula Narasimhaiah to speak first. Then you also give me opportunity to speak so that I can reply to whatever has been spoken on our party by Mr.Ramakrishnudu.

( అంతరాయం )

మేడమ్ స్పీకర్ :- మీకు అవకాశం ఇచ్చాను. మీరు మాట్లాడండి. మీరు వారికివ్వండి, వీరికివ్వండి అని చెబితే నేనెందుకిక్కడ? మీరు మాట్లాడాలనుకున్నది మీరు మాట్లాడండి. తర్వాత మైకు ఎవరికి ఇవ్వాలన్నది నేను డిసైడ్ చేస్తాను. మైకు ఎవరికి ఇవ్వాలో మీరు చెబితే ఎలా?

(గౌరవ సభ్యులు శ్రీ పి. వేణుగోపాలరెడ్డి, శ్రీ ఎన్. వరదరాజులు రెడ్డి, శ్రీ సున్నం రాజయ్య స్పీకరు పోడియం వద్దకు వెళ్లారు. )

రాజశేఖరరెడ్డి గారూ మీరు మాట్లాడితే నరసింహయ్య గారిని తర్వాత ఎలౌ చేస్తాను. అంతే గాని వేరే ఎవరికీ ఇవ్వను. I am not allowing. రాజశేఖరరెడ్డి గారు మాట్లాడేక ఎవరికివ్వాలో నేనిస్తాను. మీరు చెప్పినట్టు వినడం అంటే నేనెందుకు? కూర్చోండి.

(పోడియం వద్దకు వెళ్లిన సభ్యులు తిరిగి తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, రామకృష్ణుడు గారు మాట్లాడుతూ మా సంస్కృ తిని గురించి మాట్లాడేరు. మా సంస్కృతి బాగా లేకనే మేమిక్కడ ఉన్నాము. ఢిల్లీలో కూడా అధికారంలో లేకుండా పోయామని అన్నారు. వారి సంస్కృతి దేశానికి, ప్రపంచానికి, లోకానికి అందరకూ తెలుసు. వారు ఏ విధంగా పూర్తిగా నమ్ముకున్నవారిని నట్టేట ముంచారో అందరికీ తెలుసు. వారి పార్టీలో వారు చాలా మంది మా ఆరాధ్య దైవం ఎన్ టి రామారావు అన్నారు. ★★ అందరికీ గుర్తుంది. మీరు ఎన్నికలలో ఏ విధంగా గెలుస్తున్నారు అంటే దానికి కూడా కారణాలు చాలా చాలా ఉన్నాయి. మీరు ఎన్నికలలో గెలవడానికి చాలా

కారణాలున్నాయి. డబ్బుల సంచులతో ఎన్నికలలో గెలిచారు. లేదా బీజేపీ పుణ్యంతో గెలిచారు. బైఎలక్షన్సు అప్పుడు ఓటుకి రూ. 300 నుంచి 500 వరకూ ఇచ్చి, కొని గెలిచిన ఘనకీర్తి మీది. ఎక్కడ నుంచి వస్తున్నాయి ఈ డబ్బు? ★★
ఉ.9.10

అధ్యక్షా, ఇంకొకరి గురించి మాట్లాడడానికి ఎవరు అధికారం ఇచ్చారని అడుగుతున్నాను.

మేడమ్ స్పీకర్: ఇలా కంటిన్యూ అవుతారా? ఎపిపిఎస్సి ఏమి చేస్తారు?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, పవర్ పర్చేజ్ అగ్రిమెంటు సంవత్సరానికి ఒక్కొక కంపెనీకి వందల కోట్ల రూపాయలు దోచి పెడుతున్నారు. జివికెకు 200 కోట్ల రూపాయలు, స్పెక్ట్రమ్‌కు 200 కోట్ల రూపాయలు, ల్యాంకోకు 200 కోట్ల రూపాయలు , బి.ఎస్.సిఎస్‌కు 200 కోట్ల రూపాయలు, రేపు పిపిఎల్ వస్తే 200 కోట్ల రూపాయాలు.

మేడమ్ స్పీకర్: ఎందుకు మైక్ ఇచ్చాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఒక్క ఐఎంఎఫ్ఎల్ నుంచి సంవత్సరానికి 300 కోట్ల రూపాయలు దోచుకుతింటున్నారు. టెండర్ల విషయంలో పుంఖాను పుంఖాన్లుగా వస్తున్నాయి. మీ శాసన సభ్యులకు కాని పార్టీ నాయకులకు కాని టెండర్లలో రింగ్‌గా ఏర్పడి దోచుకుతినడం తప్ప మరొక కార్యక్రమం లేదు. మీ పార్టీకి సంబంధించిన మంత్రులు, శాసన సభ్యులు అవినీతిలో మునిగిపోయి ఉన్నారు. సారాయి వ్యాపారాలు, కల్లు వ్యాపారాలు ఉన్నాయి. టెండర్ల విషయంలో ఎన్నో రకాలుగా దోచుకుతింటున్న విషయం ఎవరికి తెలియదని నేను అంటున్నాను. ★★

మేడమ్ స్పీకర్: ఏమిటండీ ఇది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఎక్కడ నుంచి వస్తుంది డబ్బు? డబ్బు సంచులు ఎక్కడపడితే అక్కడ దాచి అందులో కొంత ఎన్నికలకు ఖర్చు పెట్టి ఇవాళ మీరు కాంగ్రెస్ పార్టీ సంస్కృతి గురించి మాట్లాడుతున్నారు. 118 సంవత్సరాల చరిత్రగల కాంగ్రెస్ పార్టీ మాది. ★★ ఆరోజు ఈ రోజు కూడా ఎంతో కొంత నైతిక విలువలతో బ్రతికే పార్టీ కాంగ్రెస్. ★★

మేడమ్ స్పీకర్: ఆపండి ఇంకా,

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఆఖరికి వారిని నమ్మిన ఎన్.టి. రామారావునే అన్యాయంగా వెన్నుపోటుపొడిచారు మీరు. ఆ వెన్నుపోటు పొడిచినప్పుడు రామారావుగారు వారిని గురించి ఏమి అన్నారు.

మేడమ్ స్పీకర్: దాని కోసమా మనం ఇక్కడ చర్చించుకొనేది.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ★★

మేడమ్ స్పీకర్: ఏమిటండీ, రాజశేఖరరెడ్డిగారు, అది

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ★★

మేడమ్ స్పీకర్: నేను రికార్డ్సు వెరిఫై చేసి ఐ విల్ ఎక్స్‌పంజ్ ఫ్రమ్ ద రికార్డ్సు. Whatever is not relevant, I will expunge from the records.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఇవి అన్నీ పెట్టుకొని వారు కాంగ్రేస్ పార్టీ సంస్కృతి గురించి మాట్లాడుతారా? వారు కాంగ్రేస్ పార్టీ సంస్కృతి గురించి మాట్లాడితే మేము మాట్లాడవద్దా? వారు మాట్లాడితే మేము జవాబు చెప్పే అర్హత మాకు లేదా? మేము జవాబు చెబితే మాది తప్పా. పి.వి. నరసింహరావు మీటింగ్‌లో చెప్పులు వేశారని మాటిమాటికి అంటారు.

మేడమ్ స్పీకర్: ఇంకా మాట్లాడుతూవుంటారా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, వారు ఎంక్వైరీ పెట్టించడానికి సిద్ధమా? పి.వి. నరసింహరావు మీటింగ్‌లో చెప్పులు వేసిన సంఘటన నాకు ఏ విధమైన డైరక్టుగా కాని ఇన్‌డైరక్టుగా కాని ఏ కొంచమైన సంబంధం వుంటే I will get away from the politics. కాని ఎన్.టి.రామారావు మీద చెప్పులు వేసిన సంఘటన మీకు, మీ శాసన సభ్యులకు , మీ నాయకులకు ఎంతోమంది ఎన్నో రకాలుగా సంబందాలు ఉన్నాయో అనే దానికి ఎంక్వైరీ చేయించడానికి వారు సిద్ధమా?ఇదే కాదు, ఏదైనా కూడా people living in the glass houses cannot throw stones on others. మా మీద బురద చల్లి రాళ్లు విసిరి వెళ్లిపోదామని అనుకుంటే పొరపాటు. వీరు ఒకటి నేర్చు కున్నారు. బట్ట కాల్చి ముఖం మీద పారేస్తే, ముఖం మీద పడిన వాడు తుడుచుకోడానికి ఎన్ని రకాల ఇబ్బందులు పడాలో అన్నీ రకాలుగా ఇబ్బందులు పడతాడు. వీరికి ప్రతిరోజు స్ట్రేటజీ మీటింగ్ జరుగుతున్నది. ఏ విధంగా చర్చను తప్పు దోవ పట్టిద్దామా అని? ఈరాష్ట్రంలో బీద వర్గాలు ఆకలి చావులు చస్తూవుంటే ఆత్మహత్యలు చేసుకుంటూ వుంటే చేనేత కార్మికులు, రైతులు మొత్తం భారత దేశంలో ఎక్కడ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో పుంఖాను, పుంఖానులుగా ప్రతి రోజు 2,4,6 ఆత్మహత్యలు జరుగుతావుంటే మీకు స్పందన రాదా? వారు దాని గురించి ఆలోచన చేయరా? ఎంత సేపు ఏ విధంగా బురద చల్లాలని చెప్పే కార్యక్రమం తప్పా ఇంకొక కార్యక్రమం లేదా?

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, ఈ రోజు ఉన్నటువంటి వాయిదా తీర్మానం గురించి ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఆక్రందన, దానికి అదరకొట్టడం కోసం బెదరకొట్టడం కోసం రౌడీయిజం చేస్తుంది సిపిఎం పార్టీ అన్నారు. నేను అడిగేది ఒక్కటే ప్రభుత్వ రంగ సంస్థలను ముక్కల ముక్కలుగా అమ్ముతుంటే వద్దని చెప్పడం రౌడియిజమా?అడ్డగోలుగా ప్రజలు మీద విద్యుత్ భారం వేస్తే చచ్చిపోతున్నారంటే వాళ్ల తరుపున పోరాటం చేస్తే రౌడిజమా? ప్రతి విషయంలో ఎక్కడ చూసినా అందోళన జరుగుతుంది అందోళన ఉండడానికి మీరే కారణమయ్యా, మీ భారాలు కారణం అయ్యా అని చెబితే అది రౌడియిజమా? వీటిని అణచడానికి మా కంటే ప్రజాస్వామ్య వాది లేడని చెబుతున్న ఈ ప్రభుత్వ పెద్దలు ఎక్కడెక్కడి విషపు సంస్కృతితోటి పోలీసుల ద్వారా దాడి చేయిస్తున్నారు. అనేక రకాలుగా చిత్ర హింసలకు గురి చేస్తున్నారు కేసుల పాలు చేస్తున్నారు. ఆఖరికి కలంతో రాసే వాస్తవాలు చెప్పే కవుల మీద పోటో చట్టం పెడుతున్నటువంటి దమననీతి ఈ ప్రభుత్వానిదే, మీరు చేస్తున్నారా రౌడిజం, మేము చేస్తున్నామా రౌడిజం . సిపిఎం పార్టీని అనే చరిత్ర మీకు వుందా? ఎన్.టి. రామారావుగారు పార్టీని ఎందుకు ఏర్పాటు చేశారు? ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని సుబిక్షంగా ఉంచడం కోసం . ఈరాష్ట్రాన్ని ముక్కలుగా తెగనమ్మినారు, మీరురామారావుగారి వారుసులం అనిచెప్పడం కాదు, రామారావుగారి పాలిట రాబందులు తప్ప మరొకటి కాదని నేను చెబుతున్నాను.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, దురదృష్ట వశాత్తు, ఉదయం వాళ్లు ఇచ్చిన వాయిదా తీర్మానం, మేము కూడా ప్రభుత్వ పరంగా స్టేట్‌మెంటు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నాము. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి యూత్ కాంగ్రెస్ సభ్యులు ఏ కార్యక్రమాలు చేశారో విషయాలపైన సాఫీగా చర్చ జరుగుతున్నది. తరువాత ఒక్కరొక్కరి అభిప్రాయాలు చెప్పారు. అతి కీలకమైన భాద్యత వహించవలసిన వ్యక్తి రాజశేఖరరెడ్డిగారు 9.05 నిముషాల నుంచి 9.15 నిముషాల వరకు ఒక్క 10 నిముషాలు ఆయన మా పార్టీని ముఖ్యమంత్రిగారికి సంబంధించినటువంటి నాయకులను ఏ విధంగా తిట్టారో ఒకసారి పరిశీలించండి. అందుకు మాకు పది నిముషాలు టైము ఇవ్వాలి, అందులో రామకృష్ణుడు గారిని మిగతా వ్యక్తులగురించి మాట్లాడుతూ చెప్పారు. రాజకీయ పార్టీల చరిత్ర , వ్యక్తుల గురించి చరిత్ర, ఒకసారి మనం లోతుకు వెళితే వాళ్ల పార్టీ ఏమిటి? మా పార్టీ ఏమిటి? 1982 నుంచి కూడా ఈ రాష్ట్రం లోపల మేము ఏ విధంగా పరిపాలిస్తున్నాము, ఏ విధంగా కంటిన్యూగా గెలుస్తు వస్తున్నాము, అన్నీ ఎన్నికల్లోను మేము ఏ విధంగా గెలుస్తూ వచ్చాము ఇవి అన్నీ చరిత్రలో భాగం . ఎన్ని రకాలుగా ప్రయాసపడుతూ కూడా ప్రజలకు దూరం అవుతున్నారో దానికి వారే కారకులు అనేది కూడా వారు ఆత్మవలోకనం చేసుకోవాలి తప్పా ఎదుట పార్టీల మీద బురద చల్లి మా లోపాల క్రింద వారు చెప్పుకోవడం అది ఎంతవరకు సమంసం, మీ పార్టీ వాళ్లు మీరు చూసుకోవాలని కోరుతున్నాను. రాజశేఖరరెడ్డిగారు పర్సనల్ ఎటాక్ చేశారు కనుక I do not want to attack him personally. But he deliberately, ప్రతి సందర్బంలో ప్రతి నిముషములో మా పార్టీ గురించి కార్యకర్తలు, మా నాయకుల గురించి అతను చాలా డెలిబ్రేట్‌గా చాలా దారుణంగా చాలా హీనంగా అతని యొక్క హోదాకు వ్యక్తి గతం ఏమైనా చెప్పవచ్చు . Today he is the Opposition Leader.
ఉ.9.20

ఈ హౌస్‌లో బిజినెస్ చక్కగా, ప్రశాంతంగా నడుపుకోవటానికి సహకరించవలసిన వ్యక్తి ఎంత ఘోరమైన మాటలు మాట్లాడారో మీరు ఒక్కసారి రికార్డులు చూడండి. వారి చరిత్ర ఎవరికి తెలియదు. రాజశేఖరరెడ్డిగారి చరిత్ర మమ్మల్ని అడగాలా, వారి పార్టీనే అడగమనండి అధ్యక్షా. వారియొక్క పార్టీలో ఆయన ఏవిధమైన కార్యక్రమాలు చేస్తున్నాడో అడగమనండి అధ్యక్షా. నిత్య అసమ్మతివాదిగా, మొత్తం ఒక frustrated personality అంటూ మీరు ఒకరికి ఎగ్జాంపుల్‌గా ఎవరికైనా చూపించదలచుకుంటే he is number one. రాష్ట్రంలో ఏదో ఒకరకంగా అధికారంలోకి రావాలి, ఏదో ఒకరకంగా తను అధికారంలో ఉండాలనే ప్రయత్నం చేసే ఒక వ్యక్తిగురించి ఈరోజు మేము చెప్పాలా అధ్యక్షా? మేము డబ్బుల సంచులు ఇచ్చి గెలుస్తున్నామని అంటున్నారు. మీరు ఏవిధంగా గెలుస్తున్నారో ఒక్కసారి పులివెందులకు వెళ్లి అడగండి. పులివెందుల నడిరోడ్డులో నిలబడి ఒక్కసారి అడగండి. ★★ ఈయన చరిత్రగురించి మాకేమి తెలుసు. పులివెందుల వెళ్లమని చెప్పండి, అక్కడ అడగమని చెప్పండి. వీరందరూ ఒక బస్సు కట్టుకుని ఆ కుటుంబాలవద్దకు వెళితే, వారి దీనగాధలు వింటే ఇతను ఎన్ని దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసి ఇక్కడ శాసనసభ్యునిగా, గౌరవ శాసనసభ్యునిగా ఎన్నికవుతున్నాడో పులివెందులలో చెబుతారు, అక్కడ ఉన్న ప్రజలు చెబుతారు. 25 సంవత్సరాలు ప్రజా జీవితంలో ఉన్నానని చాలా గొప్పగా చెప్పుకునే ఈ వ్యక్తి అక్కడ కనీసం త్రాగునీరు లేకుండా ప్రజలు ఎన్ని ఇబ్బందులుపడుతున్నారో, ఏవిధంగా బాధలుపడుతున్నారో, ఏవిధమైన అభివృద్ధి కార్యక్రమాలు ఈయన చేశాడో పులివెందులకు వెళితే అక్కడ తెలుస్తుంది. ఈయన మాకు చెబుతాడా అధ్యక్షా? నా చరిత్ర మహా గొప్పది, తెలుగుదేశం పార్టీది పచ్చ చొక్కాల చరిత్ర అని వారు మాట్లాడుతుంటే, ఎంత దుర్మార్గంగా ఆయన మాట్లాడాడో ఒక్కసారి చూడాలని మీకు తెలియచేస్తున్నాను. మమ్మల్ని అడగటం ఎందుకు, వారి పార్టీనే అడగండి. కరెక్ట్‌గా గుండెమీద చేయివేసుకుని వారిని మాట్లాడమని చెప్పండి. ★★ ఆ తరువాత జరిగిన ప్రతి సంఘటనలో ఇతను భాగస్వామ్యుడు కాదా? ప్రతి ఒక్క ముఖ్యమంత్రిని ఏడిపించటానికి, వారిని దించటానికి ఎన్ని ప్రయత్నాలు చేశాడో వారి పార్టీవారినే అడగమనండి అధ్యక్షా. అతని చరిత్రగురించి మేమేమి చెబుతాము అధ్యక్షా. మాకు తెలియని ఎన్నో విషయాలు అతనివల్ల బాధపడుతున్న వ్యక్తులకు తెలుసు, ఆ పార్టీకి తెలుసు. అలాంటి నాయకుడిని పెట్టుకున్నందుకు వారు సిగ్గుతో తలదించుకోవాలి తప్ప మమ్మల్ని చెప్పమంటే మేమెక్కడ చెబుతాము. It is their history, Their great history. Everybody knows about it. దానిగురించి మీరు ఒకసారి

ఆత్మాలోచన చేసుకోండి. ఎదుటివారిపై బురదచల్లే ముందు మీగురించి, మీ చరిత్రగురించి తెలుసుకోండి. బ్రతికి ఉన్న వ్యక్తులు, చచ్చిన వ్యక్తులందరూ సాక్ష్యం ఇవ్వటానికి ముందుకువస్తారు. అలాంటి గొప్ప చరిత్ర ఉన్న మీరు మాగురించి, మా పార్టీగురించి మాట్లాడటం మీకు సిగ్గుచేటు కావాలి, మీ కాంగ్రెస్‌పార్టీకి సిగ్గుచేటు కావాలి. అలాంటి వ్యక్తులను ఉంచుకున్నందుకు మీరు ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి.

ఈ రాష్ట్రంలో ఒక రాజకీయ విప్లవం తెచ్చింది తెలుగుదేశం పార్టీ. మీరు చేసిన అరాచకాలకు ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నివిధాలుగా బాధపడ్డారో, ఏ రకంగా సఫర్ అయ్యారో ఒకసారి మీరు ఆలోచన చేయాలని తెలియచేస్తున్నాను. మీరు అప్రజాస్వామికంగా వచ్చారు. అప్పుడు నాదెండ్ల భాస్కరరావుగారిని సపోర్ట్ చేశారు. ఆ తరువాత జరిగిన అనేక సంఘటనలలో మీరు ఏవిధంగా చేశారో అందరికీ తెలుసు. మీకు చాలా గొప్ప చరిత్ర ఉంది. ఒకసారి నెమరవేసుకుంటే మీకే తెలిసి వస్తుంది. పాపం నరసింహయ్యకు తెలియదు. పాపం అమాయకంగా మాట్లాడుతుంటారు. ఆనాడు మేము ప్రజాస్వామ్యయుతంగా మా నాయకుడిని ఎన్నుకున్న నాడు సి.పి.ఐ. (ఎమ్) పార్టీ అందరికంటే ముందు ఉన్నది. నువ్వు కూడా మా జెండా పట్టుకుని తిరిగావు. ఒకసారి నకిరేకల్ వెళితే తెలుస్తుంది. ఆవిధంగా మాకు సపోర్ట్ చేశారు. మేము డెమొక్రటిక్ పద్ధతిలో లీడర్‌షిప్ మార్చుకున్నాము. ★★

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, సమస్య ఎ.పి.పి.ఎస్.సి. బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌గురించి. ఈనాడు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది దేనికి? ఎ.పి.పి.ఎస్.సి.ల బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఫిలప్ కావటంలేదని, ఎ.పి.పి.ఎస్.సి. ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులకు తగువిధమైన న్యాయం జరగటంలేదని, ఎ.పి.పి.ఎస్.సి.వారు తీసుకుంటున్న జీతభత్యాలు పూర్తిగా దుర్వినియోగమవుతున్నాయని, పూర్తిగా వినియోగం కావటంలేదని, వారు ఏమేరకు అయితే కార్యక్రమాలు చేయాలో అవి ప్రభుత్వంవారు వారితో చేపట్టనీయటంలేదని వారు ఓపెన్‌గా చెబుతున్నారు, టి.వి.లో ఛైర్మన్‌గారు చెప్పటం జరిగింది. మేమేమి చేయాలి, గవర్నమెంట్ ఫిలప్ చేయమంటేనే కదా మేము ఫిలప్ చేసేదని చెబుతున్నారు. అక్కడ ఉన్న స్టాఫ్, మెంబర్స్‌ను పూర్తిగా వారి కార్యక్రమాలు, వారి పనులు చేయనీయని పరిస్థితులు ఉన్నాయి. వాటిని చేసేట్లు తొందరపెట్టండి, ఇది చాలా ప్రజా ప్రాముఖ్యం కలిగిన సమస్య అని ఈరోజు ఇక్కడ ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వటం జరిగింది. మీరు దయచేసి గమనించండి. చాలామంది చాలా విషయాలు మాట్లాడారు. ఎప్పుడు, ఎవరు, ఏమి మాట్లాడారు? ఈరోజు ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చింది కాంగ్రెస్‌పార్టీ, బి.జె.పి. పార్టీ మరియు కమ్యూనిస్ట్ పార్టీ. మీరు చూడండి. మా మూడు పార్టీలు ఇచ్చిన ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లో బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ...........................

(తెలుగుదేశంపార్టీ సభ్యులనుండి అంతరాయం)

Please bring the House to order. అధ్యక్షా, ఇంతకుముందు మీరే చూశారు. దేవేందర్‌గౌడ్‌గారు మాట్లాడుతున్నప్పుడు ఒక్కరు కూడా ఒక్క మాట మాట్లాడలేదు. చర్చ అంటే అందరూ మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. మేము మాట్లాడుతుంటే వారూ వినాలి. మా మూడు పార్టీలు, మేముగాని, బి.జె.పి.గాని, కమ్యూనిస్ పార్టీగాని, ముగ్గురం కలిసి ఇచ్చిన ఎడ్‌జర్న్‌మెంట్ మోషన్‌లో బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఫిలప్‌చేయండి, ఎ.పి.పి.ఎస్.సి.ద్వారా గవర్నమెంట్ ఎంప్లాయ్‌మెంట్ పెంచేట్లు ఇంకా ఎక్కువ ఫిలప్ చేయండని చెప్పటానికే తప్ప మరొకటి కానే కాదు.

మేము ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ప్రక్కదారి పట్టించింది ఎవరని అడుగుతున్నాను. ఒకవేళ ఎ.పి.పి.ఎస్.సి.లో యూత్‌కాంగ్రెస్ సభ్యులు వెళ్లినప్పుడు జరిగిన సంఘటనలగురించి వీరు మాట్లాడాలని అనుకుంటే తెలుగుదేశంపార్టీ ఒక ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వవలసి ఉండేది. We will not come in the way of Adjournment Motion. మేము ఇవ్వలేదు కదా అధ్యక్షా? రూలింగ్‌పార్టీ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వకూడదనే ఆలోచన కూడా వారికేమీ లేదు. రూలింగ్‌పార్టీగా ఉంటూ కూడా ఇంతకుముందు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన ఆనవాయితీ ఉంది కదా? వారి ప్రభుత్వాన్ని అభిశంశించుకోవటం, reprimend చేసుకోవటం కోసం ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన గత చరిత్ర వారికి ఉంది. నా కుమారునికి సంబంధించి సూట్‌కేసు బాంబు ఉందని, సూట్‌కేసు బాంబు ప్రయోగం ఉందని ఏవిధంగా ఇంతకుముందు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి ఎక్కడకు వచ్చారనే విషయం రాష్ట్రానికంతా తెలుసు. ఈ రోజు సమస్యపై ఎడ్జర్న్ మోషన్ ఎలా చేయండి, డిస్కస్ చేద్దాం. ఎ.పి.పి.ఎస్.సి.లో వేకెన్సీస్ ఫిలప్‌చేయటంగురించి, ఎ.పి.పి.ఎస్.సి.లో బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ ఫిలప్‌చేయటంగురించి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. చర్చను పూర్తిగా తప్పుదారి పట్టించింది ఎవరు? నిన్న ఎ.పి.పి.ఎస్.సి.పై యూత్‌కాంగ్రెస్‌వారు గొడవచేశారు, దాడిచేశారు అనేది వారే మొదలుపెట్టారు. దానివల్ల చర్చ తప్పుదారి పట్టిందా, లేదా అనే విషయాన్ని ఒక్కసారి మీరు గమనించండి. దేవేందర్‌గౌడ్‌గారు చాలాచాలా విషయాలు చెప్పారు. నేను శాశ్వత అసమ్మతివాదినని, I am a frustrated personality అని, ఏవిధంగా అధికారంలోకి రావాలనేది తప్ప నాకు మరొక ఆలోచన లేనే లేదని చెప్పారు.
ఉ.9.30

అధ్యక్షా, నా జీవితంలో ఎప్పుడో 20 సంవత్సరాల క్రితం మూడు సార్లు మంత్రిని అయ్యాను. ఈరోజు మీ నాయకున్ని అడగండి. ఆ మూడు సార్లు కూడా నేను మంత్రిగా కావడానికి ఎక్కువ కష్టపడ్డానా, దాని గురించి ఆలోచన చేశానా, లేకపోతే మీ నాయకున్ని మంత్రిగా చేయడానికి ఎక్కువ కష్టపడ్డానా అనే విషయాన్ని మీ నాయకున్నే అడగండి నేను కాదు చెప్పవలసింది. మీ నాయకున్ని కనుక్కోండి. ఆయనగారికి ఆరోజు శాసనసభలో వున్న సపోర్టు ఎంత, నాకున్న సపోర్టు ఎంత, నా వల్ల ఆయన మంత్రి అయ్యారా లేక ఆయన వల్ల నేను మంత్రిని అయ్యానో కనుక్కోండి. ఆయన గురించి నేను ఎక్కువ కష్టపడ్డానా లేకపోతే నాగురించే నేను కష్టపడ్డానా తెలుసుకోండి. నేను చెప్పవలసిన అవసరం లేదు. ఆరోజు నుంచి ఈరోజు వరకు నేనైతే ప్రజాజీవితంలో వున్నంతవరకు ప్రజలలో ఏవిధంగా గుర్తింపు వుంది, నా నియోజకవర్గానికి సంబంధించిన ప్రజలు నన్ను ఏమనుకుంటున్నారు, వారు నాకు ఓట్లు వేస్తున్నారా లేదా, వారి పట్ల నాకు, నాపట్ల వారికి ఆదరణ వుందా లేదా అనే విషయాన్ని తప్ప మరొక విషయం గురించి ఆలోచన చేయనే లేదు. 20 సంవత్సరాల నుంచి నాకు ఎప్పుడు అధికారం లేదు. అది రావాలని ఎప్పుడూ కూడా కోరుకోలేదు. అధికారం కావాలనే ఆలోచన ఇప్పుడూ లేదు అంతకు ముందు కూడా లేదు, ఇక తర్వాత కూడా రాబోదు. అధ్యక్షా, దేవేందర్‌గౌడు గారు ఈ రాష్ట్రానికి చెందిన హోం మినిష్టర్. పులివెందులకు పోదాం, ప్రజలను అడుగుదామంటున్నారు. ★★ అధ్యక్షా, నాకైతే ఏవిధమైన అభ్యంతరం లేదు. ఆయన, నేను ఇద్దరమూ ఈరోజే పోదాం . లేదు, శనివారము, ఆదివారము పోదామంటే రేపు రాత్రికే బయలుదేరి పోదాం . లేదు, మనం ఇద్దరమే అయితే వీళ్లు ఎన్ని రకాలుగా వున్న biased attitudes వుంటాయనుకుంటే మీరు ఒక సిట్టింగ్ హైకోర్టు జడ్జిచే ఎంక్వైరీ వేయించండి, ఆయనచే ఎంక్వైరీ చేయించే కార్యక్రమాన్ని మీరే చేయండి. ఈ రాష్ట్రంలో అధికారంలో వుంది మీరు. పులివెందుల తాలుకాలో గాని మరొక చోట గాని ఏ ఒక్క అకృత్యానికైనా నేను కారణమని తేలినా, ఏ ఒక్కరికైనా నా వల్ల ఇబ్బంది కలిగిందని మీరు వేసే ఎంక్వైరీలో తేలితే నేను శాశ్వతంగా రాజకీయాల నుంచి వైదొలగడానికి సిద్ధంగా వున్నాను. Are you ready to constitute an Enquiry Commission? అధ్యక్షా, ఇంతకు ముందుకూడా చాలా సార్లు చర్చ జరిగింది. నా మీద...................

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి)ః స్పీకర్ మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

MADAM SPEAKER: Under which Rule?

SRI G.BUTCHAIAH CHOWDARY: Under Rule 38 ( Page No.19) Madam. అధ్యక్షా, అసెంబ్లీలో గాని, పార్లమెంటులో గాని నిత్యం ఫస్ట్ అవర్ క్వశ్చన్ అవర్ కు కేటాయించబడింది. సభ్యులందరూ కూడా రాష్ట్రంలోని సమస్యల మీద సమగ్రమైన సమాచారం తెలుసుకోవడానికి ఉద్దేశింపబడిన సమయం ఈవిధంగా దుర్వినియోగం అవుతోంది. నిన్న మొత్తం క్వశ్చన్ అవర్ పోయింది. ఈరోజు ఇప్పటికే 9.30 అయింది. 8.30 కి మొదలు కావలసింది ఇప్పటికీ కూడా మొదలు కాలేదు. క్వశ్చన్ అవర్ నిన్న పోయింది, ఈరోజు కూడా పోయింది. The rule says: "Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of the questions." విలువైన సమయాన్ని పరస్పర విరుద్ధమైన అరోపణలకు వదలిపెట్టి, ప్రజా సమస్యలను పట్టించుకోకపోతే ఇక ఏవిధంగా ఈ సభకు న్యాయం జరుగుతుంది? దయచేసి మీరు డైరెక్షన్ ఇవ్వండి. అనవసరమైన దాని మీద చర్చ జరుగుతోంది. క్వశ్చన్ అవర్ ప్రక్కకు పోతోంది. దయచేసి దీనికి ఫుల్ స్టాప్ పెట్టడానికి ఒక డైరెక్షన్ ఇవ్వండి.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, the unviolability of question hour is brought to the notice of the House. Besides, please look at rule 63 on adjournment motions. You have disallowed it. What does that rule say? The subject should be an issue which is not discussed and of a recent occurrence. On the 5th, Sri Ramakrishna Reddy had put a question on the Public Service Commission. Yesterday the question hour was out. That is a different matter. Even before the question could come up today since certain political parties look a line to hijack this House at the cost of democracy, today also it is happening like that. I submitted that the Government is very much prepared to give answer. Our performance in recruitments is much better than more States in the country. It is as if that is not there. But they wanted postponement. Chair also made it very much clear that according to Parliamentary practices and because of the importance of the issue, within a week it will come up. Why is this tirade then? It has gone to such an extent that when we were in opposition those who were Ministers in the Government in the open House threatened us with chappal. You can see the record. They are now coming here and telling all types of stories hijacking the time of the House to see that the drought discussion scheduled for today does not come up at all. People's problems have to be discussed. Solutions have to be found out. We have to give answer. All that is to be put aside, for what issue? My request is that let us run this House as responsible public representatives.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, పాపం అశోక్‌గజపతి రాజు గార్కి మేము మాట్లాడుతున్నపుడే ఇవన్నీ గుర్తుకు వస్తాయి. ఎందుకంటే మేము వారికి ఎదురుగానే కనబడుతున్నాం కాబట్టి. కాని వారికి ప్రక్కన వున్న వారు కనబడరు. మీరు దయచేసి రికార్డులు వెరిఫై చేయండి. వాయిదా తీర్మాన విషయమే మేము మాట్లాడాము. దానికి సంబంధం లేని వ్యవహారం గురించి వాళ్లే మాట్లాడారు. ఎపిపిఎస్‌సి పైన యూత్ కాంగ్రెస్ వాళ్లు దౌర్జన్యం చేశారని మొదలు పెట్టింది మేము కాదు. దేవేందర్‌గౌడ్ గారే మాట్లాడారు. వారిని అడగండి, కొంచెం ప్రక్కకు కూడా చూడమని చెప్పండి. ప్రక్కన వున్న వాళ్లు తప్పుగా మాట్లాడినపుడు వెంటనే సర్దుబాటు చేస్తే ఈవిధంగా ఇబ్బందులు ఉండనే ఉండవు. వాళ్లు మాట్లాడినంత సేపు మాట్లాడుతారు, మమ్ములను జవాబు చెప్పే దానికి అవకాశం లేకుండా చేయాలని అంటున్నారు. అది మాత్రం తప్పు. వాళ్లను ఎంతసేపైనా మాట్లాడమని చెప్పండి. మామీద అలిగేషన్స్ చేసినపుడు మాకు జవాబు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలి కదా! ఈ అసెంబ్లీలో నేను ఎక్కడా చూడని ఎన్నో కార్యక్రమాలు జరుగుతున్నాయి. మేము ప్రొటెస్ట్ చేసి బయటకు పోయిన తర్వాత కూడా అదే సబ్జెక్ట్ మీద ఈ గవర్నమెంటు వాళ్లు మాట్లాడుతుంటారు. దీన్ని ఇంతకు ముందు చాలాసార్లు అబ్జెక్షన్ చేశాం, కాని మళ్లీ ఆవిధంగానే జరుగుతోంది. కాని ఇప్పుడు నేను ఆవివరాలలోకి వెళ్లడం లేదు. I am coming back to give my personal explanation with regard to what Devender Goud garu said. ఈ హౌస్‌లో గడిచిన మూడున్నర సంవత్సరాలుగా చాలా సార్లు నేను మాట్లాడడం జరిగింది. మొదటి సంవత్సరం నా పైన 26 కేసులు వున్నాయని చాలా సార్లు చెప్పారు . నేను అప్పుడు కూడా చెప్పాను, నా మీద 26 కేసులున్నాయి, వాస్తవమే. ఈ గవర్నమెంటు 1996 వ సంవత్సరంలో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఏవిధంగానైనా నన్ను ఓడించాలనే ప్రయత్నంలో భాగంగా ఈ 26 కేసులను పెట్టడం జరిగింది. వాటికి

సంబంధించిన కేసులు అయిపోయాయి, 26 కేసులు పూర్తిగా తీసివేయబడ్డాయి, కొట్టివేయబడ్డాయి. నేను ఇంతకుముందు కూడా ఈవిషయాన్ని చెప్పడం జరిగింది. గవర్నమెంటుకు ఈ కేసులపైన ఏ కొంచెమైన నమ్మకం వుంటే ఉ.9.40

మేడమ్ స్పీకర్ః రాజశేఖర్ రెడ్డిగారూ, ఎంత టైము తీసుకుంటారో చెప్పండి. హోం మినిష్టర్‌గారు ఏడు నిముషాలే మాట్లాడారండీ. మీరు ఎంత టైము తీసుకుంటారు?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అధ్యక్షా, నాపైన ఎన్నో రకాలైన Personal insinuations చేసినపుడు దానికి జవాబు చెప్పుకోవడానికి నాకు అవకాశం ఇవ్వకపోతే తప్పు కదా? తెలుగుదేశం పార్టీ ఈవిధంగా character assassination చేయాలనే గోల్ ను మోటివ్‌గా పెట్టుకున్నపుడు ఈ హౌస్‌లో జవాబు చెప్పుకోవడానికి నాకు అవకాశం ఇప్పించలేకపోతే నాకు అన్యాయం చేసిన వాళ్ల అవుతారు అధ్యక్షా . నాకు న్యాయం చేయండి అధ్యక్షా . ఈ 26 కేసులకు సంబంధించి కోర్టులలో విచారణ జరిగింది. అన్ని కేసులూ తీసేయబడ్డాయి ఒకవేళ లోయర్ కోర్టుల్లో తీసేయబడ్డాయనుకుంటే, ఈ కేసుల్లో ఏ కొంచెమైనా నిజముందని గవర్నమెంటు అనుకుంటే, మచ్చుకు ఏ ఒక్క కేసుకు సంబంధించైనా అప్పీల్‌కు పోయారా? ఏ ఒక్క కేసుకు సంబంధించి కూడా అప్పీలుకు పోలేదు. మరి ఇప్పుడు గవర్నమెంటుది తప్పు అనుకోవాలా? లేక కేసులు పెట్టిన వారిది తప్పనుకోవాలా?

అధ్యక్షా, పులివెందుల నియోజకవర్గానికి నేను 25 సంవత్సరాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నానని, కనీసం మంచినీళ్లు కూడా లేవని ఆయన అంటున్నారు. మాటి మాటికి చెబుతుంటారు, కడపలో జరిగిన మీటింగులో పి.వి. నరసింహారావుగారి పైన చెప్పులు వేయించారని. ఆరోజు పి. వి. నరసింహారావుగారు కడప జిల్లాకు వచ్చినపుడు పులివెందులకు కూడా వచ్చారు. పి. వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా ఆరోజు పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గంలో దాదాపు 90 గ్రామాలకు, 65 హ్యామ్లెట్స్ తో సహా మొత్తం అసెంబ్లీ నియోజకవర్గం కవర్ అయ్యే విధంగా రూ. 25 కోట్ల ఖర్చుతో రాజీవ్ గాంధీ టెక్నలాజికల్ మిషన్ ద్వారా మంచినీటిని అందించే పథకానికి ఇనాగురేట్ చేశారు.

మేడమ్ స్పీకర్ః క్వశ్చన్ అవర్ ఎలాగూ అయిపోయినట్లే. మిగిలిన డ్రాట్ పై చర్చ, రిప్లై తదితర అంశాలన్నీ ప్రక్కన పెట్టి ఈ విషయంపైనే చర్చ అనుమతించమంటే అనుమతిస్తాను, ఈరోజంతా మాట్లాడుకోండి, మిమ్ములను ఎలౌ చేస్తాను, వాళ్లను కూడా ఎలౌ చేస్తాను. ఇంకెందుకండీ డ్రాట్ మీద చర్చ? ఇది ఇప్పుడే అయ్యేటట్లు లేదు. ఆల్‌రెడీ క్వశ్చన్ అవర్ పోయింది. ఇంకా ఎన్ని గంటలు మాట్లాడుతారండీ? హోంమినిష్టర్‌గారు ఏడు నిముషాలు, అంతకు ముందు రాజశేఖర్‌రెడ్డిగారు 20 నిముషాలు, మళ్లీ మీరు 9.20 కు మొదలు పెట్టారు. ఇప్పుడు 9.45 అయింది. ఇంకెంత సేపు మాట్లాడుతారు?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః ఫైన్ అధ్యక్షా, As soon as my personal explanation is over, whatever you want to do, kindly do that. Personal insinuations, personal character assassination, personal mud-slinging చేసినపుడు నేను explanation ఇచ్చుకోవాలా, వద్దా?

మేడమ్ స్పీకర్ః మీరు అన్నారని వారు, వారన్నారని మీరు ఈవిధంగా మాట్లాడుకుంటూ పోతే ఎక్కడ ఎండ్ అయ్యేది? కరువు గురించి, ఎపిపిఎస్‌సి గురించి మాట్లాడవలసిన అవసరం లేదా?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః అవునండీ, నేను ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి అన్న మాటలు అవాస్తవాలు అనుకుంటే, వారికి కూడా చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వండి. మేము వద్దనలేదే! కాని నా మీద ఈవిధంగా character assassination

చేయడానికి ప్రయత్నం జరిగినపుడు, ఎక్స్‌ప్లనేషన్ ఇచ్చుకోవడానికి నాకు అవకాశం ఇవ్వకపోవడం తప్పు . అందుకే మనవి చేస్తున్నాను. రూ. 25కోట్ల ఖర్చుతో రాజీవ్‌గాంధీ టెక్నలాజికల్ మిషన్ క్రింద మంచినీటి పథకం ఆరోజు ప్రధాని గారిచే ఇనాగురేట్ చేయబడింది. కొన్ని సంవత్సరాలైన తర్వాత పూర్తి అయింది. ఈరోజు ఆంధ్ర రాష్ట్రంలో ఎంతో కొంత నీళ్లు వున్నాయనుకుంటే, ఆ పథకం వల్ల పులివెందుల తాలుకా మిగిలిన ప్రాంతాలకంటె మేలుగా వుంది. కావాలంటే చెక్ చేసుకోమనండి. ఇందులో తప్పుంటే చెప్పమనండి. నాకు అభ్యంతరం లేదు. నేను టిక్కెట్స్ అమ్ముకున్నానని అన్నారు.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం . )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఈరోజు..................

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః నేను పూర్తి చేసిన తర్వాత మాట్లాడమనండి. ★★

(ఇంతలో మైక్ కట్ అయింది).

మేడమ్ స్పీకర్ః రాజశేఖర్ రెడ్డిగారూ, ఎన్ని గంటలు కావాలి మీకు? Already I have given you ample time.

(ఈదశలో బిజెపి ఫ్లోర్ లీడర్ శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి లేచి మాట్లాడడానికి ప్రయత్నం చేయగా, కాంగ్రెస్ సభ్యులు తీవ్ర స్థాయిలో అభ్యంతరాన్ని వ్యక్తం చేస్తూ పోడియం వద్దకు వెళ్లి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు తన ప్రసంగం పూర్తి చేయడానికి కొంత సమయం ఇవ్వాలని గౌరవ సభాపతిగారిని అభ్యర్థించసాగారు.)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, ఈరోజు చాలామంది మాట్లాడుతుంటే, దాని కంటిన్యూటీలో మీరు ఏమన్నారంటే మిగతా విషయాలను ప్రక్కకు బెట్టి దీనినే చర్చించుదామని ఏదైతే అన్నారో అది సరైనది కాదు. ఇక్కడ కరువు మీద మంచి చర్చ జరుగుతోందని, ప్రభుత్వం తీసుకోబోయే చర్యలు గురించి బయట ప్రజలు ఎదురు చూస్తున్నారు. మేము మొన్న కరువు మీద మాట్లాడుదాం, అవకాశం ఇవ్వమని అడిగాము. మొన్న ఇవ్వకుండా నిన్న అవకాశం ఇచ్చారు. నిన్న చర్చ పూర్తి కాకపోతే ఈరోజు కొనసాగించాలని చెప్పారు. అయితే ఈరోజు కూడా కరువు పై చర్చ జరుగకుండా కుట్ర పన్నుతున్నట్లు మాకు కనిపిస్తోంది . దాన్ని మీరు అనుమతించవద్దు, వెంటనే కరువుపై చర్చ చేపట్టాలి. మంచినీటి సమస్య గురించి, పశుగ్రాసం గురించి ఇక్కడ చర్చించి, ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకుంటారని బయట ప్రజానీకం ఎంతో ఆశతో ఎదురుచూస్తోంది. కాబట్టి సభాసమయాన్ని వృధా చేయకుండా, వారి ఆశలను వమ్ము చేయకుండా ప్రజాప్రతినిధులైన మనం సమగ్రంగా ఈ సమస్యల గురించి చర్చించవలసిన అవసరం వుంది. కాని ఆవిధంగా చేయకుండా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నారు. ఒకరికొకరు సమాధానం చెప్పుకున్నారు కాబట్టి ఇకనైనా దీనికి ఫుల్‌స్టాప్ పెట్టి ఈ కరువుపై వెంటనే చర్చను కొనసాగించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఒకవేళ ఈ సబ్జెక్ట్ మీద చర్చించుకోదలుచుకుంటే కరువు మీద చర్చించిన తర్వాత టేకప్ చేయండి. కరువు మీద చర్చకు ప్రయారిటీ ఇచ్చి, సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలి. కరువు మీద మేము మాట్లాడుతాం, టేకప్ చేయండంటే, మాట్లాడవలసింది బిజెపి వాళ్లు కాదు, కాంగ్రెస్ వాళ్లు ముందు మాట్లాడాలని మొన్నటి నుంచి పోస్ట్‌పోన్ చేస్తున్నారు. నిన్న కూడా చర్చ పూర్తి కాకుంటే ఈరోజుకు దాన్ని వాయిదా వేశారు. శాసనసభ్యులందరూ తమ తమ నియోజకవర్గాలలో కరువు వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి ఏకరువు పెట్టి, పరిష్కారం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో వున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వున్న ప్రజలు తమ శాసనసభ్యులు సభలో కరువు పనుల గురించి మాట్లాడతారనే ఆశతో వున్నారు. ఇప్పటికే ఒకటిన్నర గంట వృధా అయింది. ఇప్పటికైనా ఫుల్‌స్టాప్ పెడదాం, కరువు మీద చర్చించడానికి

అందరూ సహకరించాలని కోరుతున్నాను. అధ్యక్షా, మీరు వెంటనే దీనికి ఫుల్‌స్టాప్ పెట్టి కరువు మీద చర్చను చేపట్టి, అదే విధంగా రిప్లై కూడా ఈరోజే ఇప్పించాలని కోరుతున్నాను.
ఉ. 9.50

డా. వై. ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, చెన్నారెడ్డి గారిని ముఖ్యమంత్రి గా దించివేసే ప్రయత్నంలో నేను నగరంలో వందల హత్యలు చేయించానని ఆరోపించడం జరిగింది. ఇప్పుడు కూడా అనడం జరిగింది. ఇంతకు ముందు కూడా ఇదే సమస్య ఈ హౌజ్‌లో చర్చకు వచ్చింది. నేను ఇంతకు ముందు కూడా explain చేశాను. అంతకు ముందు చెన్నా రెడ్డి గారు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు ఒక కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమీషన్ ఇచ్చిన రిపోర్ట్ మేరకు ఇది పూర్తిగా అబద్ధం అని తేలింది. అక్కడ వున్నటువంటి ఏ ఒక్క రాజకీయ వాదికి అక్కడ జరిగిన మతపరమైన హత్యలలో ఏవిధమైన సంబంధం లేదని చెప్పి నిర్ద్వంద్వ రిపోర్ట్ ఇచ్చి న తరువాత కూడా మళ్లీ మాటిమాటికి తెలుగుదేశం పార్టీకి సంబంధించిన నాయకులు, మహానాయకులు ఇదే రిఫర్ చేస్తునానరంటే ఇది పర్సనల్ ఇన్‌సెన్యుయేషన్ కదా. కావలని అదే విధంగా క్యారెక్టర్ అసాసినేట్ చేయడం , మడ్ స్లింగింగ్ చేసే ప్రయత్నంగా వుంది.

మేడమ్ స్పీకర్: మీకు ఇది ఏ విధంగా వుందంటే ఈ హౌజ్ సక్రమంగా జరగనిచ్చేలా లేరు.

డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, తెలుగుదేశం కూడా విప్లవంలా వచ్చింది. అది కరెక్ట్. 1983 వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని నేను కలగనలేదు. 1982వ సంవత్సరంలో శ్రీ ఎన్.టి. రామా రావు గారు తెలుగుదేశం పార్టీ పెట్టినప్పుడు అధికారంలోకి వస్తుందని మేము అనుకోలేదు. కాని అధికారంలోకి వచ్చింది. ★★ నేను దానిగురించి మాట్లాడదలచుకోలేదు.

మేడమ్ స్పీకర్: రాజశేఖర రెడ్డి గారు, త్వరగా ముగించండి.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు మాట్లాడారు, వారి గురించి పర్సనల్‌గా ఏ విధంగా మాట్లాడదలచుకోలేదు.★★

(అంతరాయం)

అధ్యక్షా, ఈరోజు అడ్జెర్న్‌మెంట్ మోషన్ వచ్చింది. నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇవన్నీ మనము చూస్తున్నాము. వారికి న్యాయంగా రావలసిని ఉన్యోగాలు రావడం లేదు. వేకెన్సీలు భర్తీ కావడం లేదు. బ్యాక్‌లాగ్ వేకెన్సీలు కూడా భర్తీ కావడం లేదు. ఈరోజు ఆ అడ్జెర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం ,అత్యవసరమైన ప్రజా ప్రాముఖ్యం గల సమస్య దని చెప్పారు. ఇది రెవెన్యూ మినిస్టరు గారు అత్యవసరం కాదని చెప్పారు. ఆయన గారికి వున్న ఆలోచన ఆయనకి వుండవచ్చు నిరుద్యోగం చాలా ఎక్కువ అవసరమైన ప్రజా ప్రాముఖ్యం గల సమస్య అని అనుకొని మీ దృష్టికి తీసుకొని వచ్చాను. అందుకని హౌజ్ అడ్జెర్న్ చేసి నిరుద్యోగం గురించి మాట్లాడుకుందాము. అది మీకు ఇష్టం లేకపోతే ఇష్టం లేదని చెప్పండి. మా జడ్జిమెంట్ కరెక్టే కదా. Let him not go into judgement. మీ జడ్జిమెంట్ ఒబే చేయవలసిన అవసరం మాకు వుంటుంది. కాబట్టి మేము ఒబే చేస్తాము. ఇప్పుడు ఇష్యూ వచ్చి నిరుద్యోగం , దాని గురించి మాకు జవాబు చెప్పండి.

శ్రీ పి. అశోక గణపతి రాజు: అధ్యక్షా, ఈ ఇష్యూ ప్రాముఖ్యత గురించి నిజంగా చర్చకు వచ్చి వుంటే ప్రజలు హర్షించేవారు. నా ప్రాబ్లమ్ ఏమిటంటే పార్లమెంటరీ ప్రాక్టీసెస్, రూల్స్ విషయాలు అన్నీ చూసినట్లయితే అవి ఉల్లంఘించి ఒక నింద వేశారు. Nobody is undermining or under estimating employment or unemployment problems. That is not the issue at all. The question is , a notice that has been given under Rule 63 and the Hon'ble Speaker has disallowed it. If Sri Rajasekhara Reddy read the rule and he is capable of comprehending the same, probably, the problem might not have been arisen at all. When 2 days back, the question with regard to Public Service Commission came up in this august House but could not be answered due to the attitude of Congress Members. Therefore, a postponement was requested. Madam Speaker, మనం ఏమి సాధించాలనుకుంటున్నామనేది ప్రశ్న? Who has provocated this august House ?

అనవసర ప్రసంగాలు ఎవరు చేస్తున్నారు? నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇవ్వొచ్చు కదా. అది మీరు చేయరు. పార్లమెంటరీ ప్రాక్టీసెస్ మేము పాటించం అంటారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీ మంత్రి ఆనాడున్న ప్రతిపక్షం పైన చెప్పు తీసి కొట్టాలనే దుస్సాహసం చేశారు. అలాంటి దుస్సాహసంఈనాడు అక్కడ నుండి చేస్తున్నారు. Does it need a certificate ? Are people re willing to believe it ? At least any one of us here ? నేను సత్యహరిశ్చంద్రుడిని, నీతి నిజాయితీ పాటిస్తానని ఎవరైనా సర్టిఫికేట్స్ మన 294 మెంబర్స్ పైన ఇస్తే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా ఉన్నారా? There is an old saying which says "that blind man will never thank you for a looking glass."

మేడమ్ స్పీకర్: ఈ ఫిఫ్త్ రోజుని ఏదైతే పోస్ట్‌పోన్ చేశామో, అది 11th కి పోస్ట్‌పోన్ చేయడం జరిగింది. అదే విధంగా పబ్లిక్ సర్వీస్ కమీషన్ క్వశ్చన్ 4th క్వశ్చన్ గా వుంది. అది చల్లా రామకృష్ణా రెడ్డి గారు వేశారు. అదే విధంగా గుమ్మడి నరసయ్య గారు కూడా పోస్ట్‌పోన్ చేయడం జరిగింది.

**ఉ.10. 00**

డా . కె . లక్ష్మణ్ (ముషీరాబాద్)ః పోస్టుపోన్ చేయండి? మేడమ్ .....

మేడమ్ స్పీకరుః- నేను ఏమీ చేయలేను . ఎస్ఎన్‌క్యూ ఇవ్వండి? నోటీసు ఇస్తే ఎలా చేస్తాను ...

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః- అధ్యక్షా, టైము వృదా అయిపోయింది కాబట్టి, డీమ్డ్ టుబి ఆన్సర్డు అంటున్నారు . మీరు ఇంతకు ముందు కొన్ని సందర్భాలలో పోస్టుపోన్ చేశారు .

MADAM SPEAKER : Your are wasting the time of the House.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః- సమయం వృధా కావడానికి మేము బాధ్యులం కాము .

మేడమ్ స్పీకరు ః- మీరు కాదు బాధ్యులు ...

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి ః- పోస్టుపోన్ చేయండి అధ్యక్షా ... ఇంతకు ముందు చేశారు . మా క్వశ్చన్ ఇంకోరోజు వేయాలని కోరుతున్నాను . రికన్సిడర్ చేయండి? మా క్వశ్చన్స్ అందరికి సంబంధించినటువంటివి, చట్టసభలో క్వశ్చన్స్‌కు వున్న ఇంపార్టెన్సు మిగతా వాటికి వుండదు .

(అంతరాయం )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మా ప్రశ్నలు ముందు వచ్చినప్పుడు ఏదో ఒక కారణంతో కావాలని ఇక్కడ వుండె కొంత మంది సభ్యులు జవాబు రాకుండా గొడవ సృష్టించడం, ఎదో ఒక ఇష్యూతో డైవర్టు చేయడం , సభా సమయాన్ని వృధా చేయడం , మా ప్రశ్నలు రాకుండా చేయడం, కుట్రపన్ని పోస్టుపోన్‌చేయడం, క్యాన్సిల్ చేయడం చేస్తున్నారు . కాబట్టి, ఆ సభ్యుల ప్రవర్తనకు వ్యతిరేకంగా నిరసనను తెలియచేస్తున్నాను .

(అంతరాయం )

**MADAM SPEAKER : All the Questions deemed to have been answered.**

శ్రీమతి ఆర్ . శోభ (మదనపల్లి):- అధ్యక్షా, నైరుతి రుతుపవనాలు, ఈశాన్య రుతుపనాలు పూర్తిగ విఫలం కావడం వల్ల వర్షాలు పడలేదు . దాని వల్ల రాష్ట్రం అంతటా కూడా కరువు భయానక పరిస్థితి ఏర్పడింది . దినదినానికి ఈ కరువు తీవ్రమవుతున్నది . ఇంకా ఎలాంటి పరిస్థితులకు దారి తీస్తుందో అర్థం కాకుండా వుంది . రాయలసీమలో, చిత్తూరు జిల్లాలో జీవనదులు లేవు . బోర్‌వెల్స్ మీద డిపెండు అవుతున్నారు . బోర్‌వెల్సులో నీరు అడుగంటి పోతున్నది . అన్ని కూడా డ్రై అవుతున్నాయి . చెరువులు పూర్తిగా ఎండిపోయాయి . చలా తీవ్రంగా వుంది . రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు . 4 సంవత్సరాల నుంచి ఏమాత్రం కూడా పంటలు పండించుకోలేదు . రైతులు చాలా చిక్కిపోయారు . పెద్ద రైతులుచిన్న, సన్నకారు రైతులుగా తయారయ్యారు . రైతు కూలీలుగా మారారు . చాలా మంది గ్రామాలను వదిలి పట్టణానికి వలస పోతున్నారు . వరి పరిస్థితి చాలా దయనీయంగా వుంది . వారికి రెండు పూటలు తిండి దొరికే పరిస్థితి లేదు . అంత దారుణంగా వుంది . ఈ పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు ప్రజలకు కరువు జన్మభూమి పెట్టి వారిని ఆదుకుంటున్నారు . కరువు ప్రాంతంలో అధికారులను గ్రావాలకు వెళ్లాలని ఆదేశించారు . పశువులకు పశుగ్రాసం, వర్కింగు మాన్‌డేస్ కల్పించడం జరుగుతా వుంది . మా చిత్తూరు జిల్లాలో పడమటి మండలాలు చాలావరకు గత నాలుగు సంవత్సరాల నుంచి పంట పండించపోవడంతో భుములు బీళ్లుగా తయారయ్యాయి . చిత్తూరు జిల్లా, అనంతపూర్ జిల్లాలాగా తయారవుతున్నది . మాకు కూడా పడమటి మండలాలకు అనంతపూర్ కు ఇచ్చినట్లు, ప్రత్యేకమైన ప్యాకేజీని ఇవ్వాలని కోరుతున్నాను . చిత్తూరు జిల్లాలో చెరువులు ఎండిపోవడం వల్ల పశుగ్రాసానికి విత్తనాలు ఇచ్చినా కూడా నీరు లేక పండించలేకపోతున్నారు . రైస్ ఫాడర్ ఇతర ప్రాంతాల నుంచి తరలించి ఫాడర్ కేంద్రాలు ఏర్పాటు చేసి సరఫరా చేయాలని కోరుతున్నాను . గేదెలను, గొర్రెలను, పశువలను రక్షించవలసిందిగా కోరుతున్నాను . వ్యవసాయ కూలీలు వలస పోకుండా వుండడానికి చర్యలు తీసుకోవాలి . ప్రతి రోజూ పని కల్పించేవిధంగా పనులను కేటాయించాలి . పూర్తిగా వర్షాలు పడేరకు వారిని ఆదుకోవాలని మరి మరి ప్రార్థిస్తున్నాను . ఏ మాత్రం కూడా జీవనదులు లేవు . ఎంతో ఎదురు చూస్తున్నాము . హంద్రీ, నీవా ప్రాజెక్టు మొదలు పెట్టి చాలా కాలం అయింది . సర్వేస్థాయిలో ఆగిపోయింది . పనులు ఇంకా చేపట్టలేదు . వాటిని వెంటనే మంజూరు చేసి, ఫండ్సు ఎలొకేట్ చేసి, పనులు చేయాలని మరి మరి ప్రార్థిస్తున్నాను . మా ప్రాంతంలో లోఓల్టేజ్ ప్రాబ్లమ్ వుంది .

(అధ్యక్ష స్థానంలో డిప్యూటీ స్పీకరుగారున్నారు . )

ఎంత కరెంటు ఇస్తున్నా కూడా లోవోల్టేజి సమస్యతో త్రాగు నీరుకూడా తోడుకోలేకుండా ఉన్నారు. బోర్‌వెల్స్‌లో కొద్దో,గొప్పో నీరున్నా తీసుకోలేకపోతున్నారు. లో వోల్టేజి సమస్యలు త్వరలో తీర్చి, ప్రజలను ఆదుకోవాలని మరీ మరీ ప్రార్థిస్తున్నాను. నీరు–మీరు కార్యక్రమం, వాటర్ షెడ్ ప్రోగ్రామ్, వన సంరక్షణ సమితులు, వాటర్ కన్సర్వేషన్  మెథడ్స్‌ను ఇంకా ముమ్మరంగా సాగించాలని కోరుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ముందు పరిపాలించిన ప్రభుత్వాలు ఇటువంటి కార్యక్రమాలను అప్పుడే పెట్టి ఉంటే, చాలా బాగా ఉండేది. ఇటువంటి దర్భిక్ష స్థితి వచ్చేది కాదు అని నేను భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు నీటి మీద దృష్టి పెట్టి, అత్యధికంగా నీరు–మీరు, వాటర్ కన్సర్వేషన్ మెథడ్స్‌కు నిధులు కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇంకా ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ముఖ్యంగా రైతులకు ఈ వాటర్ కన్సర్వేషన్ మెథడ్స్ గురించి,డ్రిప్ ఇరిగేషన్ గురించి,స్పింక్లర్స్ గురించి అవగాహన ఉండే విధంగా రైతులను అప్రమత్తం చెయ్యాలి. 90 శాతం సబ్సిడీని గతంలో మాదిరిగా డ్రిప్ ఇరిగేషన్‌కు ఇవ్వాలి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరిగేటెడ్ డ్రై క్రాప్స్, హార్టీకల్చర్  క్రాప్స్ వేసుకునే వారికి అందరికీ డ్రిప్ ఇరిగేషన్ విధిగా పెట్టాలని చట్టం పాస్ చేస్తే బాగుంటుంది. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పిన విధంగా చేస్తే బాగుంటుందని ప్రార్థిస్తున్నాను. మా మదన పల్లి మునిసిపాలిటీలో నాలుగు రోజులకు ఒకసారి త్రాగు నీరు ప్రజలకు అందిస్తున్నారు. జీవ నదులు ఏవీ లేక ట్యాంకులు, బోర్‌వెల్స్ మీద ఆధారపడుతున్నాము కనుక మదనపల్లి ప్రజల దాహార్తిని తీర్చడానికి సమ్మర్ స్టోరేజి ట్యాంకును వెంటనే టేకప్ చేసి, వెంటనే పనులు చెయ్యాలని కోరుతున్నాను. ఈ విధంగా  మన రాష్ట్ర ప్రభుత్వం ఇంకా ఎక్కువ నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి తెప్పించి, కరవు కాటకాల నుంచి ప్రజలను దూరంగా ఉంచడానికి ఇంకా ఎక్కువ పనులు కేటాయించి  ప్రజలను ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. సన్యాసి అప్పల నాయుడు(గజపతినగరం) :  అధ్యక్షా, రాష్ట్రంలో కరవు పీడిత ప్రాంతాలలోని సన్నకారు, చిన్నకారు రైతులు వలసపోతున్నారు. పశువులు పశుగ్రాసం లేక కబేళాలకు పోతున్నాయి. తాగు నీటికి తీవ్ర ఎద్దడి మార్చి మాసంలోనే తీవ్రంగా ఉందంటే, రానున్న వేసవి కాలంలో, సమస్య ఇంకా జటిలం అవుతుంది. తాగునీరు సమస్య మీద ప్రభుత్వం ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా మా విజయనగరం జిల్లాలో మూడు సంవత్సరాలుగా వరుసగా కరవు బారిన పడి, రైతులు అప్పుల పాలయి, అప్పులలో కూరుకుపోయి, ఆర్థికంగా చితికిపోతున్నారు. వ్యవసాయ కూలీలు కడుపు చేత్తో పట్టుకుని ఉపాధి కోసం వలసలు పోతున్నారు.  ప్రతి సంవత్సరం కరవు మండలాలను ప్రకటించడమే జరుగుతోంది కానీ కరవుతో నష్టపోతున్న రైతులను ఆదుకోడానికి స్పెషల్ ప్యాకేజీలను  చేసిన తీరు లేదు. ఆ దిశలో ప్రభుత్వం ఆలోచించి, రైతులను, వ్యవసాయ కూలీలను ఆదుకునే అవసరం లేదు. కరవు పనులు మంజూరు చేసి, వలస పోకుండా ఆదుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటికయినా ప్రభుత్వం స్పందించి, తక్షణం నిధులు మంజూరు చేసే అవసరం ఉంది. పరిస్థితి తీవ్రతను ఇప్పటికయినా గుర్తించి, స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. గతంలో పెండింగ్ ఉన్న, ఆన్‌లైన్,  గోయింగ్ వర్క్స్‌కు బియ్యం కూపన్స్ ఇచ్చినా, రు. 5.60 పైసల చొప్పున రిలీజ్ చెయ్యవలసినది చెయ్యలేదు. తక్షణం రిలీజ్ చెయ్యాలని కోరుతున్నాను.  ఇవ్వకపోతే, వ్యవసాయ కూలీలు చాలా ఇబ్బంది పడుతున్నారు. మిగతా బియ్యం కూడా తక్షణం రిలీజ్ చెయ్యాలని కోరుతున్నాను. కరవు శాశ్వత నివారణకు వేసవిలో సాగు నీటికి నిధులు ప్రభుత్వం వెంటనే మంజూరు చెయ్యాలి. చిన్న చిన్న వాగుల మీద, సహజ వనరుల మీద మినీ రిజర్వాయర్స్ కట్టి, సాగు నీరు ఇచ్చి, కరవు గురించి శాశ్వత నివారణకు నిధులు కేటాయించ వలసిన అవసరం ఉంది. తోటపల్లి బ్యారేజి, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలు 16 టి.ఎం.సి నాగావళి నుండి వాడుకోడానికి ఆంధ్రప్రదేశ్ వాటా వాడుకోడానికి రు. 462 కోట్లు ఇచ్చే అవసరం ఉంది. ఈ సంవత్సరం బడ్జెటులో రు. 4 లక్షలు కేటాయించారు. రు. 462 కోట్లు కేటాయిస్తే, అక్కడి రైతాంగమంతా కరవు నివారణ పొందుతారు. నా నియోజక వర్గంలో  రిజర్వాయర్ మిగులు నీటితో హైలెవెల్ కెనాల్ ఒకటి కట్టవలసిన అవసరం ఉంది. 4 వేల ఎకరాలకు నీరు అందించే హై లెవెల్ కెనాల్ ఒక్కొక్క దానికి రు. 26 లక్షలు

అవసరం ఉంది. ఈ సంవత్సరం బడ్జెటులో రు. 50 లక్షలు కేటాయించారు. ఒక్కొక్క దానికీ రు. 26 లక్షలు కేటాయించి, 4 వేల ఎకరాలకు సాగు నీరు అందించే ప్రయత్నం చెయ్యాలని కోరుతున్నాను. మైనర్ ఇరిగేషన్‌కు, మీడియం ఇరిగేషన్‌కు ప్రాధాన్యతనిచ్చి, కరవు బారిన పడకుండా చూడాలని కోరుతున్నాను. పశుగ్రాసం సరఫరా చెయ్యవలసిన అవసరం ఉంది. రైతుల రుణాలను రీషెడ్యూల్ చేసి, వారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సహాయం కోసం చూడకుండా, తక్షణం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, వార్ ఫుట్ మీద రిలీఫ్ మెజర్స్ ప్రారంభించి, కరవు నుంచి రైతాంగాన్ని, వ్యవసాయ కూలీలను కాపాడవలసిన అవసరం ఉంది. తక్షణ సహాయ చర్యలను చేపట్టకపోతే, నేరం నాది కాదు ఆకలిది అనే రకంగా క్రైమ్స్ పెరిగే అవకాశం ఉంది. కరవు వల్ల ఎపిడమిక్స్ వంటి అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వైద్య సౌకర్యం ద్వారా రిలీఫ్ మెజర్స్ కోసం, ప్రివెంటివ్ మెజర్స్ తీసుకోవాలి. అంతే కాకుండా కరవు జన్మభూమిలో సర్వే చేశారు. నిధులు తక్షణం తెప్పించి,యాక్షన్ ప్లాన్ తయారు చేసి, రిలీఫ్ మెజర్స్‌తో ప్రత్యేక ప్యాకేజిని ప్రకటించి, రైతాంగాన్ని, ప్రజలను, వ్యవసాయ కూలీలను ఆదుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కిష్టారెడ్డి(నారాయత్‌ఖేడ్): అధ్యక్షా, రాష్ట్రంలో కరవు తీవ్రంగా ఉందనే విషయం అందరూ ఒప్పుకున్న విషయమే. కానీ అతి ముఖ్యమైనది, మూడవ తేదీ వరకూ రాష్ట్రంలో ఉన్నటువంటి కరవు, వారు చేపట్టిన పనుల గురించి రెవెన్యూ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కానీ అది కాగితాలకే పరిమితం అయింది. తప్పుడు లెక్కలు అధికారులు మంత్రులకు ఇవ్వడం జరిగింది. అదే సమాచారం వారు ఇక్కడ ఇచ్చారు. ఉదాహరణకు మెదక్ జిల్లాలో 1400 పి.డబ్ల్యు స్కీములు ఉన్నాయని వాటిలో రెండు మాత్రమే డీఫంక్ట్ అయి, మిగతావి బాగున్నాయని వ్రాశారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దేవేందర్‌గౌడ్‌గారు 28వ తేదీన కరవు మీద సమీక్ష చేశారు. శాసన సభ్యులం చెప్పాము. చాలా డీఫంక్ట్ అయ్యాయనీ, కొంత డబ్బు ఖర్చు చేస్తే, రెస్టోర్ అయ్యే అవకాశం ఉందనీ చెప్పాము. ఎన్.ఎ.పి ప్రాజెక్ట్ ఉంది. జాలా వాగు ఆంథోల్ నియోజక వర్గంలో 108 గ్రామాలకు నీరు ఇచ్చేది ఉండగా అందులో సగం గ్రామాలకు కూడా నీరు ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితి ఉంది. ఎన్నో సార్లు చెప్పాము. రీప్లేస్‌మెంట్ ఆఫ్ పైప్‌లైన్స్‌కు రు. 4.50 కోట్లు కావాలని ప్రతిపాదనలు ఇచ్చి, ఎంతో కాలమయినా నిరుపయోగం అయింది. అధికారులు తప్పులు చెబుతున్నారు. వాటినే నమ్ముతున్నాము. గ్రామాలలో చూస్తే అక్కడి వాస్తవ పరిస్థితులకు, ఇచ్చిన రిపోర్ట్స్‌కు ఏ కోశానా పోలిక లేదనే విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. సమీక్షా సమావేశంలో నాలుగు గంటల పాటు చర్చ తీవ్రంగా జరిగింది. నేను కూడా చెప్పాను. మెకానిక్స్ లేరని అధికారులు అంటున్నారు. వార్‌ఫుట్ మీద మెకానిక్స్‌ను తీసుకోవలసిన అవసరం ఉంది. ఎప్పుడో మంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. కానీ నివేదిక చూస్తే తప్పుడు తడకలు సమాచారం సభకు ఇవ్వడం జరిగింది. కాలయాపన చెయ్యడం తప్ప మరొకటి కాదు. గత శాసన సభలో ప్రకటించిన తరువాత, యాక్షన్ ప్లాన్ తయారు చేసి, ఇంప్లిమెంట్ చెయ్యడం లేదు. అది కూడా మంత్రిగారి దృష్టికి వచ్చింది. స్పెషల్ ఎస్.జి.ఆర్.వై క్రింద పనులు కల్పించాలని చెప్పాము. ఎక్కడ గ్రాంట్ చేశారు, ఎక్కడ కార్యక్రమాలు నడుస్తున్నాయి, కూలీలకు పనులు కల్పిస్తున్నారా అంటే అధికారులు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. మెదక్ జిల్లా, నారాయణ ఖేడ్ నియోజక వర్గంలో 30,40 వేల మంది రైతు కూలీలు బయటకు వలసపోతున్నారు. ప్రతి సంవత్సరము కూలీలు, రైతులు కూడా వలసపోయే పరిస్థితి వర్షాభావం వల్ల వచ్చింది. కానీ ఇంత వరకూ ఎక్కడా కూడా స్పెషల్ ఎస్.జి.ఆర్.వై క్రింద యాక్షన్ ప్లాన్ తయారుచెయ్యలేదు. పని చెయ్యని పరిస్థితి నేటికి కూడా ఉంది.

ఉ.10.20

ఎందుకంటే రిపోర్టు చూస్తే అన్నీ చేస్తున్నాము అన్నారు. లెక్కలు చూస్తే హళ్లికి హళ్లి, సున్నకు సున్న. ఎక్కడా చర్యలు చేయని పరిస్థితి ఉందని చెప్పక తప్పని పరిస్థితి. అంగట్లో అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు ప్రభుత్వం డబ్బుకు కొరత లేదు మేము అంతా చేస్తాము అంటున్నారు. కాని అధికారులు దానిని నీళ్లు కారుస్తున్నారు. మంత్రులు రాగానే వారు సమీక్షలలో చేయమనగానే మేము అది చేస్తాము, ఇది చేస్తాము అని మంత్రుల దృష్టికి తెస్తున్నారు. కాని గ్రామాలలో పరిస్థితి వేరే విధంగా ఉంటున్నది. గ్రామాలకు గ్రామాలు ఇళ్లకు తాళాలు వేసి వలస పోతున్నారు. 1000 జనాభా ఉన్న గ్రామంలో 50 మంది కన్నా

లేరు. బోర్స్ ఎండిపోయాయి. బోర్స్ ఫెయిల్ అయ్యాయి అని చెప్పిన రెండు నెలలకు కూడా మెకానిక్స్ రావడం లేదు. మూవ్‌మెంట్ రిజిస్టర్‌లో రాస్తే వాటిని కూడా అటెండ్ చేయని పరిస్థితి ఉంటే ఈ రోజున ఏ విధంగా కరవును ఎదుర్కుంటారు? ప్రజలను ఏ విధంగా ఆదుకుంటారు? ఎండిపోయిన బోర్లను వార్ పుటింగ్ బేసిస్ మీద రిపేర్ చేయాలి. ఇంకా పిడబ్ల్యుఎస్ స్కీమ్స్ డీఫంక్ట్ అయ్యాయి. ఒక్కోదానికి 10 వేలు, 20 వేలు ఖర్చు పెడితే రెస్టోర్ అయ్యే పరిస్థితి ఉంది. కాని స్పేర్ పార్ట్స్ కొరత ఉన్నాయని అంటున్నారు. మంత్రులు డబ్బులు కావలసినంత ఉన్నాయి చింత లేదు అంటారు. మంత్రులు అటు వెళ్లిపోగానే అధికారులు డబ్బులు లేవు, మేము ఏమీ చేయలేము అంటారు. గ్రామాలలో సర్పంచులు, మండల అధ్యక్షులు పోయి అడిగినా అధికారులు రెవ్యూ చేసేది లేదు. మాకు డబ్బులు వచ్చినప్పుడే ఇవన్నీ చేస్తాము అంటున్నారు. మార్చి 6 న ఉన్నాము. శాసన సభలో కరవు ప్రకటించి యాక్షన్ ప్లాన్ చేసి ఇంప్లిమెంట్ చేస్తాము అన్నారు. గ్రామాలకు పోయి నవంబరు నెలలో వాటర్‌టేబుల్ తెచ్చారు. కాని ఈ రోజు మార్చి 6 వ తేదీకి చూస్తే గతంలో తీసిన టేబుల్‌కు ఈ రోజుకూ మళ్లీ 50 శాతం బోర్లు ఎండిపోయాయి అని మీ దృష్టికి తెస్తున్నాను. వార్ పుటింగ్ బేసిస్ మీద అవసరమైన యాక్షన్ తీసుకోవాలి. కానీ ఏమీ చర్యలు తీసుకోవడం లేదు. పని కల్పించాము, బియ్యం ఇస్తున్నాము అని చెప్పినా కానీ కూలీ పని చేయించి బియ్యం ఇచ్చే పరిస్థితిలో మా జిల్లా యంత్రాంగం లేదు అని మా ఇన్‌ఛార్జి మంత్రి గారికి సభలోనే చెప్పాను. అది జరగలేదు. అధికారులు కాగితాలకే పరిమితం చేశారు. మంత్రులు చేయమని చెప్పినా కూడా అధికారులు చేయకపోతే ఏమి చేయాలి? అధికారులు చేయడం లేదన్న విషయం మీ దృష్టికి తీసుకు రావడం జరిగింది.

ప్రభుత్వం అత్యవసర పరిస్థితులలో పార్టీ రహితం గా ఇచ్చిన సలహాలను, సూచనలను తీసుకుని అమలు చేయాలి. ప్రభుత్వం చెవిటి వాని ముందు శంఖం ఊదినట్లు కాకుండా వీటిని అన్నిటిని అమలు చేయవలసిన అవసరం ఉంది. పేపర్లకే పరిమితం కాకుండా, అరచేతిలో వైకుంఠం చూపించినట్లు చేయకూడదు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని అన్ని పార్టీలు ఏకీభవిస్తున్నాయి. ఈ రోజు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కరవు ఉంది అని సభ్యులు నిన్న చెప్పడం జరిగింది. రీ అప్రాప్రియేట్ చేసి ఆదుకుంటామని మంత్రి గారు చెప్పారు. అక్కడ జిల్లా యంత్రాగం డబ్బులు విడుదల కాలేదు అని చెబుతున్నారు.

అధ్యక్షా, ఈరోజు తాగు నీరు కాని, సాగు నీరు కాని మెదక్ జిల్లాలో ఉన్న ఒక్క మంజీరా నది. దాని ప్రత్యేకత మీకు గుర్తే. సింగూరు ప్రాజెక్టు 1978 లో కట్టారు. దానికి మ్యూచ్యువల్ అగ్రిమెంట్ ఉంది. హైదరాబాదుకు 4 టి ఎమ్ సి ల వాటర్ ఇవ్వాలి. 40 వేల ఎకరాలకు సాగునీటికి మెదక్ జిల్లాలో సంగారెడ్డి నియోజక వర్గానికి ఇవ్వాలని ఉంది. అదే విధంగా బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిజాంసాగర్ ఘనాపూర్‌కు కూడా 17, 18 టి ఎమ్ సిలు ఇవ్వాలని ఉంది కాని ఈ రోజు ఆ పరిస్థితి లేదు. ఉన్న నీళ్లు హైదరాబాదుకు, సికిందరాబాదుకు పోతున్నాయి. సాగునీరు ఒక్క చుక్క కూడా మెదక్ జిల్లాకు పారడం లేదు. తాగునీటి గురించి ఈ రోజు మెదక్ జిల్లావాసులకు కనీసం ఎల్ అండ్ టి నుంచి కంది ప్రాజెక్టు శాంక్షన్ అయింది. 65 గ్రామాలకు నీరు ఇస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల నుంచి చేస్తాము అంటున్నారు కాని ఈ రోజుకూ ఒక్క చుక్క నీరు ఇవ్వడం లేదు. కంటింజెన్సీ యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. దానికి అడ్వాన్స్‌గా చర్యలు తీసుకోవాలి. కాని ప్లాన్స్‌కు మాత్రమే పరిమితం అయ్యాయి. యాక్షన్ నిల్ ఉంది అని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. ప్రభుత్వానికి అత్యవసరంగా తీసుకోవలసిన మెజర్స్ చాలా ఉన్నాయి. నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డ్రింకింగ్ వాటర్ వార్ పుటింగ్ బేసిస్ మీద వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బోర్స్ రిపేర్ కొరకు అవసరమైన మెకానిక్స్ ప్రభుత్వంలో లేకపోతే ప్రైవేట్ మెకానిక్స్‌ను అపాయింట్ చేయాలని కోరుతున్నాను. మెకానిక్స్‌ను ఇవ్వడమే కాకుండా మండలానికి ఒక వెహికల్ ప్రొవైడ్ చేసి ఎక్కడికక్కడ డ్రింకింగ్ వాటర్ గురించి లేటెస్ట్ పొజిషన్ తెలుసుకుని బోర్స్ రిపేర్ వస్తే 24 గంటలలో చర్యలు తీసుకోవాలసిన అవసరం ఉంది. స్పేర్ పార్ట్స్ లేవు. వాటిని కూడా సప్లయ్ చేయాలి. రెండు, మూడు వేలు ఖర్చు పెడితే ఒక్కో బోర్ రెస్టోర్ అయ్యే పరిస్థితి ఉంది. ఇప్పుడు మార్చి 6 న ఉన్నాము. రోజు రోజుకు భూగర్భ జలాలు లోపలకు వెళుతున్నాయి. వాటిని ఏ విధంగా ఎదుర్కుంటారు? ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది.

ఈ రోజు నీరు–మీరు కార్యక్రమం చేపట్టారు. వర్షాలు లేనందువల్ల అది సక్సెస్‌ఫుల్ కాలేదు. మరలా ఈ సంవత్సరం ఈ కరవు వచ్చింది. దాని కోసం డీ సిల్టింగ్ ఆఫ్ ట్యాంక్స్, చెక్ డ్యామ్స్, పర్క్యులేషన్ ట్యాంక్స్ యుద్ధప్రాతిపదిక మీద తీసుకుని వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెంచవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ చేయాలి. లేబర్‌కు వర్క్ ప్రొవైడ్ చేయాలి. చిన్నకారు, సన్నకారు రైతులు రైతు కూలీలగా మారిపోతున్నారు. ఈ సంవత్సరం రైతులు కూడా కూలీలగా మారారు. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడులు పోయి, రిటర్న్స్ రాని పరిస్థితి ఉంది. కాబట్టి రైతులకు పని కల్పించాలి. భూగర్భ జలాలను పెంచడానికి పర్క్యులేషన్ ట్యాంక్స్, బండింగ్ పనులు, చెక్ డ్యామ్స్ ఎక్కడ అవసరమో అక్కడ చేయాలి.

పశుగ్రాసం కొరకు విత్తనాలు ఇస్తాము వేసుకుని పండించుకోండి అంటారు. ఇంతవరకు మా జిల్లాలో విత్తనాలు సరఫరా చేయడం జరిగింది కాని ఒక్క ఎకరం కూడా పశు గ్రాసం పండించ లేదు. పశు గ్రాసం కొరకు ఎంకరేజ్‌మెంట్ లేదు. పశువులను కబేళాలకు పంపుతున్నారు. ఎన్నో పశువులు చనిపోతున్నాయి. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఏదైతే కాగితాల మీద రాసారో దానిని చేతలలో చూపించినప్పుడే ఈ ప్రభుత్వం మాట నిలబెట్టుకున్నట్లు అవుతుంది అన్న విషయం చెబుతున్నాను. గత సమావేశాలలో చాలా చర్చ జరిగింది. రికవరీస్ అప్పుల వసూళ్లు నిర్బంధంగా జరుగుతున్నాయి. కోఆపరేటివ్ బ్యాంక్స్ ఖచ్చితంగా గ్రామాలకు పోయి, దర్వాజాలు తీసి బయటకు నెట్టి, నానా తిప్పలు పెట్టి వసూలు చేయడం జరిగింది. అదే విధంగా కరెంటు బకాయిలు వసూలు చేయము అని ఇక్కడ శాసన సభలో ముఖ్యమంత్రి గారు చెప్పారు. పంట ఎవరైతే వేయలేదో వారికి మాఫీ చేస్తాము అని అన్నారు.

ఉ.10.30

అలాటిది పంటలు లేని వారికి, ఉన్న వారికి కూడా ఒకటే రకంగా నిర్బంధ వసూలు చేస్తున్నారు. రైతులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. అదే విధంగా ఇన్‌ఛార్జి మంత్రి గారు పభుత్వం అవసరం అయితే రీఅప్రాప్రియేట్ చేసైనా, డబ్బులు మళ్లించి అయినా మేము కరవును ఎదుర్కొంటాము అని చెబుతున్నారు. ఎంత డబ్బు డైవర్ట్ చేశారు? ఏ జిల్లాకు ఎంత ఇచ్చారు, ఏ పద్దు కింద ఎంత ఇచ్చారు అన్నది చెప్పలేదు. నివేదిక ఇచ్చినంత మాత్రాన సరిపోదు. రెవిన్యూ మంత్రి గారు ఇచ్చిన రిపోర్టు చూశాను. ఎనెగ్జర్–8 లో బోర్ల సంఖ్య, పిడబ్ల్యుఎస్ స్కీమ్స్ గురించి మెదక్ జిల్లాకు సంబంధించిన వివరాలు చూశాను. అన్నీ బాగున్నాయి కాని రెండు మాత్రం డీ ఫంక్ట్ అయ్యాయి అన్నారు. కానీ 50 శాతం డీ ఫంక్ట్ అయ్యాయి. ఒక్కటి కూడా నడవని పరిస్థితి ఉంది. ఇటువంటి సమాచారం విషయంలో అధికారుల మీద ఆధారపడకుండా ప్రజాప్రతినిధులను ఇన్వాల్వ్ చేయండి. గ్రామాల వారిగా సర్పంచులను, మండలాధ్యక్షులను, ఎమ్ఎల్ఏలను ఇన్వాల్వ్ చేసి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుని దాని మీద ఇంప్లిమెంట్ చేయవలసిన అవసరం ఉంది.

(బెల్)

మెదక్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. విద్య, వైద్యం అన్ని రంగాలలో వెనుకబడి ఉంది. తాగునీటికి, సాగునీటికి మా దగ్గర నుంచి లాగేసుకున్నారు కాని మాకు ఇచ్చే దాత లేడు. కనీసం మా బాధ తమరికైనా చెప్పుకోవలసిన అవసరం ఉంది అని నేను మనవి చేస్తున్నాను. 1980 లో మంజీరా వాటర్ నుంచి 40 వేల ఎకరాలకు నీళ్లు ఇస్తాము అని జీఓ ఇచ్చారు. 2003 లో ఉన్నప్పటికీ సాగునీటికి ఒక్క బొట్టు కూడా ఇవ్వని పరిస్థితి ఉంది. మేము ఏ విధంగా ఉండాలి? 15 శాతం కూడా ఇరిగేషన్ చేయలేదు. జిల్లాలో 40 శాతం ఇరిగేషన్ ఫెసిలిటీ ఉంది. నా నియోజక వర్గం నారాయణ్‌ఖేడ్‌లో 5 శాతం కూడా పొటెన్షియాలిటీ లేదు. మెదక్ జిల్లాలో పెద్ద ప్రాజెక్టు సింగూరు. తాగునీటికి ఉపయోగపడుతుంది. సాగునీటికి లేదు. ఈ రోజు నిజాంసాగర్ ఆయకట్ క్రింద1.50 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి వల్ల ఎండి పోయింది. పద్ధతి ప్రకారం నీళ్లు ఇవ్వడం లేదు. ఎన్ఏపి 120 గ్రామాలకు నీళ్లు ఇవ్వాలి. పైప్‌లైన్ రీప్లేస్‌మెంట్ చేయాలి. ఏదైతే జిల్లాలో అధికారులు ఎస్టిమేషన్ వేసి ప్రభుత్వానికి

పంపించారో దానిని వెంటనే ఖర్చు చేసి ఎన్‌రూట్ గ్రామాలకు నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా డీఫంక్ట్ ఉన్నటువంటి మినీ పిడబ్ల్యుఎస్ స్కీమ్స్‌ని రెక్టిఫై చేసి నీరు ఇచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. డీఫంక్ట్ ఉన్న పిడబ్ల్యుఎస్ స్కీమ్స్‌ను వెంటనే రెస్టోట్ చేసి వెంటనే నీటి ఎద్దడి ఎక్కడ తీవ్రంగా ఉన్నదో అక్కడ నీరు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఏపిఐడిసి క్రింద లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్స్ ఉన్నాయి. దీనిని వెంటనే కంప్లీట్ చేసి రైతుకు కావలసిన పంట వేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. కంది ప్రాజెక్టు 65 గ్రామాలకు నీరు ఇచ్చేది ఉంది. దానిని వెంటనే స్టార్ట్ చేయాలని కోరుతున్నాను. తాండవాస్ ప్రతి సంవత్సరం 30 వేల మంది గిరిజనులు బయటకు పోతున్నారు. ఈ సంవత్సరం 40, 50 వేల మంది వలస పోయారు. వారందరూ పనులు లేక వాపస్ వస్తున్నారు. వారికి ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ వాటర్ అవసరం ఉంది. కాబట్టి వెంటనే అటువంటి తాండాలలో ఎక్కడెక్కడ వాటర్ అవసరమో అక్కడ ట్రాన్స్‌పోర్ట్ ఆఫ్ వాటర్‌కు ఆదేశాలు ఇచ్చి వెంటనే స్టార్ట్ చేయాలని కోరుతున్నాను. కొన్ని చెరువులు, కుంటలు ఉన్నాయి. వాటిలో ఉన్న నీటిని భూస్వాములకు చెఱకు పండించుకోవడానికి ఆదేశాలు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. ఇదివరకే జిల్లా యంత్రాంగం దృష్టికి తెచ్చాము. ఈ నీటిని ప్రజల తాగునీటి కోసం వాడమని కోరినా అలా చేయకుండా చెఱకు పంటకు నీరు విడిచి పెట్టడం జరిగింది. ఎక్కడైతే చెరువులలో, చిన్న, చిన్న కుంటలలో నీళ్లు ఉన్నాయో వాటిని కాపాడవలసిన అవసరం ఉంది. వాటిని పశువులకు ఇచ్చినట్లయితే వాటి ప్రాణాలు కాపాడడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి వెంటనే ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా సింగూరు ప్రాజెక్టు క్రింద కొన్ని వందల ఎకరాలు ముంపుకు గురైన వాటికి కాంపెన్సేషన్ ప్రభుత్వం నుంచి రు.70 కోట్లు బాకీ ఉంది. ఎన్నోసార్లు ఈ శాసన సభ సమావేశాలలో ఇరిగేషన్ మంత్రి గారి దృష్టికి తీసుకు వచ్చాము. అదే విధంగా ఇద్దరు మంత్రులు వాగ్దానం చేశారు. ఈ రోజుకూ భూములు పోగొట్టుకున్న వారు అన్నమో రామచంద్రా అని అలమటిస్తూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆడపిల్లలకు పెళ్లిళ్లు కూడా చేయలేని పరిస్థితి. పిల్లలకు చదువులు లేవు. ప్రభుత్వం ఈ రోజు హైదరాబాదు, సికిందరాబాదు, రంగారెడ్డి జిల్లాలకు మంజీరా నది నుంచి నీళ్లు తాగడానికి ఇస్తున్నది కాని భూములు పోగొట్టుకున్న వారికి కాంపెన్సేషన్ ఇవ్వడం లేదు. తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఒకవేళ మీరు కనుక డబ్బులు ఇవ్వకపోతే భూములు పోగొట్టుకున్న రైతులు, మేము ప్రభుత్వాన్ని స్థంభింప చేస్తాము. నీళ్లు హైదరాబాదుకు రానివ్వము అని మనవి చేస్తున్నాను. పట్టణాలలో నీటికి చాలా ఇబ్బంది ఉంది. వారందరికీ నీళ్లు ఇచ్చే ఏర్పాటు చేయాలి. మేము కొన్ని సూచనలు చేశాము. వాటిని పార్టీ రహితంగా ప్రభుత్వం ఆలోచన చేసి ఇచ్చిన సలహాలను పరిగణనలోకి తీసుకుని యాక్షన్ ప్లాన్ ఇంప్లిమెంట్ చేయాలి. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రజలకు తాగడానికి నీరు ఇవ్వాలి. రైతులకు, రైతు కూలీలకు పనులు కల్పించాలి. పశు గ్రాసం ఇవ్వాలి. ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ కల్పించాలని తమరి ద్వారా కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియ జేస్తూ శెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

శ్రీ గద్దె బాబూరావు:- అధ్యక్షా, ఇప్పుడు సంభవించిన కరవుపై మాట్లాడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాల నుంచి కరవు రాష్ట్రంలో విలయతాండవం చేస్తున్నది. నేను ముఖ్యమైన సూచనలు మాత్రం చేయదలచుకున్నాను. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు, రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల్లో అతి ముఖ్యమైనవి. అయితే ఆ రెండు జిల్లాలు వెనుకబడిన జిల్లాలు అనే దాని కన్నా గడచిన కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిన జిల్లాలు అని నేను మనవి చేస్తున్నాను. ఎందుకంటే ఆ జిల్లాలలో నదులు కాని, అటవీ సంపద కాని, మినరల్స్ కాని సహజ సంపదలు ఉన్న జిల్లాలు. ముఖ్యంగా వంశధార, నాగావళి, వేగావతి, చంపావతి, జంఝ్యావతి అన్నీ కూడా ముఖ్యమైన నదులే. వీటి మీద గడచిన 30 సంవత్సరాల నుంచి అప్పుడున్న ప్రభుత్వం దృష్టి పెట్టకుండా నిర్లక్ష్యం చేసి ఇవ్వాళ వెనుకబడిన మాట వాస్తవం.

అయితే మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కాంగ్రెస్ వారు మాట్లాడుతూ మీరు వచ్చిన తరువాత ఒక ఎకరానికి నీరు ఇచ్చారా అని మాట్లాడడం జరిగింది. తెలుగు దేశం ప్రభుత్వం వచ్చాక ఆంధ్ర, వెంగళరాయసాగర్, మద్ది వలస ప్రాజెక్టులు

నిర్మించింది.   మద్దివలస 1974 లో పెంగళరావు గారు పునాది రాయి వేశారు.  పెంగళరాయసాగర్ ప్రాజెక్టుకు 1976 లో ఫౌండేషన్ వేశారు.  ఆంధ్ర 1978 లో ఫౌండేషన్ వేశారు.  ఈ మూడిటిని కూడా చంద్రబాబు నాయుడు గారు వచ్చాక, తెలుగు దేశం హయాములో పూర్తి చేసి నీరు నిడుదల చేయడం జరిగింది.  ఆ రెండు జిల్లాల్లో శాశ్వతంగా కరవు నివారించడం కోసం కొన్ని సూచనలు మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.  దానిలో మొట్టమొదటిది తోటపల్లి రిజర్వాయర్. అధ్యక్షా, మీకు తెలుసు. ఈ తోటపల్లి రిజర్వాయర్ గురించి నాలుగు సార్లు ఈ అసెంబ్లీలో చెప్పడం జరిగింది.  విజయనగరం జిల్లాలో తోటపల్లి గ్రామం దగ్గర ఒక రెగ్యులేటర్ 1908 లో నిర్మించడం జరిగింది.  అది కట్టి 100 సంవత్సరాలపైన కావడం వల్ల పడిపోవడానికి సిద్ధంగా ఉంది.  ఎలాగూ రెగ్యులేటర్ కట్టాలి కాబట్టి దానికి బదులు రిజర్వాయర్ కమ్ బ్యారేజ్ కడితే అదనంగా 1.60 లక్షల ఎకరాలకు సాగునీటికి, తాగునీటికి లభిస్తుంది.  ఇది చాలా చక్కగా అతి చౌకగా ఈ రాష్ట్రంలో నిర్మించే ప్రాజెక్టు అవుతుందని నేను మీకు మనవి చేస్తున్నాను.  దీని వల్ల విజయనగరం జిల్లాలో పది మండలాల్లో, 5 నియోజక వర్గాలలోని 155 గ్రామాలకు, అలాగే 62 వేల ఎకరాలకు, అలాగే శ్రీకాకుళం జిల్లాలోని 7 మండలాలకు, 4 నియోజక వర్గాలలోని 132 గ్రామాలలో 67 వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు ద్వారా నీరు లభిస్తుంది.

ఉ.10.40

దీనికి అన్ని రకాల క్లియరెన్స్‌లు అయిపోతున్నాయి.  ఉభయ రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య అంగీకారం కుదిరింది.  దీనికి ఏరకమైన అభ్యంతరం లేదు.  దీన్ని వెంటనే ప్రారంభించ గలుగుతే ఒక లక్షా 84 వేల ఎకరాలకు సాగునీరు మరియు త్రాగునీరు దొరుకుతుందని మనవి చేస్తున్నాను.  జంజావతి రిజర్వాయర్  24,640 ఎకరాలకు సాగునీటిని సమకూర్చగల ప్రాజెక్ట్ .  దీని పనిని త్వరగా ప్రారంభిస్తే బాగుంటుంది.  వేగావతి మీద పెదగడ్డ రిజర్వాయర్ క్లియరెన్స్ కొరకు వున్నది.  దీనికి రు. 31 కోట్లు కావలసి వుంటుంది.   తద్వారా 15 లేదా 16 వేల ఎకరాలకు సాగునీరు వస్తుంది.  అతిముఖ్యమైన తోటపల్లి రిజర్వాయర్ సర్వే అయిపోయింది.  సాయిల్ టెస్ట్ కూడా అయిపోయింది.  సిడబ్ల్యుసి క్లియరెన్స్ కూడా మరొక నాలుగైదు రోజుల్లో రావడానికి సిద్ధంగా వుంది.  నా నియోజకవర్గంలో నారాయణపురం ఆనకట్ట వుంది.  దాన్ని మోడ్రనైజ్ చేసి  రెండు టియంసిల నీటిని రిజర్వ్ చేసే కెపాసిటీతో కట్టగలుగుతే 19 వేల ఎకరాల ఎస్యూర్డ్ ఆయకట్ మాత్రమే కాకుండా అదనంగా మరొక 6 వేల ఎకరాల ఆయకట్ వచ్చే అవకాశం వుంది.  తప్పకుండా ఈ నాలుగు ప్రాజెక్ట్‌లను పూర్తి చేయవలసిందిగా కోరుతున్నాను.  తద్వారా మా జిల్లాలో కొంతవరకైనా శాశ్వత కరువు నివారణ చేయడానికి అవకాశం వుంటుందని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. తప్పకుండా ఈ అంశాలపై దృష్టిని సారించాలని విన్నవించుకుంటూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. పి.  కొండారెడ్డి(మార్కాపూర్):  అధ్యక్షా, ప్రకాశం జిల్లా ఏర్పడి దాదాపు 33 సంవత్సరాలు కావొస్తున్నది.  నెల్లూరు జిల్లాలోని కొంతభాగం, గుంటూరు జిల్లాలోని కొంతభాగం, కర్నూలు జిల్లాలోని కొంత భాగం కలిపి, పూజ్యులు గౌరవనీయులు, అప్పటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి గారు 1970 సంవత్సరంలో ప్రకాశం జిల్లాను ఏర్పాటు చేశారు.  ప్రకాశం జిల్లాలోని ఆమూడు ప్రాంతాలు నాటి నుండి నేటివరకు కూడా వెనుకబడే వున్నాయి.  ఒంగోలు ప్రాంతం నీటికొరకు నాగార్జునసాగర్ మీద ఆధారపడుతోంది.  కందుకూరు, మార్కాపూర్ డివిజన్ నిరంతరం కరువుతో బాధపడుతున్నాయి.  గత పది సంవత్సరాలుగా ఆ ప్రాంతాలలో మంచినీటికి యిబ్బంది కలుగుతోంది.  మార్కాపూర్ డివిజన్, గిద్దలూరు, కొంపల్లి నియోజకవర్గం, దర్శి, ఈ నియోజకవర్గాలన్నింటిలో మంచినీటికి, సాగునీటికి, పశుగ్రాసానికి చాలా యిబ్బందికరమైన పరిస్థితులు వున్నాయి.  ఈ వెనుకబడిన ప్రాంతాల ప్రయోజనాల కొరకు 1996 మార్చ్ 7వ తేదీనాడు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు.  దాదాపు 8 సంవత్సరాలయింది.  శంకుస్థాపన బోర్డ్ వుందేతప్ప పనులు జరగలేదు. ఇది రు. 1400 కోట్ల ప్రాజెక్టు.  బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రు. 4 కోట్లో, రు. 5 కోట్లో పెడుతున్నారు.  ఈ సంవత్సరం కూడా రు. 5 కోట్లు పెట్టారు.  ఈ ఎనిమిది సంవత్సరాల్లో రు. 20 కోట్లు ఆ ప్రాజెక్టుపై కేటాయించినా ఖర్చు మాత్రం చేయలేదు.  ఈ

ప్రాజెక్టుపై ఈ ప్రభుత్వానికి కానివ్వండి, ప్రత్యేకించి ఈ ముఖ్యమంత్రికి కానివ్వండి అభిమానం వున్నట్లుగా కనబడదు. 1996లో పార్లమెంట్ ఎన్నికల కోసం శంకుస్థాపన చేసిన ప్రాజెక్టుగా అనుకోవలసి వస్తోంది. నిజంగా ఈ ప్రాజెక్టును కట్టాలనే వుద్దేశం వున్నట్లుగా కనబడడం లేదు. ప్రకాశం జిల్లాలో సోదర శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ వారు కూడా వున్నారు. దామరచెర్ల ఆంజనేయులుగారు, మంత్రిగారు వున్నారు. ప్రతిసారి ఎలక్షన్స్ సందర్భంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెబుతున్నారే గాని పూర్తి చేయాలనే వుద్దేశం గాని పాలసీ గాని ఈ ప్రభుత్వానికి లేదు. ప్రధానంగా మార్కాపూర్ ప్రాంతంలో మూడు నదులున్నాయి. గుండ్లకమ్మ ఎండిపోయి సుమారు 8 నెలలు అయింది. మార్కాపూర్‌లో 58 వేల జనాభా, 38 వేలమంది ఓటర్లు వున్నారు. మెయిన్ వాటర్ సోర్స్ గుండ్లకమ్మ ఎండిపోయి 8 నెలలు అయింది. ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు 400 అడుగుల లోతుకు పోయాయి. బోర్ వెల్స్ వేసినా పని చేసే పరిస్థితి లేదు. నాగార్జున సాగర్ నుండి రు. 30 కోట్లతో నాగార్జున సాగర్ నుండి నీటిని తెచ్చే ప్రాజెక్టును టేకప్ చేస్తే తప్ప మార్కాపూర్ పట్టణానికి మంచినీరు రాదు.త్రిపురాంతకం, పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం , ఈ మూడు మండలాలలో త్రాగునీటిలో ఫ్లోరిన్ కంటెంట్ వుంది. రు. 24 కోట్లతో పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్ ప్రభుత్వానికి ఒక ప్రతిపాదన యిచ్చింది. శాశ్వతంగా మంచినీటి సమస్య పరిష్కారం కావాలంటే ఆ సుచనను అమలుచేయాలని కోరుతున్నాను. ఫాడర్ విషయం వుంది. ప్రకాశం జిల్లాలోని 22 మండలాల్లో పశుగ్రాసం లేదు. మంచినీటికి కటకటగా వుంది. ఫాడర్ విషయంలో అడవి గడ్డిని తెచ్చుకోండని అంటున్నారు. ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం యివ్వలేదు. శాశ్వతంగా రైతులు గడ్డి తెచ్చుకోవడం కోసం డబ్బు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. పేదలు వలసలు పోతున్నారు. చేయడానికి పనులులేవు. దయచేసి శాశ్వత కరువు నివారణ పనులు ప్రకాశం జిల్లాలో చేపట్టవలసిందిగా కోరుతున్నాను. మా ఏరియాలోని మెట్ట ప్రాంతాలలో వ్యవసాయ బావులు వున్నాయి. వాటి క్రింద నిమ్మ, చినీ తోటలు వున్నాయి. 400, 500 అడుగుల లోతుకు తవ్వినా బావులలో నీరులేని పరిస్థితి వుంది. విద్యుత్ విషయంలో కూడా చాలా యిబ్బందులు వున్నాయి. లో వోల్టేజ్ సమస్య వుంది. ఇందువల్ల రైతులు ఎంతో యిబ్బందిపడుతున్నారు. ఎక్కువ ట్రాన్స్‌ఫార్మర్స్, సబ్ స్టేషన్స్ యిచ్చి మార్కాపూర్ డివిజన్‌కు సహాయం చేయాలని కోరుతున్నాను. ప్రకాశం జిల్లాలో శాశ్వత కరువు నివారణకు వెలిగొండ ప్రాజెక్టు చాలా ముఖ్యం . సాగు నీరు, త్రాగునీరు కోసం యిబ్బంది పడుతున్నందున వెలిగొండ ప్రాజెక్టును వెంటనే టేకప్ చేయాలని కోరుతూ, ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డాక్టర్ డి. శివరాం(కందుకూరు): అధ్యక్షా, ప్రకాశం జిల్లాలో కరువు పరిస్థితి మరీ ఎక్కువగా వుంది. నేను తమ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. సాధారణ వర్షపాతం కంటే ఈ సంవత్సరం ప్రకాశం జిల్లాలో వర్షపాతం 50 నుండి 60 శాతం వరకు తక్కువగావుంది. క్రాప్ ఔట్ పుట్ కూడా 50 నుండి 60 శాతం వరకు తక్కువగా వుంది. ముఖ్యంగా కందుకూరు, కొండపి, కావలి ప్రాంతాలలో నవంబర్, డిసెంబర్ ప్రాంతాలలో కొంతవరకు వర్షాలు పడ్డాయి. దాన్ని చూసి రైతులు పంటలు వేశారు. 25 నుండి 50 శాతంవరకు తక్కువగా అయినా పంట చేతికి వచ్చే అవకాశం వుంది. రిజర్వాయర్‌లో వాటర్ లెవెల్స్ బాగా తగ్గినందువల్ల లిఫ్ట్‌ల ద్వారా, బోర్స్ ద్వారా తీసుకొని పండించుకోవడం కోసం, ముఖ్యమంత్రిగారు గతంలో ఒంగోలు వచ్చిన సందర్భంగా రిక్వెస్ట్ చేశాము. సేవ్ ది క్రాప్ క్రింద కొంత పర్సెంట్ వాటర్ రైతులకు యిస్తే లిఫ్ట్ చేసుకొని పంట సేవ్ చేసుకునే పరిస్థితి వుందంటే, ఆనాడు ముఖ్యమంత్రిగారు దయతో అంగీకరించారు. దాన్ని వీలైనంత స్పీడప్ చేయవలసిందిగా కోరుతున్నాను. ప్రకాశం జిల్లా పేరుకు కోస్తా జిల్లా అయినా అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాల తరువాత అమిత దరిద్రంలోను, అమిత కరువులోను ఎప్పుడూ వుండే జిల్లా అనే విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు ఏవిధంగానైతే స్పెషల్ ప్యాకేజ్‌యిస్తున్నారో, అదే విధంగా ప్రకాశం జిల్లాకు కూడా స్పెషల్ ప్యాకేజ్ యిచ్చి , మంచినీటి పరిస్థితులను , సాగునీటి పరిస్థితులను మెరుగుపర్చవలసిందిగా కోరుతున్నాను. ఇందువల్ల కొంతవరకు వలసలు కూడా నిరోధించవచ్చు. రాబోయే రోజుల్లో మంచినీటిసమస్య తీవ్రతరమయ్యే పరిస్థితులు వున్నాయి. మా జిల్లాలో స్పెషల్ సీజన్ వుంది. రమారమి ఆగస్ట్ తరువాతనే వర్షాలు పడే సూచనలు వున్నాయి. రాబోయే 4, 5 నెలల్లో అధిక నిధులను కేటాయించి మంచినీటి విషయంలో ప్రజలను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

ఉ.10.50

అలాగే పవర్ విషయంలో కూడ నిరాటంకంగా 9 గంటలు పాటు రాబోయే ఒక నెల రోజుల పాటు పవర్ ఇవ్వగల్గితే, ఇప్పుడు ఉన్న పంటలను కొంతవరకు కాపాడుకోగలిగే అవకాశం ఉంటుంది. అలాగే మా జిల్లా క్రానిక్ డ్రాట్ ఏరియా. కాబట్టి స్వజలధార లేదా పైలట్ ప్రాజెక్టు ద్వారా కాని మంచి నీటి సదుపాయం కలుగచేయగల్గితే మా ఏరియాకు హెల్ప్ చేసినట్లవుతుంది. నీరు–మీరు కార్యక్రమం ద్వారా కాని, డిపిఎపి ద్వారా గాని చేపట్టిన పథకాల ద్వారా చాల వరకు ఎక్స్‌ట్రా బెనిఫిట్స్ ఇప్పటికే కనపడుతున్నాయి. కాబట్టి దానిని ఇంకా ఎక్కువగా మా జిల్లాకు ఇస్తే బాగుంటుంది. మా ప్రాంతానికి పెద్ద పెద్ద రిజర్వాయర్లు వచ్చే అవకాశం లేదు. ఎందుకంటే మంచి పెద్ద నదులు ఏవీ లేవు, పేరుకు మాత్రం వెలుగొండ చెపుతున్నాం . ఇప్పుడే సోదరుడు కొండారెడ్డి చెప్పడం జరిగింది. వారు జిల్లాకు కావలసింది ఏదో అడగకుండా, ఏవో రాజకీయాలు మాట్లాడారు. మధ్యలో అయిదు సంవత్సరాలు తప్ప దాదాపు 30, 35 సంవత్సరాలపాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఏనాడు వారు వెలుగొండ ప్రాజెక్టు గురించి మాట్లాడిన పాపాన పోలేదు. ఈ రోజు ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని చెపుతున్నారు. రాజకీయాలను ప్రక్కన పెట్టి జిల్లాకు కావలసింది ఏదో ప్రభుత్వాన్ని అడిగి తీసుకోవలసిందిగా అందరినీ కోరుతున్నాను.

ఎన్.టి.రామారావుగారి ప్రభుత్వంలో జయప్రకాష్ నారాయణ గారు కలెక్టరుగా ఉన్నప్పుడు లిఫ్ట్ ఇరిగేషన్, చెక్‌డ్యామ్‌లను ఎక్కువగా నిర్మించినందువల్ల ప్రకాశం జిల్లాకు కొంత వరకు హెల్ప్ జరిగింది. అదే పద్ధతిలో ఇరిగేషన్ మంత్రిగారిని ముఖ్యమంత్రిగారిని కోరుకొంటున్నాను మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా. మా దగ్గర చిన్న చిన్న రివ్యుల్యూట్స్ ఉన్నాయి. వర్షా కాలంలో మాత్రం విపరీతమైన వరద వస్తుంది. ఆ వచ్చిన నీళ్లను కాపాడుకోగల్గితే కొంతవరకు ఈ కరవు పరిస్థితి నుండి బయట పడే అవకాశం ఉంటుంది. అలాగే నా నియోజకవర్గంలో "అత్తా కోడళ్లు " అనే రెండు చెరువులున్నాయి. ఇందులో ఒకటి అయిన మోపాడు చెరువుకు సెపరేట్ ఛానల్ ఇవ్వమని మేము చాల కాలం నుండి ప్రభుత్వాన్ని కోరుతున్నాం . అది వచ్చినట్లయితే మంచి నీటి సమస్య తగ్గే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా రమారమి రెండు వేల ఎకరాలు ఎక్స్‌ట్రాగా సాగు అయ్యే అవకాశం ఉంటుంది. ఇందులో దాదాపు 800 ఎకరాలు ఎస్.సి. రైతులే సాగు చేసుకొంటున్నారు. వారికి ఇది ఉపయోగపడుతుంది. అట్లాగే మన్నేరు రివర్ మీద నాలుగు ప్రాజెక్టులున్నాయి. అందులో రెండు నెల్లూరు జిల్లాలోనూ, రెండు ప్రకాశం జిల్లాలోనూ ఉన్నాయి. అక్కడ వర్షపాతం తక్కువగాను, ఎక్కువ ప్రాజెక్టులు కట్టినందువల్లన క్రింద ఉన్న ప్రాజెక్టుల్లోకి నీరు రావడం లేదు. ప్రక్కనే ఉప్పుటేరు రెగ్యులేటరీ కూడ ఉంది. వర్షం వచ్చినపుడు అందులోకి విపరీతంగా ఫ్లో వచ్చి, మొత్తం నీరంతా సముద్రంలోకి పోతున్నది . దానికి ఒక సెపరేట్ సప్లయ్ ఛానల్ పెట్టి మన్నేరులోకి ఇవ్వగల్గితే కొంత హెల్ప్‌ఫుల్‌గా ఉంటుంది. మన్నేరు మీద ఉన్న నాలుగు ప్రాజెక్టులూ మంచినీటితో నిండే అవకాశం ఉంటుంది. ఇటీవలనే మనం సెంట్రల్ బడ్జెట్, స్టేట్ బడ్జెట్ చూశాం . ఈ విషయంలో రైతులందరికీ కొంత నిరుత్సాహం కల్గింది. 70 శాతం రైతులు ఉన్న ఈ రాష్ట్రంలో మనం వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వలేదనే అభిప్రాయం అక్కడక్కడ వినిపిస్తున్నది. నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను వ్యవసాయ రంగానికి ఎక్కువ నిధులు కేటాయించమని. అవసరమైతే మిగతా రంగాలకు తగ్గించి అయినా వ్యవసాయ రంగానికి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా ఇప్పుడు ఈ కరవు కాలంలో వచ్చిన పంట ఒక్క పొగాకే. మొన్ననే పొగాకు రైతు ప్రతినిధులను ముఖ్యమంత్రిగారి దగ్గరకు, వ్యవసాయ శాఖ మంత్రిగారి దగ్గరకు తీసుకొని వచ్చినపుడు రాజకీయాలకు అతీతంగా అందరూ ఎంతో కొంత సహాయం చేయవలసిందిగా కోరినపుడు, అందుకు ముఖ్యమంత్రిగారు ముందుకు వచ్చి సహాయం చేయడమయింది. కాబట్టి ఇక ముందు కూడ పొగాకు పంట విషయంలో రేట్స్‌ను స్టెబిలైజ్ చేసేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. వెలుగొండ ప్రాజెక్టుకు సి.డబ్ల్యు.సి. క్లియరెన్స్ రావడానికి కొంత టైమ్ పడుతుంది. కాబట్టి అప్పటిలోగా బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు నిర్మించుకోవలసి ఉంది. ఎప్పుడూ కరవుకు గురయ్యే మార్కాపురం, ఎర్రగొండపాలెం, కంభం, కనిగిరి ప్రాంతాలు శాశ్వత కరవు మండలాలు . అక్కడ సాగునీరు, త్రాగు నీరు అందించాలంటే వట్టిపాడు, సుంకేశుల వద్ద మూడు బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ప్రభుత్వం ఇప్పుడు వెలుగొండకు కేటాయించిన 5 కోట్ల రూపాయాలు కాకుండా ఇంకా ఎక్కువ నిధులు కేటాయించి, ముందు బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు పూర్తి చేసుకోగల్గితే రాబోయే కాలంలో నీటి ఎద్దడి తగ్గుతుంది. అలాగే చిన్న చిన్న ప్రాజెక్ట్సు ఉన్నాయి. ఒక ప్రక్క రామతీర్థం జలాశయం, మల్లవరం ప్రాజెక్టు, కొన్ని మేజర్ చెక్‌డ్యామ్స్ నిర్మాణ ఆవశ్యకత గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లాం . వాటన్నింటిని వీలైనంత త్వరగా పూర్తి చేయగల్గితే రాబోయే సంవత్సరాల్లో ప్రకాశం జిల్లా ప్రజానీకాన్ని కరవు నుండి కొంతవరకు కాపాడే అవకాశం ఉంటుంది. గత సీజన్‌లో సీడ్స్ సబ్సిడీ ఇచ్చి ప్రభుత్వం రైతులందరినీ ఆదుకొన్నది. దాని వల్ల శనగలు, మినుములు, ప్యాడీ పంటలను కొంతవరకు పండించుకోగలిగాము. ఆ విషయంలో రైతులందరూ ఎంతో ఆనందంగా ఉన్నారు. అయితే నేను మీ ద్వారా మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరేదేమిటంటే, దీనికి ఒక శాశ్వతమైన మెషినరీ పెట్టి ఎప్పటికప్పుడు రైతులకు మంచి విత్తనాలను, మీరు వ్యాపార ధోరణిలో కాకుండా, సప్లయ్ చేయగల్గితే రైతులు ఎప్పుడూ మీకు కృతజ్ఞులై ఉంటారు. అదే విధంగా రూరల్ వాటర్ సప్లయ్ మీద కూడ ఎక్కువగా స్ట్రెస్ ఇవ్వవలసి ఉంటుంది. ఫుడ్ ఫర్ వర్క్ కింద చాల వరకు పనులను రూరల్ ఏరియాల్లోనే చేస్తున్నాం, కాని మున్సిపాల్టీల్లో చేయడం లేదు. మున్సిపాల్టీలు కూడ కరవు బారిన పడినవి ఉన్నాయి. కందుకూరు లాంటి చిన్న చిన్న మున్సిపాల్టీలకు ఎలాంటి సహాయం చేయని పరిస్థితి ఉంది. ఇప్పుడు ఒక్కొక్క మున్సిపాలిటి పరిధిలో ఏడెనిమిది పల్లెటూర్లు కూడ చేరి ఉంటాయి. అక్కడ కూడ వ్యవసాయం మీద ఆధారపడిన రైతులు ఎక్కువగా ఉన్నారు. కాబట్టి ఫుడ్ ఫర్ వర్క్ కింద చేపట్టిన కార్యక్రమాలను కొంత వరకు మీరు మున్సిపాల్టీల్లో కూడ తీసుకొనిపోగల్గితే వారికి కూడ సహాయం చేసిన వారమవుతాం . కాబట్టి ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ''సేవ్ ది క్రాప్ '' అనే కార్యక్రమం గురించి ప్రామిస్ చేశారు. అది ప్రాసెస్‌లో ఉందని, ముఖ్యమంత్రిగారు ఇంతకు ముందే కలెక్టరుకు ఆర్డర్స్ జారీ చేసినట్లు తెలిసింది. ఆ పథకం రాష్ట్రం అంతా కవర్ కావాలని కోరుకుంటున్నాను.

ఇక ఫాడర్ విషయానికి వస్తే అధ్యక్షా, ఫాడర్‌ను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి సరఫరా చేసే సందర్భంగా ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ ఇవ్వగల్గితే కొంతవరకు రైతులకు సహాయం చేసినట్లవుతుంది.

ముఖ్యంగా మూడు విషయాల మీద స్ట్రెస్ ఇవ్వవలసిన అవసరం ఉంది. రాబోయే నెల రోజుల వరకు నిరాటంకంగా 9 నుండి 10 గంటలపాటు పవర్ స్లయ్ చేయాలి. అదే విధంగా మంచి నీటి స్కీమ్‌లకు కూడ పవర్ సప్లయ్ చేయవలసి అవసరం ఉంది. అదే విధంగా రైతులకు ఇచ్చిన అప్పులను రీ-షెడ్యూల్ చేయాలి. దానిని ప్రభుత్వం అనౌన్స్ చేసింది కాని, క్రింది స్థాయిలో అది అమలు జరగడం లేదు. అదే విధంగా మైనర్ ఇరిగేషన్ కింద చెక్‌డ్యామ్స్ మరియు బ్యాలన్సింగ్ రిజర్వాయర్లు ఎక్కడెక్కడ అవసరం ఉంటుందో వాటిని నిర్మించాలి. అదే విధంగా సప్లయ్ ఛానల్స్‌ను బాగు చేసి వేస్ట్‌గా పోయే వాటర్‌ను అన్ని చెరువులు నింపేందుకు ఉపయోగించుకొనే విధంగా చర్యలు తీసుకోవాలి. ప్రకాశం జిల్లాకు సంబంధించినంతవరకు మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

అదే విధంగా వాస్తవానికి మేము పాత నెల్లూరు జిల్లా వాళ్లం . అయితే మమ్మల్ని తీసుకొని వచ్చి ప్రకాశం జిల్లాలో కలిపారు. మమ్మల్ని దయచేసి కోస్తా ప్రాంతంలో కలుపవద్దు . ఆనాడు గుంటూరు, కర్నూలు జిల్లాల నుండి కూడ కొన్ని ప్రాంతాలను తీసుకొని వచ్చి ప్రకాశం జిల్లాగా చేశారు. మమ్మల్ని ప్రత్యేకంగా బాగుచేస్తామని చెప్పి, ప్రకాశం జిల్లాగా ఏర్పాటు చేశారు. కాని పూర్తిగా మా జిల్లా వెనుకబడిపోయింది. ఇంతవరకు ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏమి చేయలేకపోయింది. ఇప్పుడు ఈ ప్రభుత్వం నుండి అయినా మేము కోరుకొంటున్నాం, అనంతపురం , మహబూబ్‌నగర్ జిల్లాలకు ప్రభుత్వం ఏ విధంగాఅయితే ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించిందో, అదే విధంగా మా ప్రకాశం జిల్లాకు కూడ ప్రకటించాలని కోరుతున్నాను. ఇటువంటి కరవు పరిస్థితులో మా జిల్లా ప్రజానీకాన్ని ఆదుకొనేది ఒక్క చంద్రబాబునాయుడుగారే అనే విశ్వాసం ప్రజల్లో ఉంది. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకుని, తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఉ. 11.00

ఇది మీరు చేసిన నాడు రాబోయే 25 ఏళ్లకు కూడా రాష్ట్ర ప్రజలందరూ మిమ్మల్నే నాయకుడిగా భావిస్తారని మనవి చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ బి. నారాయణరెడ్డి (అనంతపూర్):- అధ్యక్షా, కరువు గురించి ఈ రోజు దాదాపు అసెంబ్లీలో ప్రతి శాసనసభ్యుడూ చెప్పడానికి ఈ సంవత్సరం మాత్రమే అవకాశం కలిగింది. ముఖ్యంగా మా జిల్లా లో మొదటి నుంచి వర్షాలు లేకుండా దేశంలోనే అత్యంత తక్కువ వర్షపాతం ఉన్న జిల్లాగా మారింది. ఇంతవరకూ మా జిల్లాలో ఉన్నటువంటి 18 లక్షల ఎకరాలలో కేవలం 80 వేల ఎకరాలకు మాత్రమే హెచ్ఎల్సి ద్వారా నీళ్లు అందుతున్నాయి. అది కూడా 150 కిలోమీటర్ల పొడుగు ప్రవహించి 80 వేల ఎకరాలకు మాత్రమే పారడానికి ఉన్న ఈ పరిస్థితులలో ఇరిగేషను కంటే ముందు అన్ని ప్రాంతాలకు త్రాగడానికి నీరు అవసరం కాబట్టి, ఆ రోజు హెచ్ఎల్సి ప్రారంభించడం జరిగిందని గమనించవలసివున్నది.

ఈ రోజు సర్కారు ప్రాంతంలో ఆరోజు బ్రిటిషు ప్రభుత్వం ఉన్నపుడు సర్ ఆర్థర్ కాటన్ గారు కృష్ణా బ్యారేజీ కట్టి, సర్కారు ప్రాంతంలో రైతులు నీటి వినియోగాన్ని గురించి వారు తెలుసుకునే పరిస్థితి కల్పించారు. కృష్ణా బ్యారేజీ కట్టినందు వల్ల ఆ నీటి వల్ల ఎంత అభివృద్ధి చెందవచ్చో ఆ పరిస్థితులు బ్రిటిష్ పాలనలో వారికి తెలిసింది. ఆ కోవలోనే వారు అభివృద్ధి చెందేక కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చాక నాగార్జున సాగరు ప్రాజెక్టు కట్టినపుడు, దాని ఆయకట్టు ఏ ప్రాంతం అవుతుందని తెలుసుకున్న తర్వాత అక్కడ కూడా తక్కువ ధరకు భూములు కొని, వ్యవసాయం అభివృద్ధి చేసుకోడానికి అవకాశం, అనుభవమూ కలిగిన రైతులు ఆ ప్రాంతంలో భూములు కొన్నారు. ఆ విధంగా అక్కడ ఆర్థిక పురోగతి బాగా పెరిగింది.

కాని ఈ రోజు మా జిల్లాలో ఇప్పటి వరకూ కొన్ని ఇళ్లల్లో దోసె గాని, ఇడ్లీ గాని చేసుకునే అవకాశాలు కూడా లేని వెనుకబడిన కుటుంబాల వారు ఇప్పటికీ ఉన్నారు. ఈ రోజు హైదరాబాదులో గాని, విజయవాడలో గాని, విశాఖపట్నంలో గాని ఒక స్థాయి వారు రూ.25 నుంచి రూ.30 వెచ్చించి కాఫీ తాగగలిగిన స్థాయికి ఎదిగితే, మా ప్రాంతంలో రూ.2 లతో రూ.1.50 పెట్టి బెల్లం కొనుక్కుని, 20 పైసల కాఫీ పొడి, 30 పైసల పాలతో కాఫీ చేసుకుని నాలుగైదు చెంబులు తాగే పరిస్థితి ఉంది. అక్కడ వారు తాగే కాఫీ ఇక్కడ 15 మంది వరకూ తాగే ఆర్థిక పరిస్థితిలో ఉన్నాము. దయచేసి బాగా గమనించండి. మా ప్రాంతంలో ఇడ్లీ, దోసె, కాఫీ వంటి టిఫిన్స్ కూడా చేసుకోలేని రైతాంగం అనంతపురంలో ఉన్నారు. ఆ విధంగా వారు రాత్రి మిగిలిన చద్దెన్నం తిని పొలాలకు పోయే పరిస్థితి. ఈరోజు ఇటువంటి పరిస్థితి కలగడానికి వ్యవసాయంలో గిట్టుబాటు లేక, చేసుకున్న అప్పులు తీర్చలేక, పశువులకు మేత కూడా వేయలేని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి మా జిల్లాలో ఉంది. చేయడానికి ఏ పని లేక, ప్రతి కుటుంబంలోని వ్యక్తులూ ఏ విధంగా బ్రతకాలనే ఆలోచనతో ఉన్న పరిస్థితులలో బావుల ద్వారా గాని, బోర్లద్వారా గాని వ్యవసాయం చేసుకుంటున్నారు.

ఆ పరిస్థితులలో స్పెషల్ ప్యాకేజీ అని రూ.350 కోట్లకు పైగా ఫైనాన్సు చేస్తామన్నారుగానీ దాని నుంచి ఎలాంటి ప్రతిఫలమూ ఇప్పటి వరకూ రాని పరిస్థితి ఉంది. సభ్యులు శివరాం గారు తమ జిల్లాకు కూడా ఇటువంటి ప్యాకేజీ కావాలని కోరారు. నేను కోరేది దయచేసి ఇది వారికే ఇవ్వండి. మాకు ప్యాకేజీ అవసరం లేదు. రైతుకు కావలసింది నీటి వసతి కల్పించడం, ఉన్న నీటిని వినియోగించుకోవడం, డ్రిప్ ద్వారా 90 శాతం ప్రతి వ్యక్తికి వచ్చేలా దయచేసి కలగజేయండి. మాకు వంద కోట్లు, 150 కోట్లా డబ్బు అవసరం లేదు. కావలసింది రైతు అడిగినపుడు తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం కలగజేయండి. స్ప్రింక్లర్సు కలగజేయండి. మా జిల్లాలో ఈనాడు ఒక్క మైనర్ ఇరిగేషను గాని, మేజర్ ఇరిగేషను గానీ, చివరకు చిన్న చెక్ డ్యాంని గానీ కట్టే పరిస్థితి లేదు. తక్కువ వర్షపాతం ఉన్న మా జిల్లాలో చెక్ డ్యాం కట్టాలంటే కాస్ట్ బెనిఫిట్ రేషియో అనేటటువంటిది

తీసుకున్నపుడు ఆ రిటరన్స్ లేకుండా ఉన్నపుడు ఒక చెరువు కూడా శాంక్షను చేయడానికి అవకాశం లేదు. దయచేసి, మీ దృష్టికి తెస్తున్నాను. ఇంతకు ముందు కృష్ణదేవరాయలు కట్టిన చెరువులలో ,గత ప్రభుత్వం కట్టించిన కడ్డెకుర్తి, ఎల్లనూరు బ్రీచ్ క్లోజ్ చేయడానికి దాదాపు 10 సంవత్సరాలు అయినప్పటికీ, కాస్ట్ బెనిఫిట్ రేషియో వర్కవుట్ కాలేదనే దృష్టితో దానిని ఈనాటి వరకూ కూడా టేకప్ చేయలేదు. వెంగళరావు గారు ఉన్నపుడు మా జిల్లాకు ఇరిగేషనులో కాస్ట్ బెనిఫిట్ రేషియో 100 శాతం ఉంటే 150 శాతం ఇవ్వమని అనంతపురానికి జీఓ ఇప్పించారు. ఇప్పుడిక్కడ ఇరిగేషను మినిస్టరు గారున్నారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికీ ఆ కాస్ట్ బెనిఫిట్ రేషియో మా జిల్లాకు అవకాశం ఉన్న ప్రాంతాలలో కూడా దాదాపు 6 సంవత్సరాల నుంచి ఏ విధమైన కార్యక్రమాలూ చేయలేదు. నేను శాసనసభ్యుడినై 3 సంవత్సరాలైంది. అప్పటి నుంచి కూడా కాలేదు. దాదాపు ఆ పరిస్థితిని అవగాహన చేసుకుని, వర్షం 10 సంవత్సరాలకో, 8 సంవత్సరాలకో వచ్చినపుడు ఆ నీటిని వినియోగించుకోడానికి చిన్న చెరువులు గాని, చెక్ డ్యామ్సు గాని కట్టడానికి అవకాశం కలగజేసే పరిస్థితి కల్పించాలని, జీఓ ల ద్వారా కాస్ట్ బెనిఫిట్ రేషియోలను మా జిల్లాకు ఎత్తివేయాలని కోరుతున్నాను. అలాగే ఏ చెరువులు కట్టడానికి ఎస్టిమేట్ చేసినా ఈ స్కీమ్సు రావడం లేదు. దయచేసి, బాగా గమనించండి. బ్రీచ్ క్లోజ్ చేసేటప్పుడు ఈ రేషియో ఇంప్లిమెంటు చేయాలన్నది ఈ కడ్డెకుర్తి, ఎల్లనూరుల్లో రాలేదు.

ఉ. 11 . 10

అన్ని ఇతర ప్రాంతాలలోనూ బ్రీచెస్ క్లోజ్ చేసినా, మా జిల్లాలో గత 10 సంవత్సరాల నుండి బ్రీచెస్ క్లోజ్ చేయలేదు . అత్యంత కరువు పరిస్థితి నెలకొని వున్న మా జిల్లాలో ఈ పరిస్థితి ఉంటే, రాష్ట్రంలో వున్న కరువు పరిస్థితినుండి ప్రభుత్వం ఆదుకుంటుంది అంటే ప్రజలు నమ్మే పరిస్థితి ఏ విధంగా ఉంటుంది . మా జిల్లాలో ఉన్న 14 మంది ఎంఎల్ఏలు కాకుండా మిగిలిన 280 మంది బాగా ఆలోచించాలని కోరుతున్నాను . రెండుపూటల అన్నం తినడానికి మా జిల్లాకు మేము చేసే ప్రయత్నంలో మీరు సహకరించండి . ఎగువప్రాంతం నుండి దిగువ సర్కారుప్రాంతానికి నీళ్లు వచ్చాక అక్కడ రెండుపంటలు పండే పరిస్థితి ఉంది . అందువలన ఒకపంట వెట్ వేసుకుని, రెండవపంట ఆప్రాంతంలో డ్రై వేసుకుని, అందువలన మిగిలిన 10, 15 టిఎంసి డైవర్ట్ చేయడానికి ఎవరూ వద్దు అనే పరిస్థితి ఉండదు . దయచేసి పరిస్థితి ముఖ్యమంత్రిగారు, మిగిలిన శాసనసభ్యులకు మా జిల్లా పరిస్థితి తెలియజేస్తున్నాము . మా జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా 10 టిఎంసి డైవర్ట్ చేస్తామని చెప్పారు . దీనిపై మిగిలిన శాసనసభ్యులందరూ కృషి చేసి 15 టిఎంసి డైవర్షన్‌కు ప్రయత్నం చేయాలి . దానితో మా జిల్లా సస్యశ్యామలం అవుతుంది అని చెప్పడంలేదు . అవకాశం ఉన్న చెరువులలో నీళ్లు నింపుకోడానికి, గ్రౌండ్‌వాటర్ పెంచుకోడానికి ప్రయత్నం చేస్తాము . దీనివలన కనీసం రెండుపూటల తినడానికి అవకాశం ఉంటుంది . త్రాగడానికి ప్రభుత్వం ఎలాగూ చేయడంలేదు అనే ఉద్దేశ్యంతో భగవాన్ సత్యసాయి బాబాగారు దాదాపు రు 230 కోట్లు ఇచ్చి త్రాగునీరు తేవడానికి ప్రయత్నం చేస్తే , ఆ స్కీము ప్రారంభోత్సవం కోసం వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా 3 టిఎంసిల నీళ్లు కేటాయించుతాము అనే మాట చెప్పారు . కనీసం త్రాగడానికి నీళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు అంటే, మా జిల్లాపై, కరువుపై, ప్రభుత్వం చిత్తశుద్ధని శంకించే పరిస్థితికి ప్రజలు వస్తున్నారనే విషయం గమనించాలి . మా ప్రాంతంలో ఏ మనిషి అయినా తలనెప్పి, కాళ్లనెప్పి వచ్చినపుడు – 10 సంవత్సరాలలో 8 సంవత్సరాలు కరువుతో బాధపడుతున్నాము . దానికి అలవాటు పడ్డాము . అదే శాశ్వతం చేయకుండా ఇప్పటికయినా, పిల్లిని ఒక రూములో ఉంచితే భయపడి చెప్పినట్లు వింటుంది . పరిస్థితి మించితే చివరకు ఎదురుతిరిగి పోరాడే పరిస్థితి ఉంటుంది . దయచేసి ఆ పరిస్థితి కలుగజేయవద్దు . మేము కోరే కోరిక సమంజసమైనది కాబట్టి ప్రభుత్వం దీనిపై ఆలోచన చేయాలి . ఏదయితే ప్రకృతి వైపరీత్యాలు, వరదలు వస్తే వెంటనే చాలా కార్యక్రమాలు చేస్తున్నారు . మేము రోజు చనిపోయి ఆర్థికంగా ప్రతి సంవత్సరం కరువు కరువు అని చెబుతున్నా మాపై ఎలాంటి దయదాక్షిణ్యం లేకుండా చేసే పరిస్థితి బాగా గమనించండి . తుఫాను, ప్రకృతి వైపరీత్యాలు వస్తే చర్యలు చేపట్టవద్దు అనడంలేదు . కనీసం అందులో 10వ శాతమయినా మాపై దృష్టిపెట్టి ఎప్పుడూ కరువు కాటకాలతో ఉన్న మమ్ములను దయచేసి ఆదుకోండి . గ్రామీణ ప్రాంతాలలో ఏ వ్యక్తి కూడా ఉండడానికి అవకాశం లేని పరిస్థితి . సుమారు 30, 40 ఎకరాలు

ఉన్న రైతు కూడా గ్రామీణప్రాంతాలు వదిలిపెట్టి ఎక్కడో పట్టణప్రాంతాలలో బాడుగబండ్లు చేసుకునే పరిస్థితి ఉందంటే నీటివసతి లేకపోవడం, మునుముందు నీటికి ముప్పు ఏర్పడుతుందని పూర్వం వ్యవసాయంపై అవగాహన లేకపోవడం తో మా జిల్లా విపరీతమైన కరువు కాటకాలతో అల్లాడుతున్నది . తినడానికి తిండిలేని పరిస్థితి ఏర్పడింది అంటే అది ప్రభుత్వభాధ్యతగా ఆదుకోవాలి . మీరు ఏ పార్టీ అని కాదు . అధికారంలో వున్న ఏప్రభుత్వమయినా వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకుని కరువు నుండి బయటకు తేవడానికి చేయాల్సిన కార్యక్రమం 10 టిఎంసి ల నీళ్లు ఇవ్వడం, త్రాగడానికి 3 టిఎంసి కేటాయించడం, అవసరం ఉన్నచోట చెక్‌డ్యాంలు కట్టించండి, చెరువులు నిర్మించండి . మాకు వున్న చిన్న చిన్న ఏరుల ఆధారంగా సిరీస్ ఆఫ్ చెక్‌డ్యాంలు కడితే చీనీచెట్లు వేసుకోడానికి అవకాశం ఉంటుంది . మాకు తక్కువ ఖర్చుతో బొప్పాయి పంట పండించుకునే అవకాశం ఏర్పడితే కొన్ని వేల ఎకరాలలో వేసుకుంటే మార్కెట్ సౌకర్యం లేనందున పండు 20 పైలు, 30, 40 పైసలకు పట్టణాలకు తెచ్చి రైతులు అమ్ముకునే పరిస్థితి ఉందంటే, అదే పండు పట్టణాలలో కిలో దాదాపు రు 18 నుండి 20 వరకు అమ్మే పరిస్థితి ఉంది . అక్కడ రైతుకు ఏ విధమైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో గిట్టుబాటు ధర రాక రైతు ఆవిధంగా కూడా నష్టపోతున్నాడు . అందువలన మార్కెట్ సౌకర్యం కలిగించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . కిలో రు 3, , 3 1/2 లకు అయినా, రైతుకు గిట్టుబాటు ధర లభించే అవకాశం ఉంది . నిన్న చెప్పాను, పెద్దలు, పూజ్యులు అశోక గజపతి రాజుగారి దృష్టికి ఆకలి గురించి చెప్పాను అంటే వారు ఎంతో గొప్ప కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి . వారికి ఆకలిగురించి , అక్కడి పరిస్థితి గురించి వివరించడానికి చేసే ప్రయత్నంలో ఆకలి గురించి చెప్పాను తప్ప వేరే ఉద్దేశ్యంతో కాదు . కరువు గురించి రిప్లయి ఇచ్చేప్పుడు మా జిల్లాకు ప్రత్యేకించి ప్యాకేజి క్రింద అవకాశాలు ఇచ్చేప్పుడు పనులు మా జిల్లాలో టేకప్ చేసేప్పుడు 10, 15 శాతం కంట్రిబ్యూషన్ అనేది పెట్టవద్దని కోరుతున్నాను . ఇవన్నీ కడుపునిండిన వ్యక్తి చేయగలడు గానీ తినడానికి తిండిలేని మా జిల్లా ప్రజల విషయంలో దీనిని ఎత్తివేయాలి . సెంట్రల్ గవర్నమెంట్ మన కరువు పరిస్థితిపై రైస్ ఉచితంగా ఇస్తే మీరు ఆ కార్యక్రమం చేయడానికి రు 5 గా రైస్ రేటు పెంచారు . అదే రైస్ ఈరోజు రు 8 గా పెంచుతున్నారు . దయచేసి అలాంటి కార్యక్రమాలు చేయవద్దు . వచ్చిన రైస్ సక్రమంగా అధికారపార్టీలో వున్నవారు ఇంతకుముందు చేసిన పరిస్థితిలో వారు ఏ రోజు రాలేదు అనేమాట మీకు చెబుతున్నాను . మీరు ఎక్కడకు రమ్మంటే అక్కడకు రు 30 లక్షలు కాదు, రు 50 లక్షలు పనులు చేయడానికి కూడా తప్పకుండా మీ వెంట వస్తాము .
ఉ.11.20

50 లక్షలు, కాకపోతే ఎంత వీలుంటే అంత ఎక్కువ తేవడానికి, మీతో సహకరించడానికి మేము సిద్ధంగా వున్నాము. నేను దయచేసి చేతులెత్తి మొక్కుతున్నాను, దయచేసి ఆ వచ్చే రైస్‌ను తినవద్దండీ. వాటిని కరువుతో వున్న ప్రజలకూ, రైతులకూ చెందే విధంగా ప్రయత్నం చేద్దాము. అందరమూ ఆ విధంగా ప్రయత్నం చేద్దామని హృదయ పూర్వకంగా కోరుకుంటున్నాను.

డ్రిప్‌కు మాత్రం మా జిల్లాలో 95 శాతం సబ్సిడీ ఇచ్చి కావలసిన ఫెసిలిటీస్‌ను సమకూర్చాలని కోరుతున్నాను. రైతు తనకు తినడానికే తిండి లేకపోతే, తన దగ్గర వున్న పశువులకు మేత ఏ విధంగా వేయగలడు ? తమ నివాసాల దగ్గరే పశువులను కట్టుకుని, తిండి పెట్టలేక వాటికేసి దీనంగా చూసే పరిస్థితులు వున్నాయి. దాదాపు 5, 6 సంవత్సరాల నుంచి ప్రభుత్వం దృష్టికీ, కలెక్టర్ దృష్టికీ తీసుకువస్తున్నా, ఇంతవరకూ ఎక్కడా ఫాడర్ కేంద్రాలను పెట్టలేదు. పశువులకు మేత పెట్టలేక, భయపడి, వాటిని కబేళాలకు అమ్మే పరిస్థితి రాకుండా జిల్లాలో కనీసం 5, 6 పశువుల మేత కేంద్రలను త్వరగా ప్రారంభించాలని, ఎక్కడ అవకాశం వుంటే అక్కడ సెరీస్ ఆఫ్ చెక్ డ్యామ్స్ కట్టడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా మా జిల్లా ఇరిగేషన్ అభివృద్ధి కోసం పారలెల్ కెనాల్ తప్ప వేరే మార్గం లేదు. ఇంత వరకూ ఎన్నో సంవత్సరాల నుంచీ, ఎన్నో సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికీ కూడా పారలెల్ కెనాల్‌ను తీసుకురావడానికి కనీసం కొంతైనా ప్రయత్నం చేయలేదనే మాటను ఘంటాపథంగా తెలియజేస్తున్నాను. మా జిల్లా నుంచి, జిల్లాకు చెందిన శాసన సభ్యులమందరం కలసి

బెంగుళూరు వెళ్లి కర్నాటక ప్రభుత్వంతో ఆ విషయమై చర్చించి ఒప్పించడానికి వెళదామని, లీడ్ తీసుకుని ఎక్కడికైనా రావడానికి సిద్ధమనే మాట చెప్పినా ప్రభుత్వం ఆ దిశగా ఎటువంటి ప్రయత్నం చేయలేదు. ఈ రకమైన కరువు పరిస్థితులతో మా జిల్లాలో ప్రజలు ప్రతి నిత్యమూ బాధ పడుతున్నారు. కేవలం ఒక్క సంవత్సరం కరువుతో కృష్ణా డెల్టాలో కాని, మిగిలిన సర్కార్ జిల్లాలలో కాని ప్రజలు బాధ పడుతూ, ఈ ఒక్క సంవత్సరానికీ ఇంత మొత్తం ఇచ్చి సహాయపడండి అని చెబుతున్నారు. కాని ప్రతి సంవత్సరమూ కరువుతో ఇబ్బంది పడే పరిస్థితులను బాగా అవగాహన చేసుకోవాలని ఇక్కడున్న 294 మంది శాసన సభ్యులనూ కోరుతున్నాను. జిల్లాలోని 14 నియోజక వర్గాలలోనూ వుండే పరిస్థితులు ఏ విధంగా వున్నాయో దయచేసి ఊహించండి.

అందుకోసం ప్రతి ఒక్కరూ మా జిల్లాకు సహాయ సహకారాలు అందజేయాలని, పారలెల్ కెనాల్‌ను తీసుకు రావడం కోసం ప్రభుత్వం హృదయపూర్వకంగా కృషి చేయాలని, హంద్రీ నీవా ప్రాజెక్ట్‌ను కూడా టేకప్ చేయాలని కోరుతున్నాను. 30, 40 ఎకరాల భూమి వున్న రైతుకు కనీసం రు.10,000 ఆదాయం కూడా వచ్చే పరిస్థితి లేదు మా జిల్లాలో. వేసుకున్న పంటకు కనీసం విత్తనం కూడా రావడం లేదు. మొక్కలను పీకేస్తే నష్టం వస్తుందనే భయంతో వాటిని అట్లాగే ఒదిలిపెడుతున్నారు. అటువంటి కుటుంబాల వారికి ఎంత మందికి ఇళ్లు లేకపోతే, అంతమందికీ హౌజ్ సైట్స్ ఇప్పించాలని కోరుతున్నాను. అట్లాగే వృద్ధాప్య పెన్షన్లను కూడా ఇప్పించాలని కోరుతున్నాను. తల్లి తండ్రులను కూడా పోషించే పరిస్థితి వుండడం లేదు. యువకులు బయట ప్రాంతాలకు పనుల కొరకు వెళుతుంటే, అక్కడే వుండిపోతున్న వారి కుటుంబాలలోని వృద్ధుల ఆలనా పాలనా చూసే పరిస్థితి లేదు. అందుచేత మా జిల్లాలో 50 సంవత్సరాలకు పైబడిన ప్రతి ఒక్కరికీ కరువు పెన్షన్లను మంజూరు చేయించాలని కోరుతున్నాను.

అట్లాగే అనంతపురం మునిసిపాలిటీ కోసం గ్రావిటీ ద్వారా పి.ఎ.బి.ఆర్. నుంచి నీరు తీసుకురావడానికి ఒక స్కీమ్ శాంక్షన్ అయింది. ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీ ఇస్తే, పంపింగ్ చేయకుండా నీరు వచ్చే అవకాశం వుంది. మునిసిపాలిటీకి వనరులు తక్కువగా వున్నప్పటికీ ఈ రోజు విద్యుత్‌తో పంపింగ్ చేసుకుని నీటిని ఇవ్వవలసిన పరిస్థితి వుంది. అ oదువల్ల ప్రభుత్వం కౌంటర్ గ్యారంటీతో మునిసిపాలిటీ ఆ స్కీమ్‌ను ప్రారంభిస్తే, తప్పకుండా అడిషనల్ టాప్ కనెక్షన్స్ ఇచ్చేందుకు అవకాశం వుంటుంది, ఆ రుణాన్ని తొందరలో తీర్చడానికి కూడా అవకాశం వుంటుంది.

అట్లాగే మా జిల్లాలో ఇప్పుడున్న బోర్లు డ్రై అయిపోయాయి. వాటిని నీరు మీరు కార్యక్రమం క్రింద టేకప్ చేసి, కేసింగ్ పైప్ దగ్గర ఫిల్టర్‌ను ఏర్పాటు చేసి, ఆ వచ్చిన వాటర్‌ను డ్రై బోర్స్‌కు పంపి, గ్రౌండ్ వాటర్‌ను రీ-ఛార్జ్ చేసుకునేలా ప్లాన్ చేయాలని కోరుతున్నాను. అదే విధంగా బాబా గారి వాటర్ స్కీమ్‌కు కూడా 3 టి.ఎం.సి.ల నీటిని శాంక్షన్ చేయాలని, నిరంతరం కరువుతో వున్న మా ప్రాంతానికి 10 టి.ఎం.సి.ల నీటిని డైవర్ట్ చేయాలని కూడా కోరుతున్నాను. తిండి లేకుండా వున్న వారికి తిండిని ఏర్పాటు చేసే కార్యక్రమాలను కూడా చేపట్టాలని, డ్రౌట్ వర్క్స్ కార్యక్రమాలను కూడా చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలనా కాలంలో డ్రౌట్ కండిషన్స్‌లో పనిచేసిన వారికి సరియైన ఆహారం అందించే పద్ధతులు వుండేవి. అయితే ప్రస్తుతం ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం రేటును రు.5/-, రు.8/- లకు పెంచబోతున్నట్లుగా మాకు తెలుస్తోంది. కాబట్టి రు.8/-లకు కాకుండా రు.4/- లకే బియ్యాన్ని మా అనంతపురం జిల్లాలో అందించాలని, ఆ విధంగా కరువు పనులను చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనంతపురం జిల్లాలో ఇంత వరకూ రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అదే విధంగా జిల్లాలో వేరుసెనగ పంట వేసుకునే వారికి ఇంతవరకూ విత్తనం లేదు. అందుచేత వేరుసెనగ విత్తనాన్ని సత్వరమే ప్రొక్యూర్ చేసి, సరియైన సమయంలో అనంతపురం జిల్లా రైతాంగానికి అందజేయాలని కోరుతున్నాను. అదే విధంగా

అనంతపురం జిల్లా ప్రజలకు త్రాగడానికి, వ్యవసాయ పనులకూ త్రాగునీరు, సాగునీరు అందించాలని, ఈ సంవత్సరం కరువు నుంచి గట్టెక్కాలనే పద్ధతులలో కాకుండా, శాశ్వతమైన కరువు నివారణా చర్యలను వెంటనే చేపట్టాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి బి.శోభా నాగిరెడ్డి (ఆళ్లగడ్డ): అధ్యక్షా, ఈ రోజు ఈ సభలో కరువు గురించి మాట్లాడే పరిస్థితి రావడం చాలా బాధాకరంగా వుంది. ఈ కరువు బారిన పడింది కేవలం మన రాష్ట్రమే కాదు, భారత దేశంలో దాదాపుగా 14 రాష్ట్రాలు కరువు బారిన పడి ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. మన రాష్ట్రంలో వున్న పరిస్థితులను చూసినట్లయితే, ముఖ్యంగా తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలు గత 3, 4 సంవత్సరాలుగా కరువు బారిన పడుతున్నాయి. రాయలసీమ ప్రాంతాన్ని చూస్తే, ఒకప్పుడు ఆతిథ్యానికి మారు పేరుగా వుండేది. ఇంటికి ఎవరు వచ్చినా, ఎంతమంది వచ్చినా వారికి కడుపు నిండా అన్నం పెట్టి, మంచి ఆతిథ్యాన్నిచ్చే రైతులు వున్న రాయలసీమలో ప్రస్తుతం నెలకొని వున్న కరువు పరిస్థితుల దృష్ట్యా, రైతులు తమకే తినడానికి తిండిలేని పరిస్థితిని ఎదుర్కొనడం అంటే, అది నిజంగా చాలా దురదృష్టకరమైన పరిస్థితి.

దానితోపాటుగా, మా నియోజక వర్గం విషయానికి వస్తే, ఆళ్లగడ్డ నియోజక వర్గంలో కె.సి. కెనాల్ క్రింద 70,000 ఎకరాల దాకా వుంటే, ఎప్పుడూ కోస్తా ప్రాంతాలతో సమానంగా మా దగ్గర ఇరిగేషన్ వుండేది. ఎప్పుడూ పచ్చగా కనిపించే మా నియోజక వర్గంలో ఈ రోజు, అదే కె.సి. కెనాల్ క్రింద సగ భాగం కంటె ఎక్కువ బీడుగా పెట్టుకుని రైతులు దురదృష్టకరమైన పరిస్థితులలో వున్నారు. కేవలం 20 నుంచి 30,000 ఎకరాలలో మాత్రమే సాగు చేస్తున్నారు. ఆ సాగు చేసుకున్న ప్రాంతంలో కూడా, కొంత మేరకైనా పంట పండించుకోగలుగుతున్నామంటే, అందుకు ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుకోవలసిన బాధ్యత మా మీద ఎంతో వుంది.

ఉ.11.30

ఎందుకంటే మాకు కె.సి కెనాల్‌లో నీటిని విడుదల చేయించుకునే పరిస్థితి లేకపోవడంతో మా పరిస్థితిని ముఖ్యమంత్రికి తెలియచేస్తే, వెంటనే వారు స్పందించి మేము ప్రత్యక్షంగా రాలేకపోయినా మాకున్న పరిస్థితిని ఫోన్ ద్వారా తెలియచేస్తే, ఇంజనీర్-ఇన్-చీఫ్ కర్నూలులో దాదాపు వారం రోజులుండి 20,000 ఎకరాలకి నీరు పారించి పంట పండించుకునే అవకాశం కల్పించారు. దానికి మా ఆళ్లగడ్డ రైతాంగం తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గ్రామంలో ఈపనికి ఆహార పథకం లేకపోతే ఈనాటికి ఆకలి చావులు చూసే పరిస్థితి వచ్చేదని మేమంతా అనుకుంటున్నాము. ఆ విధంగా పనికి ఆహారం పథకం ద్వారా 31 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మన రాష్ట్రానికి తీసుకురావడం వల్ల ఈ రోజు మనందరం కరువును ఎదుర్కొనే పరిస్థితి ఉందని చెబుతున్నాను. ఈ పనికి ఆహారం పథకం రావడం వల్లనే ఈ మాత్రం మనం తట్టుకోగలిగాము. ఈనాడు మనందరం రైతులలో అవేర్‌నెస్‌ని తీసుకురావలసిన అవసరం ఎంతయినా ఉంది. అధిక వర్షపాతం ఉన్నప్పుడు ఎక్కువ నీటి ని వాడుకోవడం, తరువాత సంవత్సరంలో వర్షం పడకపోతే కరువును ఎదుర్కొంటాము. ఈ విధంగా కరువుబారిన పడుతున్నాము.

అలాకాకుండా నార్మల్ రైన్‌ఫాల్ వచ్చినప్పుడు లిబరల్‌గా నీటిని వాడుకుంటే బాగుంటుంది. గత సంవత్సరం చూసినట్లయితే 1 టియంసి నీటితో 8,000 ఎకరాలను సాగులోకి తీసుకువస్తే, ఈ సంవత్సరం స్కేరిసిటి వల్ల 1 టియంసి నీటితో 12,000 ఎకరాలను సాగుచేసుకోగలిగాము. నెల్లూరు జిల్లాలో చూసినట్లయితే, దాదాపు 13,000, 14,000 ఎకరాలను 1 టి.యం.సి నీటితో సాగుచేసుకోగలిగారు. దీనినిబట్టే చూస్తే, నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ వాడుకోవడం, తక్కువ ఉన్నప్పుడు తక్కువగా వాడుకోవడం జరుగుతుందని అర్థమవుతుంది. 1 టియంసి నీటితో 8,000 ఎకరాలను సాగుచేసుకోగలిగింది, 14,000 ఎకరాలనుసాగు చేసుకున్నామని, పొదుపు చేసుకొని వాడితే అలా చేసుకోవచ్చును. ఒక

సంవత్సరం కరువు వచ్చినా త్రాగడానికి, సాగుచేసుకోడానికి నీటి ఇబ్బంది లేకుండా చేసుకోగలమని అదే దిశగా రైతుల్లో అవేర్‌నెస్‌ని తీసుకురాగలిగాము. అందుకుగాను ప్రభుత్వం చర్యలు తీసుకోవలసి ఉంది. అదేకాకుండా ఈనాడు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఈ కరువు గురించి శాశ్వత చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

ఈ కరువు, తుఫాను మొదలయిన ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎప్పుడయినప్పటికీ ఎక్కువ డబ్బును వెచ్చించి శాశ్వత నివారణచర్యలు గైకొనాలి. ఈనాడు సెంట్రల్ గవర్నమెంట్ నాలుగు మెట్రోపాలిటన్ సిటీస్ కలపడానికి, ఫోర్ లైన్స్ చేయడానికి దాదాపు రు.60,000 కోట్లు ఖర్చుపెడుతోంది. ఆ విధంగా ఈ కరువు నుండి, తుఫాను నుండి శాశ్వతంగా రాష్ట్రాన్ని కాపాడడానికి ఎక్కువ నిధులు ఖర్చు పెట్టే చర్యలుతీసుకోవాలని ఈ సంధర్భంగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఈనాడు పనులుచేపట్టడంలో కరువు పనులకోసం కరువు జన్మభూమిని ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రజలకు ఒక మనోధైర్యాన్ని ఇచ్చింది. ఈనాడు కరువు వచ్చింది, కరువు వచ్చిందని ప్రజలను భయపడే విధంగా కాకుండా ఇటువంటి ఇబ్బందికర పరిస్థితులను పరిష్కరించడానికిగాను ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు వారి దగ్గరకు వెళ్లి మనోధైర్యాన్ని ఇచ్చారు.

ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారమయ్యేటట్లుగా కరువు జన్మభూమిలో చేపట్టే అవకాశం కలిగింది. ఇందులో ప్రతీ గ్రామానికి ఒక్కో వర్క్‌ని శాంక్షన్ చేయమంటున్నారు. ఆ విధంగా కాకుండా దీనిలో కూడ అన్ని గ్రామాలను ఒకే విధంగా చూడకుండా ఎక్కడయితే పూర్తిగా వ్యవసాయం లేకుండా, త్రాగడానికి నీరు లేకుండా ప్రజలు వలసపోయే పరిస్థితి ఉందో అటువంటి చోట్ల ఎక్కువ ప్రియారిటి ఇచ్చి అటువంటి ప్రాంతాలను ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు నీరుమీరు కార్యక్రమం చేపట్టడంవల్ల ఎక్కడయితే ఈ కార్యక్రమంలో పర్క్యులేషన్ ట్యాంక్స్ సిల్ట్ తీసుకున్నామో, ఆ గ్రామాలలో దాదాపు ఇప్పటివరకూ కొంతవరకూ త్రాగునీటి సమస్య రాకుండా చేసుకోవడానికి ఉపయోగపడింది. ఈనీరు మీరు కార్యక్రమం చూస్తే, కె.సికెనాల్ ఎక్కడయితే పారుతుందో, ఆ గ్రామాలలో పర్క్యులేషన్ ట్యాంక్స్‌ఏర్పాటు చేసి కెనాల్ వాటర్‌ని వదిలినప్పుడు ఆ వాటర్‌ని ట్యాంక్‌లలో నింపుకోవడంవల్ల ప్రతిసంవత్సరం త్రాగునీటి సమస్య ఉన్న గ్రామాలలో ఈనాడు సమస్య లేకుండా చేసుకున్నాము.

ప్రభుత్వం కూడా పర్క్యులేషన్ ట్యాంక్స్ ప్రతీ గ్రామానికి తప్పకుండా ఒకటి ఏర్పాటు చేసే విధంగాచర్యలు తీసుకోవాలని ఈ సంధర్భంగా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. రైతులకు ఆరుతడి పంటలమీద ఎక్కువ అవగాహన పెంచి డ్రిప్ ఇరిగేషన్ మీద వాటర్ సేవింగ్ చేసే విధంగా రైతులలో అవగాహన పెంచి దాని మీద మక్కువ చూపే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఇన్సూరెన్స్ విషయంలో కొన్ని నిబంధనలను మార్చవలసిన అవసరం ఉంది. మండలాన్ని ఒక యూనిట్‌గా కాకుండా గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొనే విధంగా చేయాలి. అదే విధంగా యావరేజ్ 5 సంవత్సరాలు తీసుకుంటున్నారు, ఆ విధంగా కాకుండా ఏ సంవత్సరం, ఆ సంవత్సరం తీసుకుంటే బాగుంటుందని తెలియచేస్తున్నాను. ప్రీమియం రేటు తగ్గించవలసిన అవసరం కూడా ఉంది. ఈనాడు ఇన్సూరెన్స్‌లో హార్టీకల్చర్ లేదు. ఆకు తోటలు, బొప్పాయి ఇవన్నీ ఇన్సూరెన్స్‌లో లేవు. వీటిని కూడా ఇన్సూరెన్స్ క్రిందకు తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. అదేకాకుండా, బ్యాంక్ డిపాజిట్ ఇంట్రస్ట్ రేటు తగ్గింది. రైతులకు ఉపాధి రుణాల మీద ఇంట్రస్ట్ తగ్గించి రుణాలు రీషెడ్యూల్ చేయించాలి.

ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి రుణాలు రీషెడ్యూల్ చేసే విధానంలో చర్యలు చేపట్టాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ముఖ్యంగా మొన్న నేను జీరో అవర్‌లో ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజక వర్గంలో మేము త్రాగునీటి సమస్యను ముఖ్యంగా ఎదుర్కొంటున్నాము. ఆ సమస్య నుండి కొంతయినా బయట పడాలంటే టి.బి. డ్యాం నుండి వాటర్‌ని రిలీజు చేసి వెలిగోడు రిజర్వాయరులో స్టోర్ చేస్తే, అక్కడి నుండి కె.సి కెనాల్‌కి వాటర్‌ని తీసుకొని కొంతయినా ఈ త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటాము. ఇది పంటలకు కాదు, త్రాగడానికి. కాబట్టి

ప్రభుత్వం కె.సి కెనాల్‌కి వాటర్‌ని రిలీజు చేయాలని కోరుతున్నాను. ఈనాడు కె.సి కెనాల్ క్రింద రైతులందరికి ఉపయోగపడే విషయం. సభలో ఇరిగేషన్ మినిస్టర్ లేరు. శ్రీశైలం డ్యాం నుండి కె.సి కెనాల్‌కి నీటిని ఉపయోగించుకునే అవకాశం కల్పిస్తే రాయలసీమ రైతాంగం ఎప్పుడూ మరచిపోని విధంగా ప్రభుత్వానికి రుణపడి ఉంటుందని ఈ సంధర్భంగా తెలియచేస్తున్నాను. త్రాగునీటి క్రింద ఎక్కువ నిధులు ఖర్చు పెట్టవలసిన అవసరం ఉంది.ఈనాడు మరిన్ని నిధులు మంజూరు చేసి త్రాగునీటి సమస్యనుండి ప్రజలందరిని కాపాడాలని కోరుతూ, నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సున్నం రాజయ్య(భద్రాచలం): ఈనాడు రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది. ఈనాడు రాష్ట్రం తీవ్రమయిన కరువు గుప్పిట్లో చిక్కుకొని ఉందన్న విషయం మనందరికి తెలుసు. అనేక దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న కరువు నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితి ఉంది. రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి 650 లక్షల ఎకరాలలో బోరుబావుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతాంగం చాలమంది ఉన్నారు. నేడు కేవలం 18 లక్షల ఎకరాలలో బోర్‌బావులు చాలా అవసరం. వారంతా కూడా ప్రస్తుతం సగం పంట కూడా చేతికి వచ్చేపరిస్థితిలో లేరు. అటువంటి దయనీయ పరిస్థితి ఈనాటి రైతాంగంది.
ఉ.11.40

రాష్ట్రంలో 26వేల పైచిలుకు గ్రామాల్లో, త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉంది. 200 నుండి 250 అడుగులకు భూగర్భ జలాల నీటి మట్టం పడిపోయింది. అనేక గ్రామాల్లో నీటికి కట కట ఏర్పడింది. ఉన్న బోర్లు అన్ని దెబ్బతిన్నాయి. వాటర్ ట్యాంకులు పనిచేసే పరిస్థితుల్లో లేవు. రాష్ట్రం మొత్తంలో కరవు ఉంది. ఈ కరువు అంశమై శాసనసభలో అన్ని పార్టీల వారం కలిసి చర్చిస్తున్నాము. ప్రభుత్వం వెంటనే కరువు సహాయక చర్యలను తీసుకొని, ప్రజలను ఏ విధంగా ఆదుకోవాలా అన్న దృక్పధంతో తక్షణ చర్యలు గైకొనాలి. అనేక ప్రాంతాల్లో ఆహారం, పశు గ్రాసం, మంచినీటి సమస్యలు ఉన్నందున వీటిని తక్షణమే తీర్చడానికి ప్రయత్నం చేయాలి. గిరిజన ప్రాంతాల్లో అటవీ ఉత్పత్తులను కూడా కొనే పరిస్థితుల్లో జి.సి.సి. సంస్థ లేదు. పశ్చిమ గోదావరి జిల్లాలో నలుగురు గిరిజనులు ఆకలి చావులకు గురైనారు. చింతపల్లి, పాడేరు, అరకువ్యాలి, భద్రాచలం ఏజన్సీ ప్రాంతాల్లో చింతపండు ఈ ఏడు కూడా తీసుకొనే పరిస్థితుల్లో లేరు. గిరిజనులకు కరువు సహాయక చర్యలు అందించి వారిని ఆదుకోడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. గోటి చుట్టుమీద రోకటి పోటు అన్న చందంగా అసలే కరువుతో ప్రజలు విలవిల లాడుతుంటే ఋణాల వసూళ్లను వారిపై రుద్దుతున్నారు. అప్పులు చాలా ఉనాయి. ఋణ భారం రూ. 12,500 కోట్లు రైతాంగంపై ఉందని రాష్ట్ర స్థాయి బ్యాంకర్స్ కమిటి చెప్పింది. దీనిని రెక్టిపై చేయాల్సిన అవసరం ఉంది. మా జిల్లాలో చాలా ఏజన్సీ ప్రాంతం ఉంది. భద్రాచలం నియోజకవర్గంలో 8 మండలాల్లోని 616 గ్రామల్లో ఉంటే అక్కడ శాశ్వతమైన నీటి వనరులు లే పం టలు ఎండిపోతున్నాయి. బడుగు బలహీన వర్గాల వారు, గిరిజనులు అన్నమో రామచంద్రా అంటున్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న శాశ్వతమైన వనరుల రూపకల్పన చేయడం లేదు. ఈ విషయంలో పూర్తిగా విఫలమౌతున్నాయి. భద్రాచలం నియోజకవర్గంలో శబరి, గోదావరి, షోకులేరు, సీలేరు అనేక నదులు ఉన్నాయి. వాటికి శాశ్వత నీటి వనరులు కల్పించాలని అనేక సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు. తాల్పేరు ప్రాజక్టు, చర్ల మండలంలో ఉంది. అది రెండు మండలాలకు ఉపయోగపడుతుంది. ఈసంవత్సరంలో రాష్టమంతా కరువు ఉన్నా చర్ల, దుమ్ముగూడెం మండలం రైతాంగానికి నీరు అందించేఅవకాశం ఉంది. కానీ అధికార్ల నిర్లక్ష్యం వల్ల అక్కడ ఉన్న తాల్పేరులోకి గోదావరి నుండి నీరు వచ్చినప్పటికీ దాన్ని ఉపయోగించుకోలేకపోయాము. అటువంటివి భవిష్యత్తులో జరగకుండా, ఉన్న నీటిని సక్రమంగా వ్యవసాయానికి ఉపయోగపడే విధంగా తగు చర్యలు గైకొనాలని కోరుతున్నాను. తాల్పేరు కుడికాలువ వద్దిపేట దగ్గర చెక్‌డ్యామ్స్ కడితే శాశ్వతంగా 22 గ్రామాల గిరిజనరైతులకు ఉపయోగపడుతుంది. 11 చెరువుల్లో నీరు నింపడానికి కూడా వీలు ఉంటుంది. గత శాసనసభ సమావేశాల్లో అనేక పర్యాయాలు ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తెచ్చినా, ప్రభుత్వం దృష్టిసారించ లేదు. ఇప్పటికైనా ఆ కుడి కాలువ వద్దిపేట దగ్గర చెక్‌డ్యామ్ కడితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. తాల్పేరులోకి నీరు మధ్యప్రదేశ్‌లోని ఛత్తీస్‌ఘడ్ నుండి వస్తుంది. అది

వృధాగా పోతోంది. మన ఉపయోగించుకోవచ్చు. మన అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల ఇది జరుగుతోంది. ఈ విషయం ఆలోచించాలి. మోడికొండ వాగు సర్వే 1982 –83 సంవత్సరంలో జరిగింది. ఇది పది వేల పైచిలుకు గిరిజన ఎకరాలకు ఉపయోగం జరుగుతుంది. రాజౌడు మండలంలో మొత్తం ఆ ప్రాజక్టు నీరు అంతా వృధాగా గోదావరిలో కలిసి సముద్రంలోకి వెళుతోంది. అక్కడ ప్రాజక్టు కడితే 45ఎకరాలకు ఉపయోగపడుతుంది. పాలెం వాగు కూడా సర్వేలకు మాత్రమె పరిమితమైనది. పోయిన సంవత్సరం బడ్జెటులో చూపించి, ఈసంవత్సరం బడ్జెటులో చూపించలేదు. పాలెంవాగు వల్ల 25 మండలాల రైతాంగానికి ఉపయోగపడుతుంది. అక్కడ ప్రాజక్టు కడితే 15వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. సీలేరు నదిపై మాతుగూడెం హైడ్రో పవర్ ప్రాజక్టుకి గాని, ఇరిగేషన్‌కి గానీ ఉపయోగపడుతుంది. చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం–మూడు మండలాల రైతాంగానికి సుమారు 30వేల ఎకరాల సాగులోకి వచ్చే పరిస్థితి ఉంది. ఆ నీరంతా సీలేరు, శబరి, గోదావరి నుండి సముద్రంలో కలిసే పరిస్థితి ఉంది. అనేక చోట్ల లిఫ్ట్ ఇరిగేషన్స్ ఉన్నాయి. కరువుతో ఉన్న రైతాంగం గిరిజనులు ఉన్నారు. గోదావరి, శబరి, సీలేరు, షాకులేరు ల వద్ద ఎత్తిపోతల పథకంలో మూల పడి ఉన్నాయి. వీటిని నడిపించే పరిస్థితి లేదు. ఈ కరువు సందర్భంగా, కరువు కోరల్లో చిక్కుకొన్న గిరిజన రైతులను ఆదుకోడానికి ప్రభుత్వం బేషరతుగా పునరుద్ధరించాలి. అన్ని రకాల అప్పులకు కరెంటు బకాయిల రద్దు చేసే మరమ్మతులు చేసి భవిష్యత్తులో వాటిని రైతాంగం చెప్పిన ఉపయోగపడేట్లు చేయాలని కోరుతున్నాను. ధర్మారం, వాజేడు ల్లో ఎక్కడ చూసినా నీరు రావడం లేదు. ట్యాంకుల్లోకి నీరు ఎక్కించాలన్నా కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉంది. చత్తీస్‌ఘడ్ సరిహద్దులో ఉన్న కృష్ణాపురం గ్రామం గిరిజన గ్రామం. వారు బిల్లులు కట్టలేదని కరెంట్ కట్ చేశారు. ఆ గ్రామం ఆరు నెలల నుండి అంధకారంలో ఉంది. దుమ్ముగూడెంలో 5 గ్రామాల్లో విద్యుత్‌ని నిలపివేశారు. గిరిజనులు ఉన్న ఆ ప్రాంతంలో ఒక్కో ఇంటికి మూడు నాలుగు వేల రూపాయల చొప్పున కరెంట్ బిల్స్ వేశారు. వీరు కరెంట్ బిల్ కట్టలేదు. రామారావు పేట దంటెనం, రేగుబల్ల, నడికుడి, నందులచెరకా అనేక గ్రామాల్లో విద్యుత్ సరఫరాని నిలిపివేశారు. వీటి పునరుద్ధరణకు పూనుకోవాలని కోరుతున్నాను. ఏజన్సీ ప్రాంతంలో ఐఫ్యాడ్ ద్వారా ఐటిడిఎ నిధులతో నిర్మించే చెరువులు గత ఆరేడు సంవత్సరాలు నిర్మించినవి పూడుకుపోయి ఉన్నాయి. వీటి పూడికి తీయించడానికి ప్రయత్నించి పనులు కల్పించాలని కోరుతున్నాను. అనేక చోట్ల కరువుతో ఉన్న వారిని ఆదుకోడానికి ఏదో ఒకపని కల్పించాలి. యంత్రాలను వినియోగించకుండా మనుషులతో పనులుచేయించే విధంగా పనులు కల్పించాలి. వైద్యం, మంచినీటి సౌకర్యాలు తప్పక అందించాలి. సీతారాంపురం అనే గ్రామం ఛత్తీస్‌ఘడ్ సరిహద్దులో ఉంది. వారు చెలమల, వాగుల నీరు, బురద నీరు త్రాగుతున్నారు. వారికి జబ్బులు వచ్చి పడుతున్నందున వైద్యం అందించాలి. మంచి నీటి పథకాలను కల్పించాలని కోరుతున్నాను.

కరువుతో ఉన్న రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకోడానికి అంబలి కేంద్రాలను ఏర్పాటు చేయాలి. మహబూబ్‌నగర్‌లో అంబలి కేంద్రాన్ని మా పార్టీ రాష్ట్ర కార్యదర్శి నేడు ప్రారంభిస్తే తండోపతండాలుగా ప్రజలు తరలి వచ్చినట్లు నాక ఇప్పుడే ఫోన్ వచ్చింది.
ఉ.11.50

నాగర్‌కర్నూలులో ఈ రోజు ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. మంచినీరు, పశుగ్రాసం సరఫరా చేయాలి. బోర్స్‌ను రిపేర్ చేయాలి. అవసరమైన చోట్ల వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలి. అదే విధంగా డ్వాక్రా గ్రూపులకు రివాల్వింగ్ ఫండ్ వాయిదా వేయాలి. రుణాల వసూళ్లను ఆపాలి. కరువు ప్రాంతాలలోని విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి. వెంటనే స్కాలర్‌షిప్స్ ఇవ్వాలి. కరువు మండలాలలో పెంక్షన్స్ రూ. 100, రూ .50 ఇస్తున్నారు. ఈ రోజు వందలాది గ్రామాలలో గ్రామానికి 20 లేక 30 మంది నిలువ నీడలేని వారు వున్నారు. వారికి కరువు పెన్షన్‌ను కనీసం మండలానికి రూ. 500 నుంచి రూ 1000 కి తగ్గకుండా ఇచ్చి ఆదుకోవలసిందిగా మీ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.DEPUTY SPEAKER: I am to announce to the House that a working lunch is arranged for the members at 1.00 p.m. today, the 6th March, 2003 in the inner lobbies of Assembly Hall.

Press is also invited.

డా. జి. కుతూహలమ్మ (వేపంజేరి):- అధ్యక్షా, ధన్యవాదాలు. ఎందుకంటే నిన్నటి నుంచి రాష్ట్రంలో నెలకొని వున్న కరువు గురించి చర్చించుకుంటున్నాము. ఇటీవలి కాలంలో కరువు ఎప్పుడు వస్తుందో తెలుస్తోంది. కానీ చర్చలో పాల్గొనే అవకాశం ఎప్పుడు వస్తుందో తెలియకుండా వుంది. నిన్నటి నుంచి కరువు గురించి మాట్లాడాలని అవకాశం కోసం నేను ఎదురు చూసాను. ఎట్టకేలకు ఈ రోజు 12.00 గంటలకు అవకాశం ఇచ్చారు. మీకు ధన్యవాదాలు.

ప్రతి సంవత్సరం కూడా పిలవని పేరంటంలా , పిలిస్తే పలికే చుట్టంలా ఈ కరువు మన రాష్ట్రంలో నెలకొంటున్నది. ఈ కరువు గురించి మండలాలలో, జిల్లాలలో, జిల్లాపరిషత్ సమావేశాలలో , డిడిఆర్‌సి సమావేశాలలో మాట్లాడాము. అక్కడ పత్రికలలో ప్రెస్ మీటింగ్ పెట్టాము. 17 వ తేదీన అసెంబ్లీకి వెళుతున్నామంటే పత్రికల వారు ఫోన్ చేసి మరీ మా నుంచి వారు సమాచారం తీసుకున్నారు. కరువు నెలకొని వున్న పరిస్థితులలో అసెంబ్లీ సమావేశానికి వెడుతున్నారు. చిత్తూరు జిల్లాలో అంచెల వారీగా 65 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది. తిరుపతి పట్టణం తప్ప 65 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారు. అదే విధంగా రాష్ట్రంలోని 23 జిల్లాలలో హైదరాబాదు జిల్లా తప్ప మిగిలిన 22 జిల్లాలను అంటే ఆంధ్ర రాష్ట్రం అంతా కరువుగా ప్రకటించి వున్నారు. ఇటువంటి నేపథ్యంలో ఈ సారి రాష్ట్రం ఒకటే కాకుండా మనతో కలిపి ప్రక్క రాష్ట్రాలు సుమారు 15 లేక 16 రాష్ట్రాలలో కరువు ఏర్పడింది. మొత్తం దేశంలో 15 లేక 16 జిల్లాలలో కరువు వచ్చింది. ఇది అంటు వ్యాధి లాగా ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి వ్యాపించింది. అదేదో మంచి పని అన్నట్లు ఈ కరువు ప్రతి రాష్ట్రంలో ప్రవేశించి అందరికీ కరువు రుచి చూపిస్తున్నది.

మేము అసెంబ్లీ సమావేశాలకు వస్తున్నపుడు ఒకొక్క శాసన సభ్యుడు, ఒకొక్క పార్లమెంటు సభ్యుడు, మా జిల్లా మంత్రిగారితో కూడా ఎవరికి తగ్గ స్థాయిలో వారు అందరూ ఎవరెవరు ఏమి చర్యలు తీసుకో బోతున్నామన్నది, ఏ విధంగా కరువు గురించి ప్రభుత్వం ముందు ప్రస్తావించడం జరుగుతుందో చెప్పుకుని ఇక్కడకు రావడం జరిగింది. ఆ ఎమ్‌ఎల్‌ఏ ల యొక్క పేర్లతో పని లేదు. మా జిల్లా నుండి 15 మంది ఎమ్‌ఎల్‌ఏ లు వున్నాము. మంత్రి గారితో సహా 15 మంది ఎమ్‌ఎల్‌ఏలము ఉన్నాం. ముఖ్యమంత్రి గారూ మా జిల్లాకు చెందిన వారే. మా ఎమ్‌ఎల్‌ఏలమంతా ఒక్కొక్కళ్లు ప్రభుత్వం ఇచ్చే సహాయం పూజ్యం . దానిని ఈ సారి రాబట్టడానికి చర్య తీసుకునే విధంగా ప్రయత్నించాలని అనుకున్నాము. ఒకరు శాశ్వత సాగునీటి వనరుల ప్రస్తావన తెస్తామన్నారు. అందుకోసం ఒకరు ప్రజలకు మద్దతు అందజేస్తామన్నారు. నిధులు రాబట్టడానికి ప్రయత్నం చేస్తామని ఒకరు, యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవడానికి మేము ప్రభుత్వంతో పోరాడతామని ఒకరు, కరువు పరిస్థితులను ఎదుర్కొనడానికి సంసిద్ధంగా వున్నామని తెలుగుదేశం శాసన సభ్యులు అన్నారు. కొంత మంది రైతు భారం ప్రభుత్వానిది. ప్రభుత్వమే భరించాలి. కాబట్టి ప్రభుత్వమే వారిని ఆదుకోవాలని, తామంతా రైతుల పక్షాన పోరాడతామని అన్నారు. వీటన్నింటికి తోడు రాష్ట్రానికి కరువు సహాయం ఎక్కువగా తీసుకు రావడానికి కృషిచేస్తామని , పార్లమెంట్ సభ్యులు, మంత్రిగారు అండగా ఉంటాము. ఆందోళన అనవసరమని అన్నారు. ఈ విధంగా మా జిల్లా నుంచి శాసన సభ సమావేశాలకు వచ్చే ముందు ప్రజలకు హామీలు ఇవ్వడం జరిగింది. మేము ప్రజా ప్రతినిధులము, జిల్లా ప్రజా ప్రతినిధులుగా రాజకీయాలకతీతంగా అసెంబ్లీలో కరువు గురించి ప్రస్తావించడం జరుగుంతుందని ,కరువు నివారణ చర్యలకు ఎక్కువ నిధులను తీసుకు రావడం జరుగుతుందని గట్టిగా హామీ ఇచ్చి వచ్చాము . చిత్తూరు జిల్లా గురించి మీ అందరికీ తెలుసు . నేను 1981 వ సంవత్సరం నుంచి రాజకీయాలలో ప్రవేశించాను. అప్పటి నుంచి కూడా ఈ మాట చెబుతున్నాము. మాకు మా జిల్లాలో ఎటువంటి జీవనదులూ లేవు. చిత్తూరు

జిల్లా 4 లేక 5 సంవత్సరాలుగా కంటిన్యూస్‌గా తీవ్రమైన కరువుకు గురి అయింది. కరువు గురించి అంచనా వేసేపుడు వర్షపాతాన్ని , వర్షాభావాన్ని నమోదు చేసుకుని లెక్కలగట్టి అధికారులు కరువును గుర్తిస్తారు. అందువల్ల వర్షపాతం అత్యవసరం . అంటే నీళ్ల సమస్య చాలా ముఖ్యమైంది. ముఖ్యంగా మంచి నీటి సమస్య, పశువులకు త్రాగునిటి సమస్య, పంటలు వేసుకునేందుకు భూమిలో తేమలేకుండా పోవడంతో పంటలు పండక పోవడం, పంటల నష్ట పోవలసిరావడం, చెరువులు ఎండిపోవడం జరుగుతోంది. నేను ఇందాకే చెప్పాను. మాజిల్లాలో ఎటువంటి జీవనదులూ లేవు. ఉన్నవి చిన్న నీటి వనరులు. 4 , 5 మధ్యతరహా నీటి పారుదల ప్రాజెక్టులున్నాయి. ఇవన్నీ కూడా ఒక్క చుక్క నీరు లేకుండా ఎండిపోయి వున్నాయి. వాటిలో ఎప్పుడూ నీరు నిల్వవుండటం లేదు. చిన్న నీటి వనరులన్నీ ఎండి పోయాయి. పాతాళంలో ఎక్కడో కొంత నీరు వుంటే అవి తోడుకోవడానికి కరెంటు కూడా సక్రమంగా రాకుండా పోవడంతో రైతులంతా కూడా రైతు కూలీలుగా మారిపోయారు. రైతు కూలీలు భిక్షగాళ్లుగా తయారయ్యారు.

ఈ విషయంలో నాకొక చిన్న కథ గుర్తుకు వచ్చింది. అది చెబుతాను. పరమేశ్వరుడు నందీశ్వరుని భూలోకానికి వెళ్లి రోజూ స్నానం, వారానికోరోజు భోజనం అని చెప్పి ప్రజలకు ప్రకటించమని చెప్పాడట. నందీశ్వరుడు భూలోకానికి వచ్చేసరికి , అతను కూడా డ్యూటీ తప్పి పోతుందని కొంత కాలం విరామం పొందాలని భూలోకానికి రావడం జరిగింది కాబోలు . అలా వస్తూ పరమేశ్వరుడు భూలోక వాసులకు చెప్పిన మాటలను మరచి పోయాడట. నందీశ్వరుడు భూలోకానికి వచ్చిన తర్వాత పరమేశ్వరుడు చెప్పమన్నట్లుగాకాక వారానికోసారి స్నానం, రోజూ భోజనం చేయవలసిందిగా పరమేశ్వరుడు చెప్పినట్లుగా ప్రకటించాడు. తర్వాత తిరిగి నందీశ్వరుడు పరమేశ్వరుని వద్దకు వెళ్లడం జరిగింది. పరమేశ్వరుడు నందీశ్వరుని తను చెప్పిన విధంగా భూలోక వాసులకు చెప్పినదీ లేనిదీ కనుక్కోవడం జరిగింది. నందీశ్వరుడు చెప్పాను స్వామి అని అన్నాడు. ఏ విధంగా అంటే, రోజూ భోజనం, వారనికోసారి స్నానం అన్నాడట. దానితో పరమేశ్వరుడు కోపం వచ్చి నేను ఈ విధంగా రోజూ భోజనం అన్న దానిని భరించలేను. నీవు చెప్పావు గనుక నీవే అక్కడికి పోయి పొలం దున్ని పంటలను పండించి వారికి తిండి గింజలను పొందడంలో శ్రమించవలసిందిగా , వారి ఆకలి తీర్చవలసిందిగా ఆదేశించాడట. అప్పటి నుంచీ నందీశ్వరుడు ఎద్దు రూపంలో పొలాలను దున్ని మనకు పంటలను పండించడంలో సహాయపడుతున్నాడు. అటువంటి పరిస్థితులలో నేడు ఈ విధంగా కరువు పరిస్థితులు రావడంతో నీరు లేక పంటలను పండించలేక పోవడమే కాదు, నేడు ఆ ఎద్దులను కబేళాలకు అమ్ముతున్న పరిస్థితులకు జనం వచ్చారు. పశుగ్రాసం లేక వాటిని కళేబరాలుగా మార్చి మా దగ్గర వద్దు నీవు మళ్లీ పరమేశ్వరుని వద్దకే వెళ్లు అన్నట్లూ ఈ నాడు పరిస్థితులున్నాయి. నేడు పశువు పరిస్థితులు ఆ విధంగా వున్నాయి.

చిత్తూరు జిల్లాలో త్రాగు నీటి వ్యాపారం చాలా జోరుగా సాగుతోంది. ఒక బిందె నీరు ఒక రూపాయి. రెండు బిందెల నీరు కొంటే ఒక బిందె ఉచితం అనే పద్ధతిలో వ్యాపార ప్రకటనలు చేయబడుతున్నాయి. పాంప్లెట్స్ వేసి పంచుతున్నారు.

ఆ విధంగా నీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. నీటిని బాటిల్స్, ప్యాకెట్స్ ద్వారా కూడా విక్రయిస్తున్నారు. కలుషితమైన నీటిని అమ్మడం మూలంగా పేదలు చాలా బాధలు పడుతున్నారు. ఈ విధంగా బాటిల్స్‌లోను, ప్యాకెట్స్‌లోనూ అమ్మిన నీటిని కొని త్రాగిన పేద ప్రజానీకం రోగాల బారిన పడుతున్నారు. కొన్ని సార్లు డబ్బులు లేక ఆ రోగాలకు మందులను కొనే స్థితిలేక ప్రాణాలను కోల్పోతున్నారు. కొంత మంది కొత్త అప్పులను చేసి ఆ డబ్బును ఉపయోగించుకుని రోగ నివారణ చేసుకునేందుకు కష్ట పడుతున్నారని తెలియజేస్తున్నాను. ట్రాన్స్‌పోర్టేషన్ ఆఫ్ వాటర్ చేస్తున్నారు.
మ.12.00

ఎక్కడైన పంట భూముల్లో కనుక బోర్లు వుంటే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. 100 నుంచి 150 రూపాయలువరకు ఇస్తామని చెప్పి తీసుకుంటున్నారు కాని కరెక్టుగా పేమెంటు జరగడం లేదు. త్రాగే నీటికి నిధుల కొరత లేదు

ఆకాశమే హద్దు అని జిల్లాపరిషత్తు, డిడిఆర్‌సి మీటింగ్సులో మంత్రిగారు చెప్పిన సందర్భాలు ఉన్నాయి. మా జిల్లాలో కాల్ యువర్ కలెక్టరు ప్రోగ్రాము సోమవారం జరుగుతుంది. అందుబాటులో ఉన్న మండలంలోని మహిళలు అంతా వచ్చి వారానికి ఒకసారి స్నానం చేస్తున్నాము. రోజు సరఫరా చేసే 5,6 బిందెలు నీరు వంటకు, త్రాగటానికి, పశువులకు,పాత్రలు, ఇల్లు శుభ్రం చేసుకోడానికి సరిపోతుంది స్నానానికి సరిపోవడం లేదని కాల్ యువర్ కలెక్టరు ప్రోగ్రాములో అడగడం జరిగింది. ముఖ్యంగా నీటి సరఫరాను మెరుగుపరిస్తే కరువు అనేది ఉండదు దానికి శాశ్వతమైన చర్యలు తీసుకోవాలి. చిన్న నీటివనరులను బాగు చేయించే ఏర్పాటు చేయాలి. మధ్యతరహా ప్రాజెక్టులలో నీరు నిల్చేటట్టుగా వాటికి ఆనకట్టలు కట్టి నింపే ఏర్పాటు చేయాలి. చిత్తూరు జిల్లాలో నగరి-గాలేరు, హంద్రీ-నీవా, తెలుగు గంగ, సుజలామ్ సఫలామ్ ఈ విధంగా పేర్లు పెట్టడం గత 15 సంవత్సరాల నుంచి వింటున్నాము. ఒక్కొక అసెంబ్లీ సమావేశంలో ఒక్కొక పేరు నీటిపారుదల శాఖ వినిపిస్తావుంది. ప్రణాళికలు తయారు చేస్తున్నాము, ఎస్టిమేట్సు తయారు చేస్తున్నాము, ఒక సంఘాన్ని ఏర్పాటు చేశామని చెప్పడం, దాని మీద కొంత డబ్బు శాంక్షన్ చేసి మంజూరు చేశాము అది ఖర్చు పెడుతున్నాము అని చెప్పడం జరుగుతుంది. నగరి గాలేరు శంఖు స్థాపనకు సుమారు 4 లక్షల రూపాయలు ఖర్చు అయినది. రేణుగుంట కరకంబారి రోడ్డులో శంఖుస్థాపన చేశారు, ఆ రాయి బీటలు వారిపోతుంది. చిత్తూరు జిల్లా ముఖ్యమంత్రిగారి జిల్లా కాబట్టి సస్యశ్యామలం చేసుకుంటారని, అట్లాగే వుంది. కుప్పం నుంచి ప్రక్క రాష్ట్రమైన కర్నాటకకు వలస పోతున్నారు. అక్కడికిపోయి జీవనం చేస్తున్నారు అది శోచనీయం ఆలోచన చేయాలి. గ్రామాల్లో చూస్తే త్రాగు నీరు లేకుండా సాగు నీరు లేకుండా పంటలు లేకపోవడం వల్ల ప్రజలందరు వలస పోతున్నారు. పల్లెలో చూస్తే ఇళ్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి, ముసలి వాళ్లు చిన్న పిల్లలను పెట్టుకొని ఉంటున్నారు.గాదెలు చూస్తే అన్నీ ఖాళ్లీ అయిపోయి, బోరు భావులు నీరు లేకుండా ఎండిపోయాయి, ఆలమందలు కట్టేసే ఎడ్ల స్థలాలు కూడా ఖాళీగా ఉన్నాయి. కరువు కరాళ నృత్యం చేసినట్టు ఖాళీ జాగాలో ఈ కరువు నాట్యం చేస్తావుంది. పాతళగంగలాగా బోరు బావుల్లో నీరు తోడుకోవాలంటే కరెంటు కోత. ఈ కరెంటు 13 గంటలు సరఫరా చేస్తామన్నారు, అగస్టు మాసం నుంచి 24 గంటలు నిరాటంకంగా కరెంటు సరఫరా అన్నారు, చెప్పిన 4 గంటల్లోనే అది 4 గంటలకు దిగిపోయింది. సరే 4 గంటలన్నా సక్రమంగా సరఫరా చేస్తారా దానిని బట్టి వాడుకొని పంటను పండించుకోచ్చు కనీసం వేసిన పంట సగానికి సగమైన కాపాడు కుంటాము అని చూస్తే నిరాటంకంగా రాదు. రైతులు పంటల పొలాల్లో కరెంటు ఎప్పుడు వస్తుందా అని కాపలాకాస్తున్నారు. మోటారు వేసుకుందామని కరెంటు వచ్చే సమయానికి ఆదమర్చి నిద్ర పోతున్నారు. చీకట్లో పాములు కర్చి ప్రాణాలు కోల్పోతున్నారు, కుటుంబ యజమాని లేకుండా పిల్లలు, మహిళలు నిరాశ్రయులు అవుతున్నారు. ఈ విధంగా కరెంటు పరిస్థితి వుంది. ఈ పరిస్థితిని చక్క దిద్దాలి. కరెంటు బిల్లు ఆయన వస్తున్నాడు అంటే తలుపులు మూసుకోవడమో, గోడ దూకి పారిపోవడమో చేస్తున్నారు. కరెంటు బిల్లు అక్కడ పడేసి వెళ్లి పోతున్నారు. ఇంటి వాళ్లు లేకపోయినా ఇల్లు జప్తు చేస్తున్నారు. ఇది ఎక్కడ చోద్యమో మీరు ఆలోచన చేయాలి. రుణాలు రిషెడ్యూల్ చేసిన దాఖలాలు లేవు, వడ్డీ మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు కాని మాఫీ చేసిన దాఖలా కనిపించలేదు. రుణాలను వసూలు చేయడానికి సహకార బ్యాంకు ఉద్యోగస్థులు పోలీసులను పెట్టుకొని పోతున్నారు. పోలీసు వాళ్లు వుంటే వాళ్లు ఏమి చేసినా పోలీసు వాళ్లు ఉన్నారు వాళ్లే సాక్ష్యం అని చెప్పుకోడానికి వాళ్లతో పోతున్నారు. కరువు కాలంలో రుణాలు వసూలు చేసే దానికి మా డ్యూటీ అని చెప్పి వాళ్లు చర్య తీసుకుంటున్నారు. చిత్తూరు జిల్లాలో సుమారు 20 వేల చేతి పంపులు ఉన్నాయి, అందులో 2, 3 వేల చేతి పంపులు నిరుపయోగంగా ఉన్నాయి. రెండు వేల దాకా రక్షిత నీటి పథకాలు వుంటే అందులో 200 పథకాలు త్రాగు నీటికి పనికి రాకుండా పోయాయి, త్రాగు నీటి సమస్య చాలా తీవ్రంగా వుంది, లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. వేసిన పంట కూడా తేమ లేకుండా మొలకెత్తే దశలోనే పంట నష్ట అయినది. పంట నష్టాన్ని అంచనా వేసి ఇన్‌పుట్సు సబ్సిడీ ఇవ్వాలని కోరుతున్నాను. కరువు జన్మభూమి వారం రోజులు పెట్టారు. ప్రతి జన్మభూమిలోను అంచనాలు తయారు చేస్తున్నారు. ఈ అంచనాలు తయారు చేయడానికి గత సంవత్సరం పంచాయితీరాజ్ సెక్రటరీని వేశారు. కుటుంబాల లెక్కలు, వాళ్ల ఆర్థిక పరిస్థితి, వ్యవసాయ పరిస్థితులు అంచనా, ఆదాయ వ్యయ లెక్కలు, ఆ గ్రామానికి కావలసిన సదుపాయలు, అగ్రికల్చర్ గురించి పట్టికలు తయారు చేయడం అయిపోయింది. తక్కువ తక్కువ పని బాగా చేస్తారు, పని బాగుంటుంది అభివృద్ధి బాగా జరుగుతుంది అని చెప్పి సెక్రటరీని వేశామని చెప్పారు. ఇప్పుడు ఆ సెక్రటరీని వేసి సంవత్సరం మూడు నెలలు అయింది.

ప్రజాప్రతినిధులు అందరు పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాల్లో వుంటే  కరువు జన్మభూమి పెట్టారు.  గ్రామాల్లో నీటి సమస్యవల్ల గ్రామల్లోకి అధికారులను  రావద్దని ప్రజలు  చెబుతున్నారు.  కొన్ని చోట్ల ప్లాస్టిక్ బిందెలతో స్వాగతం పల్కుతున్నారు. ఇత్తడి బిందెలు తాకెట్టు పెట్టి ఉన్నారు. కొన్ని చోట్ల అయితే 4,5గురు ఉద్యోగస్థులు పిచ్చాపాటి మాట్లాడుకొని కాలయాపన చేసి తిరిగి పోయిన కార్లలోనే తిరిగి వస్తున్నారు.

ను.12.10

నిధులు వృథా అయ్యాయి తప్పితే ప్రయోజనం మాత్రం శూన్యం.  కరువు జన్మభూమిలో తయారుచేసిన ప్రణాళికలు మీకు వచ్చి ఉంటాయి.  ఆ ప్రణాళికలు ఫ్రెష్‌గా తెప్పించుకున్నారు కాబట్టి వాటికైనా నిధులు మంజూరుచేయటానికి చర్యలు తీసుకోవాలి.  అప్పుల బాధలు భరించలేక చాలామంది రైతులు, రైతుకూలీలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:  ముగించండి.

డా. జి. కుతూహలమ్మ:  చిత్తూరు జిల్లావారు ఎవరూ మాట్లాడలేదు అధ్యక్షా.  ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు ఇద్దరు పోతే మిగిలినవారం 13 మంది.  13 మందిలో ఎవరూ మాట్లాడలేదు.  అందువల్ల మాకు ఎక్కువ సమయం కేటాయించాలి. కరువుకు గురైన కుటుంబాలలో అప్పుల బాధతో యజమాని చనిపోతే ఆత్మస్థైర్యంలేని మహిళలు పల్లేరుకాయలు తెచ్చుకుని నూరుకొని తిని పిల్లలతో సహా చనిపోతున్న పరిస్థితి ఉంది.  కొంతమంది పురుషులు కూడా ఈ పల్లేరుకాయలు తింటున్నారు. తమిళనాడులో పల్లేరుకాయలు ఆయుర్వేదానికి ఉపయోగిస్తారని తెలిసిన కొందరు మహిళలు పల్లేరుకాయలు ఏరుకువచ్చి గంపలలో పెట్టుకుని అమ్ముకుంటున్నారు.  రైతులు వారివద్ద ఉన్న ఎడ్లను, వ్యవసాయపు పనిముట్లను పాత ఇనుప సామానువారికి తూకంవేసి అమ్ముతున్నారు.  అటువంటి పరిస్థితుల్లో ఉన్న రైతును ఏవిధంగా అదుకోగలమో ఆలోచన చేయాలి.  కరువు బియ్యం రూ.5.20 పైసలకే ఇచ్చే ఏర్పాటుచేయాలి.  తమిళనాడులో కరువుకు గురైన నిరుపేదలను గుర్తించి వారికి నెలకు 30 కిలోల బియ్యం ఇస్తున్నారని తెలిసింది.  తమిళనాడుకు బోర్డర్‌గా ఉన్న మా చిత్తూరు జిల్లాకు కూడా ఇవ్వాలి.  రాష్ట్రం అంతటకూ ఇవ్వలేకపోయినా కనీసం చిత్తూరు జిల్లాలోని కరువుపీడితులకైనా ఇవ్వాలని మీద్వారా మనవిచేస్తున్నాను.  చివరగా రెండు, మూడు సూచనలు చేయాలనుకుంటున్నాను.  కరువుపీడితులందరికీ బియ్యంకార్డులు ఇవ్వాలి.  దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారిని గుర్తించి బియ్యం కార్డులు ఇస్తున్నారు.  దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారా, ఎగువన ఉన్నారా అనేది ఆలోచించకుండా, రాజకీయాలతో మరియు కులాలతో సంబంధలేకుండా రైతులకు, రైతుకూలీలు, కరువుపీడితులను గుర్తించి రేషన్ కార్డులు ఇప్పించే ప్రయత్నం చేయాలి.  ఋణాలను రీషెడ్యూల్ చేయాలి, వడ్డీ మాఫీచేయాలి, క్రొత్తగా ఋణాలను ఇప్పించాలి.  నీటి సౌకర్యం ఉన్నవారికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీ క్రింద ఇప్పించాలి.  పంట నష్టపోయిన వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. బలహీనవర్గాలు, మైనారిటీల ఉపాథి కల్పించటం, చేతివృత్తులు చేసుకునేవారికి ఉచిత శిక్షణ ఇప్పించి ఉపాథి ఏర్పాటుచేయటం చేయాలి.  వారికి ఆర్థిక సహాయం చేయాలి.  కరెంట్ బిల్లులు మాఫీచేసి వారి ఆస్తులు జప్తుకాకుండా చూడాలి.  కరువు మండలాల్లో ఉండే అభ్యర్థులందరికీ, ముఖ్యంగా ఎస్.సి., ఎస్.టి., మైనారిటీ, బలహీనవర్గాల వారం దరికీ ఉపకారవేతనాన్ని ఇస్తున్నారు.  ఆ ఉపకార వేతనాన్ని సకాలంలో పంపిణీచేయాలి.  ఇటీవల ఉపకార వేతనం కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం అయినదని తెలిసింది.  కాబట్టి అది జరగకుండా జాగ్రత్తపడి సక్రమంగా అర్హులైన విద్యార్థులందరికీ ఉపకార వేతనాన్ని సకాలంలో ఇప్పించాలి.  యాక్షన్‌ప్లాన్ ఒకటి తయారుచేసి దాని ప్రకారం నియోజకవర్గాలకు నిధులు మంజూరుచేయాలని కోరుతున్నాను. ఆర్.ఐ.డి.ఎఫ్. సెకండ్ ఫేజ్‌క్రింద చిన్ననీటి వనరులను కాపాడటం కోసం నియోజకవర్గ ప్రతినిధులవద్దనుండి అంచనాలను పెట్టాక ప్రతిపాదనలు కూడా తీసుకున్నారు.  వాటి పరిస్థితి తెలియలేదు.  రాష్ట్రానికి వచ్చిందని జిల్లాలో ఉన్న అధికారులు చెబుతున్నారు. వాటికి వెంటనే నిధులు మంజూరుచేసి పనులు మొదలుపెట్టాలి.

బ్యాక్‌లాగ్ పోస్టులు ఫిలప్‌చేయటానికి చొరవచూపాలి. నిరుద్యోగులైన ఎస్.సి., ఎస్.టి. అభ్యర్థులలో అన్‌ట్రైన్డ్ ఉద్యోగాలకు ఈమధ్యన సెలక్షన్ పెట్టి సెలక్షన్ లిస్ట్ తయారుచేశారు. వారందరికీ ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరుతున్నాను. తక్షణమే వలసపోయేవారిని రక్షించాలని, పశువులకు నీటి తొట్లు ఏర్పాటుచేయాలని, అదేవిధంగా కరువు పెన్షన్లు కూడా ఇప్పించాలని మీద్వారా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ శెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. సత్యనారాయణ(సంగారెడ్డి): అధ్యక్షా, నాలుగు రాష్ట్రాల్లో విలయతాండం చేస్తోన్న కరువుపై మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. ఈనాడు రాష్ట్రంలో కరువు విలయతాండవం చేస్తోంది. మెదక్ జిల్లాను గత 4, 5 సంవత్సరాలుగా కరువు పట్టి పీడించటం, అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించటం ప్రతి సంవత్సరం జరుగుతోంది. ఈ కరువును ఎదుర్కోవటానికి ఇమ్మీడియెట్‌గా తీసుకోవలసిన చర్యలు తీసుకుంటూ శాశ్వత చర్యలు కూడా చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు గ్రామాల్లో ప్రజలకు పనిలేదు. తినటానికి అన్నం, త్రాగటానికి నీరు లేవు. వారిని ఆదుకోవటానికి మన రాష్ట్ర ప్రభుత్వం కరువు జన్మభూమి పేరుతో అధికారులను గ్రామాలకు పంపించి పని కల్పించటానికి చర్యలు చేపడుతోంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఒక మంచి కార్యక్రమాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో తీసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం సక్రమంగా అమలయ్యేట్లు దీనిపై మానిటరింగ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఎందుకంటే నా కాన్‌స్టిట్యుయెన్సీలోని కొన్ని గ్రామాలకు అధికారులు వెళ్లి ఒక కుంటను చేద్దామని డిసైడ్ చేస్తే ఆ గ్రామంలో ఎప్పటినుండి పెండింగ్‌లో ఉన్న చాలా కుంటలు అన్నీ చేయాలని గ్రామస్తులు పట్టుపట్టటంవల్ల అధికారులు ఏదీ చేయలేకపోయారు. గ్రామానికి ఒక కుంట, ఒక పని అనే మాట వద్దు. ఆ గ్రామంలో ఉన్న అవసరాలను దృష్టిలో పెట్టుకుని, ఆ గ్రామంలో ఉన్న క్షామాన్ని దృష్టిలో పెట్టుకుని, ఆ గ్రామంలో ఉన్న కూలీల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని అక్కడ ఎక్కువ పనులు చేయాలి. ఎక్కువ పనులు శాంక్షన్ ఇచ్చి కూలీలకు పనులు కల్పించాలని కోరుతున్నాను. పశువులకు గడ్డి కొరత తీర్చటానికి చర్యలు చేపడుతున్నారు. అవి ఇంకా ఎక్కువ చేయాలి. ఈ సీజన్‌లో పశువులకు ఎటువంటి ఆహారం దొరికే పరిస్థితి లేదు. ఈ పరిస్థితిని నివారించటానికి ప్రభుత్వం తీసుకునే చర్యలకు విస్తృత ప్రచారం చేయాలి. వ్యవసాయశాఖాధికారులద్వారా రైతులకు సరైన అవగాహన కల్పించాలి. రైతులలో సరైన అవగాహన లేక పశువులను ఆల్‌కబీర్‌వంటి రాక్షస కంపెనీలకు అమ్మేసి రైతు బక్కచిక్కిపోతున్నాడు. రైతులను ఆదుకునే చర్యలపై విస్తృత ప్రచారం కల్పించి పశుగ్రాసం కొరత తీర్చే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈనాడు గ్రామాల్లో రైతుకూలీలు, వ్యవసాయకూలీలు మనం కల్పించిన, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన కరువు పనులు చేసుకుంటున్నారు. అయితే అక్కడ ఉన్న ముసలివారు, మహిళలువంటి కష్టాన్ని చేయలేని వారికి ఈనాడు ఎక్కువ కరువు పెన్షన్ల ద్వారా ఆదుకోవాలి. ఈనాడు రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా నీటిఎద్దడి, నీటి కరువు వచ్చింది. ఏదిఏమైనప్పటికీ ప్రకృతిని శాసించలేము. నీటిఎద్దడిని నివారించటానికి చర్యలు తీసుకోవాలి. హైదరాబాదుకు సంబంధించి గండిపేట చెరువు ఎండిపోయింది. గండిపేట చెరువు ఏరోజు ఎండిపోలేదు, ఈరోజు ఎండిపోయింది. ఎండిపోయిన ఆ చెరువులో పూడిక తీసుకునేందుకు చక్కనైన అవకాశం ఉన్నది. పూడిక పూర్తిగా తీసేసినట్లయితే చాలా నీరు నిల్వ ఉంటుంది. నిజామాబాద్‌లోని నిజాంసాగర్ కూడా ఎండిపోయి ఉంది. దాంట్లో కూడా పూడిక తీసినట్లయితే త్రాగునీరు, సాగునీరు ఎక్కువ కాలం వచ్చే అవకాశం ఉన్నది. రాష్ట్రంలో అనేక చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోయాయి. వాటిల్లో పూడికను తొలగించే అవకాశం నేడు ఉంది. ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగ ం చేసుకోవాలి. అన్ని చెరువుల్లో, కుంటల్లో పూడికను తీయాలి. సాగునీరు, త్రాగునీరు ప్రధానమైనవి. సాగునీరుపై మన దేశంలో, రాష్ట్రంలో సరైన విధానంలేక అనేక విధాలుగా బాధలుపడుతున్నాము. తెలంగాణా ప్రాంతంలో బోర్లు వేస్తున్నాము.

మ.12.20

తెలంగాణా ప్రాంతంలో ఎన్నిబోర్లు వేసినప్పటికీ గ్రౌండ్ వాటర్ టేబుల్ పూర్తిగా తగ్గిపోవడం మూలంగా వేసిన బోర్లలో ఒక చుక్క కూడా నీరు వచ్చే పరిస్థితి లేకుండా పోయింది. తెలంగాణా ప్రాంతం పూర్తిగా ఎడారిగా మారిపోయే ప్రమాదం ఏర్పడుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయవలసిన అవసరం ఎంతైనా వున్నది. మన ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ గారు వెనుకబడిన ప్రాంతాలను సస్యశ్యామలం చేయాలన్న ఉద్దేశంతోనే గంగా-కావేరీ నదుల అనుసంధానం జరగాలని చెప్పడం జరుగుతున్నది. అదేవిధంగా మన రాష్ట్రంలో కూడా వెనుకబడిన తెలంగాణా ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలంటే కృష్ణా, గోదావరీ నదులను అనుసంధానం చేసే విషయాన్ని ఆలోచించవలసిన అవసరముంది. దానివల్ల శాశ్వతంగా మన రాష్ట్రంలో కరువును కూడా నివారించడానికి అవకాశమేర్పడుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు. కాబట్టి త్వరలోనే దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆ దిశ వైపు చర్యలు తీసుకుంటేనే ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్ చేయడానికి అవకాశముంటుందని తెలియజేస్తున్నాను. ఈనాడు మా జిల్లాలో సింగూరు జలాలకు సంబంధించిన ప్రాజెక్టు వుంది. ఆ నీటిని హైదరాబాదుకు తీసుకువస్తున్నారు. దానిని హైదరాబాదుకు తీసుకువచ్చే విషయమై అన్ని పార్టీలూ రాజకీయం చేస్తున్నాయి. హైదరాబాదుకు క్రిష్ణా జలాలు వచ్చినప్పుడు సింగూరు జలాలను మెదక్ జిల్లా సాగునీటి అవసరాలకు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ జిల్లాలోని కొండాపూర్, సంగారెడ్డి గ్రామాలలో ప్రస్తుతం సరఫరా చేస్తున్న త్రాగునీటిలోఫ్లోరైడ్ శాతం ఎక్కువగా వున్నందున ఆ గ్రామాలకు మంజీరా నీటిని ఇవ్వవలసిన అవసరముంది. అందుకు గాను మంజీరా దిగువ ప్రాంతంలో వృథాగా పోతున్న నీటిని ఎత్తిపోతల పథకం ద్వారా సరఫరా చెయ్యాలని ప్రజలు ఎన్నాళ్ళుగానో కోరుతున్న విషయం పెండింగ్‌లో వుంది. కాబట్టి ఆ ప్రాంతాలలోని రైతులను ఆదుకోవడానికిసింగూరు బ్యాక్ వాటర్‌ను సంగారెడ్డి, జహీరాబాదు, నారాయణ ఖేడ్, ఆందోల్ ప్రాంతాలలోని రైతులను ఆదుకోవడానికి అవకాశముంది కాబట్టి ఆ విషయాన్ని పరిశీలించాలని కోరుతున్నాను. అదేవిధంగా నా నియోజకవర్గంలోని అమీన్‌పూర్ గ్రామం కాలుష్య గ్రామంగా ప్రభుత్వంచే గుర్తించబడినది. ఆ గ్రామంలో మంచినీటి సరఫరా కోసం అధికారులు రకరకాల స్కీమ్స్‌తో ఎస్టిమేట్స్ వేసి చివరకు దానిని మరుగునపెట్టారు. కాబట్టి ఆ గ్రామానికి కూడా మంచినీరు ఇవ్వటం కోసం వరదనీటి కాలువలద్వారా ఒక పథకాన్ని తయారుచేయవలసినదిగా కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం సహకారా ఋణాలమాఫీగురించి ఆలోచిస్తున్నామని చెప్పటం జరిగింది. అయినప్పటికీ అధికారులు రైతులపై జబర్దస్తీగా బలవంతపు వసూళ్ళకు దిగుతున్నారు. కాబట్టి సహకార ఋణాలపై వడ్డీని మాఫీ చేసి ఋణాలను రీషెడ్యూల్ చేయాలని కోరుతున్నాను. ఇప్పుడు కరెంట్ పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. అయినప్పటికీ ఇప్పుడు రైతులకు పంటలు చేతికి వచ్చే సమయం కాబట్టి రాబోయే నెల రోజులు వారికి నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేసినట్లయితే పంటలు పూర్తిగా చేతికి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి వారికి ఈ నెల రోజులు నిరంతరాయంగా కరెంట్ సరఫాం చేయాలని కోరుతున్నాను. రైతులను ఇబ్బందులనుండి ఆదుకోవటానికి కేంద్రప్రభుత్వం ''కిసాన్ క్రెడిట్ కార్డ్స్'' అమలుచేస్తున్నది. ఆ పథకం సరైన గైడ్‌లైన్స్ ప్రకారం రైతులందరికీ ఇచ్చినట్లయితే రైతులు ఆత్మహత్యలు చేసుకునే అవకాశం ఉండదు. ఈ పథకం రైతులకు వరంలాంటిది. కాబట్టి ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలోని రైతులందరికీ నూటికి నూరుశాతం అమలుచేసినట్లయితే రైతులకు ఇలాంటి కరువు పరిస్థితుల్లో ఎదురయ్యే ఇబ్బందులనుం, బాధలను ఎదుర్కోవడానికి వీలవుతుంది. దీని ఆధారంగా పంటల భీమా పథకానికి సంబంధించిన సర్వే కూడా సులభంగా చేయటానికి వీలవుతుంది. గత రెండు, మూడు సంవత్సరాలుగా మన రాష్ట్రంలో వచ్చిన కరువును ఎదుర్కోవటానికి కేంద్ర లక్షలాది టన్ను బియ్యాన్ని పంపించింది. కాని ఆ బియ్యం సక్రమంగా ఉపయోగించలేదని అన్ని రాజకీయపార్టీలు విమర్శించటంతో కేంద్రం ఈ సంవత్సరం ఆ బియ్యాన్ని తగ్గించివేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో ఆ బియ్యం ఎక్కువ సంఖ్యలో వచ్చినట్లయితే రైతులను ఆదుకోవటానికి అవకాశం ఉండేది. గతంలో వచ్చిన బియ్యంతో గత 50 ఏళ్లలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు గ్రామాల్లో చేయటం జరిగింది. ఆ బియ్యం ద్వారా గ్రామాల్లోని చెరువులు, కుంటలు అన్నింటినీ మరమ్మత్తులు చేయించి సి.సి. రోడ్లు వేయించి రైతులకు, వ్యవసాయకూలీలకు పనులు కల్పించటం జరిగింది. అటువంటి మంచి కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ కొన్ని రాజకీయపార్టీలు చేసిన విమర్శలవల్ల ఆ బియ్యం మన రాష్ట్రానికి రాకుండా ఆగిపోయింది. ఇప్పుడు కేంద్రప్రభుత్వం రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించటానికి ''స్వజలధార'' అనే పథకం ప్రవేశపెట్టింది. ఆ పథకంద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించి మంచినీటి సమస్యను సమూలంగా రూపుమాపటానికి

అవకాశం కలిగించినది. ఈ అవకాశాన్ని మనం పూర్తిగా వినియోగించుకోవాలని కోరుతున్నాను. మెదక్ జిల్లాలోని గజ్వేల్, జహీరాబాద్, నారాయణఖేడ్, నర్సాపూర్‌లలో ఆర్.ఐ.డి.ఎఫ్. ద్వారా పనులు చేపట్టటానికి ప్రభుత్వం రూ.20 కోట్లు ఇచ్చింది. దీనికిగాను ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు. ఈ డబ్బుతో గ్రామాల్లోని రైతులకు, రైతుకూలీలకు పనులను కల్పించి ఈ కరువు పరిస్థితిలో వారిని ఆదుకోవటానికి వీలుంటుంది. అందుకొరకు ఆ పనులు వెంటనే మంజూరుచేయాలని కోరుతున్నాను. మెదక్ జిల్లానుండి సింగూరు జలాలను ఆ జిల్లాలో ఉపయోగించకుండా హైదరాబాదుకు తరలిస్తున్నారనే భావన, కోపం ఆ జిల్లా ప్రజల్లో ఉంది కాబట్టి ఆ జిల్లాలో ఎత్తిపోతల పథకాలను చేపట్టటంద్వారా ఆ జిల్లాలో సాగునీటి వసతి కల్పించాలని కోరుతున్నాను. ఈ అవకాశం కల్పించిన తమరికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.30

శ్రీ ఆర్.ఎస్.డి.పి.అప్పల నరసింహరాజు(భీమునిపట్నం): అధ్యక్షా, గత ముప్పై సంవత్సరాలుగా తక్కువ వర్షం పడిన సంవత్సరం ఈ సంవత్సరమే. తద్వారా చాలా సమస్యలు వచ్చాయి మనకు . అందులో ప్రధానంగా త్రాగునీరు, సాగునీరుకు చాలా ఇబ్బంది ఏర్పడింది. పశువులకు మేత , నీరు లేకపోవడం, అలాగే పశుపక్షాదులకు త్రాగడానికి నీరు లేని పరిస్థితులను మన రాష్ట్రంలో చూస్తున్నాము. గతంలో రాష్ట్రంలో కొన్ని చోట్లలో వర్షం పడకపోతేనే కరువు,కరువు అని ఉత్తుత్తిగానే ఇక్కడ మాట్లాడే వారు. కాని వాస్తవానికి కరువంటే ఉత్తరాంధ్రలోనే నిజమైన కరువు వుంది. మన రాష్ట్రంలోని కరువు మండలాలలో 60 స్ట్రెస్ మండలాలున్నాయి. వీటిలో ఇప్పటికే భాగర్భ జలాలు చాలా వరకు ఇంకిపోయాయి. వాటర్ రీఛార్జ్ అయ్యే పరిస్థితులు లేవు. కాని ఈ మండలాలలో నీరు–మీరు, చెరువులు త్రవ్వడం, కాంటూరు కందకాలు త్రవ్వడం మొదలైన కార్యక్రమాలు గతంలో చేపట్టడం వల్ల పరిస్థితి మెరుగైనా మళ్లీ ఈ కరువు వల్ల సమస్య తీవ్రమైంది. విశాఖ జిల్లాలో ఆరు స్ట్రెస్ మండలాలుంటే అందులో రెండు నా నియోజకవర్గంలోనే వున్నాయి. ఇక్కడ భూగర్భ జలాలు బాగా ఇంకిపోయాయి, త్రాగునీటి సమస్య బాగా వచ్చింది. ఉత్తరాంధ్రలోని విశాఖ జిల్లాలో త్రాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. విశాఖ జిల్లా రైతులు, విశాఖ నగర వాసులతో సంప్రదింపులు జరిపి విశాఖనగరానికి త్రాగునీటి కోసం సరిపడ టిఎంసిల గోదావరి జలాలను పైపులైన్ల ద్వారా తీసుకరావడానికి నిర్ణయం తీసుకున్న మన ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ హర్షాన్ని వ్యక్తం చేస్తున్నాను.

అధ్యక్షా, ఉత్తరాంధ్రలోని గ్రామీణ ప్రాంతాలలో వుండే ప్రజలు త్రాగునీటికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అక్కడ వుండే తాటిపూడి రిజర్వాయర్ నీటిని గతంలో సాగునీరు, త్రాగునీరుకు ఉపయోగించేవారు. అయితే ప్రస్తుతం సాగునీటికే ప్రాధాన్యం ఇవ్వడం వల్ల త్రాగునీటికి సమస్య ఏర్పడింది. అందుచేత దాన్ని సాగునీటికే కాకుండా త్రాగునీటికి కూడా విస్తరింపజేయాలి. సరైన వర్షాలు లేక, వాటర్ రీఛార్జ్ లేక ఉప్పునీరు భూమిలో ప్రవేశించి, మంచినీరు కూడా ఉప్పునీరుగా మారిపోతోంది. సముద్ర తీరంలో వున్న విశాఖ ప్రాంతంలో త్రాగునీరు ఉప్పునీరుగా మారడం ఒక సమస్యగా తయారైంది. దాన్ని పరిష్కరించవలసిన అవసరం వుంది. గతంలో కరువు వున్నపుడు కేంద్రం బాగానే స్పందించి తన సహకారాన్ని అందించింది. కేంద్రం 31.2 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఇస్తే, గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రిగారు దాంతో పనికి ఆహార పథకాన్ని అమలు చేసి రాష్ట్రంలో అనేక పనులు చేయించడం జరిగింది. రాష్ట్రంలో అంతో ఇంతో పనులు జరిగాయంటే అవి కేవలం పనికి ఆహార పథకం వల్లే జరిగాయి. పనికి ఆహార పథకం క్రింద ఎంతోమందికి పనులు కల్పిస్తున్నారు. సర్పంచులు పనులను హేబిటేషన్ కమిటీల ద్వారా చేయిస్తున్నపుడు కొన్ని సమస్యలు రావచ్చు, నాణ్యత లోపించినపుడు దాన్ని పాయింటవుట్ చేసి దాని మీద తగు చర్యలు తీసుకోమని చెబితే బాగుంటుంది, అంతే గాని ఆ పథకాన్ని కూడా ప్రతిపక్షాలు విమర్శించడమన్నది తప్పు . ఈవిధంగా విమర్శిస్తే ప్రజలకు ఎటువంటి సంకేతాలు వెళుతాయో వారికే తెలియాలి. మళ్లీ వర్షాలు పడి పనులు దొరికేంతవరకు ఈ పనికి ఆహార పథకాన్ని కొనసాగిస్తే బాగుంటుంది. రైతులు రైతు కూలీలుగా మారిపోతున్నారు. వాళ్లకు పనులు కల్పించడం కోసం మళ్లీ పంటలు పండించుకునే వరకు ఈ పనులు జరగాలి.

మారుమూల ప్రాంతాలలో వుండే సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని తెప్పించుకుని వాటిని పరిష్కారం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కరువు జన్మభూమిని పెట్టడం జరిగింది. దీని విషయంలో జిల్లా కలెక్టర్లు బాధ్యతలు తీసుకున్నారు. మండల స్థాయిలో వున్న అధికార్లు, అనధికార్లు గ్రామాలకు వెళ్లి అక్కడ ఏదైనా త్రాగునీటి సమస్య, నిత్యావసర వస్తువులు, విద్యుత్ మొదలైన వాటికి సంబంధించి సమస్యలుంటే వాటిని తెలుసుకుని పరిష్కారం కోసం ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. కరువు అనగానే నిత్యావసర వస్తువులను దాచిపెట్టి కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. వీటన్నింటినీ కంట్రోలు చేయవలసిన అవసరం వుంది. లో ఓల్టేజీ వల్ల మోటార్లు కాలిపోతున్నాయి, దాన్ని సరిచేయవలసిన అవసరం వుంది. ఈ కరువు జన్మభూమిలో గ్రామీణ ప్రాంతాలలో వున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్లు ప్రయత్నం చేయడం జరుగుతోంది. అటువంటి దాన్ని కూడా విమర్శించడం మంచిది కాదు. ఈ స్ట్రెస్ మండలాలలో త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయడానికి ఐదారు కోట్ల రూపాయల విలువ గల సిపిడబ్ల్యు స్కీముల ప్రతిపాదనలను పిఎంజిఆర్‌పై క్రింద కేంద్రానికి పంపించండం జరిగింది. కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి ఈ సిపిడబ్ల్యు, ఆర్‌డబ్ల్యుఎస్ స్కీములకు ప్రాధాన్యతను ఇచ్చి క్లియర్ చేస్తే ఈ త్రాగునీటి సమస్యను పరిష్కారం చేయగలము. ఏదేమైనప్పటికీ మునుపటిలా కేంద్రం మనం అనుకున్న విధంగా స్పందించడం లేదు. రాష్ట్రంలో కరువును నివారించడానికి కేంద్రం నిధులు విడుదల చేయాలి. ఇప్పటివరకున్న బడ్జెటుకు అదనంగా కరువుకు సంబంధించి నిధులు కేటాయించి మన ప్రభుత్వం చేస్తున్న కృషిని నిజంగా అభినందించాలి. కేంద్రం నుంచి నిధులు వస్తే ఇంకా పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంటుంది. రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు, పశుగ్రాసం తదితర సమస్యలను పరిష్కారించి ముందుకు పోవడానికి కేంద్రం సానుకూలంగా స్పందించి ఉదారంగా నిధులు ఇవ్వాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక విషయం అడుగుతున్నాను. ఎవరైనా పశుగ్రాసం తెచ్చుకుంటామంటే ఉచితంగా ట్రాన్స్‌పోర్ట్ ఇస్తారా? ఎందుకంటే కొంతమంది రైతులు తమకు తెలిసిన చోట్ల నుంచి పశుగ్రాసాన్ని కొనుక్కుంటాం, తెచ్చుకుంటామని అంటున్నారు. ప్రభుత్వమే అందరికీ డిస్ట్రిబ్యూట్ చేయాలంటే చాలా కష్టం, ఇప్పటికే మా పశువులకు గ్రాసం లేక ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడ్డాయి, పాల ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి కాబట్టి ఎక్కడి నుంచైనా గ్రాసాన్ని తెచ్చుకుని మా పశు సంపదను కాపాడుకుంటాం, ట్రాన్స్ పోర్టు ఛార్జెస్ ఇ స్తే బాగుంటుందని కోరుతున్నారు. కాబట్టి ప్రభుత్వం ట్రాన్స్‌పోర్ట్ ఛార్జెస్ ఇచ్చే విషయాన్ని ఆలోచన చేయాలని కోరుతున్నాను. అలాగే కేంద్ర దగ్గర పెండింగులో వున్న ఆర్‌డబ్ల్యుఎస్ స్కీములను వెంటనే క్లియర్ చేయించుకుని కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం వుంది.

అధ్యక్షా, మరొక విషయమేమంటే, సుజల ధార పథకానికి కూడా కాంట్రిబ్యూషన్ అడుగుతున్నారు. అసలే కరువు గుర్తై స్ట్రెస్ మండలాలుగా డిక్లేర్ కాబడ్డాయి, రెండు సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకోలేని పరిస్థితులున్నాయి. కాబట్టి ఈ స్ట్రెస్ మండలాలలో కాంట్రిబ్యూషన్ ను తగ్గిస్తారా? స్ట్రెస్ మండలాలలో ఉప్పునీటి సమస్యను పరిష్కరించి, త్రాగునీటికి సంబంధించిన కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టడానికి అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. పశుపక్షాదులకు సంబంధించిన త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి. కేంద్రం కూడా వెంటనే స్పందించి నిధులు విడుదల చేసి మళ్లీ రైతులు పంటలు పండించుకునేంతవరకు ఈ పనికి ఆహార పథకాన్ని కొనసాగించి వారికి పనులు కల్పించాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ 12.40

శ్రీ ఎన్. రాజలింగం (చేర్యాల): అధ్యక్షా, నాకు ఈ అవకాశం యిచ్చినందుకు, రైతు బిడ్డ డెప్యూటీ స్పీకర్‌గారికి ధన్యవాదాలు . మా చేర్యాల పరిస్థితి ఒక దయనీయ గాథ. 3 జిల్లాలు కలిసి ఈ ప్రాంతంలో 8 నియోజకవర్గాలు ఆవరించివున్న చేర్యాల ప్రాంతం మెట్ట ప్రాంతం . ఒక సముద్రంలో ఒక దీవి లేస్తున్నట్లు ఈ ప్రాంతంలో మెట్ట ప్రాంతంగా మారి వున్న ప్రాంతం . నాడు కాకతీయ మొదటి రాజు ప్రోలరాజు. ఆ ప్రాంతంలో ఇప్పుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు

పర్‌కొలేషన్ అని, నీరుమీరు అని కార్యక్రమాలుచేసే పరిస్థితివుంది. కాని 1200 సంవత్సరాల క్రితమే ప్రోలరాజు పర్కులేషన్ కొరకు ప్రోలాయి చెరువు నిర్మించడం జరిగింది. ఆ ప్రోలాయి చెరువు కొరవెల్లి దివ్యక్షేత్రానికి ఆనుకొనివుంటుంది. ఇంకా 4,5 కట్టడాలు కాకతీయులు ఈ పర్కులేషన్ కొరకు కట్టించి వుండిన పరిస్థితి, అనుభవాన్ని బట్టి 1200 ఏళ్ల క్రితమే మా చేర్యాల కొరకు నాటి రాజరిక వ్యవస్థ చర్యలు తీసుకున్నది. దురదృష్టవశాత్తు ఈ ప్రజాస్వామ్య పరిస్థితులలో, మారుతున్న పరిస్థితులలో మా చేర్యాల అతి దయనీయంగా మారింది. దాదాపు 45,000 కుటుంబాలు వుండి మా చేర్యాల నియోజకవర్గం ఇప్పటివరకు గత పది సంవత్సరాల నుండి క్రమ క్రమంగా కరువువాతన పడుతున్న పరిస్థితులలో 15,000 కుటుంబాలు వలస బాటలో వెళ్లిపోతున్నాయి. ఇంకా చాలా మంది వలస బాటలో ప్రయాణం చేస్తున్నారు. తదుపరి దిక్కుతోచని యువత పెడమార్గం పడి వందలాది మంది అసువులు బాసే పరిస్థితులు పోరుబాటలో ప్రయాణం చేసి అసువులుబాస్తున్నారు. ఈ కరువు తట్టుకోలేక మీకు ఒక ఎగ్జాంపుల్ చెబుతున్నాను. మా చేర్యాల పట్టణంలో రైతులు వుండే ఒక వాడకట్టుకే, వాళ్లకు వున్న మామూలు కమతాల తోటి మంచి వర్షపాతంలో రైతులు జీవనం గడిపే స్థితి. అయితే కరువు ఏర్పడి ఒక్క వాడకట్టుకే ఐదుగురు రైతులు చనిపోవడం జరిగింది. ఇంతక్రితం హౌస్‌లో వున్నటువంటి మా జనగాం సి.పి.యమ్. శాసనసభ్యుడుగా వున్న రాజిరెడ్డిగారి సొంత బావమరిది కూడా చనిపోయిన వారిలో, ఆత్మహత్య చేసుకున్నవారిలో ఒకరుగా వున్నారు. చాలా దయనీయ స్థితిలో చేర్యాల వున్నప్పుడు 100 మంది సంవత్సరంలో ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులను, అందులో కరెంటు షేధింపుల వల్ల కూడా ఇద్దరు చనిపోయారు. దానికి కలెక్టరుగారు ఎక్స్‌గ్రేషియా యిస్తారని అన్నారు కాని, యింకా ఇవ్వలేదు. నిన్నగాక మొన్న కూడా కట్‌కూర్‌లో అప్పులబాధ భరించలేక ఒక రైతు చనిపోయాడు. చాలా దురదృష్టకర పరిస్థితులలో ఆత్మహత్యల పర్వం పోరుబాట పరిస్థితులలో మా నియోజకవర్గం అతలాకుతలమైన పరిస్థితులలో వున్నవి. మరి ఇక్కడి పరిస్థితులు ఎదుర్కోనడానికి మంచినీరు కూడా చాలా కట కట పరిస్థితిలో వున్నది. రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో వున్నారు. మరి మా పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఎత్తైన ప్రాంతం అనో. నేను సమితి అధ్యక్షుడిగా వున్న రోజులలో కేంద్రం నుండి ఫ్లోరైడ్ పరిస్థితిని సర్వే చేసే బృందము వస్తే అన్ని విలేజస్‌ను తిరిగి చెప్పింది. ఫ్లోరైడ్ విపరీతంగా వున్న పరిస్థితులలో ఇంతక్రితం వాటర్ టేబుల్ మీద వున్న రోజులలో ఫ్లోరైడ్ ప్రభావం ఎన్నడూ లేనంత కాని క్రమ క్రమంగా వాటర్ టేబుల్ క్రిందకి పడిపోయినా, కొత్త ఫ్లోరైడ్ శాతం పెరిగిపోయే పరిస్థితి వున్నది. కేంద్ర ప్రభుత్వానికే మరి ఫ్లోరైడ్ ఫ్రీ వాటర్ గురించి సిపిడబ్ల్యుస్ అనే స్కీమును మంజూరు చేశారు. 1999లో 42 కోట్లతో ప్రాజెక్టు మంజూరు చేశారు. సేమ్ టైమ్‌లో సిద్దిపేటలో కూడా మంజూరు అయినది. దానిని ఫస్ట్ ఫేజ్ కొరకు 8 కోట్లు మంజూరు చేసి 4 కోట్లు విడుదల చేయడం జరిగింది. మన జిల్లాపరిషత్తువారు వానిని వేరే పద్దు క్రిందికి మార్చివేసి చేస్తూ వుంటే నేను 1999లో ఎన్నికైనప్పటినుంచి వత్తిడి తెస్తే మిగతా ఎమౌంటు 4 కోట్లు వచ్చిన తరువాత స్టార్ట్ చేస్తామని అన్నారు. అయితే చట్ట సభలో, అక్కడక్కడ ముఖ్యమంత్రిగారు, మా జిల్లా మంత్రులుగారి దగ్గర నేను విన్నవించుకున్న పరిస్థితిలో ఇప్పుడు 2, 3 ఏళ్లు గడిచిపోయింది. తిరిగి ఎస్టిమేట్ చేయాలని ఒక సాకు పుట్టించారు. అది 76 కోట్ల 67 లక్షల రూపాయలకు పెరిగిందని చెప్పడం జరిగింది. ఈ పెద్ద మొత్తం పంపామని అన్నారు. తీరా మొన్న నాబార్డు ప్రపోజల్‌లో చూస్తే 2 కోట్లు ప్రపోజ్ చేశారు. 8 కోట్లు మంజూరు అయిన దానిని ఎక్కువ డబ్బు కావాలన్నారు. తీరా 2 కోట్లు ప్రపోజ్ చేస్తే ఆంతర్యం మీరు ఆలోచించాలి. రైతు బిడ్డ మీరు. మీరు తప్పకుండా మా ప్రాంత పరిస్థితిని గురించి ఆలోచించాలి. తెలంగాణా ప్రాంతంలోని నీలరెడ్డి ఆదిమాంబకు 5వ సంతానంగా పుట్టిన మల్లిఖార్జునుడు ఇలవేల్పుగా తెలంగాణా ప్రాంతానికి ఆరాధ్యదైవంగా వున్న ప్రాంతం మా చేర్యాల. మీరు ఆలోచించండి చాలా అన్యాయం చేస్తున్నారు. ఈ సిపిడబ్ల్యుయస్‌ను మాకు అందకుండా చేస్తున్నారు.దీని వల్ల కొంచెం .5 టియమ్‌సి వాటర్ నిల్వ వుంచి మా ప్రాంతంలో మంచినీరు 96 హేమ్లెట్‌కి మంచినీరు అందించే కార్యక్రమంలో కొంచెం భూగర్బ జలం కూడా పెరిగిపోయే పరిస్థితి వుండి కొంచెం వూరట కలిగే పరిస్థితిని మాకు కాకుండా చేస్తున్నారు. దీనిని మీ ద్వారా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. తగు చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టవలసిందిగా మనవి చేస్తున్నాను. ఇప్పటివరకు మాకు వున్న మంచినీటి వనరులలో 80% బోర్లు డ్రై అయిపోయాయి. పరిస్థితులు దుర్బరంగా వున్నాయి. మీరు కొంచెము ఆలోచించాలి. చాలా దయనీయ స్థితి. మా ప్రాంతం చాలా పోరుబాటలో నడుస్తుంది. డిస్టర్బ్‌డ్ ఏరియా వుంది. మా విన్నపాన్ని తప్పకుండా మీరు ఆలకించాలి. ఒక విషయం మీ దృ

ష్టికి తీసుకువస్తున్నాను. ప్రోలాయి చెరువు దాదాపు పన్నెండు వందల సంవత్సరముల క్రితము నిర్మాణము అయినది. అదిపర్కొలేషన్ క్రింద వుండి పర్కొ లేషన్ ఆగిపోయినది. దాని మరమ్మత్తు చేపడతామని గత 3,4 సంవత్సరముల క్రితము చేపట్టారు. తెగిపోయిన గండి పూడ్చారు. సుమారు 40 లక్షలు ఖర్చు పెట్టారు. నీళ్లు ఆగకుండా చేశారు. ఈ ఇ.యస్.యస్.యన్. నుండి 40 లక్షలు ఒక కాంట్రాక్టరు లబ్ది పొందడానికి పని చేసి ఆపారు. మద్దడి చేపట్టడం లేదు. నీళ్లు నిలిచి మన ప్రాంతం కొంచెం ఈ భూగర్భ జలం అభివృద్ధి అయ్యే పరిస్థితి వున్నది. చుట్టూ 20 వూర్లు. ఇప్పటికీ కూడా చెయ్యలేదు. దానిని రైతాంగానికి యిచ్చి కాంపెన్సేషన్ కొరకు అంధనీ అనే ప్రాంతాన్ని 30 వేల రూపాయలకు యస్.సి. కార్పోరేషన్ వాళ్లకు అమ్మించారు. రైతులకు 102 ఎకరాలు సబ్మెర్జ్ అయ్యేది వున్నది. వాళ్లకు 15 వేలకు యిస్తే వారు విచిత్రపరిస్థితిలో వున్నారు. వారు అంగీకరించలేదు. 30వేల రూపాయలకు యస్.సి. కార్పోరేషన్ వాళ్లకు యిచ్చి 15 వేలు అంటున్నారు. ఆ సాకుమీద ఆపివేస్తున్నారని మీద్వారా మనవి చేస్తున్నాను. యస్.సి. కార్పోరేషన్ వాళ్లకు యిచ్చిన మేరకు అదే సర్వే నెంబరులో మా వాళ్లకు యిచ్చివేసి ఆ పనిని వెంటనే చేపట్టి కొంచెం వూరట కలిగించే ప్రయత్నం చేస్తారని మీతోటి మనవి చేస్తున్నాను.వరదకాపు చరిత్ర గొప్పది. 84లో పూజ్యులు, గౌరవనీయులు, అమరుడైన రామారావుగారు, ఇందిరాగాంధిగారు జనగాం వచ్చి వాగ్దానం చేశారు. మేము అప్పుడు పోరాటం తలపెట్టాము. ఆ పోరాటంలో మా భారీ నీటిపారుదల శాఖామాత్యులు కూడా ఆ స్లోగన్ మీదనే రాజకీయ రంగప్రవేశం చేశారు. చాలా మంది చేశారు. పెద్దవాళ్లు అయ్యారు.ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అయినది. 93లో శంఖుస్థాపన అయింది. పెద్దలు శ్రీ పి.వి. నరసింహారావుగారు ఇప్పటివరకు ఇప్పుడు వచ్చి అప్పుడు వచ్చి అన్నారు. మా జిల్లా మంత్రిగారు 99లో ముందు 178 కోట్లు విడుదల చేశామన్నారు. ఇప్పుడు ఈ సంవత్సరం బడ్జెట్‌లో 60 కోట్లు చేశారు. బడ్జెట్‌లో పెట్టినవి కార్యరూపం దాల్చదనే అనుమానం వుంది. రు.3,000 కోట్లకు మారిపోయిన వ్యయం 60 కోట్ల రూపాయలతోటి ఏ మేరకు పని అవుతుంది. ఈ లోపు శ్రీరాంసాగర్ చెరువే పూడిక పడిపోయే పరిస్థితి వుంది. మా పరిస్థితులు మా ఉద్యమాల ద్వారా లబ్ది పొందేవాళ్లే మా కరువు ప్రాంతానికి చొరవ తీసుకొనేటటువంటి పరిస్థితులు లేవు. యస్.సి., యస్.టి., లకు జీవన్‌ధార బావులు అనీ, సి.ఐ. బావులు అనీ మన ప్రభుత్వాలు యివ్వడం జరిగింది. ఈ వాటర్ టేబుల్ పడిపోయి అవన్నీ ఎండిపోయినవి. కనీసం ఇన్‌వెల్ బోర్ కార్యక్రమాలు తీసుకుంటే అవన్నీ కొంచెము ఉపయోగంలోనికి వచ్చే పరిస్థితి వుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఆ ఎండిపోయిన జీవన్‌ధార బావులు ప్రభుత్వం 40వేలు, 50వేల రూపాయలు ఖర్చు పెట్టి తవ్వించిన బావులు, గ్రౌండ్ వాటర్ ఫీసిబిలిటీ ఇవన్నీ చూసి తవ్వించిన బావులు ఎండిపోయినవి. కనుక ఇన్‌వెల్ బోర్ కార్యక్రమాలు చేస్తే కొంచెం వూరట కలిగే పరిస్థితి వుంటుంది. తద్వారా రైతాంగం కొంచెం ఈ వలస పరిస్థితులు కొంచెం తగ్గుతాయని మనవి చేస్తున్నాను. మా చేర్యాల ప్రాంత పరిస్థితులు మీరు దృష్టిలో పెటుకొని సుమారు 20 కోట్ల రూపాయల ప్యాకేజి మేము కోరుతున్నాము. ఎత్తైన పర్వతాలు లేవు. దట్టమైన అడవులు లేనందువల్ల ఋతుపవనాలు తిరిగి వెళ్లిపోతున్నాయి. ఒక హైదరాబాద్- సిద్దిపేట రోడ్డుకు, హైదరాబాద్ - వరంగల్ రోడ్డుల మధ్య 60 కిలోమీటర్ల డిస్టెన్స్‌లో మా చేర్యాల నియోజకవర్గం వుంది. మరి ఇవి పవనాలను ఆపలేక వెళ్లిపోతున్నాయి. అవతల వర్షాలు పడుతున్నాయి. ఇవతల వర్షాలు పడుతున్నాయి. కనుక మా ప్రాంతంలో పరిస్థితిలో ఈ వరద కాలువ వచ్చేది కడియం శ్రీహరిగారి దయమీద ఆధారపడి వుంది. నాకు ఆ నమ్మకము అయితే లేదు. బడ్జెట్ బట్టి చూస్తే కనీసం హార్టికల్చర్‌నన్నా పెంచి మూడు లక్షల ఎకరాల వైశాల్యం కలిగిన మా చేర్యాల నియోజకవర్గం సుమారు 60,70వేల ఎకరాలు ఈ హార్టికల్చర్ ద్వారా, వేస్ట్‌లాండ్ డెవలప్‌మెంట్ స్కీము ద్వారానో ఈ నీరు, మీరు, ఆర్.ఐ.డి.ఎఫ్, వెలుగు కార్యక్రమాలను చేపట్టి, రైతాంగం వలసపోకుండా ఊరుకు వందమంది చొప్పున నూరు గ్రామాలలో 10వేల మంది ఎవరి భూమిలో వాళ్లు తోటలు పెంచే కార్యక్రమాన్న చేస్తే 10 వేల మందికి ఉపాధి కలుగుతుంది. నెలకు 500 రూపాయల చొప్పున యిస్తే వాళ్లు హార్టికల్చర్ పెంచే పరిస్థితి వుంది. తోటలు 5 సంవత్సరముల లోపు ఫలసాయానికి వచ్చి, తద్వారా మా నియోజకవర్గంలోని రైతాంగం ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

మ. 12.50

అధ్యక్షా, ఇది తొందర స్టెప్. ఇది మన ముఖ్యమంత్రిగారు ప్రవచించే స్టెప్. అడవి వున్న దగ్గర వర్షం ఎక్కువ వుంటుంది. వన సంపదకు వర్షానికి అవినాభావ సంబంధం ఉంటుందని చెప్పారు. కనుక ఈ ఇరవై కోట్ల ప్యాకేజీ తెస్తే మా ప్రాంతానికి పది వేల మంద వలస వెళ్లే పరిస్థితి నుంచి ఉపశమనం దొరుకుతుంది. ఈ కార్యక్రమం మీరు చేపట్టాలి. ఈ మూడు, నాలుగు కార్యక్రమాలు వృధా అవుతున్నాయి. ప్రస్తుతం మా ప్రాంతానికి కబందుడనే రాక్షసుడి లాగా మనుషులను చేతితో తీసుకొని నోట్లో వేసుకునే లాగా కరువు వుంది. అటువంటి కరవు రాక్షసి కోరల్లో మేముంటే కొండముచ్చు రాజకీయాలు మా మీద ప్రయోగించుకంటూ మా ప్రాంతాన్ని అయోమయం చేస్తున్నారు. RIDS కార్య క్రమాలు వుంటే మేము శాస్త్రీయంగా తయారు చేసినవి ప్రక్కన పెట్టి , పేద రైతులకు ఇరవై వేలు, ముప్పై వేల ప్రపోజల్స్ పెట్టాము. హరిజనులకు, గిరిజనులకు ఇవన్నీ పెడితే ఇవి మార్చేసి ఆర్థికంగా వున్న వారి కొరకే నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ ఈ ప్రోగ్రామ్‌కి అధ్యక్షునిగా వున్న ఎం .ఎల్.ఏ ప్రపోజల్ ప్రక్కకు పెట్టి ప్రతీది తారుమారు చేసే ప్రక్రియ చేస్తున్నారు. ఇది మంచిది కాదు. ప్రభుత్వానికి కూడా మంచిది కాదు. ప్రజలు ఇచ్చి న అవకాశాన్ని మనము వినియోగించుకోవాలి. మనది ధార్మిక వ్యవస్థ. భగవంతుని దయవల్ల ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఆ అధికారాన్ని స్వార్థ ప్రయోజనాలకు వాడకుండా, చెందవలసిన పేదలకు ఇచ్చేవి సరిగా అందజేయడం అనేది తప్పకుండా ధార్మిక విధానం . ప్రత్యేకంగా కోరువల్లి మల్లికార్జునుడు రైతు బిడ్డ కనుక ఈ కొండ ముచ్చు రాజకీయాలు చేస్తున్నందుకు తగిన శిక్ష విధిస్తాడు. ఇటువంటి పరిస్థితులు ఉన్నాయి. పేదరికం మీద వందలాది, వేలాది కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు ఎందుకంటే disturbed areas చాలా వున్నాయి కనుక. వరంగల్ జిల్లా ఒక్కటే కాదు, తెలంగాణా జిల్లాలు కూడా చాలా అయోమయ పరిస్థితి వుంది. ఇంకా కూడా ప్రజలను తప్పుడు మార్గంలో నడిపించాలని అనుకోవడం చాలా తప్పు. మా ప్రభుత్వానికి కూడా ఉపశమనం కావాలంటే మా ప్రాంత ప్రజలను అర్థం చేసుకొని కొన్ని డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ కలుగ చేయాలి. మా దగ్గర వున్న రెండు లక్షల జనాభా గల చేర్యాలలో దాదాపు ప్రతి వ్యక్తికి తలసరి పది వేల రుణం పెట్టే పరిస్థితి రావాలి. ఈ పరిస్థితిలో మాకు రెండు వందల కోట్లు రావాలి ప్రభుత్వం చేసిన అప్పులో మా నియోజక వర్గం రెండు వందల కోట్లు భరించవలసి వుంటుంది. ఇరవై కోట్ల ప్యాకేజ్ పెడితే మా దరిద్ర్యం పోతుంది. అయిదు సంవత్సరాల తరువాత మా నియోజక వర్గం సెల్ఫ్ సఫీషియంట్ అయి, వర్షపాతం పెరిగి కొంచెం సమతుల్య వాతావరణంతో మా ప్రాంతం ఆరోగ్యంగా వుంటుంది. తప్పకుండా, ఈ ఇరవై కోట్ల ప్యాకేజీని అంగీకరించాలని కోరుతున్నాను. ఇది మా జిల్లా మంత్రి గారికి చెప్పాను, ముఖ్యమంత్రి గారికి కూడా చెప్పడం జరిగింది. మా ప్రాంతాన్ని ఆరోగ్యపరచడం అవసరం . ముఖ్యంగా హోం మినిస్టరు గారు ఇది వినాలి. చాలా వందల కోట్లు un-.audited amount గా ఖర్చు చేస్తున్నారు. ఈ చర్య వల్ల డిస్టబెన్స్ నుంచి బయట పడే పరిస్థితి వుంది. మా ఏరియా ప్రశాంతంగా వుంటుంది. కరవు కోరల నుంచి బయట పడతాము. రో కొండముచ్చుల నుండి కబంధ హస్తాలనుంచి మమ్ములను కాపాడాలి. నేను ఇంకొకటి చెప్పదలచుకున్నాను. మా ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకొని తెల్ల కార్డులు వున్న వాళ్లకి కొన్ని బియ్యాన్ని అంతేవ్యా కార్యక్రమం బాపతిగా బియ్యాన్ని ఇరువది అయిదు కిలోలు మూడు రూపాయలకు ఇస్తారనుకుంటే ఆ బాపతి వర్తింప చేసే ప్రయత్నం చేయలేదు. కాబట్టి వెంటనే చేయండి. మా దగ్గం పవర్ చాలా తక్కువ వుంది. కొలంపాక నుంచి చేర్యాల వరకు 132 కె.వి లైన్ నుంచి చేర్యాల రావడానికి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి టవర్స్ వేశారు. సింగల్ సర్క్యూట్ సిస్టమ్ మీద ఇది వస్తుంది. ఇది డిస్టబ్ అయితే ఇరవై నాలుగు గంటలు మా కు బ్లాక్ డే అవుతుంది. దీనిని డబుల్ సర్క్యూట్ చేయాలని కోరుతున్నాను. రెండు టర్బన్స్ అక్కడ వున్నాయి. 1. 31.53 2. 16.5 దాని వల్ల ఒల్టేజ్ సరిపోక చాలా మోటర్స్ కాలిపోతున్నాయి. ఇది మాకు గోరుచుట్టు మీద రోకటి పోటు లాగా వుంది. కాబట్టి కరెంట్ బకాయిలు మాఫి చేసి, కో-ఆపరేటివ్ బకాయలు కూడా మాఫీ చేయాలని కోరుతున్నాను. ఇది ఇంతకుముందు దేవిలాల్ గారు కూడా మాఫీ చేశారు. వారు పది వేల కోట్ల రూపాయలు మాఫీ చేశారు. కాబట్టి మన ఆంధ్రప్రదేశ్‌ను దృష్టిలో పెట్టుకొని కోపరేటీవ్ అప్పులని మాఫీ చేయాలి. వాణిజ్య బ్యాంకుల ద్వారా వున్న బాకీలను రీసెటిల్ చేసి రైతాంగానికి అప్పులు ఇప్పించే ప్రయత్నం చేయాలని కోరుతదున్నాను. మా చేర్యాల ప్రాంతానికి కనీసం రెండు వందల కోట్లు అప్పుభరించాల్సిన అవసరం వుంది. మరి సదుపాయాలు సరిగ్గా లేవు. కాబట్టి ఈ ఇరవై వేల ప్యాకేజీని కలుగజేసి మాకు కొంచెం ఊరట కలిగిస్తారని, మీరు రైతు బిడ్డ కనుక మీరు న్యాయం చేస్తారని కోరుకుంటూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

శ్రీమతి కె. పుష్పలీల(ఇబ్రహీంపట్నం): అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. మనము ఇప్పుడు అసలే కరవుతో వున్నాము. ఈ కరవులో సమయం కూడా కరవు కావద్దని కోరుతున్నాను. నాకు ఎప్పుడు అవకాశం వస్తుందా అని ఉదయం నుంచి ఎదురు చూస్తున్నాను. మహిళలకు కూడా పూర్తి సమయాన్ని ఇచ్చి వారి నియోజక వర్గంలో వున్న కరవు గురించి చెప్పుకునే అవకాశాన్ని ఇవ్వాలని కోరుతున్నాను. రాష్ట్రంలో కరవు ఎప్పుడూ లేని విధంగా ముప్పై సంవత్సరాలలో ఎప్పుడూ చూడలేకుండా వున్న పరిస్థితిని ఈరోజు మనం చూస్తున్నాము. దేశంలోనే కాకుండా ప్రపంచం అంతటా కూడా ఈరోజు కరవులో కొట్టుమిట్టాడుతున్నారు. ఇప్పుడు 1036 మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. అలాగే, రంగారెడ్డి జిల్లాలో ఏదో రకంగా కష్టపడుతున్నప్పటికీ వర్షాలు లేక, దేవుడు కనికరించకపోవడం వల్ల మైనెస్ వర్షపాతం రావడం వల్ల కరవుమండలాలు గా మారి ఈరోజు చాలా దీనమైన పరిస్థితులలో నా నియోజక వర్గ ప్రజలు, జిల్లా ప్రజలు కూడా అల్లాడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మేము ఎన్నో రకాల కార్యక్రమాలను చేపట్టాము. ఇరిగేషన్‌కు సంబంధించిన పనులు చేయడానికి ప్రజలు ముందుకు వస్తున్నారు. ప్రత్యక్షంగా ఈ కరవును చూ సిన నోడల్ టీం వారు ఇచ్చిన వాటిని వెంటనే మంజూరు చేసి కరవుకు సంబంధించిన ప్రాంతాల వారిని ఆదుకోవాలని ప్రత్యేకంగా మీ ద్వారా మంత్రులకు కూడా తెలియచేస్తున్నాను . అలాగే, డ్రిప్ ఇరిగేషన్ క్రింద మండలానికి వేయి గ్రామాలను తీసుకొని చిన్నకారు, సన్నకారు రైతులను, ఎస్.సి, ఎస్.టిలు కూడా భూముల్లో సాగుచేసుకునేటట్లు చేయాలని కోరుతున్నాను. అలాగే 90% సబ్సిడీ వారికి ఇచ్చి వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు పశువుల మంచినీటికోసం చిన్న చిన్న సంప్‌లు కట్టిస్తున్నారు. ఆ ఆలోచన గతంలో లేనప్పటికీ ఇప్పుడు ప్రత్యేక దృష్టితో చేస్తున్నారు. అలాగే మహిళలు కూడా అభ్యర్థనచేస్తున్నారు. వారికి కూడా సంప్స్ కట్టించాలని, మంచినీటి కోసం నిధులు మంజూరు చేయాలని కోరుకుంటున్నాను. అట్లాగే, మంచినీటి సింగల్ ఫేజ్ కనెక్షన్ ఇచ్చిన గ్రామ పంచాయితీలలో మంచినీటికి సంబంధించి, ఈ కష్టాలను తిలగించాలని మంత్రిగారిని కానివ్వండి, సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి వారికి మంజూరు చేయాలని మీ ద్వారా కోరుకుంటున్నాను. అలాగే మైనర్ ఇరిగేషన్‌లో ఇబ్రహీంపట్నంకు సంబంధించినంత వరకు మంత్రి గారు కొన్ని identify చెశారు. అలాగే, మంచాల మండలానికి సంబంధించినంతవరకు కొత్త ప్రపోజల్స్ వారి దృష్టికి వచ్చాయి. నియోజక వర్గానికి సంబంధించిన శాంక్షన్స్ అన్ని కూడా వెంటనే ఇవ్వాలని కోరుతున్నాను. ఇంతకు ముందు చాలా మంది సోదరులు మాట్లాడారు. కొంతమందికి కరవు వస్తే చాలా పెద్ద పండుగా గా వుంటుంది. కాంగ్రెస్ వాళ్లకైతే మరి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఎప్పుడూ కరవు ప్రాంతాలలో తిరగలేదు. ఈ మధ్య అసెంబ్లీ జరుగుతున్నప్పుడు కొన్ని ప్రాంతాలను సందర్శించి అక్కడి ప్రజలను చూసి కరవు వచ్చిందా అని మాట్లాడుతున్నారు. ఈ పని ముందే ఎందుకు చేయలేదని అడుగుతున్నాను. నిజంగా వారికి ప్రేమ వుంటే ఒక ప్రణాళిక వేసుకొని కరవును ఎదుర్కోవచ్చు కదా అని మీ ద్వారా వాళ్లకు తెలియజేస్తున్నాను.

మ. 1.00

కమ్యూనిస్టు వారు మాట్లాడారు . మాకు అంబలి, గంజి కేంద్రాలు పెట్టమంటున్నారు . మా ప్రజలకు, పేదవారికి అన్నం పెట్టాలని కోరుకుంటారు కాని, మళ్లీ ఇటువంటి పరిస్థితులు రాకుండా కోరుకుంటారు కాని, ప్రజలను ఆదుకునేవిధంగా ప్రజాప్రతినిధులు వుండాలి గాని, గంజి కేంద్రాలు పెట్టాలని కోరడం, ఆలోచించడం బాగా లేదు . అలాంటి దురుద్దేశ్యం వుండకూడదు వారికి . డాక్టరు వృత్తి చేపట్టినప్పుడు దేవుడికి దండం పెట్టుకుని, నాకు పేషంట్సు ఎక్కువ రావాలని, బిజినెస్ బాగా జరగాలని అనుకుంటాడు . ప్రతిపక్షం వారి విధానం కూడా అలాగే వుంది . కరువు వస్తుంది మేము పండుగ చేసుకుంటాము – అల్లరి చేస్తామని చేస్తారు తప్ప మరొకటి కాదు . ఇంతకు ముందు శ్రీమతి కుతూహలమ్మ మాట్లాడారు . తిరుపతిలో మినరల్ బాటిల్స్ రెండు కొంటె, ఒకటి ఫ్రీ అని చెప్పారు . తిరుపతిలో అలా ఫ్రీగా ఇచ్చేటట్లు అయితే కరువు మండలం అయిన ఇబ్రహీంపట్నం మండలానికి తెచ్చుకుంటాను . ఎడ్రసు చెప్పాలని ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను . కరువు మండలాలు ఎక్కడ అయితే ఐడెంటిపై చేశారో .... ముఖ్యమంత్రిగారికి విన్నవించుకున్నాను .

డార్కు ఏరియ వున్న మండలాలను గుర్తించి వాటికి వాటర్ షెడ్డులు ఇవ్వాలని కోరాము . మంజూరు చేయడం జరిగింది . భవిష్యత్తులో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకంగా మనవి చేశాము . భవిష్యత్తు తరాలకు కూడా ఉపయోగపడే విధంగా దూరదృష్టితో చేయడం జరుగుతోంది . గతంలో వున్న ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం జరిగింది . ప్రణాళికలు తయారు చేయలేదు . నిధులు కేటాయించలేదు . వాటిని ముఖ్యమంత్రిగారు చేపట్టి నీరు మీరు కార్యక్రమం చేస్తే దానికి కూడా ఎన్నో రకాలుగ మాట్లాడారు . నీరు మీరు కార్యక్రమంలో నా నియోజకవర్గం నంబర్‌వన్‌గా వుంది . మంచి పనులు చేస్తే బాధపడకూడదు. దురదృష్టం, వర్షాలు లేకపోవడంవలన నీరు మీరు కార్య క్రమం యొక్క ఫలితాలను అందులోలేకపోయాము. ఈ కరువు రావడానకి కారణాలు కూడా ఆలోచచించాలి . ఎప్పుడూ వస్తునే ఉంటుంది . నిధులు అడిగితే సరిపోదు . కరువు రావడానికి పర్యావరణం కూడా కారణం . దానిని ఎలా రక్షించుకోవాలని ఎందుకు ఆలోచించడం లేదు . ఏమి చేయాలి? అడవులను పెంచాలి . అడవుల సంరక్షణ చేపట్టాలి . అప్పుడు వర్షాలు వస్తాయి . చిన్నపిల్లవాడు కూడా చెట్లు ఎక్కువగా వుంటె, వర్షం వస్తుందని చెపుతాడు . గత ప్రభుత్వం చేసిన పొరపాటు ఏమిటంటె, అడవులను సంరక్షించకుండా నిర్లక్ష్యం చేసింది . ముఖ్యమంత్రిగారు పచ్చదనం, పరిశ్రభత , మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టడం జరిగింది . భవిషత్తులో వారి పిల్లలకు మంచినీరు అందించే కార్యక్రమం చేపట్టినందుకు ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను . మా మంత్రిగారు నియోజకవర్గంలో వున్నారు . పరిస్థితులను ఎప్పటికప్పుడు రెవ్యూ చేస్తూ, అంచనా వేస్తూ, మాకు నిధులు మంజూరు చేస్తూ, ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు . కరువు ప్రాంతంలో వున్న వారు నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారు . మూడు మండలాలలో శాశ్వతమైన ఉద్యోగపరిస్థితులు కల్పించాలంటె, నిరుద్యోగ సమస్య పోవాలంటె, పారిశ్రామికంగా వచ్చే లెదరు పార్కులను ఇతర వాటని మూడు మండలాలకు కేటాయించాలని ప్రత్యేకంగా మనవి చేస్తున్నాను . రైతుల గురించి ప్రేమ లేదు అంటున్నారు . ఎవరికి వుందనే పరిస్థితిని రైతులు తెలుసుకుంటున్నారు . గతంలో లేనివిధంగా, సహకార రంగంలో వన్ టైమ్ సెటిల్‌మెంటు చేసి, రైతులను ఆదుకోవడం జరిగింది . అంతేకాకుండా, వడ్డీ రేట్లను తగ్గించడం జరిగింది . మొట్టమెదటి ఘనత ముఖ్యమంత్రిగారికి దక్కింది . ఈ రకంగా రైతులను ఆదుకోవడమే కాకుండా వారికి 9 గంటలు కరెంటు ఇచ్చుకుంటూ పంటలను కాపాడినందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు . నా నియోజకవర్గంలో చాలా పెద్ద సమస్య వుంది . టివిలో చూసి వుంటారు . రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలలో ఫ్లోరైడ్ సమస్య వుంది . దానిని నివారించడానికి, కృష్ణా జలాలు తేవడం సరైన చర్యగా భావిస్తున్నాను . ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గాన్ని కలుపుకుని కృష్ణానీటిని అందించే కార్యక్రమం చేపట్టారు . అతి త్వరలో నీరు ఇప్పించి, ఫ్లోరైడ్ సమస్యను పరిష్కరిస్తారని ఆశగా వుంది . మాకు సబంధించినంతవరకు సుజలధార ద్వారా వెనికబడిన ప్రాంతాలలో ప్రజలు డబ్బులు కట్టి ఎప్పుడు వస్తాయా యని ఎదురు చూస్తున్నారు . కేంద్రప్రభుత్వంతో మాట్లాడిన తరువాత కట్టిన వారికి నిధులు తొందరగా మంజూరు చేయాలని కోరుతున్నాను . కాంగ్రెసు వారి గురించి ఒకసారి మనవి చేస్తాను . మామూలుగా మాట్లాడితే, -- పనిచేసే వారి గురించి పని చేయని వారి గురించి చాలా తేడా వుంటుంది . పని చేసేవారు చెప్పరు . చేయని వారు చెప్పుకుంటారు . చెప్పాలంటె, మూడు రోజులు కాదు, 365 రోజులు కూడా సరిపోదు . అలాంటి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు మెచ్చుకోవాలి తప్ప విమర్శలు చేయకూడదు . ముఖ్యమంత్రిగారు సూచనలను, సలహాలను తీసుకుంటామని చెప్పిన తరువాత కూడా రాజకీయం చేయడం జరుగుతున్నది . కరువు పనులు చేసుకుంటూ పోతే, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బియ్యాన్ని రాకుండా చేసి, పేద ప్రజల కడుపులు కొట్టిన పాపం ఊరికనే పోదు . పనికి ఆహారం పథకం పనులు చేస్తుంటె, - స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు చేయనటువంటి బిటి రోడ్లు తండాలలో చేయడం జరిగింది . ట్రక్కర్సు తీసుకుని రావడం జరిగింది . సంతోషపడాలి గాని, బియ్యం రాకుండా చేసిన ఘనత వారికే దక్కుతుంది . ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటె, కేంద్ర ప్రభుత్వానికి వెళ్లి ముఖ్యమంత్రిగారితో వెళ్లి, బియ్యం ఇప్పించే కార్యక్రమం మీ భుజస్కంధాలపై వేసుకోవాలని మనవిచేస్తున్నానుస . కరువు గురించి ఇంతకు ముందు మాట్లాడినవారు చెప్పారు . పచ్చ చొక్కాల వారు చేసుకుంటున్నారని అన్నారు . నా నియోజకవర్గంలో అక్కడ పని చేస్తున్నవారు 90 పర్సెంటు మేమే లాభ పడ్డామని వారే చెప్పుతున్నారు . వారి ఘనత -- ఇక్కడికి వచ్చి అల్లరి చేసి ఆ బియ్యం రాకుండా చేసి, ఆ పాపాన్ని వారే కట్టుకున్నారు . విద్యుచ్ఛక్తికి సంబంధించి, చాలా

సమస్యలున్నాయి . భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా వుండాలంటె, ప్రతి ఒక్కరు ప్రతి నీటిబొట్టును వాడుకొనే విధంగా చర్యలు తీసుకోవాలంటె, ఇప్పటినుంచే జాగ్రత్త తీసుకోవాలి . వృధా కార్యక్రమం కాకుండా , ప్రతి నిముషం నీరు ఎంత వాడుతున్నారు, నీరు తాగుతారో నిర్ణయించి ప్రతిఒక్కరికి నీటిని మంజూరు చేయాలి . ప్రత్యేకమైన దృష్టిని పెట్టి, నీరు వృధా కాకుండా కాపాడుకుని భవిష్యత్తులో మంచినీటి సమస్య లేకుండా చూసుకోవాలని మనవిచేస్తున్నాను . రాజుల కాలంలో చెరువులను తవ్వారు . నీరు మీరు కార్యక్రమం ద్వారా వాటిని మరమ్మత్తు చేయడం, సిల్టును తీయడం జరిగింది . ఇబ్రహింపట్నం చెరువును ఒకసారి చూడండి . ఇప్పటికి కూడా అందులో నీరు వుంది . అందుకు ముఖ్యమంత్రిగారి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను . సిల్టు తీయడం వల్ల నీరు వుంది . ఈ కార్యక్రమాన్ని అలాగే కంటిన్యూ చేయాలని, నిధులను ఎక్కువగా మంజూరు చేయాలని కోరుతున్నాను .

మ. 1.10

కరవు క్రింద కొన్ని కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా, హార్టీకల్చర్ పనులు, వాటికి సంబంధించి మహిళలకు ప్రత్యేక అవకాశాలు ఇస్తూ, ఆ పనులను వారికే కేటాయించి, సబ్సిడీలు కూడా ఇవ్వాలని కోరుతున్నాను. రంగారెడ్డి జిల్లాలో ఉన్నంత కరవు ఎక్కడా లేదు. ముఖ్యంగా ఇబ్రహింపట్నంలో చాలా ఉంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ముగించండి.

శ్రీమతి కె. పుష్పలీల: దానిని దృష్టిలో పెట్టుకుని సమయం ఉదారంగా కేటాయించాలని కోరుతున్నాను. మహిళలం మేంము చాలా కష్టాలుపడి ఈ స్థాయికి వచ్చిన వారం. కుతూహలమ్మగారు చెప్పారు. బయటకు వస్తే, ఎం.ఎల్.ఏగా ఎన్ని నిధులు తెస్తున్నావని అడుగుతున్నారని చెప్పారు. నిజమే. ఎక్కడకు పోయినా రోడ్డు, భవనాలు వద్దు, మంచి నీరు ఇస్తే చాలుననే పరిస్థితికి వచ్చారు. ప్రత్యేకంగా నిధులు మంజూరు చెయ్యాలని కోరుతున్నాను. రాజుల కాలంలో భూములు తీసుకుని చెరువులు త్రవ్వారు. ముఖ్యమంత్రిగారిని ప్రత్యేకంగా కోరుతున్నాను. ప్రభుత్వ భూములు ఎస్.సి, ఎస్.టిలు వాడకుండా, వ్యవసాయానికి పనికి రాకుండా ఉన్న వేస్ట్ భూములను తీసుకుని కొత్తగా చెరువులు త్రవ్వించి, అక్కడ ఉపాధి కల్పించేట్లు అవకాశం ఇవ్వాలని ప్రత్యేకంగా కోరుతున్నాను. దానిని పరిశీలించాలని కోరుతున్నాను. కరవు జిల్లాలలో కార్యక్రమాలు చేపట్టినా, ఇంకా చేపట్టాలి. మాకు సంబంధించి మండలాలలో వాటర్ షెడ్స్ చాలా ఇవ్వాలి. గతంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు వాగ్దానం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు ఇప్పుడున్నారు. 100వాటర్ షెడ్స్ ఇవ్వాలి. ఏం చేస్తారో కానీ కేంద్రం నుంచి పర్మిషన్ తీసుకుని ఇప్పించాలని కోరుతున్నాను. ఇక్కడి రైతులకు ప్రధాన సమస్య కరెంటు బిల్లులు, మిగతా విషయాలలో రైతుల రుణాలకు సంబంధించి వడ్డీ విషయంలో ప్రభుత్వం ఆల్‌రెడీ మెసేజ్ పంపింది. ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు చెప్పారు. వ్యవసాయానికి వాడుతున్న పంప్‌సెట్స్ వాడకుండా ఉంటే సరెండర్ చెయ్యండి, డబ్బు కట్టక్కర లేదు, ఎప్పుడు అవకాశం ఉంటే అప్పుడు రైతులు తిరిగి తీసుకోవచ్చునని విజ్ఞప్తి చేశారు. అటువంటి అవకాశాలు ప్రభుత్వం ఇస్తున్నది. సహృదయంతో అర్ధం చేసుకుని, అందరూ ఉపయోగించుకోవాలి. రంగారెడ్డి జిల్లాకు సంబంధించి సిటీకి మా జిల్లా దగ్గరగా ఉంది. కానీ అభివృద్ధి మాత్రం ఆమడ దూరంలో ఉందనే విధంగా ఉండేది. ఈ ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్నారు. అంతేకాకుండా ఇబ్రహింపట్నంను పర్యాటక కేంద్రంగా మార్చి, అవకాశాలు పెంచాలి. ఇక్కడి మా ప్రజలకు తగిన విధంగా మేలు చెయ్యాలి. మంచి నీటి సమస్యకు నిధులు మంజూరు చేసి, ప్రజలను కాపాడాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ, నాకీఅవకాశు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి. సాయికల్పన(గిద్దలూరు): అధ్యక్షా, ముందుగా నాకీ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. కరవు, కరవు అని ప్రజలందరూ ఏకరవు పెడుతున్న సంగతి మనందరికీ తెలిసిందే. గ్లోబల్ వార్మింగ్, ఫారెస్ట్

ఫైర్స్, పచ్చదనం  కరవు కావడం వల్ల, కరవు వస్తుందని తెలిసినా కూడా, క్లీన్ అండ్ గ్రీన్ అనీ చెట్లు నాటాలనీ చెప్పినా, అంతగా పెంచకపోవడం శోచనీయం. కరవు ముందు ముందు రాకుండా ఉండాలంటే ఎక్కువగా పచ్చదనాన్ని కాపాడాలి. గత 40 సంవత్సరాలుగా ఎప్పుడూ లేని విధంగా కరవు రావడం, ఒక కరవు నుంచి కొంత బయట పడుతున్నామని అనుకుంటే మరొక కరవు రావడం జరుగుతోంది. ముఖ్యంగా కరవు అంటే ముందు గుర్తుకు వచ్చేది మంచినీటి సమస్య. మంచి నీటి సమస్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇస్తున్నారు. డి.పి.ఎ.పి ద్వారా ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది. వర్షాలు లేక, వాటి విలువ తెలుసుకోలేక పోతున్నాము. ట్రైస్ మండల్స్‌లో వాటర్ షెడ్ యాక్టివిటీ ఎక్కడ ఉందో, అక్కడ వాటర్ టేబుల్ పెరిగింది. దాని వల్లనే ట్రైస్ మండల్స్‌లో కొంత వరకూ సమస్యను ఎదుర్కొంటున్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రవేశపెట్టిన పైలెట్ ప్రాజెక్ట్ స్వజలధార ద్వారా చాలా గ్రామాలలో కంట్రిబ్యూషన్ ఇస్తామని ప్రజలు ముందుకు వస్తున్నారు. కష్టమైనా ఇస్తామనీ, ఎప్పటికీ మంచి నీటి సౌకర్యం లభిస్తుందనే ఉద్దేశంతో ముందుకు వస్తున్నారు కనుక ప్రజల ద్వారా అధిక నిధులు తెస్తే, ఈ నీటి సమస్య ముందు ముందు రాకుండా చేసుకునే అవకాశం ఉంటుంది. మనకు మంచినీరు కావాలని అనుకుంటాము. మూగజీవులయిన పశువులు సమస్య చెప్పలేని పరిస్థితిలో ఉంటాయి. పశువులకు మంచి నీరు లేకపోవడం, ఫాడర్ సమస్య వస్తోంది. ప్రతి గ్రామంలో తొట్టి ఏర్పాటు చేసి, నీటి సౌకర్యం కలుగచెయ్యవలసిన అవసరం ఉంది. ఫాడర్ గురించి ప్రభుత్వం ముందు నుంచీ చెబుతోంది. సీడ్స్ ఇస్తామని అంటే పెద్దగా పట్టించుకోలేదు. అగ్రికల్చర్‌కే నీరు లేని సమయంలో గడ్డి విత్తనాలు తీసుకుని ఏం చెయ్యాలని అనుకున్నారు. ట్యాంక్ బెడ్స్ మీద గడ్డి విత్తనాలు వేస్తే, వర్షాలకు మొలకెత్తితే, వాటిని కట్ చేసి ఫాడర్ బ్యాంక్స్‌లో పెడితే కరవు సమయంలో గడ్డి పనికి వస్తుంది. కనుక ప్రభుత్వం దీని మీద దృష్టి పెట్టి ఫాడర్ బ్యాంక్స్‌ని పెట్టి చెయ్యగలిగితే, బై బ్యాక్ స్కీమ్ ఏదయినా పెడితే, ఫాడర్‌కు కొంత ఆస్కారం వచ్చి, కరవు సమయంలో ఉపయోగిస్తుంది. ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఉంది. ప్రతి పంచాయతీలో కూడా వర్క్స్ తీసుకుని చెయ్యాలంటున్నారు. గ్రామస్థులు వారంతట వారే ఇచ్చిన వర్క్స్‌ను ఇంప్లిమెంట్ చేసుకుంటే బాగుంటుంది. కాంట్రాక్ట్ సిస్టమ్‌ను వ్యతిరేకించాలంటే ప్రజలలో చైతన్యం వస్తే, చెయ్యగలిగితే బాగుంటుంది. నీరు–మీరు కార్యక్రమం కింద చెరువులలో నుంచి మట్టి తీస్తారు. దానిని పోరంబోకు భూములలో వేస్తే, ఎస్.సిలకు ల్యాండ్ కొని ఇచ్చే బదులు, పోరంబోకు ల్యాండ్స్‌ను  ఇస్తే, అన్‌కల్టివబుల్ ల్యాండ్‌ను కల్టివబుల్ చేసే అవకాశం ఉంటుంది. మార్కెట్ యార్డ్స్ ద్వారా రైతుబంధు పథకంలో పంటలకు గిట్టుబాటు ధర లేనప్పుడు స్టాక్ నిలువ చేసుకుని, లోన్స్ ఇచ్చి, సక్రమంగా మార్కెట్ యార్డ్ ద్వారా చేయిస్తే బాగుంటుంది. ప్రభుత్వం సబ్సిడీ సీడ్స్ ఇస్తున్నది. వర్షాభావ పరిస్థితుల వల్ల, అవి మొలకెత్తని పరిస్థితుల వల్ల, నష్టపోతున్నారు.  ఇక్రిశాట్ వారు షార్ట్  డ్యూరేషన్ వెరైటీస్ – పెసర, చిక్కుడు, బ్లాక్ గ్రామ్స్  వంటివి రీసెర్చి ప్రోగ్రాం ద్వారా డెవలప్ చేశారు కనుక దానిని ఉపయోగించుకునే అవకాశం కలుగుచేసి, రైతులలో అవగాహన కలుగచేసినట్లయితే బాగుంటుంది. ఎలక్ట్రిసిటీ బిల్లులు వసూలు చెయ్యవద్దని, ప్రాబ్లమ్ ఉంటుంది కనుక బలవంతంగా వసూలు చెయ్యరాదు.

( శ్రీ ఎం.వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

లోన్స్ రీషెడ్యూల్ చేసి, ఇంట్రెస్ట్ మాఫీ చేస్తే బాగుంటుంది. ఈ మధ్యన అవకాశం వస్తే, అప్పుడు ఛైర్మన్‌తో మాట్లాడితే, డిపాజిట్స్ ఎక్కువగా ఉంటే, షార్ట్ టర్మ్, లాంగ్‌టర్మ్ లోన్స్ ఇన్‌పుట్స్, అగ్రికల్చర్‌కు సబ్సిడీలు ఇచ్చే అవకాశం ఉంటుందనవి అన్నారు. కరవు పరిస్థితిలో డిపాజిట్స్ చెయ్యడానికి వీలు కాదు కనుక ప్రభుత్వం ఏ ఫండ్స్ అయినా సరే, టి.టి.డి ఫండ్స్ అయినా సరే కొంత భాగం కమర్షియల్ బ్యాంకులకు ఇచ్చే బదులు, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్‌కు ఇవ్వగలిగితే, రైతులకు అవకాశం కలిగించి, ఎక్కువ మంది రైతులకు షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ లోన్స్ ఇచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం వారు ఆ కోణంలో ఆలోచిస్తే బాగుంటుంది. కరవు వచ్చిన తరువాత, సెంట్రల్ టీమ్ వచ్చి, పరిశీలించిన తరువాత ఫలానా ప్రాంతం కరవు ప్రాంతంగా ప్రకటిస్తారు. లాస్ ఆఫ్ రెయిన్‌ఫాల్, కల్టివబుల్ ల్యాండ్ – ఈ రకంగా ఏది చూసినా ప్రకాశం జిల్లాలోని నా నియోజక వర్గంలో గిద్దలూరు చాలా వెనుకబడిన ప్రాంతం. మాకు వర్షాలు పడలేదు. క్రైటీరియాకు అనుగుణంగా ఉన్నా, ఇంకా మా ప్రాంతాన్ని కరవు ప్రాంతంగా ప్రకటించలేదు. బాధాకరమైన విషయం. వెంటనే ప్రకటించాలి. పోయిన అసెంబ్లీలో మాట్లాడాము. ఇప్పుడయినా కరవు ప్రాంతంగా

ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. మా నియోజక వర్గం ఇంతకు ముందు నంద్యాల పార్లమెంటరీ కాన్స్టిట్యూషన్ పరిధిలో ఉండేది. అప్పుడు రెండు సార్లు గౌరవనీయులు పి.వి. నరసింహారావుగారు ఎం.పిగా ఉన్నారు. ఆయన ప్రధాన మంత్రిగా ఉండగా, మా నియోజక వర్గ ప్రజలు గర్వించేలా, మంచి ఉద్దేశంతో, ప్రతి మండలంలో 5 గ్రామాలను తీసుకుని, ఎలక్ట్రిసిటీ, వాటర్, హౌసింగ్ వంటివి పూర్తిగా డెవలప్ చేస్తే, వెనుక బడిన ప్రాంతాలు లేకుండా చెయ్యవచ్చని చెప్పారు. ఆ పరిస్థితులలో వారు మంచి ఆశయంతో ఉన్నారు.

మ .1.20

తమరు చేయగలిగితే చేస్తారు, బాగుంటుంది అనే ఉద్దేశంతో చెబుతున్నాను. అప్పటి నుంచి చేసి ఉంటే దాదాపు 10 సంవత్సరాలు అయ్యేది. చాలా ఇంప్రూవ్‌మెంట్ జరిగి ముందు ఉండేవారు. అది జరగకపోవడం వల్ల ఇప్పటికీ వెనుకబడి ఉన్నాము. ఈ అసెంబ్లీలో రిజల్యూషన్ పాస్ చేసి మనకు రావలసిన సెంట్రల్ అసిస్టెన్స్ రాబట్టాలి. మనకు ఇప్పటికి రెండు సార్లు రుణ సహాయం లభించింది. జూన్‌లో రు.1800 కోట్లు వచ్చింది. ఫిబ్రవరిలో రు.2300 కోట్లు కావాలని ప్రభుత్వాన్ని అడగడం జరిగింది. ఇది ఎక్కువగా వచ్చినట్లయితే రాష్ట్రాన్ని ఆదుకోవడానికి వీలవుతుంది. రిజల్యూషన్‌ను ప్రతి ఒక్కరు పాస్ చేసి పంపగలిగితే, మనకు వచ్చే ఫండ్స్ వచ్చినట్లయితే బాగుంటుంది. ఇప్పుడు మార్చి ఫస్ట్ వీక్ అయిపోయింది కాబట్టి దీనిని ఎంత త్వరగా చేస్తే అంత మంచిది. ఈ కరవును తట్టుకుని అధిగమించడానికి అవకాశం ఉంటుంది. మీరు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. వేణుగోపాల్ రెడ్డి:– అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ్‌లోనే మొట్టమొదటి జిల్లా. యావత్ భారత దేశంలోనే వర్షపాతం చాలా తక్కువ పడే జిల్లా అనంతపురం అని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గుర్తించి ఎడారిగా మారుతున్న జిల్లాను ఎడారిగా మారకుండా కాపాడాలనే ఉద్దేశ్యంతో పి.వి. నరసింహా రావు గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు తీసుకున్న కార్యక్రమాలలో భాగంగా సపరేట్‌గా అనంతపురం జిల్లాకు ఫండ్స్ రావడం జరిగింది. కార్యక్రమాలు జరుగుతున్నాయి కాని బ్రిటిష్ పరిపాలనలో ఆ రోజులలో ఏమి ఆలోచన చేసి పెట్టారో గాని, అప్పటికే వారు ఆలోచన చేసి అనంత – 'పూర్' అని పెట్టారు. అంటే శాశ్వతంగా అంతంలేని బీద ప్రదేశంగా అప్పటికే వారు గుర్తించి పేరు పెట్టినట్లు ఉంది. అటువంటి జిల్లాలో కరవు గురించి మాట్లాడాలని తమరి యొక్క అంగీకారంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. మామూలుగా మా జిల్లాలో పెద్దలు చెబుతుంటారు. అయ్యా వర్షం వచ్చిందా అంటే తెలియదు అని అక్కడ ఉన్న రైతాంగం, ప్రజానీకం అంటారు. వర్షం ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. పంటలు పండుతాయి అంటే చాలా కష్టంగా ఉంటుంది. కరవు వస్తుంది అంటే మాత్రం ఓ తప్పకుండా ప్రతి సంవత్సరం కరవు మా జిల్లాకు వస్తుంది అన్న మాట చెప్పే పరిస్థితి మామూలుగా మా అనంతపురం జిల్లాలో ఉంది. మామూలుగా మనకు ఏదైనా కష్టం వచ్చింది అంటే ఇటువంటి కష్టం మన శత్రువుకు కూడా రాకూడదు అని చెప్పుకునే మాట మనకు తెలియనిది కాదు. మా అనంతపురం జిల్లా ఎటువంటి వర్షాలకు నోచుకోని పరిస్థితి. 1952 లో కంటే ఎక్కువ కరవు ఈ 5 సంవత్సరాలలో మూడు సార్లు రావడం జరిగింది. ఇటువంటిది ఎవరికీ దాపురించకూడదు, రాకూడదు అని కోరుకుంటున్నాము. చాలా విచిత్రమైన సంగతి ఏమంటే యావత్ ఆంధ్ర ప్రదేశ్‌లో ఈస్ట్, వెస్ట్ కూడా కరవు గురించి మాట్లాడే పరిస్థితి ఉంది. అంత అధ్వాన్నమైన కరవు పరిస్థితులు ఉన్నాయి. ''చితికి పోయిన రైతు – మాజీ సమితి ప్రెసిడెంట్ ''అని పేపర్లలో కూడా వచ్చింది. గాజులవారిపల్లికి చెందిన ప్రముఖ సోషలిస్టు నాయకుడు కదిరి తూర్పు సమితి అధ్యక్షులుగా పని చేసిన గాజుల నర్సయ్య గారి పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందంటే చాలా దీనాతి దీనంగా ఉన్న పరిస్థితి. 1952 లో తాడిపత్రి, కదిరి లలో అక్కడ ఉన్న కరవు పరిస్థితిని చూడడానికి అప్పుడున్న ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూగారు రావడం జరిగింది. వచ్చిన తరువాత అక్కడ గంజి కేంద్రాలను ఏర్పాటు చేసి ఉన్న దానిని చూసి ఇది ఏమిటి, ఏమి కార్యక్రమం అని అడిగినప్పుడు ప్రజల కొరకు గంజి కేంద్రాలను పెట్టామని చెప్పినప్పుడు అది ఏ విధంగా ఉంటుందో రుచి చూడాలని ఒక గ్లాసు తీసుకుని తాగడం జరిగింది. అది రుచి చూసి ఆయన భోరున ఏడ్చిన సంఘటన. ఇటువంటి గంజి తాగి మీరు బ్రతుకును సాగిస్తున్నారా అని బాధపడిన విషయం ఉంది. ఆ రోజులలో

అటువంటి సంఘటన జరిగితే ఆయన అన్నారు – ఇంకా భూగర్భ జలాలు అడుగంటి పోలేదు కాని అంత అధ్వాన్నమైన పరిస్థితి వచ్చింది అన్నారు. కానీ ఈ రోజులలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. మా పెదనాయన, మా తండ్రి గారు కూడా 80 సంవత్సరాలు ఉంటాయి. వారు 1952 సంవత్సరం కరవు గురించి చెబుతారు. ఇప్పటి కరవు గురించి చెబుతారు. ఇటువంటి కరవు ఇంతవరకు చూడలేదని చెబుతున్నారు. కేవలం 20, 25 అడుగుల లోతులో బావులలో నీళ్లు ఉన్న దశలో ఇప్పుడు 200 అడుగులు పోయినా నీరు వచ్చే పరిస్థితి లేదు. చాలా గ్రామాలలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. చాలా బాధాకరంగా ఉంది. ముఖ్యంగా అనంతపురం జిల్లా మడకసిర, హిందూపురం, పెనుగొండ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. బోర్‌వెల్ వేయాలంటే 400, 500 అడుగుల లోతు వెళ్లినా ఒకటి, ఒకటిన్నర ఇంచి కూడా నీళ్లు రాని చాలా దుర్భరమైన పరిస్థితి. ఒక సూచన ప్రభుత్వానికి చేస్తున్నాను. తాగు నీటి విషయంలో ఒకసారి ఆలోచన చేయాలి. అక్కడున్నటువంటి లో వోల్టేజ్ పరిస్థితి వల్ల మోటార్లు కాలిపోతున్నాయి. చిన్న చిన్న పంచాయితీలు ఉన్నాయి. అక్కడ డబ్బులు ఉండవు. మేము వెళ్లి మోటార్లు కాలిపోయాయి అని చెబితే పంచాయతీ ప్రెసిడెంట్స్ డబ్బులు లేవని చెబుతారు. మరమత్తు చేయించి నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది. ఫండ్స్ లేక గ్రామాలలో 15 రోజులకు ఒక సారి కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉంది. అటువంటి పరిస్థితులలో అక్కడున్నటువంటి హ్యాండ్ పంప్స్ బాగు చేయించమంటే ఆర్‌డబ్ల్యుఎస్ స్కీమ్ క్రింద వాటర్ స్కీమ్ ఉంది. కాబట్టి ఇప్పుడు అవసరం లేదని హ్యాండ్ పంప్స్ రిపేర్ చేయకుండా ఉన్నారు. హ్యాండ్ పంప్స్ అమర్చకపోవడం వల్ల, కరెంటు లేక మోటార్లు కాలిపోవడం వల్ల నీళ్లు లేని పరిస్థితులు ఉన్నాయి. ప్రజలు గ్రామాల నుంచి కిలో మీటరు దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. మేము ఇంకా గ్రామాలలోనే ఉన్నాము. ఇంకా పట్టణాలకు చేరుకుని సెటిల్ కాలేదు. కాబట్టి అక్కడి పరిస్థితి చెబుతున్నాను. ప్రభుత్వం ఒక్కటే ఆలోచన చేయాలి. గ్రామాలలో ఉన్న పంచాయతీలు మెయిన్‌టెయిన్ చేయడం చాలా కష్టమైన పని కాబట్టి దానిని ప్రభుత్వమే స్వీకరించాలని కోరుతున్నాను.
మ.1.30

అనంతపురం జిల్లాలో ఆర్‌డబ్ల్యుయస్ క్రింద తవ్విన బోర్‌వెల్స్ 2000 వరకు వున్నాయి. రెండు వేల పల్లెలలో మోటర్‌కు రు. 200 చొప్పున యిన్సూరెన్స్ ప్రీమియం కడితే ఒక సంవత్సరం పాటు ఎటువంటి రిపెయిర్స్ వచ్చినా , మోటర్ వూడిపోయినా, కాలిపోయినా, ఏ కార్యక్రమం జరిగినా యిన్సూరెన్స్ కంపెనీ ఖర్చయిన డబ్బు యిచ్చే పరిస్థితి వుంది. జిల్లాలోని 2000 ఆర్‌డబ్యుయస్ స్కీమ్స్‌కు కలిపి రు. 4 లక్షలు చెల్లిస్తే అన్ని గ్రామాలకు మేలు కలుగుతుంది. స్టేట్ మొత్తంలో కూడా ఈ విధంగా చేయవచ్చు. కొత్త బోర్‌వెల్స్ వేయకూడదన్నారు. ఉన్న బోర్‌వెల్స్‌లో నీరు లేని పరిస్థితి వుంది. కర్నాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో కొత్త బోర్‌వెల్స్ వేయని చోట, ఉన్న బోర్‌వెల్స్ ఎండిపోయిన చోట , తక్కువ వాటర్ వున్న చోట హైడ్రో ఫ్రిక్షన్ అనే కార్యక్రమం చేపట్టారు. అందువల్ల బోర్‌వెల్స్‌లో నీరు వచ్చే పరిస్థితి వుంది. ఈ కార్యక్రమం 60 నుండి 70 శాతం వరకు సక్సెస్ అయింది. ఆ కార్యక్రమం మన రాష్ట్రంలో కూడా చేయాలని కోరుతున్నాను. అదే విధంగా కరువు సమస్యల్లో ముఖ్యమయింది త్రాగునీటి సమస్య . రెండవది పల్లెలలోని రైతు కూలీలు వలసలు పోకుండా చూడడం . మూడవది పశుగ్రాసం, పశువుల త్రాగునీటి సమస్య . నోరు లేని పశువులు కబేళాలకు పోకుండా సక్రమంగా ఫాడర్ యిచ్చి వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. నిన్నటి నుండి శాసనసభలో కరువుపై చర్చ జరుగుతోంది. మూడు మాసాల క్రితం శాసనసభా సమావేశాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఏమి మెజర్స్ తీసుకున్నదీ చెప్పడం జరిగింది. ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం ఫలితంగానే ఈ రకంగా జరుగుతోందని చెప్పడానికి సాహసిస్తున్నాను.

(బెల్)

ప్రభుత్వం ముందగానే ఆలోచన చేసి గడ్డి విత్తనాలను సరఫరా చేసినట్లు, పశుగ్రాసానికి కొరత లేదని అంటున్నారు. చెరువుల్లోనో మరొకచోటో విత్తనాలు వేసి చేతులు దులుపుకునే కార్యక్రమం తప్ప మరొకటి కాదు. ఈనాడు పశుగ్రాసం లేక

పశువులు కబేళాలకు పోయే పరిస్థితి వుందని చెప్పడానికి సాహసిస్తున్నాను. కూలీలు చాలామంది ఎంతో ఆశతో వలసలు పోతున్నారు. పాపం ఆ కూలీలకు తెలియదు, ఈ సంవత్సరం అనంతపురం జిల్లాలో, ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా పక్క రాష్ట్రాల్లో కూడా యిదే పరిస్థితి వుంది. పాపం చాలామంది కూలీలకు తెలియక, పొరుకు జిల్లాలకు పొరుగు రాష్ట్రాలకు పోయి, అక్కడ కూడా పనులు దొరకక తిరిగివచ్చే పరిస్థితి ఏర్పడింది. వీరు అప్పు చేసి ఊళ్లకు వెడితే, గ్రామాల్లోని ఆర్థిక స్థోమత గల 10, 20 కుటుంబాల వారు వారికి అప్పు యిస్తే, తిరిగి యివ్వలేని పరిస్థితి వుంది. ఈ రకంగా వలసలు జరుగుతున్నాయి. వీటిని ఆపడానికి కొన్ని కార్యక్రమాలను చేయవలసి వుంది. పనికి ఆహార పథకం, నీరు –మీరు, లేదా మరొక కార్యక్రమమో చేసి యంత్రాల ద్వారా కాకుండా , (శామికులు చేతులతో చేసే విధంగా , ప్రజలను భాగస్వాములను చేసే విధంగా కార్యక్రమాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. అధ్వాన్న పరిస్థితులు వున్న గ్రామాలను ఎంపిక చేసుకొని అక్కడి సర్పంచ్‌లను, జడ్‌పిటిసిలను, యంపిటిసిలను కూడా యిన్‌వాల్వ్ చేసి , ఆ గ్రామాల పరిస్థితి, వలసల పరిస్థితి క్షుణంగా పరిశీలించి అధికారులను కూడా యిన్‌వాల్వ్‌చేసి చేయగలుగుతే న్యాయం జరుగుతుంది. ఏదో పనులు యిచ్చాము, కార్యక్రమాలు చేపట్టాము అన్న విధంగా పోతే న్యాయం జరగదు, జరగదు, జరగదు అని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(బెల్)

అధ్యక్షా, నేను మాట్లాడడం మొదలుపెట్టి పది నిముషాలు కూడా కాలేదు. ఈ రకంగా బెల్ కొడుతూ వుంటే మాట్లాడవలసింది కూడా మరచిపోతాము. నాకు గాభరా వస్తుంది. ఇంకా పది నిముషాలు టైమ్ యివ్వండి.

చైర్మన్: చాలా మంది మాట్లాడవలసి వుంది , త్వరగా ముగించండి.

శ్రీ పి. వేణుగోపాల్‌రెడ్డి: అధ్యక్షా, తుంగభద్ర డ్యామ్ వుంది. దాదాపు 50 సంవత్సరాలుగా, అంటే కట్టినప్పటి నుండి కూడా నీరు లేక దెబ్బతిన్న ప్రాజెక్టు కాదు. ఈనాడు కర్నాటక వారు అప్పర్ తుంగభద్ర ప్రాజెక్ట్ తెచ్చారు. దీన్ని కట్టడానికి మనం అభ్యంతరం తెలిపితే కేంద్రంలో పర్మిషన్ యిచ్చారనిచెప్పి అప్పర్ తుంగభద్ర ప్రాజెక్ట్ కడుతున్నారు. మన డ్యామ్‌కు నీరు రాని పరిస్థితి వుంది. రాయలసీమలోని అనంతపురం జిల్లా హెచ్‌యల్‌సి క్రింద, కడప జిల్లా , కర్నూల్ జిల్లా యల్‌యల్‌సి క్రింద ఇప్పటికే చాలా దెబ్బతిన్నాయి వర్షాలు లేకపోవడం వల్ల . రాబోయే రోజుల్లో మరింత దెబ్బతినే పరిస్థితి వుంది. వెంటనే ప్రభుత్వం చర్య తీసుకొని దాన్ని ఆపు చేయవలసిన అవసరం వుంది. అప్పర్ తుంగభద్ర ప్రాజెక్టును షిమోగా దగ్గర కడుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం స్పందించాలని కోరుతున్నాను. నాలుగు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు అనంతపురం వెళ్లి వచ్చారు. అక్కడి కరువు పరిస్థితుల్లో రైతులను, ప్రజానీకాన్ని, రైతు కూలీలను మాట్లాడించి, వారిని ఊరడించి, ధైర్యం చెప్పవలసిందిగా మేము కోరుతున్నాము. ఊరికే మాట్లాడి వెళ్లిపోతే ప్రయోజనం లేదు. ఇందులో ఆల్ ఎంఎల్ఏస్‌ను యిన్‌వాల్వ్ చేసి , అక్కడ ఒక సమావేశం ఏర్పాటు చేసి జిల్లా పరిస్థితులను గురించి సమీక్ష చేయవలసింది పోయి, కేవలం యిద్దరితోనో, ముగ్గురితోనో కలిసి తిరిగి, ప్రజల కోర్కెలు రెండో, మూడో తీర్చి వస్తే ప్రయోజనం లేదు. దాన్ని గురించి మేము మాట్లాడితే పల్లె రఘునాథరెడ్డి చాలా ఆక్షేపణగా మాట్లాడారు. నేను ఒకటే చెబుతున్నాను. రు. 20 లక్షలవరకు ఖర్చు చేశారు ముఖ్యమంత్రి అక్కడికి పోయి రావడానికి. అక్కడి అన్ని పార్టీల ఎంఎల్ఏలను, జిల్లా పరిషత్ చైర్మ న్‌ను, ప్రజా ప్రతినిధులను పిలిపించి ఒక సమీక్షా సమావేశాన్ని మీరు ఏర్పాటు చేసి, జిల్లాలో ఏమి జరుగుతోందో , జిల్లాలోని పరిస్థితులు ఏమిటో పరిశీలిస్తే బాగుండేది. మూడు సంవత్సరాలుగా వారే చెబుతున్నారు అక్కడి ప్రాజెక్టులకు సాంకేతిక లోపాలు వున్నాయని. అటువంటి ప్రాజెక్టుకు రు. 18 కోట్ల చొప్పున మూడు సార్లు యిస్తామని చెబుతున్నారు. అక్కడ గ్రామాల్లో ఆరు మందికి ఇళ్లు , మరొక చోట వృద్ధాప్యపు పెన్షన్స్ యివ్వడం కాదు. అందరినీ యిన్‌వాల్వ్‌చేసి ఎక్కడ ఏమి కావాలో చర్యలు తీసుకుంటే బాగుంటుంది. వారు పక్క రాష్ట్రాలను గురించి 24 గంటలు ఆదర్శంగా చెబుతూ వుంటారు.

మ.1.40

ప్రక్కన ఉన్న కర్ణాటక రాష్ట్రంలో లోన్స్ మీద ఉన్న వడ్డీలన్నింటిని అక్కడ ఉన్న ముఖ్యమంత్రి కృష్ణగారు మాఫీ చేసేశారు. అదే విధంగా మన రాష్ట్రంలో కూడ బ్యాంక్ ఋణాల మీద ఉన్న వడ్డీలను మాఫీ చేయాలని మీ ద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం, వడ్డీ మాఫీలో కేవలం 20 శాతం మాత్రమే మాఫీ చేస్తాం, మిగతాది ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే మాఫీ చేసుకోవాలనే మాట చెపుతున్నది. దానిని కూడ ఆలోచన చేసి ఈ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలను పూర్తిగా మాఫీ చేయవలసిన అవసరం ఉంది. బ్యాంక్ ఋణాలను రీ-షెడ్యూల్ చేయాలి.

అనంతపురం జిల్లాలో ప్యారలల్ కెనాల్ విషయంలో కూడ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, కాబట్టి మీ కాంగ్రెస్ శాసనసభ్యులంతా కర్ణాటకు వెళ్లి మీ ముఖ్యమంత్రిని ఒప్పించండి ,ఆ కార్యక్రమం చేయండని నిన్ననే తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు చెప్పారు. మేము ఎప్పుడు కాదన్నాం అధ్యక్షా? ఎప్పుడు పిలిచినా తక్షణమే వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిగారికి, ఇరిగేషన్ మినిస్టర్‌గారికి మా సి.ఎల్.పి. నాయకుడు రాజశేఖర్‌రెడ్డిగారైతేనేమి, మా జిల్లాలో ఉన్న శాసనసభ్యులయితేనేమి ముఖ్యమంత్రిగారికి విన్నవించుకున్నాం . మీరు ఎప్పుడు పిలిచినా బెంగళూరులో కార్యక్రమం ఏర్పాటు చేయండి అని పోయిన అసెంబ్లీ సెషన్‌లో కూడ మేము ఇరిగేషన్ మినిస్టర్‌గారికి చెప్పాం . ఆ విధంగానే చేస్తామని ఇరిగేషన్ మినిస్టర్‌గారు కూడ హామి ఇచ్చారు, కాని ఇంతవరకు ఏమి జరగలేదు . అధ్యక్షా, మా మీద ఏదో ఒక మాట మాట్లాడి మామీద బురద చల్లే విధంగా మన విప్‌గారు మాట్లాడటం ఎంతవరకు సమంజసం ? అది మంచి పద్ధతి కాదు. నేను ఒకటే అడుగుతున్నాను ప్యారలల్ కెనాల్ తేవడానికి మీకు అభ్యంతరం ఉండవచ్చు, కాని హంద్రీ-నీవా తేవడానికి ఏమిటి ఇబ్బంది ? రెండు సార్లు ఫౌండేషన్ స్టోన్ వేశారు.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, అనవసరమైన మాటాలు మాట్లాడటం సరైన పద్ధతి కాదు. అన్నీ తెలిసినపుడు, మాతో ఎందుకు మాట్లాడనిస్తున్నారు ?

అధ్యక్షా, ప్యారలల్ కెనాల్ తెచ్చే విషయంలో మాకు ఎప్పుడూ అబ్జెక్షన్ లేదు. మేము ఎల్లప్పుడూ సర్వసిద్ధంగా ఉంటాం . ఈ రాష్ట్రం యొక్క ఇంటరెస్టు కోసం , ఈ రాష్ట్ర ప్రజల యొక్క ఇంటరెస్టు కోసం, రైతాంగం కోసం మేము ఎప్పుడు అయినా పని చేయడానికి సిద్ధంగా ఉంటాం . ఎక్కడ ఏ పార్టీ ఉన్నా, పార్టీతో సంబంధం లేదు. రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటానికి సిద్ధంగా ఉంటామని తెలియచేస్తున్నాను. పోతే, హంద్రీ-నీవా ప్రాజెక్టు తీసుకొని రావడానికి ఉన్న అబ్జెక్షన్ ఏమిటో చెప్పాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంగా పి.ఎ.బి.ఆర్.కు 10 టి.ఎం .సి.ల నీటిని కేటాయిస్తామని హామి ఇచ్చారు. దానిని కేటాయించడానికి ఉన్న అబ్జెక్షన్ ఏమిటి అధ్యక్షా ? అదే విధంగా ఇన్‌పుట్ సబ్సిడీ విషయానికి వస్తే, గత సంవత్సరం ఇచ్చాం, అంతకు ముందు ఇచ్చాం అనే మాట చెపుతున్నారు. గత అయిదు సంవత్సరాల్లో లేని విధంగా మూడు సంవత్సరాల నుండి రాష్ట్రంలో తీవ్రమైన కరవు వచ్చింది. కాబట్టి తప్పనిసరిగా ఇన్‌పుట్స్ సబ్సిడీ రైతాంగానికి ఇచ్చి ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

అదే విధంగా తగినంత మొత్తంలో ఫాడర్‌ను సప్లయ్ చేసి మూగ జీవులను ఆదుకోవాలని కోరుతున్నాను.

హెచ్.ఎల్.సి. క్రింద ఉన్న రైతాంగానికి నీళ్లు ఇచ్చారు. కాని ఆ తరువాత చాల గ్రామాల్లో నీరు పారక పంటలన్నీ ఎండిపోయాయి. మా జిల్లా మంత్రి నిమ్మల కిష్టప్పగారు, ఎం .పి. కాల్వ శ్రీనివాసులుగారు నెల క్రితమే ఆ ప్రాంతానికి వెళ్లినపుడు

మేము తప్పకుండా నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పి వచ్చారు. వారికి ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. వెంటనే దానిని ఇప్పించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

కరెంట్ బిల్లుల విషయానికి వస్తే అధ్యక్షా, అధికారులు చాల హార్ష్‌గా ఉంటున్నారు. కదిరిలో "రెస్కో " ఉందని చెపుతున్నారు. కదిరి తప్ప జిల్లాలోని అన్ని ప్రాంతాల్లోనూ దాదాపు 80 నుండి 90 శాతం వరకు రైతుల నుండి బలవంతంగా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాబట్టి ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడకుండా బీద రైతాంగాన్ని కాపాడే విధంగా నిర్బంధపు విద్యుత్ బకాయిల వసూలును నిలిపివేయాలని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియచేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ జి. రామకృష్ణా రెడ్డి (పెదపల్లి): సర్, ఈ అసెంబ్లీలో రెండు రోజుల నుండి కరవు మీద చర్చ జరుగుతున్నది. నిన్నటి నుండి మాట్లాడేందుకు ప్రయత్నిస్తుంటే ఇప్పుడు నాకు అవకాశం వచ్చింది, అందుకు ముందుగా మీకు నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

రెండు రోజుల నుండి కరవు మీద చర్చ జరుగుతున్నది. అయితే దీని వల్ల కరవు తీరుతుందో లేదో తెలియదు కాని, ఉపన్యాసాల కరవు మాత్రం తీరుతున్నది. దాంట్లో మాత్రం ఏమాత్రం అనుమానం లేదు. ఈ రోజు ఇక్కడ ఎవరు ఏమి మాట్లాడినా, ఏ మాట చెప్పినా, ఈ రాష్ట్రంలో త్రాగునీటికి తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఈ సమస్య పరిష్కారానికి ఏ రకమైన ప్రయత్నాలు చేద్దాం , ఆ ప్రయత్నాల ద్వారా ఈ సమస్య పరిష్కారం ఎలా చేద్దాం అనే ఆలోచన ప్రభుత్వం చేయవలసి ఉందని చెప్పి ఇప్పటి వరకు మాట్లాడిన వారు చెప్పారు, ఇక ముందు మాట్లాడబోయే వారు కూడ అదే చెపుతారు, నేనూ అదే చెపుతున్నాను. అధ్యక్షా, ముఖ్యంగా ఈ కరవు మీద చర్చ జరుగుతున్నప్పుడు మంచి నీటి సమస్య పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారి సబ్జెక్టు . కాని వారు ఈ సభలో లేరు. కరవు మీద ఎవరికి వారు మేమూ మాట్లాడం అనే తృప్తి సభ్యులకు కల్గుతున్నది కాని, మాట్లాడిన దానికి తగిన జవాబు మంత్రుల దగ్గర నుండి వస్తుంది, సమస్య పరిష్కారం అవుతుంది అనే ఆశ ఎక్కడా కనిపించడం లేదు. ఎందుకంటే ఉండవలసిన మంత్రులు సభలో లేరు, కాబట్టి చర్యలు తీసుకొంటారనే ఆశ లేదు.

(లా మినిస్టర్ నోట్ చేసుకొంటున్నారని ట్రెజరీ బెంచీల నుండి వ్యాఖ్య )

లా మినిస్టర్ నోట్ చేసుకొంటే ఏమి వస్తుందండీ? ఎక్కడైన అధర్మం ఉంటే అక్కడ వారు ధర్మాన్ని అందించగలరు. నీటి సమస్యను ఏ విధంగా తీర్చగలరు ? మంచి నీటి సమస్యను తీర్చడానికి అవసరమైన బోర్‌వెల్స్ వేసేందుకు చర్యలు గైకొనడానికి పంచాయితీరాజ్ శాఖ మంత్రిగారు సభలో ఉండవలసిన అవసరం ఉంది. మరి వారు లేరు.

అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో కమాండ్ ఏరియా ఉందని అంటున్నారు. కాని కరీంనగర్ జిల్లా పరిస్థితి చూస్తే, ఎస్.ఆర్.ఎస్.పి. ద్వారా జిల్లాకు గతంలో నీళ్లు వచ్చినా, గత సంవత్సరం, ఈ సంవత్సరం వచ్చిన తీవ్ర కరవు వల్ల సాగునీరు, త్రాగు నీరు లేకుండా పోయింది. ఈవేళ మొత్తం బోర్‌వెల్స్ పూర్తిగా ఎండిపోయి, మంచినీటికి తీవ్ర ఎద్దడిగా ఉంది. చుక్క నీరు కూడ లేకుండా పోయింది. ఈ పరిస్థితుల నుండి జిల్లా ప్రజలను కాపాడేందుకు చర్యలు తీసకోవలసిన అవసరం ఉంది అని ప్రభుత్వ దృ ష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యంగా నా నియోజకవర్గం పెద్దపల్లి పట్టణంలో 60 వేల జనాభా ఉంది. అక్కడ త్రాగడానికి నీళ్లు లేవు. అంతకు ముందు 30 సంవత్సరాల కిందట అది మున్సిపాలిటీగా ఉండేది. అప్పుడు పైప్‌లైన్స్ వేయడం జరిగింది. అయితే ఇప్పుడు మొత్తం ఆ వ్యవస్థ చెడిపోయి, అందులో నుండి ఒక్కచుక్క నీరు కూడ రాని పరిస్థితికి చేరుకున్నది. ఈ విషయమై అనేకమార్లు ఇదే సభలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని రావడం జరిగింది. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు గైకొనలేదు. పెద్దపల్లి నియోజక వర్గ ప్రజల త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మనుష్యుల కొరకు అయితే అన్ని రకాల చర్యలు తీసుకొంటున్నాం . పనులు లేకపోతే ఫుడ్ ఫర్ వర్క్ కింద అనేక రకాలు పనులు కల్పించి, బియ్యం ఇస్తున్నాం . ఆ విధంగా కరవు నుండి ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. కాని పశుగ్రాసం దొరక్క పశువులు బక్కచిక్కిపోతున్నాయి. కొంతమంది అయితే వాటిని కబేళాలకు తరలించుకొనిపోతున్నారు. దీని గురించి చర్యలు తీసుకొనే యనిమల్ హజ్బెండరీ మినిస్టర్‌గారు కూడ సభలో లేరు. నేను ఒకటే సలహా ఇస్తున్నాను.
మ.1.50

మా తెలంగాణాలో కొన్ని ప్రాంతాలలో మొక్కజొన్న చొప్ప ఉంటుంది. రైతులు పంట కోసి ఈ చొప్పను అక్కడే వదిలి వేస్తారు. దానిని తెచ్చుకోరు. ప్రభుత్వం అధికార యంత్రాంగం ద్వారా ఆదేశాలు ఇచ్చి, ఇటువంటి చొప్పనంతా జమచేసి, కరువు జిల్లాలైన అనంతపురం వంటి వాటికి తరలిస్తే ఆ చొప్ప పశువులకు పశుగ్రాసంగా ఉచితంగా ఇచ్చినట్లవుతుంది. కాబట్టి ఆ విధంగా సప్లయి చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. దీనిలో ఖరీదు లేదు. పంచాయతీ సర్పంచికి, ఎంపిటిసికి ఆదేశాలిస్తే చాలు. వేలాది ట్రాక్టర్ల చొప్ప ఉచితంగా రావడానికి అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాలలో పశువులకు గడ్డిదానం చేయాలని ఆ గ్రామాలకు వెడితే గడ్డిని తెచ్చి పశువులకు పశుగ్రాసం లభిస్తుందని, ఆ విధంగా పశువులను కాపాడటానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, మా కరీంనగరు, వరంగల్ జిల్లాల మధ్య యుద్ధం వచ్చే అవకాశాలున్నాయి. ప్రతిసారీ నీటి సమస్య ఏర్పడితే త్రాగునీటి కొరకు ముఖ్యంగా వరంగల్ పట్టణం, కరీంనగరు పట్టణాలలో నీటి సమస్య ఉంది. ఈ రెండు జిల్లాలలో సాగునీటి, త్రాగునీటి సమస్యలను శ్రీరాంసాగరు పరిష్కరించాలి. లోయర్ మానేరు డ్యాంకు నీరు రాక వరంగల్ పట్టణానికి నీరు రావడానికి, సాగునీరు రావడానికి బందు చేసి, ఎల్ఎండి ద్వారా నీళ్లు తేవడానికి ప్రయత్నిస్తున్నారు. కరీంనగరు జిల్లా, వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు నీళ్ల కోసం పోరాటాలు చేసుకుని ద్వేషించుకునే పరిస్థితి వచ్చిందీనాడు. ఈ సమస్యను పరిష్కరించడానికి ఎల్లంపల్లి ప్రాజెక్టును నిర్మాణం చేయాలి. చేస్తే 39 టిఎంసి నీరు లిఫ్ట్ ద్వారా తెచ్చి, ఎల్ఎండి రిజర్వాయరు నుంచి వరంగల్ జిల్లాకు నీరు వచ్చి శాశ్వతంగా పరిష్కారం లభిస్తుంది. కాబట్టి ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టును వెంటనే చేపట్టాలి. దీనికి రూ.10 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు. కరువు పోయిన సంవత్సరం వచ్చింది. ఈ సంవత్సరం వచ్చింది. వచ్చే సంవత్సరం కూడా రావచ్చు. అందుచేత తాత్కాలిక పరిష్కారాలు కాకుండా శాశ్వతమైన పరిష్కార చర్యలు చేపట్టాలి. ఆ విధంగా ప్రాజెక్టు నిర్మాణం చేస్తే తప్ప, ఆ నీళ్లను వినియోగించుకుంటే తప్ప, ఈ సమస్యను నివారించే పరిస్థితి లేదు. కాబట్టి ఆ రకంగా ప్రయత్నాలు చేయాలని కోరుతున్నాను.

మా జిల్లాలో ఒక గ్రామానికి ఒకరెవరో చనిపోతే అక్కడి వారిని కలిసి రావడానికి వెళ్లాను. వెడితే అక్కడ యువకులెవరూ కనబడలేదు. ఖాళీగా ఉంది. ఏమైందని అడిగితే త్రాగునీరు లేక జనం అంతా బొంబాయి వెళ్లిపోయారని చెప్పారు. భివండి పోయి బ్రతకడానికి అందరూ వెళ్లిపోయారని తెలిసింది. అలా చాలా గ్రామాల నుంచి వెళ్లిపోయారు. ఇక్కడ త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. దీనికి పరిష్కారం ఉంది. 'స్వజల ధార ' కొరకు రాష్ట్రం నుంచి ఢిల్లీకి ప్రతిపాదనలు పంపించారు. ఇక్కడున్న మంత్రి వర్గం, నాయకులు అన్ని పక్షాల వారు ఢిల్లీలో ఫైల్సును క్లియర్ చేసుకుంటే స్వజల ధార పథకం ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి ఇది ఒక మహత్తర పథకం. కాబట్టి దీనిని శాంక్షను చేసుకోడానికి ప్రయత్నాలు చేయాలి. మనం పోయి అడిగితే ఇస్తారు. అడగాలి. స్వజలధార పథకానికి ఇక్కడ నుంచి పంపిన ప్రతిపాదనలు సరిగ్గా ఉన్నాయా అన్నది చూసి, శాంక్షను చేయడానికి ప్రయత్నం ప్రభుత్వం నుంచి చేయాలని కోరుతున్నాను. మీ ప్రయత్నం చేయండి. సమస్య పరిష్కారానికి సూచనలు చేస్తున్నామే తప్ప ఎవరినీ విమర్శించడానికి కాదు. విమర్శించుకోడానికి కాంగ్రెసు, తెలుగుదేశం పార్టీలున్నాయి. మా పార్టీ అవసరం లేదు. మేము వాల్యూబుల్ సజెషన్సు ఇస్తాము. మా పార్టీ విమర్శలకు సిద్ధంగా లేము.

ఈరోజు గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలని సిపిఐ నాయకులు కోరుతున్నారు. ఇక్కడ బ్రహ్మాండమైన భోజనాలు చేస్తున్నారు. వారికి గంజి కేంద్రాలంటున్నారు. ' పనికి ఆహార పథకం ' ద్వారా అనేక కార్యక్రమాలు తీసుకోవచ్చును. రాష్ట్రంలో గ్రామీణ సడక్ యోజనలో కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు జరుగుతున్నాయి. పనికి ఆహార పథకం కార్యక్రమంలో దానికి టై అప్ చేసి, ప్రజలందరకూ పని కల్పించి, వారు తిండి లేకుండా వలస పోయే పరిస్థితిని ఆపు చేసి, ఆకలి చావులు లేకుండా చూడాలని కోరుతున్నాను. ఆకలి సమస్య గంజి, అంబలి ద్వారా పరిష్కారం కాదు. అందరకూ ఆహారం అందించే ప్రయత్నం చేయాలి. ఆ రకంగా ముందుకు పోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మేము ప్రభుత్వాన్ని కోరేది ఒకటే. కరువు నివారణ చర్యలు చేపట్టాలి. రైతులను ఇబ్బందులనుంచి, కష్టాల నుంచి కాపాడటానికి చర్యలు తీసుకోవాలి. కరెంటు బిల్లులు వసూళ్లలో కటువుగా ప్రవర్తిస్తున్నారు. వారికి దీనిలో మినహాయింపు ఇవ్వాలి. బకాయిలు వాయిదా వేసి, రుణాల మీద వడ్డీ మాఫీ చేయాలి. కరువులో ఉన్న పేద ప్రజానీకాన్ని ఆదుకుని, పశువులను ఆదుకుని, సాగునీరు, త్రాగునీరు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. మా జిల్లాలో బోరువెల్సు అవసరం ఉంది. కొన్ని హేండిల్సు ఫిట్ చేయక నిరుపయోగంగా పడి ఉన్నాయి. నీటి మీద తగు చర్యలు తీసుకుని, ఫండ్సు కేటాయించి, బోరువెల్సును పనిలోకి తెచ్చి, నీటి ఎద్దడి ఉన్నచోట నీటిని అందించాలని కోరు□తూ సెలవు తీసుకుంటున్నాను.

డా.(శ్రీమతి) ఎస్. అరుణ (గుంటూరు-2):- అధ్యక్షా, గత 40 సంవత్సరాలలో ఎప్పుడూ చూడని అతి తక్కువ వర్షపాతం నమోదు కావడంతో కరువు పరిస్థితి ఏర్పడి, వర్షాధార రైతాంగం అంతా చాలా ఇబ్బందులు పడుతున్నారు. గవర్నమెంటు ఈ పరిస్థితిని గమనించి స్పందించి, 1041 మండలాలను యుద్ధప్రాతిపదిక మీద కరువు మండలాలుగా ప్రకటించి సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించడం నిజంగా హర్షదాయకం. ముఖ్యమంత్రి గారు మంచి విజన్‌తో ఆల్‌రెడీ 31.5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని తెచ్చి, సహాయ కార్యక్రమాలను అన్ని గ్రామాలకు అందించడం వల్ల ప్రతి గ్రామంలో కూడా ఉపాధి కలిగి పనికి ఆహాం పథకం కింద రోడ్లు, స్కూలు భవనాలు, కాంపౌండు వాల్స్ వంటివి నిర్మించుకోవడం జరిగింది. కొందరు సభ్యులు ఇవి పసుపు చొక్కాల వారికే పరిమిత మయ్యాయని అంటున్నారు. ఎవరైనా చొక్కాలు వేసుకుని సభకు రావడం జరిగింది అంటే అది ముఖ్యమంత్రి గారి విజన్ వల్లనే అని మనవి చేస్తున్నాను.

ఈ రోజున కరువు ఎందుకు వచ్చింది? అసలు పేదరికం ఏమిటి – అంటే ఈ రోజున రాష్ట్రంలో నూటికి 70 మంది పేదవాళ్లు గ్రామాలలో ఉన్నారు. వారందరూ గ్రామాలలో వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. వ్యవసాయం మీద ఎంత భూమి ఉంది అంటే, మన రాష్ట్రంలో 393 లక్షల ఎకరాలలో వ్యవసాయం ఉంది. దీనిలో 128 లక్షల ఎకరాలు వర్షాధార భూములు. వర్షం ఎక్కడ లేదో వారు బోరుబావులకు వెళ్లాలి. 107 లక్షల ఎకరాల భూమి భారీ మధ్య తరహా నీటి మీద సేద్యం అవుతున్న భూమి. అక్కడ కూడా వర్షాధార నదులలో నీళ్లు ఉండని చోట 150 లక్షల ఎకరాలు బోర్లు, బావుల మీద సేద్యం చేసుకునే అవకాశం ఉంది.
మ 2 .00

అలాగే 17 లక్షల ఎకరాలు చెరువుల ద్వారా సాగవుతున్నాయి . చెరువులు ఎండిపోతే, అప్పుడు బోరుబావుల ద్వారా చేయాలి . ప్రస్తుతం మనం 20 లక్షల బోర్లతో రాష్ట్రంలో సాగుచేస్తున్నాము . ముఖ్యంగా ఈ నీటి వాడకం విధానానికి సంబంధించి దీనిని సద్వినియోగం చేసుకునే విధంగా ఒక విధానం ప్రకారం మనం ముందుకు పోవాలి . కరువు ఎక్కువ వస్తుందనే ఉద్దేశ్యంతో పాతాళగంగ మీద ఎక్కువ ఆధారపడుతున్నాము . ఇందుకుగాను మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుగారు ముందుజాగ్రత్తచర్యలు చేపట్టడానికి మెటలర్జికల్ డిపార్ట్‌మెంట్ వారి ద్వారా కొంత అధ్యయనం చేయించడం

జరిగింది . కరువు పై సమీక్ష చేసినపుడు, ప్రతి 7 సంవత్సరాలకు ఒకసారి కరువుకు గురౌతున్నట్లుగా గత 30, 40 సంవత్సరాల నుండ గమనించితే మనకు అర్థం అవుతుంది . 1965- 66 లో వచ్చిన వర్షపాతం 556 మిమీ అయితే 72-73 లో 400 మిమీ గా ఉంది . ఆ తరువాత 7 సంవత్సరాలకు 79-80 లో 511 మిమీ నమోదయింది . 88-89 లో 475 మిమీ గాను, 94-95 లో 485 మిమీ గా వుంటే, అటుపై 8 సంవత్సరాలకు 2002 2003 లో అతి తక్కువగా 417 మిమీ వచ్చి ఆ విధంగా ప్రతి 7 సంవత్సరాలకు కరువు ఏర్పడింది . దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు మహారాష్ట్ర లోని రామ్‌గలేరు గ్రామంలో అన్నాహజారేగారు ఏ విధంగా పూటచెరువుల ద్వారా ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళుతున్నారో, అదేవిధంగా జలయజ్ఞాన్ని ప్రారంభించి ప్రజలకు తెలిసేవిధంగా నీరు మీరు కార్యక్రమంగా ముందుకు తీసుకుని వెళ్లి గ్రామాలలో ప్రజలను చైతన్యపరచి ఆ విధమైన ప్రాజెక్టులను తయారుచేయించడం జరిగింది . ఇప్పుడు 20 లక్షల బోర్లు ఉన్నాయి . ఇంకా 40 లక్షల బోర్లకు వెళ్లినా నష్టపడవలసిన అవసరం లేదు . మన రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు . దీనిపై గత చరిత్ర చూచినపుడు మన భారతదేశం 1700 సం . లో ప్రపంచదేశాలలో అగ్రగామిగా, సంపన్నదేశంగా ఉండి, మిగిలిన దేశాలు మనవైపు చూచే విధంగా ఉన్నపుడు 1800 సం . లో బ్రిటిషువారు మనదేశంపై కన్నువేశారు . ఇందాక గౌరవసభ్యులు బ్రిటిష్‌వారిని చాలా గొప్పగా చెప్పారు . మన పేదరికానికి కారణం బ్రిటిష్ వారు . 18వ శాతాబ్దంలో 33 శాతం వ్యవసాయం, 33 శాతం పరిశ్రమలు ఉండగా, మన దేశాన్ని పేదదేశంగా మార్చి తద్వారా వారి ఆధిపత్యం ఉండాలనే ఉద్దేశ్యంతో ముడిసరుకులను మొత్తం ఇంగ్లండుకు తరలించారు . మన పరిశ్రమలు నష్టాలకు గురై వ్యాపారాలు వదులుకుని వ్యవసాయానికి రావడం, తద్వారా 70 శాతానికి వ్యవసాయం రావడం జరిగింది . బ్రిటిష్‌వారు పరిపాలించినపుడు వచ్చిన కరువును గమనించితే కట్టుకోడానికి బట్టలు లేవు, పక్కలు వేసుకోడానికి దుప్పటి , నూనె, పంచదార, పప్పు, ఉప్పు లేని పరిస్థితి ఉంది . పసిపిల్లలను గింజలకు అమ్ముకున్న పరిస్థితులు . వారు కుక్కలకు వేసే రొట్టెలు దొంగిలించే విధంగా పరిస్థితి ఉండేది . మనం ఈ పరిస్థితి నుండి బయటపడాలంటే తిరిగి అదేవిధంగా 33 శాతం వ్యవసాయం, 33 శాతం పరిశ్రమలు గా మారాలి . దీనికోసం విజ్ఞానవంతమైన యువతను ఐ టి ద్వారా ముందుకు తీసుకువెళ్లాలి అని ప్రభుత్వం భావించితే కంప్యూటర్ అన్నం పెడుతుందా అంటారు . విజన్ లేనివారు మాట్లాడే మాటలు ఇవి . వీటిని గమనించి లాంగ్ టెరం కరువువచ్చినా తట్టుకునే విధంగా మన వనరులను పెంచుకోవలసి ఉంది . నీరు మీరు కార్యక్రమం గ్రామ గ్రామాన విస్తరించేవిధంగా ఉద్యమంగా ముందుకు తీసుకుని వెళ్లాలి . గ్రామాలలో చేపట్టే పనులకు టెండర్లు పిలవడం వలన పట్టణప్రాంతాల నుండి వచ్చినవారు వాటిని చేపట్టి చేసుకుని లబ్ధి పొందుతున్నారు . ఆ విధంగా కాకుండా స్థానికులకే టెండర్లు ఇవ్వాలి . తరువాత శానిటరీ లెట్రిన్స్‌కు ప్రాధాన్యత ఇస్తే కరువు కాగానే మీజిల్స్, గ్యాస్ట్రోఎంటరిటైటిస్ వంటి వ్యాధులు , ఇతర ఆరోగ్యపరమైన ఇబ్బందులు రాకుండా మెడికల్ అండ్ హెల్త్ శాఖను అప్రమత్తం చేయాలి . స్త్రీలు, పిల్లలకు ప్రత్యేకంగా వైద్యరక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టాలి . నిత్యావసర వస్తువులకు సంబంధించి బజారులో ఆర్టిఫిషియల్ కరువు కల్పించి తద్వారా లాభం పొందే వ్యాపారులు విషయంలో అధికారులు జాగ్రత్తగా ఉండాలి . ప్రస్తుతం థర్మల్ ప్రాజెక్టులలో కలపను వాడుతున్నారు . దీనివలన ముందు ముందు అడవులు హరించుకు పోయే ప్రమాదం ఉంది . ప్రభుత్వం దీనిని గమనించాలని కోరుతున్నాను . పట్టణ శివార్లలో అవసరమైన చోట బోర్లు వేయించి త్రాగునీటికి ఇబ్బంది లేవిధంగా చర్యలు తీసుకునేందుకు జిల్లా కలక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలి . మొన్న కరువు జన్మభూమికి గ్రామాలలో పర్యటించినపుడు రుణాలపై వడ్డీ మాఫీ చేయాలని ప్రజలు కోరారు . దానిపై వెంటనే తగుచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను . డ్రిప్ ఇరిగేషన్ ప్రజలకు తెలిసేవిధంగా ప్రచారం చేయాలి . డిపిఎపి నిధులు మహారాష్ట్ర ప్రభుత్వానికి 70 శాతం వెళుతున్నాయి కాబట్టి మన రాష్ట్రానికి కూడా డిపిఎపి నిధులు వచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను . అంతే కాకుండా శాశ్వత పరిష్కారంగా పులిచింతల ప్రాజెక్టు చేపడితే కృష్ణా, గుంటూరు జిల్లాలకు కరువు నుండి విముక్తి లభిస్తుంది . Drought is a natural phenomenon of economic imbalance and it is a human process of natural and national disaster. ఇది ఎప్పటికి జరుగుతుంది . మన రాష్ట్రంలో ప్రతి 7 సంవత్సరాలకు ఒకసారి కరువు వచ్చే అవకాశం ఉంది . దీనికి విజన్‌తో నడిచే సెక్టార్లను మార్పుచేస్తే తప్ప సమర్థవంతంగా ఎదుర్కోలేము . ముఖ్యమంత్రిగారి

సమర్థవంతమైన టీమ్ ఆఫ్ మినిస్టర్స్‌తో ప్రజలను కాపాడగలరని ఆశిస్తూ, ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గత నాలుగు సంవత్సరాలలో మనం ఈ అసెంబ్లీలో రైతుల సమస్యల గురించి, రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి చర్చిస్తూనేవున్నాము . కానీ చర్చ చర్చగానే మిగిలిపోతుంది . ప్రతి అసెంబ్లీలోనూ ఇచ్చిన హామీలు గాని, కరువు ప్యాకేజీలు గానీ నిలబెట్టుకునే అవకాశం లేదు . ఉదాహరణకు గత డిసెంబరులో జరిగిన కరువు చర్చ మీద ఇచ్చిన ప్యాకేజి లీకేజి అయిందేమో తెలియదు గాని ప్యాకేజి లేకుండా పోయిన మాట వాస్తవం . ఈ సంవత్సరం ప్రకృతి వైపరీత్యాల వలన వచ్చిన కరువు ఒకవైపయితే, పూర్తిగా ప్రభుత్వ విధానాల వలన నాగార్జున సాగర్ ఆయకట్టుకు కరువు రావడం జరిగింది . ఆగష్టు 15 నుండి ముఖ్యమంత్రిగారు 24 గంటలు కరంటు ఇస్తామని శ్రీశైలం రిజర్వాయరు నుండి 85 టిఎంసి పవర్ జనరేషన్‌కు వాడడమే ఈ సంవత్సరం నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులు ఖరీఫ్ సీజన్‌లో పూర్తిగా దెబ్బ తినడానికి కారణం .

మ.2.10

అందుకే, పూర్వం నాగార్జునసాగర్ ప్రాజక్ట్‌ను డిజైన్ చేసినపుడు, అప్పుడు వున్న పెద్దలు బ్రహ్మానందరెడ్డి గారు రెండు సంవత్సరాల వరకూ వర్షాలు లేకపోయినా, శ్రీశైలం ప్రాజక్ట్‌లో కాని, సాగర్‌లో కాని వున్న నీరు ఆయకట్టకంతకూ సరిపోయేలా డిజైన్ చేసారంటే, వారికి ఆ రోజునే విజన్ వుంది. అది విజన్-2020 కాదు. శాశ్వత విజన్ చేసి, రెండు సంవత్సలపాటు వరుసగా కరువు వచ్చిన నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజక్ట్‌లలో వుండే నీరు రైతులను ఆదుకునే విధంగా డిజైన్ చేసారు. కాని ఇప్పుడు వున్న ప్రభుత్వం విజన్ అని, హై టెక్ అని, చెబుతూ, ఒక విజన్ లేకుండా వుండడం వల్ల గత సంవత్సరం వర్షాభావం రావడం చూసాము. అదే విధంగా ఈ సంవత్సరం వర్షాభావాన్ని చూస్తున్నాము.

ఆల్‌మట్టి డ్యామ్ గురించిన డిస్కషన్ టెంత్ అసెంబ్లీలో వచ్చినపుడు కూడా మేము చెప్పాము. ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం ఆపకపోతే నాగార్జునసాగర్ ఆయకట్టకు సంబంధించిన లక్షలాది ఎకరాల భూములలో దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని నెత్తి కొట్టుకుని మరీ చెప్పాము. ఈ అసెంబ్లీలో రెండు సార్లు రిజల్యూషన్ పాస్ చేసి ఇచ్చాము. మీతోబాటు మేమూ కలసి రావడానికి, మీరు ఎక్కడ దూకితే మేమూ అక్కడే దూకడానికి సిద్ధంగా వున్నామని రెండు సార్లు రిజల్యూషన్ పాస్ చేసి ఇచ్చాము. కాని ప్రభుత్వం తరపు నుంచి ఆ రోజున ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తు పెంచడం గురించి సరియైన విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం ఫైట్ ఇవ్వలేకపోవడం వల్లనే ఆల్‌మట్టి డ్యామ్ ఎత్తును పెంచడం వల్ల వచ్చిన ఇబ్బందికర పరిస్థితులను ఈ రోజున మనం ఫేస్ చేస్తున్నాము.

ప్రభుత్వానికి మనం ఎన్నోసార్లు కరువు గురించి చర్చించిన ప్రతి సంవత్సరమూ, కరువు ప్యాకేజ్ అని టైమ్ పాస్ చేసి, వారి చావుకు వారే చస్తారని ఒదిలేసిన సందర్భమే కాని, అసలు కంటింజెన్సీ ప్లాన్ అనేది ఈ ప్రభుత్వానికి వుందా అని అడుగుతున్నాను. ఏదో వీడియో కాన్‌ఫరెన్స్‌లు నిర్వహించడం, కలెక్టర్లను బెదిరించడం, ఫారెస్ట్ ఆఫీసర్‌ను అడవిలోంచి గడ్డి పీక్కుని రాలేదని తిట్టడం తప్ప ఇంకేమీ చేయడం లేదు. నిధులు ఇచ్చి, అధికారులను ఊళ్లలోకి వెళ్లి ప్రజలను ఆదుకోమంటే పనులు జరుగుతాయి కాని, నోరు కట్టేసి మేత వేసినట్లుగా నిధులు ఇవ్వకుండా అధికారులను గ్రామాలలోకి పంపించేసి మేము కరువును ఆదుకుంటామని అంటే అది ప్రజలను మోసం చేసినట్లు కాదా అని నేను అడుగుతున్నాను.

నేను ఒకటే చెబుతున్నాను. కేంద్ర ప్రభుత్వం పూర్తిగా మీ భుజస్కంధాల మీద వుందని చెబుతున్నారు. ఈ రోజున ఇక్కడ ముఖ్యమంత్రి గారు తుమ్మితే అక్కడ వాజ్‌పాయ్ గారికి తుమ్ము వస్తుంది. ఇక్కడ వర్షం వస్తే, అక్కడ అద్వానీ గారు

గొడుగు పడతారు. అదీ పరిస్థితి. కాని, కరువు రిలీఫ్ వచ్చేసరికి మాత్రం శూన్యం. లోపం ఎక్కడుందో నాకు తెలియదు. మనకు వచ్చిన రిలీఫ్‌ను చూస్తే, మనం అడిగిన దానికీ, వచ్చిన దానికీ ఆకాశానికీ, భూమికీ వున్నంత తేడా కనపడుతోంది. ప్రతి సంవత్సరమూ సెంట్రల్ రిలీఫ్ ఫండ్ కేంద్ర ప్రభుత్వం నుంచి ఏప్రిల్ మాసంలో వస్తుంది. 2002-03 సంవత్సరానికి రు.123 కోట్లు వచ్చింది.

కాని ప్రభుత్వం రిలీఫ్ ఫండ్‌లో చూపించే లెక్కలను చూస్తే, పాతదీ, ఇదీ కలిపి ఖర్చు పెట్టింది చూస్తే, అంనంతపురం జిల్లాకు ఇచ్చింది రు.63 కోట్లు, మంచి నీటికి ఇచ్చింది 45 కోట్లు, అర్బన్ వాటర్ సప్లయ్‌కు ఇచ్చింది రు.11 కోట్లు, గతంలో సీడ్ సబ్సిడీ కలిపి కాకి లెక్కలు చూపిస్తున్నారు కాని డిసెంబరు లోపల ఖర్చు పెట్టింది ఎంత, ఆ తరువాత ఖర్చు పెట్టింది ఎంతో చూపించాలి. డిసెంబరులో అసెంబ్లీలో చూపించిన లెక్కలనే చూపిస్తున్నారు కాని అసలు కరువు డిసెంబరు తరువాతనే వచ్చింది. డిసెంబరు నెల తరువాత ఏమి చేయబోతున్నారు, ఏమి చేసారు అనేది చెప్పలేదు.

నేషనల్ కలామిటీ ఫండ్ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు అసలు నిర్దిష్టంగా ఈ రాష్ట్రంలో కరువు ప్యాకేజ్ ఇవ్వడానికి, కరువుతో వున్న ప్రజలను ఆదుకోవడానికి మీ దగ్గర నిర్దిష్టమైన ప్లాన్ ఏమైనా వుందా అని నేను అడుగుతున్నాను. ఎందుకంటే ఫస్ట్ టైమ్ మీరు అడిగినపుడు రు.810 కోట్ల సహాయం కావాలని అడిగారు. రెండవసారి రు.1210 కోట్ల నిధులు 15 లక్షల టన్నుల బియ్యం కావాలని అన్నారు. కేంద్ర బృందం మొదటిసారి వచ్చినపుడు రు.1210 కోట్లు నిధులు, 25 లక్షల టన్నుల బియ్యం కావాలని అన్నారు. ఢిల్లీకి వెళ్లి ముఖ్యమంత్రి గారు అద్వానీని అడిగినపుడు రు.1510 కోట్ల నిధులు, 25 లక్షల టన్నుల బియ్యం కావాలని అన్నారు. అదే విధంగా రెండవసారి కేంద్ర బృందం ఆంధ్ర రాష్ట్రాన్ని సందర్శించడానికి వచ్చినపుడు రు.2373 కోట్ల నిధులు, 20 లక్షల టన్నుల బియ్యం కావాలని అడిగారు. ఈ రకంగా అసలు కేంద్ర ప్రభుత్వాన్ని మీరు అడిగిన దాంట్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక, అంచనా లేవు. ప్రతిసారీ, నెల నెలకూ, సంవత్సర సంవత్సరానికీ, ప్రతి 6 నెలలకూ ఒక్కొక్క రకంగా కేంద్రాన్ని అడుగుతూ, మీకు ఏమి కావాలో మీకే తెలియని పరిస్థితులు వుంటే కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా ఆదుకుంటుందని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

మొన్న కేంద్ర బృందం వచ్చి వెళ్లిన తరువాత అద్వానీ గారి నాయకత్వంలో టాస్క్‌ఫోర్స్ కూర్చుని ఆంధ్ర ప్రదేశ్‌కు తప్ప అన్ని రాష్ట్రాలకూ నిధులను కాని, బియ్యాన్ని కాని పంచారు. ఎందుకనో మన రాష్ట్రానికి రావడం లేదు. ఈ రాష్ట్రంలో ఇంత కరువును అనుభవిస్తున్నాము. కరువు లేనపుడు కరువు పేరు చెప్పి అందరి కంటే ముందుగా ఆర్భాటంగా కరువు మండలాలను అనౌన్స్ చేసి, కరువు బియ్యం తెచ్చుకున్నాం. కరువు పేరు మీద తెచ్చుకున్న లారీలకు లారీల బియ్యాన్ని అమ్ముకున్నారు, పి.డి.ఎస్.కు ఎడ్జస్ట్ చేసుకున్న పరిస్థితిని కూడా చూసాము. కేంద్రం నుంచి రిలీఫ్ రాకపోవడానికీ, కేంద్రంలో ఈ ప్రభుత్వం మీద నమ్మకం లేకపోవడానికి కారణం, ఈ ప్రభుత్వ విధానాలేనని చెప్పక తప్పదు.

పత్రికలలో చూసిన సమాచారం మేరకు దగ్గర దగ్గర రు.170 కోట్ల నిధులు, 3 లక్షల టన్నుల బియ్యం వచ్చాయని చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలని చాలా క్లియర్‌కట్‌గా ఇండికేట్ చేసారు. కాని వీరు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వకుండా మంచి నీటికి ఖర్చు పెట్టామని చెబుతున్నారు. ఇదెక్కడి న్యాయం ? కేంద్ర బృందం ఈ రాష్ట్రంలో వున్న పరిస్థితిని అర్థం చేసుకుని ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలంటే, డిసెంబరుకు ముందే దానిని మేము మంచినీటికి ఖర్చు పెట్టామని చెప్పడంవల్లనే కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు నిధులు రావడంలో జాప్యం జరిగిందని నేను అనుకుంటున్నాను.

డిసెంబరు నెలలో జరిగిన సమావేశాలలో చెప్పారు. 2.5 లక్షల టన్నుల బియ్యం ఎస్.జి.ఎస్.వై. పథకం క్రింద, పనికి ఆహారం పథకం క్రింద రు.150 కోట్ల క్యాష్ కంపోనెంట్, 50,000 టన్నుల బియ్యం, అది కాక కేంద్రం నుంచి వచ్చిన 3 లక్షల

టన్నుల బియ్యం తమ వద్ద వున్నాయని అన్నారు. ఇవన్నీ ఏమి చేసారని అడుగుతున్నాను. ఇప్పటికైనా మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే, రాజకీయం చేయకుండా, రాజకీయాలకు అతీతంగా నాగార్జునసాగర్ ఆయకట్ట క్రింద పంటలు వేసుకుని నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని కోరుతున్నాను. మీరు పంటలు వేసుకోమని చెబితే, మీరు నీరు ఇస్తారని మిమ్మల్ని నమ్మి ఎకరానికి రు.3000 ఖర్చు పెట్టి పంటలు వేసుకుంటే, తరువాత మీరు నీరు ఇవ్వకపోవడం వల్ల వారి పంటలు ఎండి నష్టపోయారు. అదే విధంగా రాయలసీమ ప్రాంతంలో, వర్షాభావ పరిస్థితులలో పంటలు నష్టపోయిన రైతాంగానికీ, సాగర్ ఆయకట్ట రైతాంగానికీ ఎకరానికి రు.3000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఈవాళ కరువు భత్యం ఇస్తామని అన్నారు. మండలానికి రు.5000 అనో, రు.6000 అనో, క్రైటీరియా ఏమిటని అడుగుతున్నాను. వైట్ కార్డ్లు వున్న ప్రతి ఒక్కరికీ కరువు భత్యం ఇవ్వాలి. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ కూడా పూర్తిగా దెబ్బతిని వున్నారు. వైట్ కార్డ్ హోల్డర్స్‌తోపాటు స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్‌కు కూడా కరువు భత్యాన్ని ఎక్స్‌టెండ్ చేయాలి. అట్లాగే ఈ రాష్ట్రంలో నీరు మీరు ప్రాజక్ట్ క్రింద ఇప్పటికి సుమారు రు.2700 కోట్లు ఖర్చు పెట్టామని అన్నారు. మీరు అంత ఖర్చు పెట్టిన తరువాత ఈ రోజు ఈ రాష్ట్రంలో ఏ గ్రామంలో, ఏ చెరువులో నీరు వుందో గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పమనండి. ప్రతి చెరువూ ఎండిపోయింది. ఈ రోజున మనుషులు త్రాగడానికే కాదు, పశువులు త్రాగడానికి కూడా నీరు లేక కబేళాలకు వాటిని అమ్ముతున్న పరిస్థితి వుంది. నాగార్జున సాగర్ ఆయకట్ట క్రిందన వున్న ట్యాంకులను, చెరువులను నింపాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అట్లాగే ఈ రోజు రైతులకు ఆల్టర్‌నేటివ్ ఇన్‌కమ్ వచ్చేది పశువుల మీద. వారికి పశువులను మేపుకోవడం చాలా భారమైపోయింది. ఎండుగడ్డి చాలా ఖరీదైపోయింది. నాకు తెలిసి, నేను పుట్టిన తరువాత ఎకరానికి ఎండుగడ్డి రు.400, రు.500 కు మించి లేదు.
మ.2.20

కానీ నేడు ఎండుగడ్డి లారీ రు.4,000 లేక రు.4,500 చొప్పున అమ్ముతున్నారు. పశువులను మేపడం ఇబ్బంది అయిపోతోంది. ఒకప్రక్క త్రాగడానికి నీరు లేక పశువులకు మేత లేక నానా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది పాల ధర చూస్తే పైసా కూడా పెరగలేదు. ఈనాడు గ్రామాలలోఉన్న రైతుకు ఆల్టర్నేటివ్ ఇన్‌కమ్ పశువులు ఉన్నాయి. వాటిని దృష్టిలోపెట్టుకొని వాటిని మేపాలంటే చాలా భారమవుతోంది. పాల ప్రొక్యూర్‌మెంట్ రేటు పాల ధర పెంచాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఒక ప్రక్కన కరవుతో రైతు కూలీలు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే, ప్రభుత్వం ఒక ప్రక్క బ్రాంది షాపులకు బలవంతంగా నెలకు ఇంత స్టాక్ కొనాలని టార్గెట్ పెట్టారు. ఈ కరువును దృష్టిలో పెట్టుకొని నిర్భంధంగా పెట్టిన టార్గెట్‌ని తొలగించాలని కోరుపతున్నాను. రైతులకు అన్ని రకాల రుణాలు రద్దు చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఆల్టర్నేటివ్‌గా ఈనాడు ప్రతీ రైతు దగ్గర దగ్గర గ్రామాలలో చూస్తే బావులు త్రవ్వుతున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద ఇంతకుముందు అష్యూర్డ్ వాటర్ వచ్చే పరిస్థితి లేదు. ఈనాటి వరకూ నీటి ఎద్దడి తెలియలేదు.

ఈ రోజు నీటి ఎద్దడి చూసి ప్రతి ప్రాంతంలో రైతు ఒకొక్కరు రు.50,000 వరకూ ఖర్చు పెట్టి బావులు త్రవ్వుకుంటున్నారు. ఇంతకుముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు బి.సి కార్పొరేషన్ వారు ఓ.సిలకు కూడా బావులు ఇచ్చిన సంధర్భం ఉంది. ఈనాడు దానిని పునరాలోచించి కరువు ప్రాంతాలలోని రైతులకు బావులు త్రవ్వించుకోవడానికి బిసి కార్పొరేషన్ ద్వారా ఆ స్కీమ్‌ని పునరుద్ధరించాలని కోరుతున్నాను. ప్రభుత్వానికి ఒక సూచన. కనీసం వర్షాకాలం వచ్చే వరకూ ఈ రాష్ట్రంలో ప్రొక్లేనర్స్‌తో పని చేయడం బ్యాన్ చేయించాలి. ఎందుకంటే, ఫుడ్ ఫర్ వర్క్, ఇ.ఏ.ఎస్ ఇవన్నీ ఈ రాష్ట్రంలో ప్రొక్లేనర్స్‌తో జరపబడుతున్నాయి. కాబట్టి కూలీలందరూ వలసపోతున్నారు. వర్షాకాలం వరకూ ఈ మిషనరి ప్రొక్లేనర్స్‌పనులు ఆపాలని కోరుతున్నాను. రాష్ట్రంలో గ్రామాలలో ఇంతకుముందు కోల్డ్ మిక్స్‌తో రోడ్లు వేసే వారము. నేషనల్ హైవే, స్టేట్ హైవే మొదలయినవి ఉన్నాయి. ఏదయినా రోడ్డు ఉన్నప్పుడు ఒక ప్యాకేజ్ పెట్టి గ్రామాలలో రోడ్డును హాట్ మిక్స్‌తో రు.2 కోట్లు, రు.3

కోట్లతో  కాంట్రాక్టర్ ద్వారా వేయాలని చూస్తున్నారు.  దానివల్ల గ్రామాలలో కొంత మందికి పని లేకుండా పోతుంది. ఇంతకుముందు చిన్న చిన్న వర్క్సు టేకప్ చేసి కోల్డ్‌మిక్స్ ద్వారా పనులు చేయిస్తే కొంత మంది కూలీలకు పనికి అవకాశం దొరికేది. ఈ హాట్ మిక్స్‌ని ఆపి కోల్డ్ మిక్స్ ద్వారా పనులు చేయించాలనితమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇక నీటి తీరువ చూసినట్లయితేఈనాడు నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద నీరు ఇవ్వకపోతే నీటి తీరువ వసూలు చేయాలని కలెక్టర్లకు టార్గెట్ పెట్టారు.  ఒక ప్రక్క కరువు నివారణ కోసం ప్రజలను ఆదుకుంటామని అంటూనే  అన్ని రకాల లోన్స్ నిర్భంధంగా వసూలు చేయాలని చెబుతూ ఇంకొక ప్రక్క నీటి తీరువ వసూలు చేయడానికి కలెక్టర్లకు టార్గెట్ పెట్టారు.  కాబట్టి నీటి తీరువ రద్దు చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, ప్రభుత్వం చిత్తశుద్ధితోరైతులను రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి ఆదుకోవాలని మా పార్టీ తరఫున డిమాండ్ చే్తున్నాను.

డా.(శ్రీమతి)జి. ఉమ(తెనాలి):  గత నాలుగు దశాబ్దాలుగా ఏనాడూ చూడని అనావృష్టి కరువు మన రాష్ట్రంలో నెలకొని ఉంది.  ఈ పరిస్థితులు దేశంలోని 14 రాష్ట్రాల్లో, మన రాష్ట్రంలో 22 జిల్లాల్లో కూడా నెలకొని ఉన్నాయి  ముఖ్యంగా 1,036 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించుకొని ప్రభుత్వం పెద్దగా చర్యలను చేపడుతోంది.  అంతేకాకుండ ఈ కరువును రూపుమాపడానికి విధానాలను రూపొందించుకొని ముందుకు వెళుతోంది.  అందుకు నేను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఈనాడు నైరుతి, ఈశాన్య  రుతుపవనాలు సకాలంలో సరయిన మోతాదులో రాకపోవడం రాష్ట్రంలో ముందు  ఎన్నడూ లేనంతగా 32 శాతం తక్కువ వర్షపాతం నమోదు అయ్యింది.  అందులో ముఖ్యంగా కోస్తా ఆంధ్రలో 26 శాతం, తెలంగాణాలో 23శాతం, రాయలసీమలో33 శాతం వర్షపాతం తక్కువగా నమోదు అయ్యింది. 1965 తరువాత అంటే ఆనాడు 23 శాతం తక్కువ వర్షపాతం నమోదు అయితే ఈనాడు 33 శాతం తక్కువ.  కాబట్టి ఈ ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించుకోవాలి. ముఖ్యంగా పంటల విస్తీర్ణంలో ఈ రాష్ట్రానికి ఎంతో గణనీయమయిన పేరుంది.

వర్షపాతం ఏదయితే తక్కువ సంఖ్యలో నమోదు అయ్యిందో దాని వల్ల వచ్చే ఇబ్బందులు, ఈ త్రాగునీరు కోసం చాలా ప్రాంతాలలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యలను మనం పరిష్కరించాలి.  ఆ భాద్యత మన మీద ఉంది.  ఈనాడు ముఖ్యంగా కృష్ణా, గోదావరి డెల్టాల్లో ఊహించని విధంగా నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నాము.  ప్రభుత్వం చేపడుతున్న చర్యలే కాకుండా దీర్ఘకాలిక చర్యలు చేపడితే బాగుంటుంది.  ఇక మీదట ఇటువంటి కరువు పరిస్థితులు పునరావృత్తం అయితే ఏ విధమయిన పరిష్కార మార్గాలు ఎంచుకోవాలో ఆలోచించాలి.  వ్యవసాయ సెక్టార్ మీద రు.5,222 కోట్లు వచ్చేది.  కానీ ఇప్పుడు కరువు పరిస్థితులు మనం చూస్తున్నాము.

ఆహార ధాన్యాలవిషయానికి వస్తే, గత సంవత్సరంలో 9 శాతం ఎక్కువగా ఆహారధాన్యాలు మన రాష్ట్రంలో ఉండింది. ఈనాడు 29 శాతం తక్కువగా ఆహారధాన్యాల ఉత్పత్తి మన రాష్ట్రంలో మనం చూస్తున్నాము.  దీనివల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతినే పరిస్థితి ఉంది.  అన్నింటికన్నా ముందు చూపుతో  రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నేషనల్ కెలామిటి కంటింజెన్సీ ఫండ్ నుండి రు.2,373 కోట్ల 22 లక్షలమెట్రిక్ టన్నుల బియ్యాన్ని కోరడం జరిగింది.  ఇప్పుడిచ్చిన 5 లక్షల మెట్రిక్ టన్నులే కాకుండా కేంద్రప్రభుత్వం తక్షణం మన రాష్ట్రానికి అడిగిన ఈ ఆహారధాన్యాలను ఇస్తే కొంతవరకూ ఎదుర్కొంటున్న సమస్యలను , వ్యవసాయ కూలీలను ఆదుకోవడానికి అవకాశం ఉంటుంది.  ఈనాడు ముఖ్యంగా గ్రామాలలో ఉన్న రైతుల రుణాలను మాఫీ చేయడం కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకూ 20 శాతం ఈ ఖరీఫ్ పంట మీద రుణాలు మాఫీకి ఒప్పుకున్నప్పటికి ఈనాడు పూర్తిగా రుణాలు మాఫీ చేసె విధంగా ప్రభుత్వ పరంగా వత్తిడి తీసుకురావాలి.

లోన్స్ రీషెడ్యూలు చేసుకుంటూ 5 సంవత్సరాల కాలపరిమితి కాకుండా ప్రతి సంవత్సరం మనం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని తగిన విధానం రూపొందించుకోవాలి. ఈనాడు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలు కూడా కొంతవరకూ ఈ రైతాంగానికి ఉపశమనం కల్పిస్తోంది. విత్తన సబ్సిడి క్రింద రు.113.75 కోట్లు ఇవ్వడం జరిగింది. ఇన్‌పుట్ సబ్సిడి సకాలంలో మనకు ఇస్తే రైతులనుఆదుకోవడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఈనాడు పనికి ఆహారం పథకం ఆనాడు పెద్ద ఎత్తున అసెట్ క్రియేషన్‌కోసం రైతుకూలీలను కూడా ఉపయోగించుకున్నాము. ఈనాడు పరిస్థితి చూస్తే వారికి వేజ్ కాంపొనెంట్ వారికి ఉపాధి కల్పన ఫుడ్ ఫర్ వర్క్ ప్రోగ్రామ్ ఎంతో ఉపయోగపడుతుంది. కేంద్రం నుండి వచ్చిన ఎస్‌జిఆర్‌పై నిధులు, అలాగే గ్రామంలరో ఉన్న ప్రతీ రైతు కూలీకి కుటుంబానికి కనీసం ఒక వ్యక్తికి ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నది. ఈ కార్యక్రమానికిగాను ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.

ఈనాడు వాస్తవంగా 1 కోటి 20 లక్షల మంది వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటిని పరిష్కరించవలసిన బాధ్యత ఉంది. అన్నింటికన్నా ప్రధానమయినది నీటి సమస్య. రాష్ట్రంలో ఉన్న 8,291 బోర్ వెల్స్ ఎండి పోవడం జరిగింది. 304 గ్రామాలకు ఇప్పటికే ట్యాంకర్లద్వారా నీటిని అందిస్తున్నారు. ఈనాడు కృష్ణా వెస్టన్‌డెల్టా రాష్ట్రంలో ఎంతో శస్యశ్యామలమయిన ప్రాంతంగా భావిస్తారు. అయితే ఈ రోజు మా గుంటూరు జిల్లాలో కృష్ణా వెస్టన్ డెల్టాల్లో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు చూస్తే తెలుస్తుంది. ముఖ్యంగా కాలువల మీద సకాలంలో వస్తున్న కొద్ది నీటి కోసం లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ ఎక్కడ వస్తుందాఅని, అక్కడ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రతి చోటా సమన్వయం పాటించడానికి పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం జరిగింది.

మ.2.30

ముఖ్యంగా, గుంటూరు జిల్లాలోని ఈనాడు కొన్ని ఫ్యాక్షన్ గ్రామాలు ఏర్పడుతున్నాయంటే దానికి కారణం అక్కడ లేనటువంటి సాగునీటి వ్యవస్థ, ఉన్నటువంటి పేదరికం, అని తెలియజేస్తున్నాను. ఇటువంటి ప్రాంతాలను ఆదుకోడానికి, అనంతపూర్‌లో ఏ విధంగానైతే ఒక ప్యాకేజీని ప్రకటించారో అటువంటి ప్యాకేజీ మా జిల్లాలో ఉన్న అన్ని ప్రాంతాలను ప్రకటిస్తే, కొంతవరకు అక్కడున్న రైతాంగాన్ని అదుకోడానికి అవకాశం ఉంటుంది. మా జిల్లాలోనూ, తెనాలి ప్రాంతంలోనూ నీటి సమస్య ఉంది. ప్రధానంగా భూముల్లో సెలినిటీ పెరుగుతోంది. భూ గర్భ జలాలు ఇంకిపోతున్నాయి. ప్రభుత్వం 'నీరు-మీరు' కార్యక్రమాన్ని సకాలంలో చేపట్టడం వల్ల, కొంత మేరకు ఈనీటి ఎద్దడిని తట్టుకొగలిగాము. జిల్లాల్లో, అలాగే రాష్ట్రంలో రైతులు ముందుకు వచ్చారు. 'చదువుల పండుగ' కార్యక్రమాన్ని చేపట్టాము. అలాగే నీటి విలువని తెలియజేయడానికి గ్రామాల్లో పెద్దఎత్తున ప్రచారం చేయాల్సి ఉందని తెలియజేస్తున్నాను. ఈనాడు మా ప్రాంతంలో చాలా తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని సాధించగలిగాము. అటువంటి తక్కువ నీటితో సాధించగలిగే ఉత్పత్తుల వియంలో రైతుల్లో నమ్మకం పెంపొందించే విధంగా వ్యవసాయ శాఖ కూడా ముందుకు రావాలని ఆశిస్తున్నాను. ఈనాడు కరువు ఎదుర్కోడానికి ప్రభుత్వం చెపడుతున్న కార్యక్రమాల విషయంలో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇది మార్చి మాసమే. వచ్చె రెండు, మూడు మాసాలు రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరం కూడా కలిసికట్టుగా ముందుకు వెళ్లి, మన రాష్ట్రంలో ఉన్న రైతాంగాన్ని, రైతు కూలీలు ఆదుకోవాలని మనస్పూర్తిగా కోరుకొంటున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి (మడకశిర):- అధ్యక్షా, మిలిగిన జిల్లాలకు సంబంధించిన సభ్యులకు నేనుచేసే అప్పీల్ ఏమంటే, అంతపూర్‌లో ప్రత్యేక ప్యాకేజీ గురించి చాలా గొప్పగా అనుకొంటున్నారు. అది ఒక ఎండమావి. గత బడ్జెటులో గానీ, ఈ బడ్జెటులో గానీ దాని గురించి మెన్షన్ చేయలేదు. అనంతపూర్ జిల్లాలో ఏదైతే ప్యాకేజీ ప్రకటించారో దానికి ఇంత వరకు ఒక్క రూపాయి కూడా ఈ ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ఖజానా విడుదల చేయలేదు. ఢిల్లీ నుండి వస్తుంది. అనేక రకాలైన పథకాలకు అది ఒక నామకరణం తప్పితే అక్కడేమీ జరగడం లేదు. ఇది గమనించాలని మిగతా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ జె.కృష్ణారావు (కొల్లాపూర్):-అధ్యక్షా, రాష్ట్రంలో ఎన్నడూ కని విని ఎరుగని రీతిగా కరువు సంభవించింది. ఒకవైపు ఆకలి చావులు, రైతులు ఆత్మహత్యలు, దారుణమైన పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయి. కొల్లాపూర్ నియోజకవర్గంలోనే పది మంది ఆకలిచావులకు గురైయ్యారు. అందులో చాలా మంది దళితులే ఉన్నారు. రైతులు వ్యవసాయ రంగానికి అప్పులు చేసి బావులు త్రవ్వడానికి, మోటర్లు కొనడానికి కుటుంబంలో ఆడ పిల్లల పెళ్లిళ్లు చేయలేక అప్పులబాధలు భరించలేక ఆత్మహత్యలు చేసుకొన్న పరిస్థితి ఉంది. పాలమూరు జిల్లాలో ఎన్నడూ లేని విధంగా 14లక్షలమంది వరకు కూలీలు, రైతులు కూలీలుగా గా మారి, పొట్టచేత పట్టుకొని వలసలు వెళుతున్నారు. ఒకవైపు ఇంత దారుణమైన పరిస్థితి ఉంది. మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. ఈ సమస్య తీర్చడానికి కేవలం కంటి తుడుపు చర్యగా అక్కడక్కడా బోర్స్ వేయడం తప్ప శాశ్వత ప్రాతిపదికన నివారణ చర్యలు తీసుకోవడం లేదు. కరువుతో ప్రజలు అల్లల్లాడుతుంటే, అలమటిస్తుంటే, వలసపోతుంటే బ్యాంకుల వారు, విద్యుత్ శాఖ వారు నిర్భంధంగా కరెంటు బకాయిలను వసూలు చేస్తున్నారు. వీపనగండ్ల సంఘటన మీకు తెలుసు. అక్కడ ఒక మండలంలో 250 మంది రైతుల స్టార్టర్లు, సర్వీస్ వైర్లు, మోటర్లు తొలగించి ఆ రైతులు వేసుకొన్న పంటలు ఎండిపోడానికి కారణమయ్యారు. గత వారం రోజుల క్రితం శాసనసభలో మీరు మాట్లాడినప్పుడు, కేవలం అన్ని వర్గాల వారు ఒక టీచర్ కరెంటు బకాయిలు కట్టలేదని చెప్పారు. అది బోగస్. అవాస్తవం. అక్కడ దళితులు, బలహీన వార్గాల వారు, రైతులు చాలా మంది పంట నష్టం పోవడం జరిగింది. అటువంటి రైతులకు పంట నష్టం ఇవ్వాల్సిన అవసరం ఉంది. రైతులనే దయాదాక్షిణ్యాలు లేకుండా బకాయిల వసూలుకి సిద్ధ పడ్డారు. 8వ తరగతి చదివే 16 సంవత్సరాల నిరంజన్ అనే దళిత విద్యార్థి ఇంటికి వెళ్లి కరెంటు బకాయి ఉందని, చెల్లించమని విద్యుత్‌శాఖ వారు అడిగితే, అతను నాకు ఆ విషయం తెలియదు, మా తల్లిదండ్రులు వలస వెళ్లారని, నేను వంట చేసుకొని ఇంట్లో ఉంటున్నానని చెప్పారు. అతను చెప్పింది వినకుండా, వారు పోలీసు స్టేషన్‌కి తీసుకు వెళితేనే, మీ తల్లిదండ్రులు వచ్చి బకాయి చెల్లిస్తారని చెప్పడం జరిగింది. అటువంటి పరిస్థితుల్లో అక్కడున్నటువంటి విలేఖరులు అతనికి సహాయం చేయగా, ఆ విద్యార్థిని విడిపించడం జరిగింది. అతనిచే పరీక్షలు వ్రాయించడం జరిగింది. ఒక రైతు గానీ, వ్యక్తి గానీ, వెయ్యి రూపాయల బకాయి చెల్లించాలిన వారిని గానీ, అరెస్ట్ చేసే పరిస్థితి వస్తే, మీరు అనుకొన్నది న్యాయమైతే, ఇదే ప్రాంత వాసులు శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో, పొలాలు మునిగిపోయి రైతులు గ్రామాలు వదిలిపెట్టి పొట్ట పట్టుకొని వలస వెళితే వారికి ఇవ్వాల్సిన పంట నష్టం ఇన్ని సంవత్సరాలు గడచినా ఇప్పటికి కూడా కాంపెన్సేషన్ ఇవ్వలేదు.

మ. 2.40

గతంలో ప్రభుత్వం ఒక స్కీము తెచ్చి , ఈ యొక్క లోక్ అదాలత్ ద్వారా ఆ రైతులను మీరు కోర్టుకు వెళ్ల వద్దు, ప్రభుత్వం ఇచ్చిన ఇడబ్బులు తీసుకోండి అని చెబితే వారు కోర్టులకు వెళ్లకుండా ఆగారు. ఈ విధంగా చెప్పి ఇప్పటికి 6, 7 సంవత్సరాలు గడచినప్పటికీ ఆ రైతుల పొలాలకు ఇంతవరకూ నష్టపరిహారం ఇవ్వలేదు. మరి రాష్ట్ర ప్రభుత్వం రూ. 1000 వసూలు చేయడానికి గాను, డబ్బులు కట్టని వ్యక్తులను జైలుకు పంపి శిక్షింపజేస్తున్నది. తమ పొలాలను పోగొట్టుకుని 20 సంవత్సరాలు గడచినప్పటికీ, ఇప్పటికి ఆ రైతులకు ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వలేదు. మరి వారిని ఏమిచేయాలి? అంటే ప్రభుత్వానికి ఒక న్యాయం, పేద రైతులకు ఒక న్యాయమా? ఇది చాలా దారుణమైన పరిస్థితి. 473 మంది రైతులకు కేవలం రూ. కోటీ 40 లక్షలను ఇవ్వవలసిందిగా 7 సంవత్సరాల క్రితం కోర్టు నిర్ణయం ఇచ్చింది. డిక్రీ పాస్ చేసింది. 2,600 మందికి ఇప్పటికి కూడా లోక్ అదాలత్‌లో అఫిడవిట్ ఫైల్ చేసే అవకాశం ఇప్పించలేదు. పాలమూర్ జిల్లా వెనుకబడ్డ జిల్లా. ఇటువంటి జిల్లాలోని రైతులను ఆదుకొన వలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది.

పనికి ఆహార పథకంలో వలసలు ఆపాలన్నదే ముఖ్య ఉద్దేశ్యం. అందువల్ల పనికి ఆహార పథకంలో పని చేసి సంవత్సరం గడచినా పని చేసిన వారికి బియ్యం ఇప్పటి వరకూ చాలా గ్రామాలలో ఇవ్వలేదు. నా సొంత గ్రామంలో దళితులు సైడ్ రోడ్ కాల్వలు హరిజన, గిరిజన కూలీలచేత కట్టించడం జరిగింది. రోడ్ వెడల్పు తక్కువగా వుందని పని పూర్తి చేయబడి సంవత్సరం

గడచినా కూడా వారికి ఇంత వరకూ పనికి ఆహార పథకంలో ఇవ్వవలసిన బియ్యం ఇవ్వలేదు. పేదలకు బియ్యం యివ్వకుండా ఈ విధంగా చేయడం సరైన పద్ధతి కాదు. ఇంత పక్షపాత వైఖరి సరైన పద్ధతి కాదు. ఎవరైనా సరే పార్టీలకు అతీతంగా పేద జనులను ఆదుకోవాలి తప్ప వారిని హింసించ కూడదు.

మహిళల గురించి మనం ఈ నాడు చాలా చెబుతున్నాము. మహిళా సంఘాల వారికి చాలా గ్రామాలలో వారు 30 శాతం కాంట్రిబ్యూట్ చేసినట్లైతే వర్క్స్ శాంక్షన్ చేస్తామని అన్నారు. దానితో మహిళా సంఘాల వారు ఆ విధంగా డిపాజిట్ చేశారు. ఆ డిపాజిట్స్ చేసి సంవత్సర కాలం గడచి పోయింది. అయినప్పటికీ వారికి ఇంకా వర్క్స్ శాంక్షన్ కాలేదు. దానితో తెచ్చిన డిపాజిట్స్‌కు వారు వడ్డీ కట్టలేని పరిస్థితిలో వున్నారు. అందువల్ల మాకు సంఘాలు అవసరం లేదన్న నిరాశానిస్పృహలకు లోనయ్యారు. ఇప్పటికైనా వారి డబ్బులు వారికి తిరిగి ఇప్పించండి, లేదా వారు చేసిన పనులకు బియ్యం ఇప్పించి, మహిళా సంఘాల వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

గతంలో ఒక వ్యక్తి ఒక రోజు పని చేసినట్లైతే , బియ్యం కె.జి. రూ. 5.50 చొప్పున పనికి డబ్బు లెక్కకట్టి బియ్యం యిచ్చే వారు. ఇప్పుడు వారు పనికి ఆహార పథకంలో పని చేయించుకుని ఈ రోజు బియ్యం కె.జి. రూ. 8 చొప్పున లెక్క గట్టి బియ్యాన్ని తగ్గించి ఇవ్వడం జరుగుతోంది. ఈ విధంగా చేయడం ఎంతవరకు న్యాయం ? రాష్ట్రంలో ఇది మరెక్కడా లేదు. కేవలం వలసల జిల్లా, ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్న జిల్లా అయిన పాలమూరు జిల్లాలో మాత్రమే ఈ విధంగా ప్రజలకు అన్యాయం జరుగుతున్నది. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రాంత జనులకు జరుగుతున్న ఇటువంటి అన్యాయానికి స్పందించి ఆ పేద జనులకు న్యాయం చేయవలసిందిగా కోరుతున్నాను.

కరువు భయంకరంగా వుంది. మనం ఉద్యోగస్తులకు కరువు భత్యం కింద కొంత జీతం ఇస్తున్నాము. కరువు భత్యం వారికి చెల్లించినట్లే ఏ ఆధారం లేని రైతులకు, నిరుద్యోగులైన యువకులకు కూడా ఈ కరువు భత్యం చెల్లించవలసిన అవసరం ఎంతైనా వుంది. ఉన్నత వర్గాల వారు, లేని వారు అని పక్షపాత ధోరణి, వ్యత్యాసం చూపడం మంచిది కాదు. మొదటగా గ్రామాలనుండి జనులు వలసలు పోకుండా ఆపడానికి , ఆత్మహత్యలు, ఆకలి చావులను ఆపడానికి వారికి ఈ కరువు భత్యం చెల్లించవలసిన అవసరం వుంది. పంటలు నాశనమై, పంటలు పండక నష్టపోయిన వారికి నష్టం ఇప్పించాలి. చాలా మంది పంటలు నష్టపోయి బ్రతికే పరిస్థితి లేకుండా వున్నారు. బ్రతికున్న వారికే సహాయం అందడం లేదు. ఈ బాధలు తట్టుకోలేక చనిపోయిన వారు చాలా మంది వున్నారు. ఒక్కో మండలంలో 600 మంది పైగా చచ్చిపోయిన కుటుంబాల వారున్నారు. అలాంటి చోట్ల కేవలం 5 లేక 6 మందికి మాత్రమే ఈ ఫ్యామిలీ బెనిఫిట్ ఇస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కనీసం చనిపోయిన కుటుంబాల వారు ఎంతమంది వున్నారు, ఎంతమందికి కుటుంబాలకు ఫ్యామిలీ బెనిఫిట్ కింద డబ్బు చెల్లించారు. ఇంకా ఎన్ని కేసులు పెండింగులో వున్నాయో చూసి అందరికీ ఈ ఫ్యామిలీ బెనిఫిట్ ఫండ్‌ను ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

స్వీపర్స్ కేవలం కంటిన్జెన్సీ ఉద్యోగస్తులుగా పని చేస్తున్నారు. వారికి నెలకు రూ. 600 లేక రూ. 650 జీతం వస్తుంది. అలాంటి వారికి రెండు సంవత్సరాలుగా జీతాలు ఇవ్వడం లేదు. అందువల్ల వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది ఇది చాలా చిన్న విషయం . ఇది ప్రభుత్వం దృష్టికి రాలేదా? గతంలో డిడిఆర్‌సిలలో, జిల్లాపరిషత్స్‌లో ఎన్నో సార్లు ఈ విషయం చెప్పడం జరిగింది. పంచాయత్ రాజ్ మినిస్టర్ ఇప్పుడు హౌస్‌లో వున్నారు. దయచేసి ఆ పేద కుటుంబాలకు జీతాలు ఇచ్చి ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. మనం ప్రజాస్వామ్య ప్రభుత్వంలో వున్నాము. ఆఫ్ ది పీపుల్, బై ది పీపుల్, ఫర్ ది పీపుల్. వాస్తవాలను గమనిస్తే గాంధీ గారు కలలు గన్న స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నాము. చెప్పిన విలువలను ఏ మాత్రం

మనం పాటించడం లేదు. పేదల, గ్రామీణ రైతుల పైన ఏ మాత్రం ప్రేమ లేదు. కనీసం రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 10 శాతం నిధులు గ్రామీణులకు నేరుగా ఇస్తే ప్రతి గ్రామానికి ప్రతి సంవత్సరం రూ. 10 లక్షలు వస్తుంది.

ముఖ్యమంత్రి గారు సభలో చాలాసార్లు కాంగ్రెసు వారు ఏవైనా మంచి, సరైన సూచనలు చేయమని, ఈ రాష్ట్రానికి మేలు జరగడానికి , రైతులకు, గ్రామాలకు, గ్రామీణ ప్రజలకు న్యాయం జరిగే విషయాలు చెప్పమని చెప్పారు. మనం నిజంగా చిత్తశుద్ధితో వుంటే బాగుంటుంది. ఇప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థకే గొడ్డలి పెట్టుగా తయారయింది. అందువల్ల కనీసం రాష్ట్రాల ఆదాయంలో 10 శాతం నిధులు నేరుగా గ్రామీణులకు ఇచ్చినప్పుడు సమస్యలు పోతాయి. గ్రామాలు బాగుపడతాయి. కాబట్టి ఇటువంటి విప్లవాత్మక మార్పులు తెచ్చినట్లైతేనే నిజంగా మనం మన గ్రామీణులను ఆదుకోవడం జరుగుతుంది. నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ జె. బాబాజీ రావు (గోపాలపురం):- అధ్యక్షా, కరువు గురించి మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి కరువు నివారణ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకై ముందుగా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. రాష్ట్రంలో వున్నటువంటి 1,126 మండలాలలో 1,041 మండలాలను కరువు మండలాలుగా గుర్తించాము. నా నియోజక వర్గంలో 4 మండలాలు కరువుతో అలమటిస్తున్నాయని తమ దృష్టికి తెస్తున్నాను. ఈ రోజు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కరువు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించి కేంద్రం నుంచి బియ్యాన్ని మన రాష్ట్రానికి 31.5 లక్షల టన్నుల బియ్యం తెచ్చారు. దానిని మన రాష్ట్రానికి అందించిన ఘనత మన ముఖ్యమంత్రి గారికే దక్కింది. పనులు లేక వలసలు పోతున్నటువంటి పేద జనాన్ని , బడుగు వర్గాల వారికి ఈ పనికి ఆహార పథకం ఎంతో ఉపయోగ పడుతుందని తెలియజేస్తున్నాను. ఈ రోజు కరువు బియ్యం లేకపోతే పల్లె ప్రాంతాలలో దోపిడీలు, దొంగతనాలు జరిగేవి, ఆకలి చావులు ఉండే పరిస్థితి వుండేది. అటువంటి పరిస్థితులను ఎదుర్కొనవడానికి ముఖ్యమంత్రి గారు తీసుకున్న మంచి కార్యక్రమానికి మీ ద్వారా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ నాడు రాష్ట్రంలో కరువు కొనసాగుతున్నది. ప్రకృతి వైపరీత్యాల వల్ల, వర్షాలు లేకపోవడం వల్ల , నదీ జలాలు, భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల, విద్యుత్ సరఫరా లేక పోవడం వల్ల, పంటలు పోయి, రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. పంటచేతికి రాక ఎంతో మంది రైతలు, రైతు కూలీలు ఇబ్బంది పడుతున్నారు.

మ.2.50

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి సరైనటువంటి పథకాలు చేపట్టాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. నా నియోజకవర్గం పూర్తిగా మెట్ట ప్రాంతం కావడంవల్ల విద్యుత్ విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. మేలైనటువంటి విద్యుత్ సరఫరా లేకపోవడంవల్ల కొంత రైతాంగం ఇబ్బంది పడుతున్నారు. మాప్రాంతంలో బోరుభావులపై ఆధారపడి వ్యవసాయం చేసుకొనే పరిస్థితి వుంది. అందుచేత 25 హెచ్పి, 35 హెచ్పి మోటారు పంపు సెట్సు వచ్చే పరిస్థితి వుంది. మేలైన విద్యుత్ సరఫరా చేయాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వర్షం లేనప్పటికి హైడల్ పవర్ లేనప్పటికి ఈ నాడు ఎన్టిపిసి ద్వారా వెయ్యి మెగావాట్లు విద్యుత్ సరఫరా ఉన్నది. ఇటీవల పిఎసి కమిటితో విశాఖపట్టణం వెళ్లినప్పుడు ఎన్టిపిసిని చూశాము. అప్పుడు ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయ చర్యలు , ఉత్పత్తి , సరఫరా అన్నీచూస్తే ఈ నాడు ఈ ప్లాంట్ లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఏ దిశకు వెళేదో మనం గ్రహించాలి. ఎన్టిపిసి మాదిరిగా విజయవాడలోను, బెంగుళూరులోను జర్మనీ ఆర్థిక సహాయంతో పవర్ ప్లాంట్సును నిర్మించాలి . కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయంతోటి రాష్ట్ర ప్రభుత్వం లో ఓల్టేజి ప్రాబ్లమ్ నివారించి రైతాంగానికి మేలైనటువంటి విద్యుత్ సరఫరా చేయాలని మీ ద్వారా తెలియపరుస్తున్నాను. నీరు, మీరు కార్యక్రమంలో ముఖ్యమంత్రిగారు నా నియోజకవర్గంలో కోటి రూపాయలు మంజూరు చేశారని మనవి చేస్తున్నాను. కరువు ప్రాంతాలలో ఉన్న మండలాలల్లో అధికంగా నీరు మీరు కార్యక్రమాల పనులు

కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. చెరువులలో కొంతమందికి ఇదివరకు పట్టాలు ఇచ్చారు, ఆ పట్టాలు క్యాన్సిల్ చేసి మిగిలన చెరువులకు కూడా త్రవ్వడానికి నిధుల మంజూరు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. నా నియోజకవర్గంలో కొయ్యలగూడెం, గోపాలపురం మండలాలను డార్క్ మండలాలుగా గుర్తించడం జరిగింది. డార్క్ మండలాలలో ఉన్న మా పశ్చిమ గోదావరి జిల్లాల్లో మైనస్ 48 శాతం వర్షపాతం ఉన్నది. మా జిల్లాను కరువు ప్రాంతంగా గుర్తించి నీరు మీరు కార్యక్రమాలు లేక పనికి ఆహారపథకాలు ఎక్కువ అమలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రిగారు మా నియోజక వర్గంలో ఎల్లపపేట వద్ద కొవ్వాడ కాలువపై రిజర్వాయర్ మంజూరు చేయడం వెంగళరాయ ప్రాజెక్టుపై కుడి ప్రధాన కాలవ ఒకటి మంజూరు చేయడం, బండ్లకలు వాగు పుననిర్మాణం చేయడం ఈ మూడు కార్యక్రమాలవల్ల మా నియోజకవర్గంలో ప్రకృతివైపరీత్యం బాగా వుంటే వ్యవసాయానికి మంచి అవకాశం కల్గిఉండేది.

ఫిబ్రవరి, 2వ తేదీన మా నియోజకవర్గంలో 5గురు ఎంఎల్ఏలు, గౌరవనీయులు పెద్దలు నారయణస్వామి, కృష్ణబాబుగార్ల సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేసి మా మెట్ట ప్రాంతానికి గోదావరి జలాలు అందించాలని ఒక నివేదికను ముఖ్యమంత్రిగారికి అందించాము. ముఖ్యమంత్రిగారు వెంటనే స్పందించి తాడిపూడి లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ 2002-03 బడ్జెటులో రెండు కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ముఖ్యమంత్రిగారికి మా నియోజకవర్గ ప్రజలు ఎంతో రుణపడ్డారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇవాళ చంద్రబాబునాయుడుగారికి మరో ఆర్థర్‌కాటన్‌దొరగారుగా మా ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్నటువంటి షెడ్యూలుకులాలు ఉద్యోగస్థులకు రిజర్వేషన్సుతోబాటు ప్రమోషన్సులో రిజర్వేషన్ రాయితి కల్పించిన విషయం మనందరకి తెలుసు. అందువల్ల రాష్ట్రప్రభుత్వోద్యోగులు మన ప్రభుత్వం ఎడల ఆధారభిమానంతో ఉన్నారు. అయితే త్వరితగతిని డిపార్టుమెంట్సుకు ఆదేశాలు ఇచ్చి జాప్యం జరగకుండా జి.ఒ. అమలుజరపాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. మన రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుంది. అయితే టార్గెట్ గ్రూపు ఇది 25, 35 సంవత్సరాలు మధ్య ఎడ్యుకేట్ గ్రూపు వారికి కూడా ప్రభుత్వం సర్వీస్ కమీషన్ ద్వారా ఉపాధి కల్పించాలని లేక ప్రయివేటు ఇండట్రీస్‌లోను మన రిజర్వేషన్ కల్పించాలి , ప్రభుత్వం కరువును దృష్టిలో పెట్టుకొని కరువు పనుల మంజూరు చేయాలి. విద్యుత్ సరఫరా, పశువులకు మేత, కరువు మండలాలలో రుణాల వడ్డీ మాఫీచేసి బకాయిలు వసూలు విషయంలో రిషెడ్యూలు చేయాలని, షార్టుటర్మ, లాంగ్‌టర్మలోన్సు రిషెడ్యూలు చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్నికోరుతున్నాను. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు అన్నీ పార్టీల నాయకులు, ప్రతిపక్షనాయకులు కరువును నివారించడానికి చర్యలు, కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన రాయితీలు ప్రయత్నాలు తగు సలహాలు ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి సహకరించాలని మిమ్ములను కోరుకుంటున్నాను. మాకు అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

DR. P. SHANKAR RAO(Shadnagar): Due to economic imbalances గత కొన్ని సంవత్సరాల నుంచి ఫ్రీక్వెన్సీ తక్కువ వస్తుంది జీవనదులు ఎండిపోయాయి, అదే విధంగా చిరపుంజిలో ఒకప్పుడు 10వేల మి.మి. రెయిన్‌ఫాల్ పడితే ఇప్పుడు ఉన్న పరిస్థితి 10రోజుల వరకు వర్షాలు లేవు. అక్కడ కూడా 4,5 కిలోమీటర్లు పోయి నీరు తెచ్చుకుంటున్నారు. మీకు బాగా తెలుసు.There is no substitute for water. There is substitute for air and there is substitute for food. దీని గురించి ఒకే ఒక మార్గం preservation is the only solution for this. ముఖ్యమంత్రిగారు నేషనల్ డ్రిప్ ఇరిగేషన్ చైర్మన్‌గా వారిని కాంప్లిమెంటు చేస్తున్నాను. Peoples' Action International American Satellite Agency 1991లో ఒక రిపోర్టు ఇచ్చాము. దాని విషయంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు చాలా సందర్భలలో ఈ సభలోనే తెలియచేయడం జరిగింది. పీపుల్సు యాక్షన్ ఇంటర్‌నేషనల్ వాళ్లు 2025 నాటికి భారతదేశంతోబాటు ప్రపంచ వ్యాప్తంగా నీటి ఎద్దడి రాబోతుందనే విషయాలు తెలియచేశారు. ఆ రిపోర్టు గురించి ప్రత్యేకంగా మనవిచేస్తున్నాను. రాష్ట్ర ప్రజలందరికి తెలియచేసే విధంగా ఎవేర్‌నెస్ వచ్చే విధంగా నీటిని వృధా కాకుండా తీసుకోవలసిన చర్యల్లో భాగంగా రిపోర్టును ప్రజలందరికి తెలియచేయాలని ప్రత్యేంగా డిమాండ్ చేస్తున్నాను.

మ.3.00

ఈ రిపోర్ట్ 1991లో పార్లమెంట్‌లో సబ్‌మిట్ చేశారు. దీని విషయం చాలామందికి తెలియదు. ఆ రిపోర్ట్‌లో 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా నీటిఎద్దడి వస్తుందని చెప్పారు. అందులో మూడు విషయాలు తెలియచేశారు. 1) more water areas 2) water research areas 3) water scarcity areas అనే విషయాలు తెలియచేశారు. ఇది చాలా ఇంటరెస్టింగ్ సబ్జక్టే కాకుండా ఇంపార్టెంట్ కూడా కాబట్టి దానికి సీరియస్ థాట్ ఇచ్చి దానిపై చర్యలు తీసుకోవాలి. మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దీనిపై ఎవేర్‌నెస్ కల్పించటంలో మేము కృషిచేశాము. డార్క్ ఏరియాస్‌పై బ్యాన్ లిఫ్ట్ చేసినప్పుడు తెలుగుదేశంపార్టీవారు కూడా మేము తీసుకున్న చర్యలపై హర్షం వెలిబుచ్చారు. Future programme should only be water preservation, conservation and utmost utilisation like Family Planning and Aids Programmes. దీనిని నేషనల్ ప్రోగ్రామ్‌క్రింద చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి దీనిని ఒక నేషనల్ ప్రోగ్రామ్‌క్రింద విప్లవాత్మకంగా తీసుకురావటానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇదివరకటి మాదిరిగా ఏ ఊరికైనా పోతే ప్రజలు ఇకపై వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌గురించి అడగరు, ఎక్కడకు వెళ్లినా గుక్కెడు నీరు ఇవ్వమని అడుగుతారు. కరువు కాలంలో ''అన్నమో రామచంద్రా'' అని కాకుండా ''గుక్కెడు నీరు ఇవ్వండి'' అని అడిగే పరిస్థితి ఉంది. ఓటు క్యాచింగ్ ప్రోగ్రామ్స్, సబ్సిడీ ప్రోగ్రామ్స్ కాకుండా పర్మనెంట్ ప్రోగ్రామ్స్ తీసుకోవాలి. గతంలో ఇదే శాసనసభలో ముఖ్యమంత్రిగారితోసహా అన్ని పార్టీలవారు దీని విషయంలో అభినందించిన సంగతి నేను మరొక్కసారి గుర్తుచేస్తున్నాను. కన్‌స్ట్రక్టివ్ సజెషన్స్ ఇస్తున్నాను. మీరేదో ఉడుక్కోవాలని నేను చెప్పటంలేదు. Water preservation, conservation and optimum utilisation should be the future national programme. ఈ బేస్‌పైన అందరూ కృషిచేయాలి. మీరు కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి అవుట్‌సైడ్ సపోర్ట్ చేస్తున్నారు. కనుక దీనిని మీరు నేషనల్ ప్రోగ్రామ్ క్రింద తీసుకోవటానికి కృషిచేయాలని కోరుతున్నాను. మిగిలిన ప్రచారాల మాదిరిగా కాకుండా రాబోయే నీటిఎద్దడి విషయంలో విస్తృత ప్రచారం ఇవ్వవలసిన అవసరం ఉన్నది. ప్రజల్లో ఎవేర్‌నెస్ తీసుకురావలసిన అవసరం ఉన్నది. గ్రౌండ్ వాటర్‌ను ఎక్కువచేయటానికి చర్యలు తీసుకోవాలి. That is the only solution. ఎకలాజికల్ ఇంబ్యాలెన్స్‌వల్ల గ్రౌండ్‌వాటర్ లెవెల్ పడిపోయి దేశంలో, రాష్ట్రంలో, హైదరాబాదు నగరంలో కూడా ఈనాడు ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. Legislation on ground water is must. ఇది నామమాత్రంగా ఉంది, పకడ్బందీగా అమలుచేయటం లేదు. దీని విషయంలో పెద్దయెత్తున చర్యలు తీసుకుని ఏ రకమైన పనిష్‌మెంట్ అయినా పకడ్బందీగా అమలుచేయాలి.

వర్షాకాలం 4 నెలలు ఉంటుంది. దాంట్లో మంచి వర్షపు రోజులు, క్లౌడ్స్ మంచిగా ఉండే రోజులు కేవలం 120 మాత్రమే ఉంటాయి. క్లౌడ్ సీడింగ్ విషయంలో మేము ఒక ఎక్స్‌పెరిమెంట్ చేయించాము. ప్రభుత్వం మేఘాలు వృధాగా పోకుండా పర్మనెంట్ బేసిస్‌పైన క్లౌడ్ సీడింగ్ చేయించటానికి ఒక డిపార్ట్‌మెంట్ పెట్టాలి. గతంలో దానిగురించి కృషిచేసిన పద్మశ్రీ, పద్మవిభూషణ్ కోటేశ్వరంగారు ఉన్నారు. మన రాష్ట్రానికి సంబంధించిన పి. హనుమంతరావుగారు, ఎక్స్-ఇ.ఎన్.సి., ప్రొఫెసర్ శివాజీరావుగారు, ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డిగారు దీనిపై ఎంతో కృషిచేశారు. ఎక్స్‌పర్ట్ కమిటీద్వారా టైమ్ టు టైమ్ డ్రౌట్ టాకిల్ చేయటానికి సలహాలు తీసుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఓటు క్యాచింగ్ స్లోగన్స్ క్రింద ఫండ్స్ వేస్ట్ చేయకుండా కాన్‌క్రీట్‌గా నీటి ప్రిజర్వేషన్‌గురించి చర్యలు తీసుకునేదుంకు ఎక్కువ ఫండ్స్ ప్రొవైడ్ చేయాలి. దాని విషయంలో చర్యలు తీసుకోవాలి.

11 జిల్లాల్లో , 104 మండలాల్లో ఉన్న 2000కు పైగా గ్రామాలు డార్క్ ఏరియాస్‌క్రింద ఎఫెక్ట్ అయ్యాయని గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు తెలియచేయటం జరిగింది. ఇప్పుడు ఆ డార్క్ ఏరియాస్ సంఖ్య పెరిగి ఉంటుంది. దీని విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకుని రీఛార్జ్ స్ట్రక్చర్స్ తీసుకోవాలి. ఆ ఏరియాస్‌లో గవర్నమెంట్ ప్రోగ్రామ్స్‌గాని, ఎటువంటి ప్రోగ్రామ్స్

తీసుకోరు. నాబార్డ్, రిజర్వ్‌బ్యాంక్‌లద్వారా రీఫైనాన్స్ కూడా రాదు. మా మహబూబ్‌నగర్ జిల్లాకు సంబంధించి కొన్ని సమస్యలు మీ అందరికీ తెలుసు, ముఖ్యమంత్రిగారికి కూడా తెలుసు. మహబూబ్‌నగర్ క్రానిక్ డ్రౌట్ డిస్ట్రిక్ట్ . సెటిలైట్ రిపోర్ట్ ప్రకారం మన దేశంలో ఉన్న 550 జిల్లాల్లో 7 జిల్లాలు ఎడారిగా మారే పరిస్థితి ఉంది. అందులో మహబూబ్‌నగర్ ఒకటి. ముఖ్యమంత్రిగారు మా జిల్లాను దత్తత తీసుకున్నారు. ఈమధ్యన మేము కాంగ్రెస్‌పార్టీ తరపున మహబూబ్‌నగర్ జిల్లానుండి 10 రోజులపాటు పాదయాత్ర తో వచ్చి ముఖ్యమంత్రిగారిని, గవర్నర్‌గారిని, స్పీకర్‌గారిని కలిసి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఒక రిప్రజెంటేషన్ ఇవ్వటం జరిగింది. టైమ్‌బౌండ్ ప్రోగ్రామ్ పెట్టుకుని ఎక్కువ నిధులు ఇచ్చి ఆ పెండింగ్ ప్రాజెక్ట్‌లు తక్షణమే పూర్తిచేయాలని కోరుతున్నాను. మహబూబ్‌నగర్‌కు స్పెషల్ ప్యాకేజ్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. మా సోదరుడు రఘువీరారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లాకు స్పెషల్ ప్యాకేజ్ నామమాత్రంగానే ఇచ్చారని, ఏమి చర్యలూ తీసుకోలేదని చెప్పారు. అట్లాకాకుండా అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలకు స్పెషల్ ప్యాకేజ్ ఇచ్చి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. లేబర్ మైగ్రేట్ అయిపోతున్నారు. Cattle ను పెద్దయెత్తున స్లేటర్ హౌసెస్‌కు తరలిస్తున్నారు. దీని విషయంలో ప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి. వర్షాలు లేకపోవటంవల్ల ఆల్‌రెడీ గ్రౌండ్‌వాటర్ 400 నుండి 500 అడుగులకు పడిపోయింది. దీని విషయంలో కూడా తగుచర్యలు తీసుకోవాలి. మా జిల్లా మంత్రివర్యులు జనార్దనరెడ్డిగారు అక్కడ ఉన్నారు. మా జిల్లాలో ఎంత కరువు ఉందనే విషయం వారిని చూస్తే తెలుస్తుంది. కరువు ఉన్న జిల్లాల్లో ఎంత చిక్కిపోయి ఉంటారనే విషయం మీకు తెలుస్తుంది. కరువు జిల్లాలో సరిగా తిండిదొరక్క ఏవిధంగా పరిస్థితులు ఉంటాయో, ఏవిధంగా ఆకలిచావులు ఉంటాయో తెలుస్తుంది. ప్రతి గ్రామంలో డ్రింకింగ్ వాటర్ ప్రోగ్రామ్ ప్రత్యేకంగా తీసుకోవాలని కోరుతున్నాను.

డా. ఎన్. జనార్దనరెడ్డి: అధ్యక్షా, శంకరరావుగారిని, నన్ను తూకం వేస్తే తెలిసిపోతుంది.

డా. పి. శంకరరావు: కోఆపరేటివ్ బ్యాంక్స్‌వారి లోన్స్ కలెక్షన్స్, కరెంట్ ఛార్జెస్ కలెక్షన్ తక్షణమే నిలుపుదలచేయాలని కోరుతున్నాను. వీకర్ సెక్షన్స్ హౌసింగ్ ప్రోగ్రామ్ క్రింద ఎప్పుడో ఇళ్లు కట్టారు. కొందరు ఇళ్లలోకి కూడా పోలేదు. కొన్ని ఇళ్లు అయితే కూలిపోయాయి కూడా. ఇప్పటికి సుమారు 25 సంవత్సరాలు అయిపోయింది. ఇప్పుడు జబర్దస్తీగా వసూళ్లు చేస్తున్నారు. ప్రతి జిల్లాకు కోటి రూపాయలు కలెక్ట్ చేస్తున్నామని అధికారులు ప్రభుత్వాన్ని తృప్తిపరచేవిధంగా చెబుతున్నారు. ఇది చాలా విచారకరమైన విషయం. ప్రభుత్వానికి రావలసిన టాక్సెస్ లూప్‌హోల్స్‌వలన ఎటోపోయింది. కాని వీకర్ సెక్షన్స్‌కు ఎప్పుడో ఇళ్లు కట్టించినదానికి జబర్దస్తీగా చేస్తున్న వసూళ్లు తక్షణమే నిలుపుదలచేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.
మ.3.10

అధ్యక్షా, మా జిల్లాలో హంగర్ డెత్స్ ఎక్కువగా జరిగిన సంగతి అందరికీ తెలిసిందే. వాటి విషయంలో ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకొని వాటిని అరికట్టడానికి కృషి చెయ్యవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. అదే విధంగా మా జిల్లాలో ఇప్పుడున్న వాటికి అదనంగా మరిన్ని విద్యుత్ సబ్ స్టేషన్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని కూడా విజ్ఞప్తి చేస్తూ నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ. దయాకరరావు(వరదన్నపేట్): ఈ కరువు గత 30 ఏళ్లుగా ఎన్నడూ చూడలేదని గ్రామాల్లో పెద్దలు చెబుతున్నారు. గతంలో ఎప్పుడో ఇటువంటి కరువు వచ్చినప్పుడు గ్రామాల్లోని పెద్ద రైతులు చిన్న రైతులను, వ్యవసాయకూలీలను ఆదుకోవటానికి గంజికేంద్రాలు ఏర్పాటుచేసేవారని పెద్దలు చెప్పటం జరిగింది. ఇటువంటి కరువు పరిస్థితుల్లో అన్ని రాజకీయపార్టీలు కలసికట్టుగా సహాయకార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉన్నది. ఈనాడు రైతుల పరిస్థితి చాలా ఘోరంగా ఉంది. మరో వైపు పశువులకు మేత లేక త్రాగ టానికి నీరు లేక ఇబ్బందులుపడుతున్నారు. గ్రామాల్లోని బావులు, బోర్లు పూర్తిగా ఎండిపోయి త్రాగటానికి మంచినీరు కూడా దొరకటంలేదు. క్రొత్తగా బోర్లు వేసినా ఫలితం లేని పరిస్థితి ఉంది. దానికి కారణం వాటర్ టేబుల్ పడిపోవటమే.

దీనికిగాను అన్ని రాజకీయపార్టీలు ప్రభుత్వంతో సహకరించి కరువు పనులను చేపట్టటంలో, రైతులను ఆదుకోవటంలో అందరూ కృషిచేయాలి. ఒకగ్రామంలో ఎక్కడైనా నీరు బాగా వుండే రెండు, మూడు బోర్లుగాని, బావులుగాని ఉంటే ఈ వేసవి కాలంలో ప్రభుత్వం వాటిని లీజుకు తీసుకుని పైప్‌లైన్స్ వేయించి మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఉన్న పశుగ్రాసం కొరతను దృష్టిలో ఉంచుకుని 75% సబ్సిడి క్రింద ఇస్తున్న వరి విత్తనాల సబ్సిడీని ఇంకా పెంచవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా వరిగడ్డిని పెంచే విషయంలో ఎక్కువమందిని ప్రోత్సహించవలసిన అవసరం ఉన్నది. ఎక్కడ వరిగడ్డి పండినా దానిని ప్రభుత్వమే ట్రాన్స్‌పోర్ట్‌చేసి కొరత ఉన్న ప్రాంతాలకు సరఫరాచేయవలసిన అవసరమున్నది. తెలంగాణా ప్రాంతంలో అంగళ్లలో పశువులను అమ్ముతారు. ఆవిధంగా అమ్మకుండా అంగళ్లను సీజ్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే వేల రూపాయల విలువైన పశువులను ప్రస్తుత కరువు పరిస్థితుల్లో వాటికి నీరుగాని, మేతగాని దొరకనందువల్ల కేవలం కొన్ని వందల రూపాయలకే అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది. రాబోయే కాలంలో వర్షాలు బాగా వస్తాయని శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. అప్పుడు పశువులు కొనాలంటే వేల రూపాయలు పెట్టాల్సి వస్తుంది. కాబట్టి ప్రస్తుత పరిస్థితులలో పశువులకు కావలసిన నీటివసతి, పశుగ్రాసం కల్పించాలని కోరుతున్నాను. కూలీలకు పని కల్పించే విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటున్నది. మా జిల్లా మంత్రిగారైన కడియం శ్రీహరిగారు పెద్ద గ్రామానికి మినిమమ్ ఒక లక్షరూపాయలు, చిన్న గ్రామానికి రూ.50,000 విలువైన పనులను కల్పించి బియ్యం నిల్వలను కూలీలకు అందించటానికి చర్యలు తీసుకోవటం చాలా సంతోషించదగ్గ విషయం. ఈ పనులను ముఖ్యంగా చెరువు పూడికలను తీయటానికి, కుంటలను మరమ్మత్తులు చేయటానికి ఉపయోగించవలసిన అవసరం ఉన్నది. ఈ పూడికలను తీయటంలో ప్రొక్లెయినర్స్‌వంటి మిషనరీని ఉపయోగించకూడదు. ఈ పనులన్నీ కేవలం కూలీలద్వారానే చేయించినట్లయితే వారికి పనులు కల్పించినట్లవుతుంది. మా వర్ధన్నపేట నియోజకవర్గంలోని 20 గ్రామాల్లో ఈవిధంగా కూలీలతో పూడిక తీసేసే పనులు చేయించటం జరిగింది. తిరిగి వర్షాలు వచ్చేవరకు ఈ 3, 4 నెలల కాలంలో ఎండిపోయిన చెరువులను, కుంటలను మరమ్మత్తులు చేయించి కూలీలకు పనులు కల్పించవలసిన అవసరం ఉన్నది. సహకారబ్యాంకువారు పంట ఋణాలను వసూలుచేస్తున్నారు. ప్రభుత్వం తరపునుండి వసూళ్లను ఆపుచేస్తామని చెబుతున్నప్పటికీ మాకు అటువంటి ఆదేశాలు రాలేదని వారు బల వంతపు వసూళ్లకు దిగుతున్నారు. కాబట్టి ఈ బలవంతపు వసూళ్లను ఆపుచేయించవలసిన అవసరం ఉన్నది. ములుగు మండలంలో అబ్బాపురం అనే గ్రామంలో ఒక రైతుయొక్క ఆస్తులను జప్తుచేయటంవల్ల ఆయన ఆ అవమానం భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. అదేవిధంగా ఖరీఫ్ పంటకు 20% వడ్డీ మాఫీ చేయటం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు చెప్పటం జరిగింది. ఆ వడ్డీని పూర్తిగా మాఫీచేయాలి. అదేవిధంగా కరెంటు బిల్లులను కూడా వాయిదా వేస్తే బాగుంటుంది. గ్రామాలలోని చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోవటంవలన చేపలుపట్టేవారికి చాలా ఇబ్బందికరంగా ఉంది. కాబట్టి చేపలుపట్టేవారికి కూడా సరైన ఉపాది అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. నేను కాంగ్రెస్‌వారికి విజ్ఞప్తిచేసేదేమంటే వారు రాజకీయాలు మాట్లాడకుండా ప్రభుత్వం చేస్తున్న పనులకు సహకరించి కరువును ఎదుర్కోవటంలో కలసికట్టుగా కృషిచేయాలని కోరుతున్నాను. కరువు పనుల విషయంలో విమర్శలు చేసి ప్రజలను రెచ్చగొట్టవద్దని కోరుతున్నాను. ఇటీవల రాజశేఖరరెడ్డిగారు వరంగల్ జిల్లాకు వచ్చినప్పుడు కరువు పనులకు సంబంధించి ప్రభుత్వాన్ని విమర్శించటం శోచనీయం. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామాల్లో జరుగుతున్న ఒక సంఘటనగురించి నేను వివరించదలచుకున్నాను. ఒక గ్రామంలో ఒక రైతు మరో రైతువద్ద అప్పు తీసుకున్నాడు. ఆ అప్పు తీసుకున్న రైతును డబ్బు కట్టమని ఇంకొక రైతు అడిగితే పంటలు పండిన తరువాత ఆ అప్పును తీరుస్తానని చెప్పినప్పటికీ వినలేదు. వినకపోతే అప్పుడు ఆ ఊరులోని ఒక పెద్ద మనిషి వద్దకు వెళ్లి సలహా అడిగాడు. ఆ పెద్దమనిషి నాకు పంటలు పండినప్పుడు వడ్డీతో సహా తీరుస్తానని ఒక కాగితం వ్రాసి ఇవ్వు అని సలహా ఇచ్చాడు. ఆ పెద్దమనిషి ఇచ్చిన సలహా నచ్చని ఆ రైతు మరొక పెద్దమనిషి వద్దకు వెళ్లి సలహా అడిగితే ఆ అప్పును నేను తీర్చనే తీర్చను ఏమి చేసుకుంటావో, చేసుకోపో అనమని సలహా ఇచ్చాడు. ప్రస్తుతం కాంగ్రెస్‌వారి పరిస్థితి కూడా ఈవిధంగా ఉంది. వారు ప్రజలను రెచ్చగొట్టి తమ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారు.

మ.3.20

ఇదంతా కూడా కాంగ్రెస్ పార్టీ దయచేసి ఆలోచించాలి. గ్రామాలలో తగాదాలు పెట్టే అలోచనలు చేయకుండా అందరూ సహకరిస్తే ఈ కరువును ఎదుర్కోవడానికి అవకాశం వుంటుంది. రాష్ట్రంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ వాళ్లు పదేపదే చెబుతున్నారు. ఆమాట అనే ముందు దయచేసి ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఊరకే అనీఅనీ రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా చేస్తున్నారు మీరు. మా జిల్లాలో కూడా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే అక్కడికి సోనియాగాంధీగారు వచ్చారు. ఇక్కడున్న పెద్దలు రెడ్యానాయక్, సారయ్య గార్లకు ఆ విషయం తెలుసు. అంతకు ముందు చంద్రబాబు నాయుడు గారు మా జిల్లాకు వచ్చి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించడం జరిగింది. చాలా సంతోషపడ్డాం . అదే విధంగా సోనియాగాంధీగారు కూడా జిల్లాకు వచ్చి గ్రామాలలో తిరిగి ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కుటుంబాలను పరామర్శించారు. ఆ సందర్భంలో చనిపోయిన రైతుల కుటుంబాలతో మాట్లాడుతూ, మీరేమీ భయపడవద్దు మేము ఉన్నాం, అవసరమైతే రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ నుంచి డబ్బులు ఇస్తామన్నారు. మేమంతా అది విని చాలా సంతోషపడ్డాం. సోనియాగాంధీ గారికి ఆరోజు మా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున సన్మానం చేశారు. ఆమెకు పట్టుచీరెలు, బంగారు గొలుసులు బహూకరించారు. అయితే సోనియాగాంధీగారు మంచి ఉద్దేశ్యంతో ఒక మాట అన్నారు . అదేమంటే ఈ బంగారు నగలు, పట్టు చీరెలు నాకు అవసరం లేదు, ఆత్మహత్యలు చేసుకున్న పత్తి రైతుల కుటుంబాలకే ఇస్తామన్నారు. నెల అయింది, ఆరు నెలలైంది, సంవత్సరమైంది, రెండు సంవత్సరాలైంది, అప్పటి నుంచి ఈనాటి వరకు రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ నుంచి ఒక్క రూపాయి రాలేదు, ఆమె ఇస్తామన్న బంగారు, పట్టు చీరెలు రాలేదు. అవి ఎక్కడికి వెళ్లాయో తెలియదు. మాయ మాటలు చెప్పి తమను మభ్యపెడుతున్నారనే విషయాన్ని ప్రజలు గుర్తించారు. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున చంద్రబాబు నాయుడు గారు ఇచ్చి ఆదుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ తర్వాత మనం లక్ష రూపాయలు ఇచ్చి రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధంగా ప్రోత్సహించకూడదని ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పడం జరుగుతోంది.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు దయాకర్‌రావు గారు అసందర్భంగా సోనియాగాంధీ గారి పేరు ప్రస్తావించారు. ఆయన రెండు మాటలు అన్నారు. ఒకటి, లక్ష రూపాయలు ఇస్తే ఆత్మహత్యలను ప్రోత్సహించినట్లవుతుంది, అందువల్ల ఇచ్చేది వద్దని ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు ఆయన అన్నారు. ఆరోజు 1998లో ఎన్నికలకు ముందు దాదాపు మూడు వందల మందికి వరంగల్ జిల్లాలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వ సొమ్ము ఇచ్చారు. తర్వాత ఆత్మహత్యలు పెరిగాయా? తగ్గాయా? కేవలం డబ్బుల కోసమే ఆత్మహత్యలు చేసుకుంటుంటే అవి ఏ నాలుగు వందలో, అయిదు వందలో కావాలి కదా! ఆవిధంగా కాలేదు. అప్పుడు ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి ఇచ్చారు.

రెండోది, సోనియాగాంధీగారు మా అనంతపురం జిల్లాకు వచ్చినపుడు, మేము భిక్షాటన చేసి పోగు చేసిన మొత్తాన్ని ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వారికి ఒక్కొక్కరికి ఆమె ద్వారా రూ. 22,222/-లు ఇప్పిస్తే, మేము భిక్షాటన చేసిన దాన్ని ఇదే అసెంబ్లీలో హేళన చేసే విధంగా మీరంతా మాట్లాడారు. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న వారిని అవమానపరిచే విధంగా మీరు మాట్లాడారు. ద్వంద్వ ప్రమాణాలు వద్దు, Maintaining double standards is very dangerous. కరువులో ఏవిధంగా ప్రజలను ఆదుకోవాలో ప్రభుత్వానికి చెప్పండి గాని మమ్ములను విమర్శిస్తే ఏమొస్తుంది? మేము ఏమైనా గవర్నమెంటులో వున్నామనుకుంటున్నారా? You are all in treasury benches. మీరు చేయవలసింది గవర్నమెంటుకు సూచనలు ఇవ్వడం . రేపు నియోజకవర్గాలకు వెళ్లాలి, ప్రజలు మిమ్ములను అడుగుతారు. గవర్నమెంటు తీసుకునే చర్యల గురించి అడగండి.

శ్రీ ఇ. దయాకర్ రావుః అధ్యక్షా, రఘువీరారెడ్డి గారు సరిగా వినలేదు. నేను చాలా క్లియర్‌గా చెప్పాను. మాజిల్లాలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భంలో సోనియాగాంధీగారు అక్కడికి వచ్చారు. చాలా సంతోషపడ్డాం . ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాల వారిని పిలిపించి, రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ నుంచి డబ్బులు ఇచ్చి మిమ్ములను ఆదుకుంటామని చెప్పారు. ఆరోజు ఆమెకు మా జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టుచీరెలు, బంగారు గొలుసులు ఇచ్చి గొప్పగా సన్మానం చేశారు. అయితే ఆమె అప్పుడు ఏమన్నారంటే, ఇవన్నీ నాకొద్దు, ఆత్మహత్యలు చేసుకున్న పత్తి రైతుల కుటుంబాలకు ఇస్తాననే స్టేట్‌మెంటు ఇచ్చారు. కాని ఇంతవరకు వాటిని ఇవ్వలేదు, రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ నుంచి కూడా ఒక్క రూపాయి రాలేదు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు. కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు ఆ విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చారని గుర్తు చేయడానికే ఇదంతా చెబుతున్నాను. ఆరోజు చెప్పిన విధంగా ఒక్క రూపాయి అయినా ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల వారికి ఇచ్చామని రుజువు చేస్తే నేను దేనికైనా సిద్ధమే.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎప్పుడు మాట్లాడినా కరెంటు బిల్లులను మాఫీ చేస్తాం, మాఫీ చేస్తామంటున్నారు. చాలా సందర్భాలలో చెప్పారు. రాజశేఖర్‌రెడ్డిగారు ఏ మీటింగులో మాట్లాడినా ఈ మాటనే చెబుతుంటారు. వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు బి.సి. సదస్సును ఏర్పాటు చేశారు. సోనియాగాంధీగారిని ఆ సదస్సుకు పిలిపించి ఒక పెద్ద బహిరంగ సభను ఏర్పాటు చేశారు. గ్రామాలలోని రైతాంగాన్ని ఆ సందర్భంగా సోనియాగాంధీగారు కలిశారు. సిఎల్‌పి నాయకులు రాజశేఖర్ రెడ్డిగారు, రాష్ట్రకాంగ్రెస్ నాయకులు చాలామంది ఆ సభకు వచ్చారు. ఆ సభలో రాజశేఖర్ రెడ్డిగారు కరెంటు బిల్లుల మాఫీ గురించి మాట్లాడుతారని, రాష్ట్ర నాయకులతో, సోనియాగాంధీ గారిచే కరెంటు బిల్లులను మాఫీ చేస్తామనే మాటను చెప్పిస్తారని కాంగ్రెస్ పార్టీ వాళ్లు ఎంతో ఆశపడ్డారు, ప్రజలు కాదు. కాని రాజశేఖర్‌రెడ్డిగారు ఆ విషయం ప్రస్తావించలేదు, ఆమె నోట కూడా కరెంటు బిల్లుల మాఫీ అనే మాట రాలేదు. కరెంటు బిల్లులను మాఫీ చేస్తామని ఆమె బహిరంగ సభలో చెప్పలేదు. మీదగ్గర వున్న ఐక్యత ఏమిటి? ఆమెతో ఎందుకు చెప్పించలేదు? ఇదంతా ప్రజలను మభ్యపెట్టడానికే అని స్పష్టమవుతోంది.

గతంలో కాంగ్రెస్ పార్టీ మధ్యలో ఐదు సంవత్సరాల పాటు అధికారంలోకి వచ్చింది. మేము ఈనాడు గ్రామాలలోకి పోతే మోటారు వైండింగ్ చేసుకునే సంఘాల ప్రతినిధులు మమ్ములను కలిసి, అయ్యా! తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత మోటార్లు కాలిపోవడం లేదు, మాకు ఈ వ్యాపారం నడవడం లేదు, వేరే వ్యాపారం చేసుకుంటాం లోన్లు ఇవ్వండని అడుగుతున్నారు. ఎందుకు ఈవిధంగా జరిగిందంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్న ఐదు సంవత్సరాలు మోటార్లు ఉల్టా తిరిగాయి, మోటార్లు కాలిపోయి మాకు మంచి బిజినెస్ వచ్చింది. కాని తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి తొమ్మిది గంటలు కాకపోయినా ఇచ్చే ఐదారు గంటలు కూడా పవర్ సక్రమంగా ఇస్తున్నందున మోటార్లు కాలిపోవడం లేదు, జీవన వృత్తిని కోల్పోతున్నామని అన్నారు. అధ్యక్షా, ఒకసారి మోటారు కాలిపోతే వైండింగ్‌కు రూ. 2వేలు అవుతుంది.
మ 3.30

శ్రీ ఇ. దయాకర్ రావుః 5 సంవత్సరముల కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మోటార్లు ఉల్టా తిరిగి, ప్రతిసారి కాలిపోయినవి.' మీ ప్రభుత్వంలో మీరు యిచ్చిన 5 గంటలో, 6 గంటలో, 7 గంటలో మంచిగా యిస్తున్నారు. 9 గంటలు యిస్తున్నారు. ఒక్క కరెంటు మోటారు కూడా కాలిపోకుండా యిస్తునారు' అని చెప్పడం జరిగింది. మాకు జీవన భృతి కల్పించండి అని చెప్పడం జరిగింది. కరెంటు మోటార్లు కాలిపోతే 2 వేల రూపాయలు అవుతాయి. 6 నెలలకు ఒకసారి, నెలకు ఒకసారి, 5 సంవత్సరముల కాంగ్రెస్ ప్రభుత్వంలో .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కంప్లీట్ చేయండి.

శ్రీ ఇ. దయాకర్ రావుః నేను టైము ఎక్కువ అడిగాను. టైము ఎక్కువ తీసుకుంటున్నాను. నేను ఒక్కటే కోరేది. మీరు గుండెమీద చెయ్యి వేసుకొని చెప్పండి. 5 సంవత్సరముల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకు ఒకసారి కరెంటు మోటారు కాలిపోయింది. రైతులు ఎంతో ఇబ్బంది పడ్డారని, మిమ్మల్ని అందరినీ గుర్తు చేసుకోమని ఈ సందర్భముగా మనవి చేస్తున్నాను. అవన్నీ మర్చిపోయి, ఈ రోజున కరెంటు బిల్లులన్నీ మాఫీ చేస్తాము, కరెంటు మంచిగా యిస్తామని ముచ్చట చెబితే ప్రజలు మిమ్మల్ని నమ్ముతారా అనేది కూడా ఆలోచించాలని కూడా ఈ సందర్భముగా మీకు గుర్తు చేస్తున్నాను. నేను ఇంకొక విషయం కూడా గుర్తుచేస్తున్నాను. 30 సంవత్సరముల కాంగ్రెస్ పార్టీలో మీరు ఏవిధంగా కరెంటు బిల్లులు వసూలుచేసింది గుర్తు పెట్టుకోవాలి. నాకు కరెంటు మోటార్లు 3 వున్నాయి. ప్రతి నెల 200 యూనిట్స్,150 యూనిట్స్,180 యూనిట్స్ చొప్పున కాలేది. ప్రతినెలా రు.500లు కూడా 25 ఏళ్ల క్రిందట కట్టిన సంగతి మీకు గుర్తు చేస్తున్నాను. ఆరోజున మీరు ధనవంతులకే కరెంటు యిచ్చారు. పేదవాళ్లకు, ఎవరికీ కూడా కరెంటు యివ్వలేదు. గ్రామాలలో కరెంటు అంటే, ముగ్గురు, నలుగురు పెద్ద రైతులే, చిన్న రైతులకు కరెంటు లేదు. ఆ రోజు పేదవాడికి కరెంటు అందలేదు, కరెంటు మోటార్లు పెట్టుకోలేదు. వూటల తోటి, ఆయిల్ ఇంజన్‌లతోటి బ్రతికారు. నేను మిమ్మల్ని అందరినీ కూడా .............

(శ్రీ టి జీవన్‌రెడ్డి నుంచి అంతరాయం)

నేను మాట్లాడిన తరువాత మాట్లాడు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః కంప్లీట్ చెయ్యండి.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల)ః అధ్యక్షా, మా మిత్రులు దయాకర్‌రావు గారు ఏదైతే అన్నారో, కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్యుత్ సరఫరా ఏవిధంగా జరిగింది, రైతులు ఏ విధంగా ఇబ్బందులు పడ్డారు, బిల్లుల భారం ఏ విధంగా మోయవలసి వచ్చిందనేది వారు చెబితే నిజంగా నాకు ఆశ్చర్యం కలుగుతుంది, మీ ద్వారా ఒకటి అడుగుతున్నాను. 1989 నుండి 1994 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వున్నది. 1994 తరువాత తెలుగుదేశం పార్టీ అధికారానికి వచ్చింది. ఈ మధ్య కాలాన్ని మీరు పోల్చి చూడండి. గతంలో దినానికి 13 గంటలు నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తే, మీరు 11 గంటలు అన్నారు, 9 గంటలు అన్నారు, 7 గంటలు అన్నారు చివరికి 4 గంటలకు తగ్గింది. ఆనాడు ఏదయితే వుందో కేవలం హార్స్‌పవర్ విద్యుత్ 75 రూపాయిలకు సరఫరా చేస్తే, మీరు 50 రూపాయలకు సరఫరా చేయడం జరుగుతుంది. వీళ్లు అధికారానికి వచ్చిన తరువాత 450 రూపాయలకు హార్స్‌పవర్, అంటే ప్రతి మోటారు మీద సంవత్సరానికి 2,500 రూపాయల బిల్లు చెల్లించవలసి వస్తుంది. దయచేసి ఇది ఒక్కటే మీరు పోల్చండి. ఒకవేళ ఆనాడు కనుక కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో వుండగా, ఈ రోజుకన్నా మెరుగ్గా సరఫరా చేయగలిగినట్లయితే, ఈ రోజుకన్నా బిల్లులు తక్కువకు ..........

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః దయాకర్‌రావు గారూ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఇ. దయాకర్ రావుః ఈ సందర్భంగా నేను జీవన్ రెడ్డిగారికి మనవి చేసేది ఏమిటంటే వీళ్లు12, 13 గంటలు కరెంటు ఇచ్చారా అంటే లేదు. వీళ్లు మోటార్లు కాలిపోయే కరెంటు ఇచ్చారని గుర్తు చేస్తున్నాను. నేను ఇంకొక విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు చేసేది వుంది. 30 సంవత్సరముల క్రిందట గ్రామాలలోని రైతులకు కరెంటు వచ్చిందంటే ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో ఒక్క 4,5 ఇళ్లకే వుండేది. గ్రామాలలో కూడా దొరలకు, భూస్వాములకే కరెంటు వుండేది. పేదోడు మోటతోటే కొట్టుకున్నాడు. ఆయిల్ ఇంజన్‌లతోటే పండించాడు. ఈ రోజున తెలుగుదేశం ప్రభుత్వంలో యన్.టి. రామారావు గారు వచ్చిన తరువాత కరెంటు సబ్సిడీ యిచ్చి, స్లాబ్ పద్ధతి పెట్టిన తరువాత అర ఎకరం వున్న రైతు కూడా కరెంటు మోటారు పెట్టుకోవడం

జరిగింది. వందల మోటార్లు ఈ రోజు పేద రైతులు పెట్టుకున్నారు. ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ 4 గ్రామాలకు వారి హయాంలో వుంటే, ఈ రోజు ఒక్క గ్రామానికి 20 ట్రాన్స్‌ఫార్మర్‌లు వున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం చేయబట్టే పేదవారికి కూడా కరెంటు వచ్చిందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను.ఇవన్నీ వాస్తవమా, కాదా? అదే విధంగా ఈ రోజు చంద్రబాబునాయుడి గారి ప్రభుత్వం మీద ప్రజలకు పూర్తి విశ్వాసం వుంది. 3 సంవత్సరములు కరువు వచ్చినా కూడా గట్టెక్కించారు. ఇంతకు ముందు రఘువీరారెడ్డి గారు చెప్పారు. ఇవాళ అనంతపురంలో రైతులను అడిగితే చెబుతారు. ఆ రైతులకు కష్టం వస్తే చంద్రబాబు నాయుడుగారు, కేంద్రం, ఇద్దరూ కలిసి ఆ అనంతపురం జిల్లాను ఆదుకుంటే దానిని కూడా హేళన చేస్తున్నారు. అంటే వీరికి మంచి చేసినా, చెడు తీరుగా అగుపడుతుందని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. వరంగల్ జిల్లాను కూడా ఏ కష్టం వచ్చినా ఆదుకున్న సంగతి మేము గుర్తుచేస్తున్నాము అన్న సంగతి మీకు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో చంద్రబాబునాయుడి మీద పూర్తి విశ్వాసం వుంది. ఈ రాష్ట్రానికి ఏ కష్టం వచ్చినా, ఏ ఇబ్బంది వచ్చినా, ఎక్కడి నుండి అయినా డబ్బు తెచ్చి ఇబ్బంది లేకుండా రైతాంగాన్ని, కూలివాళ్లను, పశువులను ఆదుకుంటారనే నమ్మకం, విశ్వాసం ప్రజలకు వుంది. నేను మిమ్మల్నందరినీ కోరేది, మీరంతా సహకరించాలి. దయచేసి రాజకీయం చేయవద్దు. మీ దగ్గర వున్న చెడ్డపేరు పోగొట్టుకోండి. ఇవాళ గ్రామాల్లో కూడా కాంగ్రెస్ పార్టీఅంటే చాలా చెడ్డ పేరు వుంది. తెలంగాణా జిల్లాల్లోని గ్రామాల్లో ముసలి పశువు చనిపోతే వూరిబయట వేస్తాము. అప్పుడు వాటిని పీక్కుతినడానికి వచ్చే పెద్ద పెద్ద గద్దలను పీతురుగద్దలు, రాబందులు అంటారు. అవి వచ్చినాయంటే పెద్ద పశువు చనిపోయింది అనుకుంటారు. మీరు కూడా ఎవరైనా రైతు ఆత్మహత్య చేసుకున్నాడంటే రాజకీయం చేసేందుకు ఆ గ్రామానికి వస్తున్నారనే విశ్వాసం ప్రజలకు వుంది. ఆ రైతు ఏదో ఒక రూపంగా చస్తే, కాంగ్రెస్ పార్టీవాళ్లు వచ్చి దానిని రాజకీయం చేస్తున్నారనే భయం కూడా ఈ రోజు ప్రజలకు వుంది. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ వాళ్లు గ్రామాల్లోకి వచ్చారంటే రెండే రెండు విషయాల్లో వస్తారు. ఒకటి ఎన్నికలు వచ్చినప్పుడు, రెండవది ఏదైనా రాజకీయం చేయాలన్నప్పుడు. అటువంటి గద్దల విషయం ఈ గ్రామాల్లో గుర్తు చేస్తున్నారు. అటువంటి చెడ్డపేరు పోగొట్టుకొని గ్రామాల్లో మీరు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజు యస్.ఆర్.యస్.పి. కాలువకు సంబంధించి, రెండుసార్లు నీళ్లు వదిలిపెట్టినందుకుగాను ముఖ్యమంత్రిగారికి, మా మంత్రి కడియం శ్రీహరిగారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. దానివల్ల మొయినాబాద్ పట్టణానికి, మొయిన్నాబాద్ నియోజకవర్గంలోని వర్ధన్నపేటలో కొంత ప్రాంతానికి, నర్సంపేట, పర్కాల, భూపాలపల్లి నియోజకవర్గానికి మంచినీటికి, పశువుల త్రాగునీటికి కొరత లేకుండా వున్నది. ఈ రైతాంగాన్ని ఆదుకోమని ముఖ్యమంత్రిగారికి, కడియం శ్రీహరి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే వాళ్లు మాకు నీరు విడుదల చేసినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్లు నీళ్లు ఎందుకు వదలిపెడుతున్నారని రాజకీయచేశారు. నీళ్లు వదలిపెడితే ఎవరికి లాభం అన్నవాళ్లు, ఇప్పుడు నీళ్లు వదలిపెట్టినందుకు చాలా సంతోషమని అంటున్నారు. ఆరోజు దానిని విమర్శించిన వాళ్లు నీళ్ల వలన లాభం పొంది, ప్రజలు తృప్తిగా వుంటే, ఇప్పుడు ప్రజలను బట్టి నీళ్లు వదలిపెట్టినందుకు మంచిగా వుందని కాంగ్రెస్ పార్టీవాళ్లు అంటున్నారు. మరొకసారి మార్చి, ఏప్రిల్ నెలల్లో నీళ్లు వదిలిపెట్టి మా జిల్లా రైతాంగాన్ని, ముఖ్యంగా ప్రజలను, పశువులను ఆదుకోవాలని, మంచినీటికి ఇబ్బంది లేకుండా వదిలిపెట్టాలని కూడా మా మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా కొన్ని నిధులు మన రాష్ట్రానికి వస్తున్నాయి అని చెబుతారు. అవన్నీ కూడా ఈ కరువులో మన రాష్ట్రానికి వచ్చేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ రాష్ట్రానికి ఎక్కువ నీళ్లు వచ్చేటట్లు బి.జె.పి. నాయకులందరూ కృషిచేసి వేసవి కాలంలో ఆదుకొనేటట్లు చేయాలని కూడా తెలియజేస్తున్నాను. ఇంకొక విషయం కూడా కాంగ్రెస్ పార్టీ వాళ్లకు, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నాను. మనమందరం కూడా కలిసికట్టుగా ఎదుర్కొందాము. సర్పంచ్‌లు, యమ్.పి.టి.సిలు,యమ్.పి.పిలు, జడ్.పి.టి.సిలు, జిల్లా పరిషత్‌లు, ఎమ్.ఎల్.ఏలు, ఎం .పిలు అందరూ కూడా కలిసికట్టుగా తిరిగితే ప్రజలకు ధైర్యం వస్తుంది.

మ. 3.40

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి(రామన్నపేట్): అధ్యక్షా, సభ్యులు ఎవరు మాట్లాడినా కూడా ముఖ్యంగా తెలుగుదేశం సభ్యులు రాజకీయం చేయొద్దు, రాజకీయం చేయొద్దు అని అంటున్నారు. అసలు రాజకీయం అంటే అంత చెడ్డ అర్థమా నాకు అర్థం కావడం లేదు. వక్రీకరించండి అనండి . ఎందుకంటే మనం రాజకీయాలలో మునిగితేలుతూ రాజకీయాల గురించి అతి హీనంగా మాట్లాడడం మానుకోండి. నేను కేవలం దయాకర రావు గారిని మాత్రమే ఉద్దేశించి మాట్లాడడం లేదు. అందరినీ ఉద్దేశించి మాట్లాడుతున్నాను.

శ్రీ ఇ. దయాకర రావు: అధ్యక్షా, నేను మాట్లాడడానికి కారణం రఘువీరా రెడ్డి గారు. ఆయన వంకరగా మాట్లాడి నన్ను రెచ్చగొట్టారు కాబట్టి నేను మాట్లాడవలసి వచ్చింది. పురుషోత్తమ రెడ్డి గారు మీరు పెద్ద మనిషి , మీ వాళ్లకు ముందు చెప్పి తరువాత మాకు చెప్పండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు ఇక్కడ ముఖ్యమంత్రి గారు లేరు. అసలు నలభై సంవత్సరాలలో ఇంత తీక్షణమైన కరవు రాలేదని అన్నారు. అయినప్పటికీ, దానికి కావలసిన ప్రాదాన్యత ఇవ్వడం లేదు. ఏదో ఆషామాషీగా జరుగుతుంది తప్ప దీనిని ఎదుర్కొనడానికి మనము ఏమి చర్యలు తీసుకోవాలని ఎవరు కూడా ఆలోచించడం లేదు. అసలు డిస్కషన్ ఆన్ డ్రౌట్ అనేది తప్పు. అసలు డ్రౌట్‌కు ఫెమైన్ కు చాలా తేడా వుంది. ఇది ఫెమైన్. డ్రౌట్ అంటే ఏమిటంటే వర్షం లేని అనావృష్టి. An extended period of dry weather. ఫెమైన్ అనగా కరవు, క్షామం, దుర్భిక్షం . An extreme andgeneral scarcity of food. కాబట్టి దీనిని ఫెమైన్‌గా మాట్లాడాలి. మీరు కేంద్రంతో మాట్లాడేటప్పుడు కూడా ఈ విధంగా చెప్పారు. అందుకోసం రెండుసార్లు చెప్పినా కూడా, వాళ్లు ఏమి ఇవ్వలేదు. ఇక ముందు కూడా ఏమి వస్తాయో తెలియదు? రెండవది ఈ క్షామం అనేది ఇప్పుడు క్రొత్త కాదు. ఇది ఎప్ప టినుంచో వుంది. దానిని ఏమి చర్యలు తీసుకోవాలో మన పూర్వీకులు ఆలోచించారు, వారు అవలంభించారు. మనకంటే ఎఫక్టివ్‌గా వారు చేశారు. ఇది అందరికీ తెలిసిన విషయం . Our agriculture is a gambling mansoon. ఇప్పుడు ఏమి కొత్త కాదు. మౌర్యుల కాలంలో కౌటిల్యుడు అర్థశాస్త్రం రాసాడు. దాంట్లో ఆయన ఈ క్షామం గురించి ఏమి చర్యలు తీసుకోవాలో వ్రాయడం జరిగింది ఆయన ఒక మంత్రిని వ్యవసాయనికి, క్షామ నివారణకు నియమించాలని అన్నారు. ఆయనను సీతాదక్షగా పేర్కొన్నారు. అంటే క్షామానికి ఒక మంత్రి మొదటి నుండీ వున్నారు. ఇక్కడ క్షామం వస్తుందని తెలిసి కూడా మనకు మంత్రి లేరు. రెవెన్యూ మంత్రి గారు వున్నా, పాపం ఆయన ఏమి చేయలేని స్థితిలో వున్నారు.

( అంతరాయం )

అధ్యక్షా, మీరు అంతా కూడా మన వాళ్లే అని అన్నారు. ఇంత తీవ్ర కరవు వస్తే ముఖ్యమంత్రి గారు నాలుగైదు సార్లు మీరు కూడా సహకరించండి, ఎం .పీలు కూడా సహకరించండి, మీరంతా గ్రామాలు సందర్శించండి, అక్కడ వాళ్లకు కావలసిన సహాయం అందించండి అన్నారు. ఏమి అందించాలి? మా జేబులో పది పైసలు కూడా లేవు. ఇదివరకూ, యాభై లక్షలు ఇచ్చేది. ఇప్పుడేమో తొంభై మంది వెళ్లేసరికి మాకూ పోయాయి, మా తోబాటు వాళ్లకు పోయాయి. వాళ్లకు ఏమి లేవు? కాబట్టి ఇప్పుడే మన విప్ గారు అన్నారు, మనమంతా ఒక్కటే అన్నారు. మనము యాభై లక్షల రూపాయలు అడగడానికి సాధించుకునే శక్తి లేదా? అంత భయమా ముఖ్యమంత్రి గారంటే? మనమేమైనా దొంగలమా? ఆయన ఇష్టం వచ్చినట్టు చేయవచ్చు, మనం చేయకూడదా. యాభై లక్షలు ఇస్తే పదివేలు ఎవరికైనా ఇవ్వడానికి మన చేతుల్లో వుంటాయి. ఏదైనా కాలువ త్రవ్వడానికో, బోర్ వేయడానికో మన దగ్గర వుంటే బాగుంటుంది. కౌటిల్యుడు సీతాదక్ష అని కరవు మంత్రిని పెట్టారు. ఆయన పనికి ఆహారం పథకం క్రింద వారిని నియమించారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగారు, మంత్రులు పనికి ఆహార పథకం, పనికి ఆహార పథకం అని జబ్బలు చరుచుకుంటున్నారు. అది అప్పుడే పెట్టాడాయన, ప్రతివారికి మంచినీళ్లు ఏర్పాటు చేశారు. సాగునీరు అందించారు. ప్రస్తుతం

ఆయన గుజరాత్‌లో వున్న ఒక ప్రాంతంలో సుదర్శనం అనే తటాకం నిర్మించారు. మన దగ్గర మాత్రం ఏమి లేవు ఒటి మాటలు తప్ప. ఆయన ఎన్నో గంజికేంద్రాలు ఏర్పాటు చేశారు. రేషనింగ్ పెట్టించారు. నిన్న మన ఫైనాన్స్ మినిస్టర్ గారు అన్నారు, మాది ఏమి లేదు, మా పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి గారే, కాబట్టి వారు ఏమి ఆదేశిస్తే మేము అది శిరసావహిస్తాము. ఇదా జవాబు చెప్పే పద్ధతి. ఏమి మంత్రులండీ మీరు? త్రేతాయుగంలో రాముడు, భరతునికి మంత్రులతో సంప్రదించడం చెప్పారు. ఏనాటి త్రేతాయుగం అండీ ఎప్పటినుండో వున్నా కూడా, మీరు తెలుసుకోలేక పోతే ఏమిటిది చెప్పండి? ఇప్పటికి కూడా ఏకచక్రాధిపతి అయితే ఎలాగండి?

(అంతరాయం )

తరువాత కౌటిల్యుని కాలంలో సాగునీటి కొరకు తటాకాలు త్రవ్వించారు. ఒక తటాకం నిండితే ఇంకొక తటాకం . ఇవి చెబుతుంటే మాకు తెలుసని మీరు అంటారు, మనము అన్నీ తెలుసుకోవలసిన అవసరం వుంది. విజయనగర సామ్రాజ్యంలో అప్పుడు ఒక పోర్చుగీసుకి సంబంధించిన ఒక మనిషిని కృష్ణదేవరాయలు ఇంజనీర్ ఇన్ ఛీఫ్ గా పెట్టుకొని బుక్క సముద్రం, రాయల సముద్రం లాంటివి కట్టించారు. కాని మనము మాత్రం ఇక్కడ ఏ పని చేయలేదు. ఔరంగజేబ్ డక్కన్ సుబేదార్‌గా వున్నప్పుడు ఆయన క్షామానికి గురైనప్పుడు భూమిశిస్తుని పూర్తి మాఫీ చేశారు. కరవు ప్రాంతం వాళ్లకు రుణాలు ఇచ్చారు. ఇప్పుడు మీరు ఏమి ఇస్తారు? మనం నవ్వడం కాదు. పాత చరిత్ర కూడా చదువుకోవాలి. వ్యవసాయదారులకు విత్తనాలు ఇచ్చారు, గంజికేంద్రాలు ఏర్పాటు చేశారు. మనము ఏమి చేయాలి? ఇప్పుడు ఊళ్లూళ్లు తిరుగుతూ, కరవు టీంలను పంపుతున్నారు. జన్మభూమి పెట్టినప్పుడు మేము చాలా సంతోషించాము. స్త్రీల జన్మభూమి, పురుషుల జన్మభూమి, శిశువుల జన్మభూమి, పశువుల జన్మభూమి ఇవన్నీ చాలా చక్కగా వున్నాయి. కాని, ఈ కరవు జన్మభూమి ఏమిటండీ?
మ.3.50

మన జన్మభూమికి కరువు వచ్చిందా? మనకు కరువు వచ్చిందా? ఆ టీములు పోతున్నాయి . జిల్లాల నుంచి అధికారులందరు తిరుగుతున్నారు . ఇప్పుడు మీరు జిల్లాలలో వెళితే ఎవరు దొరుకరు కలక్టరుతోసహా . ఎక్కడ వున్నారంటె, కరువు జన్మభూమి అంటున్నారు . ఒకటి, రెండు ఊర్లలో వెళ్లి అడిగితే, కరువు జన్మభూమి ప్రత్యేకంగా పెట్టారు . ముఖ్యమంత్రిగారు ఏమి చర్య తీసుకుంటున్నారు కరువుకు– సార్, అక్కడికి వస్తున్నారు, ఏమయ్యా ప్రతి మనిషి కి 40 లీటర్లు నీరు కావాలి . వస్తున్నాయా? ఎక్కడ? ...... నాలుగు గ్లాసులు దొరకడం లేదు . మీరు 20 లీటర్లతో జరుపుకో– 15 లీటర్లు అయినా సరె మీరు సరిపుచ్చుకోవలసిందే . ఏం చక్కని సలహా .... పశువులకు ఎట్లా? .... నిజాము గవర్నమెంటు పెట్టిన గండిపేట నీరు త్రాగుతారు దాన్ని కూడా పెంచండి? జనాభాతో మీరు పెరగాలి . తరువాత, దానికి మార్గం అంటె, కొత్త బోర్‌వెల్స్ వేయవద్దు . ఇక్కడి నుంచి ఆదేశాలు అండి .... సరె బాగా వుంది . అనంతపూర్ వారి విషయంలో అది ఇప్పుడు మనం చేసింది కాదు . మాంగ్రో 1801లో కలక్టరుగా వుండె, ఇది ఎండ్‌లెస్ పూర్ అని అన్నాడు . అనంత అంటె ఎండ్ లేదు ..... అందుకే ఎండ్‌లెస్‌పూర్ అయింది . ఎంత చేసినా తక్కువ అని అన్నారు . మరి పశువులకు ఎట్లా? ... పశువులకు ఒక గాబు (తొట్టి) కట్టించండి? పంచాయతి బోర్డు నుంచి 1000 నుంచి 1500 పెట్టి ఒక గాబు కట్టించండి? ఆ తొట్టిలో నీరు పోయండి? పశువులను తీసుకురండి? తాపండి? ఏమి చక్కని సలహా అండి – అబ్బ ...ఇది నేను అయితే ఎక్కడా వినలేదు . 1500 ఎంత వుంటుంది . నీరు ఎక్కడ నుండి తేవాలి . పశువులు పట్టుకురావాలి తొట్టి దగ్గరకు .... ఇవన్ని ఎవరు చేయాలి? అర్థం కావడం లేదు . ఇది అక్కడ చేసింది . లక్షరూపాయలు ప్రతి గ్రామ పంచాయతికి అధికారులకు ఇచ్చారు . 5 లక్షలు అన్నారు . 5 లక్షలు పోయి, లక్షకు వచ్చింది . ఆ లక్ష కూడా అక్కడ గ్రామస్తులు చెప్పినట్లు చెయ్యాలి అంట .. ఏది కావలంటె, అది చేయాలంట . ఆ పని చేయాలంటె, ప్రజలు చెప్పినట్లు, దానికి మళ్లీ పంచాయతి బోర్డులో ఒక వర్కింగు కమిటి వేయ్యాలంట .... లక్ష ఎట్లా ఖర్చు పెట్టాలనేదానికి ఒక విజిలెన్సు కమిటి . సరిగా ఖర్చు పెట్టారాయని, ఇదండి, మీరు కరువును

ఎదుర్కోబోతున్నారు . ఇది, అందరు కలిసి కట్టుగా పని చేయాలి . ఏమి కలిసికట్టుగా..... ఊర్లో పోతే ఆఫీసర్లను తిట్టని తిట్టు లేదు . వారి తల్లిదండ్రులు అన్నా తిట్టలేదు . ఇంకెవరూ తిట్టలేదు . వారిని .... అసలు ఎందుకు వచ్చావురా.... అంటున్నారు . మాటిమాటికి వీడియో కాన్ఫరెన్సులు, అయితే, నాయనా, అది ఏమిటో .... మంత్రులు కూడా ఎప్పుడు ముఖ్యమంత్రి పిలుస్తాడో, ఏమి అంటాడో, ఏమి అడుగుతాడో..... ఏమి వుండదు ...
డబ్బు వుండదు కాని, ఏమి చేస్తున్నవు ఇచ్చిన డబ్బు.... ఏవి అంటారు..... డబ్బు ఇవ్వలేదు .... ఖర్చు పెట్టలేదు . కలక్టరు ఏక్షన్ తీసుకో .... మంచిది సార్ .... ఏమీ లేదు . పాపం మంత్రులుగాని మీరు గాని నేర్చుకోవలసింది చాలా వుంది . సిద్ధంగా లేరు . మేము కూడా మంత్రులుగా చేశాము . ఇట్లా మేము భయపడలేదు . తరువాత, 1943లో బెంగాల్‌లో కరువు వచ్చింది . 50 లక్షల మంది చనిపోయినా బయటకు రాలేదు . చరిత్రలోనే లేదు . అప్పుడు వున్న పాలకులు, బ్రిటిషు వారు బయటకు రాకుండా కనుమరుగు చేశారు . 100 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు . మీరు దాన్ని అనవద్దు బయటకు రానీయవద్దు ....

(అంతరాయం )

డా . ఎస్ . అరుణః– అధ్యక్షా .....

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి ః– ఇంత మంది మంత్రులు వుండగా .... మనం ఎక్కు మినిస్టర్లము అమ్మా .... మనకు ఎందుకు అమ్మా......

(అంతరాయం )

నిజాము కాలంలో అప్పుడు మూసినది ప్రవహించి, చాలా పెద్దగా వరదలు వచ్చి హైదరాబాదు నగ రాన్ని సగం ముంచేసింది . కొట్టుకుపోయింది . వెంటనే నిజామ్ అప్పుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను పిలిపించి మూసినది మీద గండిపేట కట్టించారు . ఈసా నది మీద హిమాయత్‌సాగర్ కట్టించారు మంచినీరు కోసం . ఆ రోజు ప్లాను ఏమిటంటె, ఒక లక్ష జనాభా వుంటె, 5 లక్షల జనాభాకు ప్లాను వేశారు ఆయన . 5 లక్షలకు వేస్తే ఇంతకాలం వచ్చింది మనకు . మధ్యలో మంజీర వచ్చింది . మేము కట్టించింది . మీరు చేసింది ఏమీ లేదు . మీరు వచ్చిన దగ్గర నుంచి కృష్ణా జలాల కోసం నలుగురు పునాది రాళ్లు వేశారు అండి . నాగార్జునసాగర్ నుంచి నీరు తేవడానికి – అన్ని కూడా సత్యదూరమే . ఏది మాట్లాడినా నమ్మేటట్లు లేదు . వచ్చే .... వచ్చే..... అని అనడం తప్పితే..... ఏమీ లేదు . గోదావరి నుంచి తేవాలా? ఏ నీరు మంచిగా వుంటుందని అడుగుతున్నారు . మాకు ఏదో ఒకటి ముఖాన వేయండి, నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి.... ఇంకెక్కడి నుంచి అయినా తీసుకురండి ....గంగ ఎందుకు తేవద్దు.... గంగనీరు ఇంకా చాలా మంచిదట . ఎక్కడి వ్యవహారం ఇది . ఇప్పటివరకు దాని పనులు మొదలు పెట్టలేదు . మొన్నటివరకు కూడా అక్కంపల్లి నుంచి వద్దు అంటె, తెలుగుదేశం వారు కూడా అంటె, ఏమన్నారు ? సుంకేశుల నుంచి తేవడం మంచిదన్నారు . మళ్లీ అక్కంపల్లి అన్నారు . ఏమి నమ్మాలో..... ఒక్క మాట కూడా నమ్మలేకుండా వుంది . నిజాము నవాబు కట్టిన తరువాత – రామకృష్ణుడిలాగా అప్పుడు కూడా ఫైనాన్సు మినిష్టరుగారు వుండె . ఇంటికి 50 పైసలు చేస్తామని ఫైలును నిజాము దగ్గరికి– ఆయన ఒకసారి ఫైలు చూశాడు . పక్కకు పెట్టాడు . చూడలేదు ఏమోయని, మళ్లీ పెట్టాడు – నవాబు మళ్లీ పక్కకు పెట్టాడు . ఆయన అనేది ఏమిటంటె, It is the duty of the Government to provide free food to the people. But I am incapable of it. Let me provide at least free drinking water.మీరు వేసే పన్నులు చాలా అధికంగా వున్నాయి . మనకు, ఎంఎల్ఏలకు అంటె ఫ్రీ అనుకోండి .
సా. 4.00

మనం క్వార్టర్స్‌లో ఉన్నాము. నీటికి కానీ, కరెంటుకు కానీ ఇబ్బంది పడే పనే లేదు. బయట తెలుసుకోండి, తెలుస్తుంది, నెలకు ఎంత బిల్లు వస్తుందనేది. కనెక్షన్ తీసుకోవాలంటే కనీసం తక్కువలో తక్కువ రు. 42 వేలు కట్టాలి. ఇంటికి పన్ను రు. 17 వేలు కట్టమని ఇస్తే, కరెంటుకు రు. 42 వేలు కట్టమంటారు. ఏమిటిది? అస్థవ్యస్తంగా, ఇష్టం వచ్చినట్లు పన్నులు వేస్తారా? కారు ట్యాక్స్ 7 శాతం ఉండే దాన్ని 9 శాతం చేశారు. ఇష్టం వచ్చినట్లు పెంచుకుంటూ పోవడమేనా? నీటికి పెంచడం, రోడ్లు, బస్సుల మీద పెంచడం,చివరకు బడి పిల్లల బస్సులకు సీటుకు 900 శాతం పెంచడమా? ఏం న్యాయం? మాట్లాడడం చాలా మాట్లాడతాము. అభివృద్ధికి వచ్చే సరికి, అన్నీ మరచిపోతాము. మాటలు చాలా చెబుతారు. ఇన్ని కేటాయించామని అంటారు. కేటాయించిన డబ్బు ఎన్నిటికి రిలీజ్ చేశారు? ఇచ్చింది కూడా వాపస్ తీసుకుంటారు. ఈ మధ్యన జాతీయ క్రీడలని పెట్టారు. అవి పెట్టడానికి డబ్బు ఎట్లా వచ్చిందో కానీ మామూలు వాడిని నాకు పెద్దగా తెలియదు. ముఖ్యమంత్రిగారు ఇది వరకు అన్నారు. నాకు వయసు పెరిగిందన్నారు. 10,15 ఏళ్లు తేడా కావచ్చు కానీ అంతకంటే ఎక్కువ కాదు. జాతీయ క్రీడలకు రు. 350 కోట్లో, రు. 450 కోట్లో పెట్టి ఉంటారేమో. నాకు తెలీదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

డా. డి. శివరాంః ఏం వచ్చింది?

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః ఏం వచ్చిందనే అడుగుతున్నాను. రు. 450 కోట్లు పెడితే వచ్చిందేమిటి? పొరుగు రాష్ట్రాల వారిని తెచ్చి, మన తరఫున ఆడించి, వారు గెలిచిన దానికి మనం సంతోష పడ్డాము.

( అధికార పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

( తెలుగు దేశం పార్టీ సభ్యులయిన శ్రీమతి కె. పుష్పలీల, డా. ఎస్. అరుణల నుండి అంతరాయం)

అమ్మా, అరుణగారూ, డాక్టర్ గారూ నేనేమీ అసత్యాలు చెప్పడం లేదు. అరువు వచ్చిన మాట వంద శాతం వాస్తవం. గెలిచిన వారిని మా వారు అనుకున్నది వంద శాతం వాస్తవం.

(ఇంటరప్షన్స్)

( తెలుగుదేశం పార్టీకి చెందిన డా. డి. శివరాం నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః శివరాం, ప్లీజ్ కూర్చోండి. మాట్లాడనివ్వండి.

డా. ఎస్. అరుణః అధ్యక్షా, ......

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః ముఖ్యమంత్రిగారూ ఏమిటండీ ఆమెను బయట పెట్టి, మా ప్రాణం తీస్తున్నారు?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మిమ్మల్ని బయటపెట్టలేదు కానీ మీరు మాట్లాడే దాని మీద రియాక్ట్ అవుతున్నారు. తప్పు కాదు. రియాక్ట్ కావద్దనే అంటున్నాను. మీరంటే గౌరవం ఉంది కానీ మీ ఆలోచనా విధానం చాలా పాతది. నేషనల్ గేమ్స్ మీద కూడా క్రిటిసైజ్ చేసే పరిస్థితి వస్తే, దాని గురించి మాట్లాడను. చాలా సమయం ఉంది. కరవు గురించి మాట్లాడాలంటే, అది కాకుండా క్రిటిసైజ్ చెయ్యడమే పనిగా పెట్టుకుంటే నేనేమీ అనుకోను. ప్రజలు అప్రిషియేట్ చెయ్యరు. మీరింకా పాత బాటలో ఉన్నారు. పంథా మార్చుకోండి. ప్రజలలో చాలా మార్పులు వచ్చాయి.

(ఇంటరప్షన్స్)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః యూజ్‌ఫుల్ ఎక్స్‌పెండిచర్ చేస్తే కరవు ఉండదు. పనికిరాని ఖర్చు చేసి కరవు తెచ్చారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా. అరుణ, శ్రీమతి కె. పుష్పలీల, డా. డి. శివరాంల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః ఢిల్లీలో చెయ్యలేదా అంటే మనం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాము. భోజనానికే లేదంటే ఢిల్లీలో చెయ్యలేదా అంటారు. వారికి డబ్బు ఉండి చేశారు. మీకుందా? ఇతర శాఖల డబ్బు తీసి పెట్టారు. అంత అవసరమా? ఏ దొడ్లో కడితేనేమి, నా దొడ్లో ఈనితే చాలు అన్నట్లు బయట వారిని తెచ్చి, వారు గెలిస్తే, జబ్బలు చరుచుకోవడం ఏమిటి? ఇది నాకు అర్థం కాదు.

డా. డి. శివరాంః అధ్యక్షా, ఏం మాట్లాడుతున్నారు? ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ప్లీజ్ శివరాం కూర్చోండి. ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః ప్రతి సారీ మాట్లాడుతూ కాంగ్రెస్ వారేం చేశారంటారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః పురుషోత్తమ రెడ్డిగారూ త్వరగా ముగించండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః వారే నన్ను ఇంటరప్ట్ చేస్తున్నారు. నాగార్జున సాగర్ ఎవరు కట్టారు? శ్రీశైలం ఎవరు కట్టారు? కడియం, కిన్నెరసాని, మంజీరా, సీలేరు, శ్రీరాంసాగర్‌లు ఎవరు కట్టారు? ఎన్ని ప్రాజెక్టులు కట్టాము? 100 గజాల కాలువలు తీసుకుపోలేని స్థితిలో ఉన్నారు. ఇందాక వేణుగోపాల రెడ్డిగారు చెప్పారు. పైలాన్ కట్టించడానికి ఖర్చు పెట్టి వదిలినట్లు, పైలాన్ కట్టడానికి రు. 20 లక్షలు పెట్టి వదలడమా? ఇదేనా మీరు చేసింది?

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః ఎందుకు కామెంట్స్ చేస్తారు? చెప్పనివ్వండి. మీరు మాట్లాడేటప్పుడు చెప్పండి. రిప్లయ్ ఉంది. టైం వేస్ట్ అవుతోంది. కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డిః ఒక ఆదేశం ముఖ్యమంత్రిగారు ఇచ్చారు. మైక్‌లాక్కోవడం కూడా పెద్ద కళ. వారు

విజృంభించమనగానే విజృంభించారు. శివరాం గారికి అది మైనస్ మార్క్స్ అని తెలీదు. జాతీయ క్రీడలప్పుడు ప్రధాన మంత్రిగారిని పిలిచారు. వారన్నారు. '' ఖేల్ ఖతం, పైసా హజం'' అన్నారు.
సా.4.10

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి:- అధ్యక్షా, స్మాల్ అపీల్. విమర్శ చేయడానికి కాదు. వారు చాలా విలువైన సూచనలు ఇవ్వవచ్చు. పురుషోత్తమ రెడ్డి గారు చాలా సీనియర్. పెద్దవారు. జాతీయ క్రీడలకు సంబంధించి ఈ మధ్యన చాలా అనవసరమైన ఆరోపణలకు వెళుతున్నాము. ప్రపంచ వ్యాప్తంగా క్రీడా రంగానికి సంబంధించి ఏ దేశమైనా అటువంటి ప్రాధాన్యత ఇస్తున్నది. అన్ని రంగాలకు దామాషాలో మనం కేటాయింపులు చేస్తున్నాము.

(కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచి డబ్బులు ఉంటే అన్న మాటలు)

డబ్బులు ఉండే ఢిల్లీలో చేశారా? తమిళనాడులో, కర్నాటకలో చేశారు. ఎవరైనా వారికి ఉన్న నిధులలో చేస్తుంటారు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో క్రీడా కారులను ఆ యా దేశాల నుంచి తీసుకుంటున్నారు. పశ్చిమబెంగాల్‌లో మోహన్‌బగాన్ జట్టు కూడా ఆ యా దేశాల నుంచి ప్రముఖ క్రీడాకారులను తీసుకుని టీమ్స్ ఫారమ్ చేస్తున్నారు. కనీసం అవగాహన లేకుంటే దేశానికి స్ఫూర్తిని ఇచ్చాము. ఆంధ్ర ప్రదేశ్ మొట్టమొదటి సారిగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి ఒక స్ఫూర్తిని ఇచ్చి, ప్రతి రాష్ట్రం ఆ యా రాష్ట్రాలలో క్రీడలను ప్రోత్సహించడానికి ఒక మార్గదర్శకత్వం వహించాము. దయచేసి పెద్దలను అనవసరంగా క్రీడా రంగాన్ని కించపరచ వద్దని కోరుతున్నాను.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- క్రీడా రంగాన్ని కించపరచడం కాదు. మన శక్తికి మించి గంతులు వేయవద్దు అని చెబుతున్నాను. మనకు ఇక్కడ తినడానికి ఇవ్వాలి. తినడానికి తిండి లేదు మీసాలకు సంపెంగ నూనె అంటే నడవదు. ఒకవైపు మంచినీళ్ళు ఇవ్వడం లేదు. స్కాలర్‌షిప్స్ ఇవ్వడానికి శక్తి లేదు. మీరు ఇంతటితో ఆగడం లేదు. ఫార్ములా-1 అంట. వినండి బుచ్చయ్య చౌదరి గారు. ఫార్ములా-1 అని చెప్పి 1200 ఎకరాలు దేనికండీ ఇచ్చారు? రేసులు దేనికి? మనకు జేబులో ఉన్న డబ్బులు లాగడానికి తప్ప. మీరు అట్లా కావాలి అంటే ఇంకా అక్కడ ఉన్నాయి. బుచ్చయ్య చౌదరి గారికి తెలుసు. క్యాసినోలు ఉంటాయి. క్యాబరే డ్యాన్స్‌లు ఉంటాయి. అవన్నీ తెచ్చి పెట్టి బ్రహ్మాండంగా మనం దానంత అయిపోయాము - అమెరికా అంత అయిపోయాము, జపాన్ అంత అయిపోయాము, జర్మనీ అంత అయిపోయాము అనుకోవడం పద్ధతి కాదు. మీకు మొదలు ఏమి అవసరమో అది చూసుకోవాలి. తిండి లేదు. మొదలే మంచినీళ్లు ఇవ్వరు.

(అంతరాయం)

మిస్టర్ డెప్యుటీ స్పీకర్:- సమయాభావం ఉంది. మీరు త్వరగా కన్‌క్లూడ్ చేయండి. (తెలుగు దేశం పార్టీ సభ్యులను ఉద్దేశించి) మీరు కూడా మధ్యలో చెప్పకండి. వారిని మాట్లాడనివ్వండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- ముఖ్యమంత్రి గారు చాలా కష్టపడుతున్నారు. మేము ఒప్పుకుంటాము. దానిలో సందేహం లేదు. ఆయనే అన్నారు. కాపురానికి దూరం అవుతున్నాను అని. నేను ముసలి వాడ్ని అయిపోయాను. అందుకని మాకు కాపురం లేకపోయినా ఫర్వాలేదు. ముఖ్యమంత్రి గారు అలా కాకూడదు. ఆయన కాపురానికి దగ్గరగా ఉండాలి. మాకు ఏమీ అభ్యంతరం లేదు. వారు మంచిగా సుఖంగా ఉండాలి. పని చేయాలి కాని అంత కష్టపడవలసిన అవసరం లేదు. అనవసరమైన పనులు చేయవద్దు అని చెబుతున్నాను. ఇప్పుడు ఆకలి బాధ ఎటువంటిది అంటే అంత కంటే దరిద్రమైనది ఇంకోటి ఏదీ లేదు. అంతకంటే మనిషిని కష్టపెట్టేది లేదు. మద్రాసులో ఆకలి బాధకు ఒక ప్రముఖ సినిమా తార చేయరాని పనులు

చేసింది. మీకు అందరికీ తెలుసు. రెండు భోజనాల కోసం. తనకు తన తల్లికి. ఆకలి బాధకు దొంగతనం చేస్తారు. దోపిడీలు చేస్తారు. హత్యలు చేస్తారు. వ్యభిచారం, ఇంకా ఎన్నో పనులు చేస్తారు. కాబట్టి మీరు చెప్పాలి. ఆకలి తీర్చడానికి మనం ఏమి పనులు చేస్తున్నాము? దానికి మీరు తీసుకున్న చర్యలు ఏమిటి? మీరు చెబుతూ ఎన్నో చెబుతారు. ఎన్నో లెక్కలు చెబుతారు. రామకృష్ణుడు గారు వస్తే లెక్కలు చెబుతారు. ఆ లెక్కలు వారికే తెలుసు. మాకైతే అర్థం కావు. లెక్కలు చెప్పడానికి ఏముంది? వారు తలసరి ఆదాయం ఇంత అంటారు. వారు రెండు పూటలా తింటే మన ఏ.పిలో నాలుగు పూటలా తింటున్నారు అంటారు. వాస్తవాలు చెప్పండి. లెక్కల గురించి ఒకాయన చెప్పారు.

(అంతరాయం)

డిజిరేయిన్ ప్రధానమంత్రి చెప్పింది – There are three kinds of lies. Lies, damn lies and statistics. కాబట్టి ఈ రెండిటికంటే ఘనమైనవి స్టాటిస్టిక్స్. మేము వద్దు అన్నా వినరు. వినపించవలసినవి వినిపిస్తే మీకు వినే ఓపిక లేదు. వినే ఓపిక ఉంటే చెబుతాము. కాని నచ్చని విషయాలు చెబుతుంటే వినే ఓపిక లేదు అంటే ఏమి చెబుతాము? Statistics are like a bickney. What they mark, what they reveal is suggestive. But, what they consider is vital.

శ్రీమతి కె.పుష్పలీల:- సర్, ఏమి మాటలు చెబుతున్నారండీ వారు?

(అంతరాయం)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:– అమ్మా నీకు ఏమి తెలిసింది? చెప్పు. లెట్ హర్ సే. ఏమి తెలిసిందో చెప్పమనండి.

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sir, I am on a Point of Order. We have rules which govern our speeches here. An elderly gentleman talks like this. Is there any meaning? I request you to expunge from the records of the House. We have Lady Members here. There is something called human indecency in what he talked. Please expunge it and direct the Member not to use such words and abide by the rules.

శ్రీ పి. గోవర్థన్ రెడ్డి(మన్‌గోడ్):– అన్‌పార్లమెంటరీ వర్డ్ ఏముంది?

(అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:–అధ్యక్షా, ఆ వర్డ్‌లో దాని అర్థం అందరికీ అర్థం కాకపోవచ్చు. వారు మాట్లాడిన భాష చాలా మందికి అర్థం కాకపోవచ్చు. బికినీ అంటే తప్పు లేదు. దాని తరువాత ఇంకా కొన్ని మాటలు మాట్లాడారు.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరు వినకపోతే ఎట్లా? మీరు మైకు పెట్టుకుని వినండి. బికినీ అంటే తప్పు లేదు. దాని కంటిన్యుయిటీ మీరు వినలేదు. ఏమి మాట్లాడారండీ. ఇది అర్థం కాని భాషలో అవమానపరచే పద్ధతిలో మాట్లాడారు.

(రిపీట్ చేయమని కాంగ్రెస్ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

నేను రిపీట్ చేయడానికి నాకు అంత స్థోమత లేదు. అది బాగోలేదు. దానిని మీరు బాగుంది అని ఆర్గ్యూ చేయండి. మీకు అర్థం అయింది మీరు చెప్పండి. వారంతట వారు --

(అంతరాయం)

ఏమి మాట్లాడుతున్నారు మీరు? వినరు. ఊరికే లొల్లి చేస్తారు. వారు వాడిన భాష బాగోలేదు. దాని యొక్క అర్థం బాగాలేదు. ఏమీ బాగాలేదు. కాబట్టి వారిని విత్‌డ్రా చేసుకోమని చెప్పండి. బాగుంటుంది.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- స్టాటిస్టిక్స్ అంటే ఏమిటి అన్నది ఆయన చెప్పాడు. నేను ఎవరిని గురించి అన్నది కాదు. దటీజ్ ఆల్‌రెడీ దేర్.

(తెలుగు దేశం శాసన సభ్యుల నుంచి వారు మాట్లాడిన మాటలు తీసి వేయండి అని)

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- దీనిలో ఉన్నది ఏమిటి? స్టాటిస్టిక్స్ గురించి చెప్పింది చెప్పాను. అమ్మా ఎవరిని గురించి కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పురుషోత్తమ రెడ్డి గారూ మీరు కంటిన్యూ చేయండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- వారిని కంటిన్యూ చేయమంటే వారు మాట్లాడింది వదిలిపెట్టినట్లా?

శ్రీ కాగిత వెంకట్రావ్:- వారు మాట్లాడిన మాటలను విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారు చెబుతారు. మీరు మాట్లాడారు కదా. దాని పైన వారు చెబుతారు.

(అంతరాయం)

ప్లీజ్. వారు చెప్పేదాకా ఆగరా? పురుషోత్తమ రెడ్డి గారూ ఇప్పుడు చెప్పిన వర్డ్ ఉంటే మీరే ఆలోచించుకోండి. అది మీకే వదిలి వేస్తున్నాను.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి:- నేను ఇది ఎవరి గురించీ అన్నది కాదు.

శ్రీమతి కె. పుష్పలీల:- వారిని విత్‌డ్రా చేసుకోమనండి. క్షమాపణ చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పుష్పలీల గారూ మీరు కూర్చోండి.

(అంతరాయం)

సా.4.20

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: అధ్యక్షా,

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: వారిని మాట్లాడనీయండి. మీరు కూర్చోండి. మీరు నేను చెప్పేది వినాలి.

(అంతరాయం)

వారు చెబుతారు. వారు చెప్పేదాకా ఓపికపట్టండి. మధ్యలో లేస్తే ఎలా?

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: అధ్యక్షా, మహిళల ఆబ్జెక్షన్ ఏమిటి?

(అంతరాయం)

మిష్టర్ డెప్యూటీ స్పీకర్: మీరు వారిని చెప్పనీయండి. ముందు వారు చెప్పేది వినండి. సమయం వృధా చేయకండి.. అరుణగారూ, నా మాట వినండి. వారు చెప్పకపోతే, అభ్యంతరకరంగా వున్నట్లయితే నేను ఎక్స్‌పంజ్ చేస్తాను. ప్లీజ్, కోపరేట్ చేయండి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: నేను యిందులో మహిళలను గురించి ఏమీ అనలేదు. మహిళలను గురించి అనివుంటే ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీ ఇ. దయాకరరావు: అధ్యక్షా, మొన్న ధర్మాన ప్రసాదరావు గారి స్పీచ్‌లో మహిళలు విస్కీ షాప్స్ నడుపుతున్నారని, దొంగ సారా వ్యాపారం చేస్తున్నారని, మహిళలను కించపరిచారు. ఈరోజు అంతకంటే ఘోరంగా మేము అనలేని మాటలు , లేడీస్‌ను కించపరిచే విధంగా పురుషోత్తమరెడ్డిగారు మాట్లాడారు. ఈమధ్య కాంగ్రెస్ పార్టీ వారు పథకం ప్రకారం మహిళలను విమర్శిస్తున్నారు, కించపరుస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ వారికి తగదు. ఆరోజు ధర్మాన ప్రసాదరావు గారు, ఈరోజు పురుషోత్తమ రెడ్డిగారు మహిళలను కించపరుస్తూ మాట్లాడారు. ఇదంతా కాంగ్రెస్ పార్టీ పన్నాగంలాగా కనబడుతోంది. మహిళలను కించపరచడం వారి పార్టీ సిద్ధాంతమా? నేను రాజశేఖరరెడ్డిగారిని అడగదలచుకున్నాను. వారు సమాధానం చెప్పాలి.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: గౌరవనీయులు పెద్దలు పురుషోత్తమరెడ్డిగారు 'నేను మహిళల పేరు తీయకుండా మాట్లాడుతున్నాను' అని అన్నారు. 'బికినీ' మహిళలు కాకుండా యింకెవరైనా వేసుకుంటారా? మహిళలను బికినీతో పోల్చి , కంటిన్యుయిటీలో ఆ అర్థం వచ్చే విషయాలు చెప్పకూడదని చెప్పారు. అది అన్‌టేస్ట్‌ఫుల్. దాన్ని విత్‌డ్రా చేసుకోమనండి. ఇటువంటి విషయాలు మీడియా ద్వారా బయటకు పోయిన తరువాత మీరు ఎక్స్‌పంజ్ చేస్తామనడం పద్ధతి కాదు. ఇటువంటివి మళ్లీ మళ్లీ రిపీట్ కాకుండా ఎక్కడో ఒకచోట ఫుల్‌స్టాప్ పెట్టాలంటే , ఫ్లోర్ లీడర్స్‌ను అందరినీ పిలవండి. You have to take stringent action against such a type of issues.

( ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: వారిని చెప్పనీయండి.

శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి: అధ్యక్షా, మీకు నేను ఒకటే మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

MS. DELLA GODFREY: Sir, bickney is a brief ladies garment. It has no any connection with drought speech the Hon'ble Member is giving. When he said that it is a suggestive behind a bickney it is a very shameful term to be used in the House especially when day after tomorrow we are going to celebrate the International Women Day. Where is the connection to use such a term? Where is the connection with the speech on drought? There is no connection. It is disrespecting a woman.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: పురుషోత్తమరెడ్డిగారు చెప్పేది వినండి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: నేను చెబుతున్నాను , వినండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: పురుషోత్తమరెడ్డిగారూ, బయట మాట్లాడేవన్నీ హౌస్‌లో మాట్లాడడం సబబు కాదు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: నేను మహిళలను గురించి అన్నానని అన్నారు. మహిళలను అనివుంటే ఎక్స్‌పంజ్ చేయండి. నాకు అభ్యంతరం లేదు. అనవసరంగా వారు అపోహపడుతున్నారు, అంతకంటే ఏమి లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోక గజపతిరాజు: అధ్యక్షా, పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ఎవరినైనా కించపరచడం మంచిది కాదు. మనకు బయట చాలా సేయింగ్స్ వున్నాయి. లాట్ ఆఫ్ సేయింగ్స్ ఆర్ దేర్. కమ్యూనిటీస్‌ను, జెండర్‌ను దూషించే, హాస్యమాడే సేయింగ్స్ చాలా వున్నాయి. స్టాటిస్టిక్స్ ఒకటే కాదు. జండర్ విషయానికి వచ్చినప్పుడు ఈ సభను గౌరవించాలి. స్త్రీని గౌరవించాలి. పురుషులను గౌరవించాలి. ఆయన చెప్పిన పాయింట్ చెప్పవచ్చు, అందులో అనుమానంలేదు. కానీ చెప్పే తీరు , పెద్దమనిషి ఆ వయసులో ఆ రకంగా చెప్పేసరికి నాకు హార్ట్ ఎటాక్ వచ్చినంత పనయింది. పురుషోత్తమరెడ్డిగారు ఆ రకంగా మాట్లాడతారని ఎక్స్‌పెక్ట్ చేయలేదు. ఏదో వేడిలో జరిగి వుంటుంది. 'I am sorry for that. I did not mean that.' అని వుంటే బాగుండేది. నాకు యింగ్లీష్ తెలుసు కనుక నాకు హార్ట్ ఎటాక్ వచ్చినట్లయింది. ఇంగ్లీష్ తెలీకపోతే .....

ఒక ప్రతిపక్ష సభ్యుడుః-ఇటీజ్ రాంగ్ యింటర్ ప్రెటేషన్

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: సారీ అని ఒక్క మాట చెబితే ఇంత రభస వుంటుందా?

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్)

Dr. G. CHINNA REDDY(Wanaparthi): He knows English. You are wrongly interpreting. Do you know? You are wrongly interpreting.

SRI N. INDRASENA REDDY:Let them explain..వారికి మైక్ యిచ్చి ఎక్స్‌ప్లెయిన్ చేయమనండి. ఇది అందరికీ సంబంధించింది. మీ ఒకరికి సంబంధించింది కాదు.

Dr. G. CHINNA REDDY: He knows. He is a learned person. You are unnecessarily and wrongly interpreting.
సా.4.30

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఇంగ్లీష్ తెలిసిన వారికి అదేమిటో ఎక్స్‌ప్లేయిన్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ప్లీజ్ కోఆపరేట్....ప్లీజ్ కూర్చోండి.

(తెలుగుదేశం పార్టీ మహిళా సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీమతి కె. పుష్పలీల : అధ్యక్షా, మేము చాల జూనియర్లం . అసెంబ్లీలో మొదటిసారిగా అడుగు పెట్టేటప్పుడు మేము అనుకొన్నాం, చాల పెద్ద వారు , ఎక్స్‌పీరియన్స్ ఉన్న వాళ్లు , చాల బాగా మాట్లాడే వాళ్లు ఉంటారు, వారు మంచి విషయాలు చెపుతారు అనుకొన్నాం . కాని ఇక్కడ అంత పెద్ద మనిషి తనకు తెలియకుండానే అటువంటి పదాలు మాట్లాడారని అనుకోము . ఆయనకు వయస్సు మీద పడి, అట్లా మతి చలించిన మాటలు మాట్లాడుతున్నారేమో తెలియడం లేదు. కరవు గురించి మాట్లాడమంటే, మహిళల గురించి మాట్లాడుతారేమిటి అధ్యక్షా ?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : ఇక దీనికి ఫుల్ స్టాప్ పెడుతున్నాను. వారు ఆ విధంగా ఏమైన మాట్లాడి ఉంటే, ఎక్స్‌పంజ్ చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : ఎక్స్‌పంజ్ చేయడం ఏమిటి అధ్యక్షా ? హీ హాజ్ టు విత్‌డ్రా ఇట్. ఆయన మాట్లాడిన దానిని వాళ్ల పార్టీ సమర్థిస్తున్నదా లేదా చెప్పమనండి. వారికి అర్థం కాకపోతే రమ్మనమండి.

డా. జి. చిన్నారెడ్డి : (శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డినుద్దేశించి )నీకు ఏమి అర్థమయిందో చెప్పు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : నీకు ఏమి అర్థమయిందో చెప్పు. రైట్ ఇంటర్‌ప్రిటేషన్ ఏమిటో చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : వారు (శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి ) మాట్లాడిన దానిని వారికే వదలివేస్తున్నాను.

(ట్రెజరీ బెంచీల నుండి తీవ్ర అంతరాయం )

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి : ఆగండీ... నాకు కూడ మాట్లాడే హక్కు ఉంది. నేను చెపుతాను కూర్చోండి .....వాళ్లు ఏమనుకొంటున్నారంటే , నేను మహిళలనుద్దేశించి అన్నానని అంటున్నారు. నేను అలా అనలేదు......

(అంతరాయం )

మహిళలు అని అని ఉంటే తీసేయండి. నేనే ఒప్పుకొంటున్నాను. తరువాత అశోక్‌గజపతిరాజుగారు మాట్లాడుతూ, ఇంగ్లీష్‌లో విన్న నాకే హార్ట్ ఫేయిల్ అయిందని చెప్పారు. పాపం, మీరు కూడ తెలుగులో మాట్లాడితే మాకూ హార్ట్ ఫేయిల్ అవుతుంది......

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : అధ్యక్షా, ముందు విత్‌డ్రా చేసుకోమనండి సార్ ..

శ్రీ పి. అశోక్ గజపతి రాజు : అధ్యక్షా, ఇదేమిటి ? గౌరవ పురుషోత్తమ రెడ్డిగారు చెప్పిన మాటలను సమర్థిస్తున్నారా? మంచి స్వీకరించి ఇక్కడ మాట్లాడితే ఒక రకంగా ఉంటుంది, కాని చెడు తీసుకొని వచ్చి ఇక్కడ వ్యంగంగా మాట్లాడితే ఇంకొక రకంగా ఉంటుంది. Is this the way? The woman members are agitated. I am definitely ashamed to hear it.

డా. వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి: అధ్యక్షా, ఈ విషయం జరిగినపుడు నేను హౌజ్‌లో లేను. నేను బయటకు వెళ్లాను. ఆయన ఏ కాంటెక్స్ట్‌లో ఏమి మాట్లాడారో తెలియదు. కాని మీరైతే రూలింగ్ ఇచ్చారు. You said that you would peruse the record and see that whatever is to be expunged is expunged. The matter has ended there. మీరు ఒక రూలింగ్ ఇచ్చిన తరువాత మళ్లీ మళ్లీ దానినే రిపీట్ చేసుకొంటూ పోతే లాభం లేదు. అధ్యక్షా, మీరు జాగ్రత్తగా గమనించండి. మినిస్టర్స్ రిప్లయ్స్ ఇచ్చే టైమ్‌కు ఏదో సమస్య సృష్టిస్తున్నారు. గవర్నర్ స్పీచ్‌కు రిప్లయ్ ఇచ్చే టైమ్‌లో అనవసరమైన పేర్లు తీసుకొని వచ్చి గంటలు, గంటలు లాగారు. నిన్న కాక మొన్న బడ్జెట్ స్పీచ్‌కు రిప్లయ్ ఇచ్చే సందర్భంలో ధర్మాన ప్రసాదరావు వైండింగ్ అప్ చేసేటప్పుడు ఏ సమస్య లేకుండానే గంటలు, గంటలు వేస్ట్ చేశారు. ప్రతి రోజూ అనవసరంగా టైమ్ వేస్ట్ చేస్తున్నారు. మీరు ఒకసారి రూలింగ్ ఇచ్చారు. ఈ రోజు చాల ముఖ్యమైన సమస్య గురించి రిప్లయ్ ఇవ్వవలసి ఉంది. రాష్ట్రం అంతా ఎదురుచూస్తున్నది, కరవు గురించి, కరవు నివారణ చర్యలను ప్రభుత్వం ఏమి తీసుకొంటుంది అనే విషయాన్ని చూడటానికి, వినడనికి చాల ఆత్రంగా మొత్తం రాష్ట్రం ఎదురుచూస్తున్నది. మీరు రూలింగ్ ఇచ్చారు. ఆ రూలింగ్‌కు మొత్తం హౌజ్ అబైడ్ అయితే బాగుంటుంది . You please ask Mr.Purushotham Reddy to continue his speech.

(అంతరాయం )

శ్రీ గద్దె బాబూరావు : స్పీకర్ సర్, నేను మీ ద్వారా గౌ.సభ్యులకు మనవి చేసేదేమిటంటే, పురుషోత్తమరెడ్డిగారు ఎక్కడ కనపడినా మేము చేతులెత్తి నమస్కారం చేస్తాం . ఆయనకు అంత గౌరవం ఇచ్చి మాట్లాడుతాం . దీనికి ముందు ఆయన కొన్ని మాటలు మాట్లాడారు. మీరు నోట్ చేశారో లేదో తెలియదు. రెండు పూటల భోజనం కోసం వ్యభిచారం చేశారు అనే మాట చెప్పారు. ఆకలి తీర్చుకోవడానికి దొంగతనం చేస్తున్నారు, మర్డర్స్ చేస్తున్నారు, వ్యభిచారం చేస్తున్నారని చెప్పారు. మీరు రికార్డ్స్ చూడండి. ఆ మాట ఉందో లేదో చూడండి. ఉంటే మీరు ఏమి చేస్తారో, ఎటువంటి రూలింగ్ ఇస్తారో చూడండి. రాజశేఖర్‌రెడ్డిగారూ మీరు కూడ వినండి. రెండు పూటల భోజనం కోసం వ్యభిచారం చేస్తున్నారని అని చెప్పారు. ఇంత కంటె దారుణం, ఇంత కంటె అన్యాయం ఏమి ఉంటుంది అధ్యక్షా చెప్పండి.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, అర్థం అవుతున్నది వారికి ఈ హౌజ్‌ను జరపడం ఇష్టం లేదని. కానివ్వండి. హౌజ్ అడ్జర్న్ చేసి చూడండి. మా చేతుల్లో ఏమి ఉంది ? వారిది మెజార్టీ పక్షం . రిప్లయ్ ఇవ్వడం వారికి ఏ మాత్రం ఇష్టం లేదు, అందుకే హౌజ్ అడ్జర్న్ చేసి రికార్డ్స్ చూడమంటున్నారు. ఓ.కే... చూద్దాం .

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : రాజశేఖర్ రెడ్డిగారు చెప్పిన దానితో నేను ఏకీభవిస్తున్నాను. ఏమేమి మాట్లాడారో వినడానికి హౌజ్ అడ్జర్న్ చేసి వారు ఏమి మాట్లాడారో లోపల మాట్లాడుకొందాం . విన్న తరువాత మళ్లీ ఇక్కడకు వచ్చి కూర్చొందాం . పది, పదిహేను నిమిషాలపాటు అడ్జర్న్ చేసుకొంటే ఏమి పరవాలేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, మ ద్వారా గౌరవ సభ్యులందరికీ మనవి చేసేదేమిటంటే ముఖ్యమంత్రిగారు కూడ కరవు గురించి ఏదో ఒక సమాధానం చెప్పలనే ఆలోచనతో వారు బాగా ఎక్సర్‌సైజ్ చేస్తున్నట్లుగా నేను భావిస్తున్నాను. ఇప్పటికే రెండు ప్రధానమైన విషయాలపై టైమ్ వేస్ట్ అయింది. పురుషోత్తమరెడ్డిగారు మహిళల పేరు తీయలేదని చెప్పారు. అయినా సరే తమరు ఒకసారి స్పష్టమైన రూలింగ్ ఇచ్చారు. వారి విజ్ఞతకే వదలి పెడుతున్నామని చెప్పారు. దానికి ఇంత రాద్ధాంతం చేయడం ఏమిటి అధ్యక్షా, అంటే సభను నడిపించుకోవాలనే ఆలోచన వారికి లేదన్నట్లుగా స్పష్టమవుతున్నది.
సా. 4.40

ఎవరైనా సరే ఏ రకమైన బూతు పదాలూ మాట్లాడటానికి ఇక్కడకి రాలేదు. ప్రత్యేకంగా ప్రజల సమస్యల గురించి మాట్లాడటానికి వచ్చాం. వారేదో మాట్లాడారంటున్నారు. వారి విజ్ఞతకు వదలివేయండి. వారే భావంతో అన్నారో దానిని వారికే వదిలివేయండి. దానికి అరుపులెందుకు? తమరిచ్చిన రూలింగుతో నడిపించండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :- అధ్యక్షా, గౌరవ రాజశేఖరరెడ్డి గారు, ముఖ్యమంత్రి గారు ఉన్నారు. అందరం ఉన్నాం. నా అపీల్ ఏమిటంటే, మనం అనేక విషయాల మీద రోజు చర్చిస్తున్నాం. చర్చించేటప్పుడు ప్రభుత్వ పక్షాన నేనున్నాను కనుక చెబుతున్నాను, ప్రభుత్వం తరపున లోపాలున్నట్లయితే మీరు చీల్చి చెండాడటంలో తప్పు లేదు. ప్రతిపక్షాలుగా అది మీ బాధ్యత. దయచేసి, ఈ విషయాలు చర్చించేటప్పుడు అనవసరంగా మహిళలను అవమానపరిచే విధంగా మాట్లాడటం సరైనది కాదు. ఇకముందు మహిళలను అగౌరవ పరిచే విధంగా మాట్లాడకుండా ఉంటే బాగుంటుంది. దయచేసి ఇలాంటివి వచ్చినపుడు ఎక్స్‌పంజ్ చేయకపోతే, ఇది టెలికాస్ట్ అవుతోంది. ప్రజల ముందుకు వెళ్లేక బాగుండదు. మనం సంయమనం పాటించాలి. కాబట్టి దయచేసి, వారు దానిని విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. ఎందుకంటే సమయం వృథా అవుతోంది. వెంటనే తమరు ఒక నిర్ణయం తీసుకుంటే కాలయాపన కాకుండా ఉంటుందని మనవి.

DR. Y.S.RAJASEKHARA REDDY: Hon'ble Deputy Speaker has already given a ruling stating that he would peruse the record and whatever are found not proper would be expunged. మాటిమాటికీ అదే పట్టుకుని కూర్చుంటే ఎట్లా? మీరు ఒక డెసిషన్ ఇచ్చాక కూడా మాట్లాడుతూనే వుంటారా?

శ్రీ పి. అశోకగజపతిరాజు :- అధ్యక్షా, హౌసు జరగాలి. హౌసును జరిపించాలి. ప్రజల సమస్యలు చాలా ఉన్నాయి. మాకు తెలుసు. అయితే, మనలో డీసెన్సీ ఉండాలి. There should be something called self-respect. There are certain sayings which outside are used and heard by everybody. But we do not talk here about what all we hear outside. People select certain phrases keeping certain things in mind. We should not insult others. Particularly gender discrimination is a distasteful thing. Sir, we have to run the House. We are all democratically elected people. Government is responsible to the people through this House. This is what we have been stressing for a long time and we hope that the whole House will cooperate with us.

The best thing would have been the withdrawal of that word by the member himself. If he does not withdraw and if he is adament, there is nothing that we can do except to take a note of it. Everybody will take a note of it. Please run the House, Sir.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- వారిష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇదే రూలింగ్ అయితే నేను ప్రొటెస్టు చేస్తాను. మీరు కంటిన్యూ చేయండి. నన్ను ప్రొటెస్టు చేయనివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- ఇంద్రసేనారెడ్డి గారూ, ప్లీజ్ కోఆపరేట్. కూర్చోండి. అందరి అభిప్రాయాలూ పెద్దలు పురుషోత్తమ రెడ్డి గారు విన్నారు. అందరి అభిప్రాయాల మీద వారు ఏ మాట చెబుతారో విన్నాక నేను డెసిషన్ తీసుకుంటాను. ప్లీజ్ కోఆపరేట్.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- అధ్యక్షా, నేను చెప్పేది ఒకటి, వారు ఊహించుకుంటోంది ఇంకోటి. నేను మహిళల గురించి ఒక్క మాట కూడ అనలేదు.

(అంతరాయం)

నేను డిజిరేలీ ప్రైమ్ మినిస్టర్ అన్నది చెప్పాను. ఒకవేళ కాదంటే రికార్డులు చూడండి. మహిళలను కించపరిచేదిగా ఉంటే మీ ఇష్టం వచ్చినట్లు చేయండి. రెండవది, బికినీ అంటే మహిళలకు కోపం వస్తుంది. షార్ట్స్ అంటే మగవాళ్లకు కోపం వస్తుంది. ప్యాంట్స్, షార్ట్సు వంటి మాటలు ఈ సభలో రాకూడదని అంటారు. ఏదైనా తప్పే. దీన్ని గురించి ఒక రూలింగు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- మీరు కథలు చెబితేనే ఈ ప్రాబ్లెమ్సు వస్తున్నాయి. స్ట్రెయిట్‌గా చెప్పండి సబ్జెక్టు.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- నేను చెప్పింది కాదు డిజిరేలీ ప్రధానమంత్రి చెప్పిందే .

( అంతరాయం)

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మన హౌసులో గాని బయట గాని అనేక విషయాలు మాట్లాడుతూవుంటాం. క్లాసమేట్స్‌తో మాట్లాడిన మాటలు సభలో మాట్లాడం. మన ఏజ్‌గ్రూప్‌తో మాట్లాడిన పదాలు తల్లిదండ్రులతో మాట్లాడం. బుక్స్‌లో, కథల్లో, బయట ప్రింట్ అయినవి చాలా ఉంటాయి. అవి ఇక్కడ కోట్ చేయము. అయినా ఆ పదం విషయంలో, కంటిన్యుటీలో, ధోరణిలో కించపరచే విధంగా ఉంది. అయినా ఈ రకంగా సభలో విత్‌డ్రా చేసుకోనందుకు, సమర్థించుకున్నందుకు మా పార్టీ తరపున నిరసన తెలియజేస్తున్నాను.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- వారి ఇష్టానికి విడిచిపెట్టాను. మీ మాదిరిగా మొండిగా లేను. రెండవది, ఇప్పుడు ఆకలి బాధకు దొంగతనాలు, దోపిడీలు వగైరాలు చేస్తారంటే తప్పా? Is it wrong? దానికింత గొడవ చేస్తారు? ఆకలి ఇప్పుడే కాదు. ఆకలికి గుర్రై ..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :- కన్‌క్లూడ్ చేయండి. గంటలు గంటలు మాట్లాడకండి.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి :- ఇంద్రసేనారెడ్డి గారు 5 సార్లు మాట్లాడేరు. ఎందుకు మాట్లాడించేరు? ఇప్పుడు శ్రీనాథుడు రాసిన పద్యం చదువుతాను.

జొన్న కలి జొన్న అంబలి
జొన్నన్నము జొన్న పిసరు జొన్నలె తప్పన్
సన్నన్నము సున్న సుమీ
పన్నగ పల్నాటనున్న ప్రజలందరకున్.

చెరువులు కట్టేరు. ఉట్టి కథలు చెప్పడం లేదు. గ్రామాలకు ఏమిస్తున్నారు? పశుగ్రాసానికి ఏమిస్తున్నారు?

సా.4 . 50

విత్తనాలు తెచ్చి ఇస్తున్నారు . పశుగ్రాసం ఇవ్వడంలేదు ....... నన్ను మాట్లాడనివ్వరు......ముఖ్యమంత్రిగారు మాట్లాడతారు మాట్లాడండి .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్, కూర్చోండి, నర్సింహులు గారూ . మాట్లాడండి .

శ్రీ ఎం నర్సింహులు ః అధ్యక్షా ......

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః చాలా విచారకరం అధ్యక్షా, మీరు మాట్లాడదలచుకుంటే ఎవరూ అడ్డు పడడంలేదు . దయచేసి కూర్చోండి .

( కాంగ్రెస్‌పార్టీ గౌరవసభ్యుడు డా. జి చిన్నారెడ్డి ఒక పత్రాన్ని గౌ . ముఖ్యమంత్రిగారికి అందజేశారు )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ప్లీజ్, ఆ సబ్జక్టు ఐపోయింది కదా మళ్లీ ఎందుకు తెచ్చారు మీరు ? వేణు గోపాల్ రెడ్డిగారూ, కూర్చోండి . ఇది ఐపోయిన తరువాత కదా మాట్లాడుతారు . కూర్చోండి అందరూ . ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు . సభ్యులు కోపరేట్ చేయాలి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః సభకు హుందాతనం ఉంటుంది . నేరుగా చిన్నారెడ్డిగారు కాగితం, ఏదన్నా వుంటే మీకు పాసాన్ చేస్తే, మీరు మాకు పాసాన్ చేయాలి గానీ సభా సంప్రదాయాలు పాటించకుండా నేరుగా వచ్చి . దీనిని బట్టి చూస్తే ...

డా జి చినా రెడ్డి ః అది తప్పు అంటే ఒప్పుకుంటాము .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః నేను మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను . రెండు రోజులుగా ఇప్పటికీ ఆలస్యం అయింది . డ్రౌట్‌పై సరిగా చర్చ జరగడంలేదు . దీనిపై సీరియస్‌నెస్ లేదనే అభిప్రాయం వస్తున్నది . ఇప్పుడుకూడా డ్రౌట్ తప్పించి అన్నీ మాట్లాడుతున్నాము . డ్రౌట్ గురించి మాట్లాడకుండా ఏదిబడితే అది సర్కాస్టిక్‌గా మాట్లాడారు కాబట్టి నేను తెలుగుదేశం

సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను . ఈ హౌస్‌ద్వారా రాష్ట్రప్రజానీకానికి మనం సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది . డీసెంట్‌గా ఉండాలి . ఏదో గొడవ జరిగి లేనిపోని సమస్యలు సృష్టించుకుంటున్నాము . ఇది మంచిది కాదు . ప్రజలందరూ మనలను వాచ్ చేస్తున్నారు . లైవ్ కూడా పెట్టాము . మనకు ఏమీ బాధ లేదు . నేను సభాధ్యక్షులకే వదిలిపెట్టాను. మీరు ఎక్స్‌పంజ్ చేస్తారో, రికార్డులో పెడతారో మీరే నిర్ణయం తీసుకోండి . దయచేసి కంటిన్యూ చేసి త్వరగా పూర్తి చేయాలని మీద్వారా కోరుతున్నాను .

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : సభ్యులందరూ కూర్చోండి . రమణగారూ కూర్చోండి . ఇంత ఇన్‌డిసిప్లిన్‌గా ఎట్లాగండీ ? అందరూ కోపరేట్ చేయాలి . ముఖ్యమంత్రిగారు మాట్లాడుతుంటే లేచి మాట్లాడుతారు . అపోజిషన్ వారు మాట్లాడుతుంటే లేచి మాట్లాడుతారు . రూలింగ్ ఇచ్చాను . వారు కూడా అసభ్యంగా ఉంటే తీసివేయాలని చెప్పారు . నేను ఆల్‌రడీ ఎక్స్‌పంజ్ చేశాను . చెప్పిన తరువాత కూర్చోవాలి . మాట్లాడవద్దు . సబ్జక్టు కన్‌ఫైన్ చేసి మాట్లాడండి పురుషోత్తమ రెడ్డిగారూ, కరువుపై ఏమి చేయాలనేది ముఖ్యమంత్రిగారు చెబుతారు . ఇంకా క్లారిఫికేషన్ కావాలంటే సమయం తీసుకోండి . చిన్న చిన్న వాటికి సమయం వృధా చేయకుండా వెనుకటి కథలు తిరగదోడకుండా కన్‌ఫైన్ చేసి సూచనలు ఇవ్వండి .

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : ప్రభుత్వం కథలు చెప్పవద్దు అన్నారు . మనకు కావలసింది గడ్డి . అది ఇవ్వడం పోయి విత్తనాలు ఇచ్చి 31 మార్చి వరకు కరంటు తీసివేస్తాము అంటే గడ్డి ఎట్లా పెరుగుతుంది ? దీనిపై ఆలోచించాలి . ప్రతిదానికి నేను ఏదన్నా అంటే దానిపై కోపం అంటే ఎట్లా ? నేను ఎక్కువగా మాట్లాడను . ముఖ్యమంత్రిగారు అన్నారు కాబట్టి నావి వట్టిమాటలు కావు . ప్రపంచం హైదరాబాదుకు వస్తుంది అన్నారు . అందులో ఏమీ సందేహం లేదు .

( అంతరాయం )

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ : మిమ్ములను రెక్వెస్ట్ చేస్తున్నాను . కోపరేట్ చేయండి . మధ్యలో కామెంట్ చేయకుండా వినండి . ప్లీజ్ ............

శ్రీ యు పురుషోత్తమ రెడ్డి : ఇప్పటివరకు మాట్లాడింది అంతా కరువే . ...... లేకపోతే మీరేమి చెబుతారో చెప్పండి . రాసి ఇవ్వండి . చదువుతాను ....... చేసినవి తప్పులు . ప్రపంచం హైదరాబాదుకు వస్తుంది అంటే దేనికి వస్తుంది ? ముఖ్యమంత్రిగారు అన్నది చెబుతున్నాను . ప్రపంచం ఏమిటి, హైదరాబాద్ రావడం ఏమిటి అంటే ........ మాకు కొన్ని విషయాలు తెలుసు . అప్పు తేవడానికి మనం ప్రతివాడి దగ్గరకు వెళతాము . మళ్లీ అటు చూడము . అప్పు వాపసు తీసుకోడానికి వాడు మన చుట్టూ తిరుగుతాడు . ప్రపంచం మొత్తం మీద అప్పులే చేశారు . మాకు కూడా బాధ్యత ఉంది, మాకు కూడా తెలియాలి . మేము కూడా నేర్చుకోవాలి . మనకున్న శక్తి సామర్థ్యాలతో కొన్ని పనులు చేస్తున్నారు . కాదని అనడంలేదు . ఉదయం రాజశేఖర రెడ్డిగారు అన్నారు . మొన్న ముఖ్యమంత్రిగారు కూడా ఒప్పుకున్నారు . అందరూ అనుకుంటున్నారు వాళ్లు పూర్వ స్నేహితులు, ఈ రోజు రాజశేఖర రెడ్డిగారు ఏమన్నారు అంటే, మూడుసార్లు మంత్రిని చేశాను, నాకంటె ఎక్కువ ఆయనకోసం కష్టపడ్డాను అన్నాడు . మంచిదే తప్పులేదు . ఒకరికోసం ఒకరు తోడ్పడడం చాలా చూశాము . స్నేహభావంతో మూడుసార్లు ఆయన త్యాగం చేసినప్పుడు మీరు ఒకసారి చేయండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : ఎవరు ఎవరిని చేశారో పురుషోత్తమ రెడ్డిగారు చూచారు . ఆయనకు కూడా తెలుసు నాకు కూడా తెలుసు . ఎవరయినా సక్సెస్ అయితే ప్రతి ఒక్కరూ మా గొప్ప అని చెబుతారు . ఎవరయినా పనికిరాని వాడు ఉంటే వాడు మాకు తెలియదు, సంబంధం లేదు అంటారు . నేను ఈరోజు పైకి రావడానికి మీరంతా కారణం అనుకుంటే

నాకు సంబంధం లేదు . డ్రౌట్‌తో సంబంధం లేని అనవసరంగా అర్థగంట నుండి చూస్తున్నాము . మీకు కాదు నాకు కాదు రాష్ట్ర ప్రజానీకం ప్రతి ఒక్కరు మన చర్చ చూస్తున్నారు . పురుషోత్తమ రెడ్డిగారూ అనవసరంగా కాలయాపన చేయవద్దు . డెలిబరేట్‌గా కనిపిస్తుంది . ఇదంతా ఎక్కడెక్కడో తిరిగి అసెంబ్లీలో సమాధానం చెప్పవద్దు అని మనసులో ఉంచుకుని తిరిగి తిరిగి వెనక్కు వెళుతున్నారు తప్ప అప్పటికయినా డ్రౌట్ గురించి చెబుతాను అంటే మీకు చాలా అవకాశం ఉంది . మీరు క్రిటిసైజ్ చేస్తారు, వాళ్లు చేయవచ్చు, బయటకూడా చేయవచ్చు . డ్రౌట్‌కు కన్సెంట్ కాకుంటే ప్రజలు అప్రిషియేట్ చేస్తారా ? మీ పెద్దరికాన్ని గౌరవిస్తారా ?

సా.5.00

**( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః సభ్యుల్ని కోపరేట్ చేయమని చెప్పినపుడు దానిని మీరు అర్థం చేసుకోవాలి.

శ్రీ యు.పురుషోత్తమ రెడ్డి ః అధ్యక్షా, నేను మాట్లాడిన దానికంటే ముఖ్యమంత్రి గారు మాట్లాడిన దానిమీద చాలా వేటు వుంటుంది. ఎందుకంటే మేము ఎన్ని చెప్పినా చేయబోయేది వారు. కాబట్టి నేను ముందరే చెప్పాను. ఏదైనా వుంటే మీరు కాంక్రీట్‌గా చెప్పండి, అయ్యేది చెప్పండి. పట్టివి, కాని వాటిని – అది చేసాను, ఇది చేసాను అంటే కాదు. మీరు పెట్టిన డబ్బు కూడా వేస్ట్ అవుతుంది. నేను చాలా సార్లు చెప్పాను. అసెంబ్లీలో కూడా చెప్పాను. కాని వాటిని ఇంతవరకూ చూసిన వాడు లేడు. ఇప్పటికైనా మేము ఏదైనా చెబితే దానిని పట్టించుకోండి, మీకు కీర్తి వస్తుంది. అంతే కాని ఎం.ఎల్.ఎ.లు చెప్పింది నమ్మకుండా ఎవరో చెప్పింది నమ్మితే కష్టం.

మీరు మాకు రు.50 లక్షలు ఇస్తే మీకు ఏమి పోతుంది ? ఎందుకు ఇవ్వరు ?

**( న వ్వు లు )**

నేను ఊరికే చెప్పడం లేదు, నాకేమీ ఇవ్వడం లేదు, నాకేమీ కమీషన్ రాదు. డవలప్‌మెంట్ ఫండ్‌గురించి అడుగుతున్నాను. మీరు కావాలనే మా పవర్స్ అన్నీ తగ్గిస్తున్నారు, ఎం.పి.ల పవర్స్ కూడా గవర్నమెంటే తీసేసుకుంటోంది. మీరు సీరియస్‌గా ఆలోచించండి. ఇప్పటి వరకు మీకు మెజారిటీ వుంది, అందరూ లైక్ చేస్తున్నారు. దానిని అంతటితోనే వుండనీయండి, దానిని దాటనీయకండి దయచేసి.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు ః అధ్యక్షా, రెండు రోజుల నుంచీ మనకు కరువు మీద చర్చ జరిగింది. కరువు చర్చ సారాంశం చూసుకుంటే, .....

**( శ్రీ జి.గడ్డెన్నచే అంతరాయం )**

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ ః ముందు రిప్లయ్ చెప్పనివ్వండి, తరువాత ఫస్ట్ మీకే ఇస్తాను.

శ్రీ పి.అశోక్ గజపతిరాజు ః అధ్యక్షా, నన్ను రిప్లయ్ కోసమనే పిలిచారా ? Sir, I am wondering as if I am replying to a debate or not ? It is difficult to reply to this type of debate. చాలా సీరియస్ డ్రౌట్ మన రాష్ట్రంలో వుంది. చాలా మంది సభ్యులు ఆ విషయం గ్రహించి దగ్గర దగ్గర 40 సంవత్సరాల నుంచీ ఇటువంటి కరువు మనకు లేదనే విషయం

కూడా చెప్పారు. Sir, that is correct. అధ్యక్షా, 40 సంవత్సరాల క్రితం వున్న పరిస్థితులకూ, ఈనాడు మనం ఎదుర్కొంటున్న పరిస్థితులకూ చాలా తేడా వుంది. వర్షపు నీరు మనకు ప్రకృతి నుంచి వస్తుంది. మనకు వచ్చే నీటిలో 41 శాతం ఎవాపరేషన్ అండ్ ఎవాపో-ట్రాన్స్‌పోర్టేషన్ లాసెస్ వుంటాయి. 40 శాతం సర్‌ఫేస్ రన్ ఆఫ్‌లో లాస్ వుంటుంది. సాయిల్ మాయిస్చర్ 10 శాతం వుంటుంది.

మనకు ప్రకృతి నుంచి లభ్యమయ్యే నీటిలో దాదాపు 9 శాతం నీటిని మారుస్తూ వుంటాము. 40 సంవత్సరాల క్రితం మనకు వర్షపునీరు ఎక్స్‌ప్లాయ్‌టేషన్ చాలా తక్కువగా వుండేది. అప్పటి నుంచి ఇప్పటి దాకా మనం చాలా ఇరిగేషన్ ప్రాజక్ట్స్ కట్టుకుంటూ సర్ఫేస్ వాటర్‌ను మనం వినియోగించుకోవడం ప్రారంభించాము. అండర్ గ్రౌండ్ వాటర్‌ను కూడా మనం వినియోగించుకోవడం ప్రారంభించాము. మన రాష్ట్రంలోనే త్రాగే మంచి నీరు చూస్తే, పబ్లిక్ ట్యూబ్‌వెల్స్, బోర్‌వెల్స్ 3 లక్షల వరకూ దగ్గర దగ్గర పంచాయతీవి కాని, పురపాలక సంఘాలవి కాని మనకు కనిపిస్తూ వున్నాయి. దగ్గర దగ్గర 38000 ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయ్ స్కీమ్స్ గ్రౌండ్ వాటర్‌పై మన రాష్ట్రంలోనే వున్నాయి.

అట్లాగే రైతులకు సంబంధించినవి 22, 23 లక్షల మధ్యన బోర్‌వెల్స్ వున్నాయి. ఇల్లీగల్ బోర్‌వెల్స్ ఎన్ని వున్నాయో లెక్కే లేదు. డొమెస్టిక్ బోర్‌వెల్స్ ఎన్ని వున్నాయో లెక్కే లేదు. సంవత్సర సంవత్సరానికీ మన ఎక్స్‌ప్లాయ్‌టేషన్ ఒక ప్రక్క పెరిగి రీ-ఛార్జింగ్ కూడా ఎక్కువై, మనకు .. we are going deeper and deeper. ఎంత డీప్‌గా వెళుతున్నామో, అంతగా ఇంప్యూరిటీస్ కూడా వాటర్‌లో రావడం, ఫ్లోరైడ్ కంటెంట్స్ వంటి కంటెంట్స్ కూడా పెరగడం కూడా మనం చూస్తూ వున్నాము, మనం అనుభవిస్తూ వున్నాము. ఈవాళ ప్రొద్దున్న హిందూ పేపర్‌లో .. the quality of water in India is among the worst. ..అని వారు చెప్పడం జరిగింది. ఉన్న వాటర్ కూడా మంచి క్వాలిటీది కాదని వారు ఒకటి కోట్ చేసారు. Water professionals needs a better understanding of the proper socio-economic and political context. Politicians deemed to be better informed about water related issues. Water will continue to be an area of political rhetoric and lofty promises, instead of sincere actions that were needed. In a way it is correct that the area under cultivation... గణనీయంగా తగ్గిపోయింది.

( మేడమ్ స్పీకర్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

ఇంతకు ముందర కరువులో హెచ్చుగా మనకు మైనర్ ఇరిగేషన్ సోర్సెస్ అఫెక్ట్ అవుతూ వుండేవి. ఈ సంవత్సరం మైనర్ ఇరిగేషన్ సోర్సెస్‌తోపాటు మనకు మధ్య, భారీ తరహా ఇరిగేషన్ సోర్సెస్ కూడా అఫెక్ట్ అయి వున్నాయి. కృష్ణా డెల్టాలో సెకండ్ క్రాపే లేదు. కోస్టల్ బెల్ట్‌కు వెళితే ఎంతవరకూ ప్రమాదం పెరిగిందంటే ఈ ఇన్ డిస్క్రిమినేట్ వాటర్ డ్రాయల్స్ వల్ల ల్యాండ్ మాస్ నుంచి సముద్రం వరకూ నార్మల్ డిస్‌ఛార్జ్ అయి, సబ్ సాయిల్ క్రింద డిస్‌ఛార్జ్ అయ్యే వాటర్ కూడా డిస్‌ఛార్జ్ కాకుండా సముద్రపు నీరు ల్యాండ్ మాస్‌లోకి రావడం జరుగుతోంది. ఒక తీపి నీటి బావి వుంటే, కొన్ని సంవత్సరాల తరువాత అది ఉప్పు నీటి బావి అవుతుంది, త్రాగడానికి పనికి రాకుండా పోతుంది. అంతే కాకుండా కొన్ని సంవత్సరాలు ఇలాగే కొనసాగితే వ్యవసాయానికి కూడా ఆ నీరు పనికిరాకుండా పోతుందనేది మనం గమనంలో వుంచుకోవాలి. ఈ సంవత్సరం మనం చూస్తే, అనంతపురం జిల్లాలో చిన్న కొత్తపల్లి గ్రామంలో 8 రెయినీ డేస్ వున్నాయి. మనకు సంవత్సరంలో 365 రోజులూ నీరు అవసరమవుతుంది. త్రాగునీరు, సాగునీరు, ఇతర యాక్టివిటీస్‌కు అవసర పడుతుంది. మహబూబ్‌నగర్ జిల్లాలోని నవాబు పేట దగ్గర 11 రెయినీ డేస్ నమోదయ్యాయి. ఇలా చాలా తక్కువ రెయినీ డేస్, చాలా తక్కువ చోట్ల వున్నాయి. విశాఖపట్నం దగ్గర ముంచంగిపట్టులో 67 రోజులు వర్షం పడింది.

సా.5.10

This is a rare thing.  మనకు వచ్చే నీటిని మనం ఎలా సద్వినియోగంచేయాలని మనం 365 రోజులు వినియోగానికి ఎలా ఉంచుకోవాలనేది దీనికి ఒక స్ట్రాటర్జీని డెవలప్ చేయాలి.  మనం కొన్ని స్ట్రాటర్జీని ఇటీవల చేయగలిగాము.  కాని దురదృష్టవశాత్తు ఈ శాసనసభలో దానికి కూడా విమర్శలు విపరీతంగా కురిపించడం జరిగింది.  నీరు మీరు క్రింద మనం  -- In six phases, we have been able to generate a volume of 10,979.46 lakh cubic metres by spending Rs.1680, 61,35,000. అయితే ఇది వృధా ఖర్చని చాలా మంది ప్రతి పక్షంలో చెప్పడం నాకుబాధ కలిగింది.  ఇక్కడ ఏమన్నారంటే డబ్బు ఇంకిపోయింది. ఏదో ప్రజా ధనాన్ని వృధా చేశామని చిత్రీకరించడం జరిగింది.   The water conservation is a major issue. How to conserve this water?  The surface water is one issue and the ground water is another issue. We have also enacted a law here viz., Water, Land and Trees Act. The idea behind it is to conserve water.  భూమి ఒక బ్యాంక్ లాంటిది.  బాంక్ బ్యాలెన్స్ ఉంటే చెక్ ఇస్తే ఎలా డబ్బు వస్తుందో, మనం భూమిలో నీరు దాచితే మన అవసరాలకు అది పనికి వస్తుంది.  బ్యాలెన్స్ లేకుండా మనం తీయడానికి ప్రయత్నిస్తే మనకు నీరు రాదు.  ఎన్ని బోర్‌వెల్స్ త్రవ్వినా, ఈ నాడు ఒక్క బోర్‌వెల్‌లో కూడా నీరు వస్తుందనే నమ్మకం మనకు లేదు.  చాలాచోట్ల బోర్‌వెల్స్ ఎండిపోవడం మనం చూస్తున్నాము.  To conserve this water also ground water monitoring system పెట్టి ఒక సినెరియా చేయడం జరిగింది.   Observation wells in non-command areas 1582, observation wells in command areas 1404, Physiometers 1017, Physiometers AWLRs 888.  ఇంకా ఇది చాలదని -- Additional Physiometers proposed for construction 148. Total rural water supply observation bore-wells at panchayat level 21000.అని మన రాష్ట్రంలో నియమించి రెగ్యులర్‌గా పిరియాడికల్‌గా డాటా తీసుకువస్తున్నాము.  ఇంతకుముందు రెండు, మూడు సంవత్సరాల క్రింద డాటా లేకపోయింది.  ఇప్పుడు టోటల్ రివర్ బేసిన్స్ 1157 ఉంటే దానిలో ఓవర్ ఎక్స్‌ప్లాయిటెడ్ బేసిన్స్ 118  స్క్వేర్ కిలోమీటర్స్ 20,848 Percentage to total area--9  క్రిటికల్ 79 బేసిన్స్ వర్కింగ్ 569,సెమి క్రిటికల్ 188 బేసిన్స్, 34,732 స్క్వేర్ కిలోమీటర్స్  Percentage to total area--6.  అయితే మన అదృష్టం ఏమిటంటే సేఫ్ ఏరియా కూడా ఉంది.  772 బేసిన్స్ కవరింగ్ 1,57,533 స్క్వేర్ కిలో మీటర్స్  -- 70% of the state is still safe. If we don't act now, we might lose this forever.  మన స్వాతంత్ర్యం అనంతరం మన ఇకలాజికల్ బ్యాలెన్సెస్ ఉండాలనే ప్రయత్నం చాలా లోపించింది.  There is nothing wrong with the irrigation schemes.  ఆ స్కీమ్స్ చాలా అవసరం.  మన ఇకాలజిని నెగ్లెక్ట్ చేస్తే మనకు చాలా సమస్యలు ఉత్పన్నం అవుతాయి.  This is what exactly happened in our state and we are facing very big problem. This Government has concentrated even on the restoration of forests. The survey of the forest department tells us that 94000 square kilometres of forest has increased. This is the good part but there is lot more work to be done. There is a report under preparation now, which talks about a total forest cover going up further by 400 odd kilometres. Since the formation of Andhra Pradesh untill recent years, we have been losing the forest cover on an alarming rate. For the first time, due to the efforts of this Government on the one side and due to the support from the people on the other side and also due to the efforts put in by the Vanasamrakshna Samithies the forest cover in Andhra Pradesh is going up. We are hopeful that in a few years now the ecological balances could be restored, our ground water charging would become more meaningful and drought can become a thing of the past. But this needs lot o□Åf work, it cannot stop with wishful thinking. We have to face droughts till we are able to achieve this. And as long as we have droughts there□s going to be an impact on agriculture, on drinking water, on animal husbandry and more especially there will be employment loss.  గతంలో  జరిగిన ఎక్స్‌పీరియన్సెస్ చూసినట్లయితే, కరువు సమస్యలు, అప్పుడు ధరలు అన్నీ కూడా పెరిగాయి.      So□ keeping all these points in view, we had issued a government order and I had enclosed it along with the note that was circulated to the Hon'ble Members. It contained the types of strategies we have to have in the rural areas, the types of strategies we would like to take up in the urban areasఎంతో మంది సలహాలు ఇచ్చారు.  నాకు సంతోషం కలిగింది. ఏమిటంటే ఆ జి.వోలో ఈ మార్పు తీసుకురావాలని ఒక్క  సజెషన్ కూడా  ఈ రెండు రోజుల నుండి మనకు రాలేదు.  కాబట్టి This government order is well thought of government order, which does not warrant criticism. ఈ హౌజ్ తన ప్రవర్తనవల్ల రుజువు చేసిందని నేను అనుకుంటున్నాను.  I am presuming that because I am here to reply. Therefore, I feel that this has been a job well done and we would like to congratulate all those who have

helped in bringing out this order. అసలు రూరల్ ఏరియాస్‌లో వర్క్స్ ప్రారంభం కాలేదని అన్నప్పుడు మనందరికి తెలుసు. మొన్న ఒక క్వశ్చన్ వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఏమేమి సహాయం ఇచ్చింది ఈ కరువు గురించి అనేది తమరు పోస్ట్‌పోన్ చేశారు. అది మళ్లీ వస్తుంది. Five lakh MTs of rice has been given to the state. డైనమిక్ డాటా అనేది మారుతూ ఉంటుంది.

సా.5.20

One crore sixty five lakh twenty thousand and eleven man days have been achieved as on the evening of 03-03-2003 with the cumulative expenditure of Rs.18, 360-82 lakhs. It is not that as if works are not been done. The administrative sanctions have already been given for 45036 works, out of which 45027 works have been grounded and 13623 works have been completed. In fact, 51.85% of the food grains have already been utilised. ఈ report systems ని కూడా మనం స్ట్రెంథెన్ చేయడం జరిగింది. అది స్ట్రెంథెన్ చేయకపోతే ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. మంచి జరిగితే మంచి జరగవచ్చు. లేకపోతే, పరమానందయ్య శిష్యుల్లాగా వెళ్లవచ్చు. పరమానందయ్య శిష్యుల్లాగా వెళ్లడం మాకు ఇష్టం లేదు. కానీ, we have strengthened these things. The Government has to perform. We are accountable and we know that the Government is accountable and we will see that it is accountable. అయితే, కొన్ని విషయాలపైన బాధ కలుగుతోంది. ఈ కరువుకి సంబంధించిన చర్చలో చాలా మంది ముఖ్యమంత్రి గారిపై పర్సనల్ పరేడ్ -- I do not know why it is being done. కొందరు ఎంతవరకు వెళ్లారంటే, నెల్లూరు నుండి రాజ్యలక్ష్మి గారు హెలిక్యాప్టర్‌లో ముఖ్యమంత్రి గారు తిరుగుతున్నారని, వారు తిరగవద్దని చెప్పారు. నాకు ఆశ్చర్యం కలుగుతోంది. The criticism can be very sharp but there should be a method of criticism and we have to see as to what are we criticizing. What are we honouring? కొన్ని సంవత్సరాల క్రితం నేను పత్రికల్లో చదివాను. నెల్లూరు జిల్లాకి ఇందిరాగాంధీ గారు వస్తున్నారని తెలిసి ఆవిడను గౌరవించడానికి ఒక కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడానికి గాను కాంగ్రెస్ పెద్దలు చాలా మంది వెళ్లారు. ఫోటోలు కూడా వచ్చాయి. ఇందిరాగాంధీ గార్ని ఆ విధంగా గౌరవించారు. కాంస్య విగ్రహం కరిగిపోయింది. వారికి ఎలాంటి గౌరవం, వారి సొంత నాయకులపై అట్లా ప్రదర్శిస్తే, మా పైన ఆగ్రహాలు ఇట్లా ప్రదర్శిస్తారు.

DR. Y.S. RAJASEKHARA REDDY: It has got no relevance to the reply. మంత్రి గారు మరొకర్ని తప్పు పడుతూ, తాను ఈ విధంగా మాట్లాడి తానెందుకు తప్పు చేయాలి. It is a small submission.

SRI P. ASHOK GAJAPATHI RAJU: O.k., I also agree that these statues have nothing to do with the drought and most of the talk here had very little to do with the drought. The first speaker Diwakar Reddy ఒక విషయం అన్నారు. మా వారిపైన తీసుకు పోయి, I am not the first speaker of the congress and last ranking speaker గా ఈ డిబేట్‌లో మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చారు. అంటే ఏమి అర్థం చేసుకోవాలి డ్రౌట్ పైన ఎంత ఇంట్రస్ట్ ఉందో అర్థమౌతోంది.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, ఏమిటండి ఇది.

SRI P. ASHOK GAJAPTHI RAJU: The Leader of the Opposition has made a request and it is my duty to honour it. ఎలక్ట్రిసిటీ విషయంలో బలవంతంగా బకాయిలు వసూలు చేస్తున్నట్లు చెప్పారు. కొన్ని రోజుల క్రితమే మంత్రి సుబ్బరాయుడు గారు సమాధానం చెపుతూ ఎన్ని కోట్ల నుండి ఎన్ని కోట్ల రూపాయలు కలక్షన్ తగ్గింది, డిసెంబరు, జనవరిల్లో లెఖ్ఖలు ఇచ్చారు. దానిని బట్టిచూస్తే బలవంతు వసూళ్లు జరిగినట్లు కనిపించడం లేదు. ఎవరైతే కట్టగలుగుతారో వారి వద్ద నుండి వసూలు చేయడం జరిగింది. బలవంతపు వసూళ్లు చేస్తే గత సంవత్సరం కంటే ఎక్కువ సొమ్ము ఉండాలి కదా. లేదే. 'క్రాప్ ఇన్స్యూరెన్స్‌లో' కొన్ని సమస్యలు ఉన్న మాట వాస్తవం. During khariff, 2001 the Government has

compensated 14,334 farmers and they were paid an amount of Rs.87.23 crores. In Rabi 2001-2002 as many as 14,833 farmers were compensated and the compensation paid was Rs.1.16 crores. In khariff 2002 the estimated provisional compensation is about Rs.3300 crores. We know that those who have taken loans are compulsorily ensured and the rest had to apply for the insurance.

The loans disbursed during khariff 2002 have been Rs.4043.62 crores in the state. Every body knows that we have declared 1041 mandals and till now "Annavari Certificates" have been issued for 531 mandals. The crop loans that have been converted are Rs.311.96 crores. There is lot more work to be done in the future అని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. రైతులు ఒకప్రక్క తీవ్రమైన ఇబ్బందులకు గురౌతున్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని సహాయం కోరాము. ఆ ఫిగర్స్ కూడా చాలా మంది గౌరవ సభ్యులు ఇక్కడ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మనకు ఇచ్చిన సహాయం కూడా ఉంది. 5 lakh MTs of rice and Rs.13.72 crores for agriculture input subsidy ఇంత వరకు ఫార్మర్స్‌కి ఇచ్చారు. We are hopeful that we will get more assistance from them. The State Government itself has released Rs.341.55 crores from the calamity relief fund. The Government has opened 509 seed distribution outlets in the agriculture marketing committees and other centres. 8.07 lakh hectares is covered under seed subsidy and 1,82, 648 quintals of seed has been distributed. ఇప్పటికే 364 habitations have been provided with water by transportation as against sixteen habitations during the last year. We are afraid that this figure may go up in the near future to about five thousand habitations. కరువు తీవ్రత ఆ స్థాయిలో ఉంది. 4573 new bore-wells have been drilled, 3147 defunct PWS schemes have been restored and 7437 bore-wells have been flushed out.

సా.5.30

1680 localities are supplied with water with the extension of pipe lines. 3056 Protected Water schemes have been taken up for augmentation. Out of 18,193 works sanctioned, 15865 works have been completed. 258 private bore wells have already been requisitioned under the A.P. Water, Air, Land and Tree Act. In the Urban sector, 533 works are completed out of 732 works taken up in 77 Municipalities. We still have nine critical Municipalities which are facing severe drinking water problem.

Animal Husbandry is very important sector. Rs.20.00 crores have been released towards seed and fodder supply. 3613 M.tons of fodder seed was distributed in the State. 3.00 lakh farmers have received the seed. 2.I29 lakh acres are covered under the programme. 17,351 acres have been covered under Community Fodder plot.

particularly in Anantapur and Chittoor district లలో వాటర్, ట్రాక్టర్స్ సేద్యం చేయడానికి, 7,800 ఎకరాలకు డిస్ట్రిబ్యూట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. to the farmers on 50 % subsidy. గుంటూరులో కొందరు రైతులు 13 మిలియన్ టన్స్ స్ట్రా కొని అనంతపురానికి పంపించడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 287 M. tons of paddy straw has been purchased from East and West Godavari districts and also transported to Anantapur district. Water tubs దీనిని కూడా వ్యంగ్యంగా చాలా మంది చిత్రీకరించారు.

(అంతరాయం )

అయితే, 8,849 క్యాటిల్ ను మనం రాష్ట్రంలో కాపాడాలని తలపెట్టడం జరిగింది. 583 పూర్తి చేయడం జరిగింది. Works grounded 46,000 . ఎవరు ఎంత చెప్పినా Price Monitoring of Essential commodities చాలా ముఖ్యమైంది. కరువు తీవ్రంగా వున్న ప్రాంతాలలో ఈ ధరలు విపరీతంగా పెరిగే అవకాశం వుంటుంది. అది ప్రజలకు ఇబ్బందికలిగిస్తుంది.Price monitoring of rice, edible oils, dals, chillies, tamarind, onions is being done every day. అందువల్ల రాష్ట్ర వ్యాప్తంగా ప్రైసెస్ ను 102 సెంటర్స్ నుంచి ఇన్ఫర్మేషన్ కలెక్ట్ చేస్తున్నాము. అందుకుగాను ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ విధంగా ధరలను స్టెబిలైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. Prices stablise చేయడానికి ఏ

విధంగా చర్యలు తీసుకోవాలో వాటిని సమయానుగుణంగా తీసుకోవడం జరుగుతోంది. ఐతే ఈ కరువు జన్మ భూమి నిమిత్తం జి.ఓను ఇచ్చాము. అది ఇక్కడ మీ అందరికీ ఇవ్వడం జరిగింది. They are expected to complete their report by today - 06-03-2003. As on 4th they have completed 16,862 Gram Panchayats. I think that they would today be completing the whole thing. Report may come in the late night today or by tomorrow morning. We will have a clear picture as to the necessities in each village and their contingency plans which have been prepared and explained to the villagers. We will be having the benefit of those plans. So, we will have the list of all the job seekers in every Gram Panchayat and plan how to meet that demand and generate employment as per the guidelines. This information will be available to us. We are at it. Our Government has been a very pro-active Government.

Earlier we have the statistics of rainfall. That has been improved. Now on Ground water levels also we are having statistics. There is a disturbing trend in Andhra Pradesh as a whole. The fluctuation from February last year to February this year is minus 3.12 Meters. ఒక్క సంవత్సరంలోనే ఈ విధంగా వాటర్ లెవెల్ పడిపోతే రైతులు చాలా ఇబ్బందులకు గురి అవుతారు కాబట్టి ఈ వాటర్ హార్వెస్ట్ చేయడంలో మనం పెంచవలసి వుంటుందని, పెంచితేనే మనకు భవిష్యత్తు వుంటుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు చెప్పిన చాలా పాయింట్స్ నేను నోట్ చేసుకున్నాను. వారు చెప్పిన దానికి స్పందించవలసిందిగా వారు చెప్పడం జరిగింది. I have agreed with that. These are political battles which can best be settled at the time of election. మన ప్రథమ ఉద్దేశ్యం ప్రజల సమస్యలను తీర్చడమే. I think I have been reasonably able to explain these problems. ప్రజల సమస్యలను తీర్చడమే మా ప్రథమ, ముఖ్య ఉద్దేశ్యం కాబట్టి వాటిని పరిష్కరించేందుకు తగు విధంగా కృషి చేయడం జరుగుతుందని గౌరవ ప్రతిపక్ష నాయకులకు తెలియజేస్తున్నాను. cutting across the State మీరు లేనివి మాట్లాడితే మాకు ఇబ్బందిగా వుంటుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి అన్ని రాజకీయ పార్టీల వారు, అన్ని ప్రాజెక్టుల గురించి మాట్లాడారు. While there is a need to step that up, there is also a need to step up the ground water levels also. సృష్టిలో వచ్చిన నీటిని సద్వినియోగం చేయమని , పూర్తిగా వినియోగించుకోమని అంటున్నారు. అయితే ఇరిగేషన్ డిమాండ్స్‌లో ఆ ప్రాజెక్టుల గురించి I think my colleague will be able to satisfy them. As far as we are in the State of Andhra Pradesh concerned, priority has been given to Irrigation which it never had in the past. The Budget document itself is reflecting that. So, the Hon'ble Members make note of it. I think all the members who are participating in this marathon debate for two days. I take your suggestions constructively and we will address them.

Thank you.

సా.5.40

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మంత్రిగారు కొన్ని వివరాలు చెప్పారు. ఇప్పుడు సభ్యులందరూ మాట్లాడనప్పటికి 45 సంవత్సరాలలో ఇంత పెద్ద కరువు ఎప్పుడు రాలేదు. ఆ విధంగా 1960 నుంచి మన దగ్గర రెయినఫాల్ ఫిగర్సు ఉన్నాయి. 45 సంవత్సరాలలో ఎప్పుడురాలేదని మనం అనుకున్నప్పుడు ఇది వాస్తవం . ఈ సంవత్సరం చూస్తే నాగార్జునసాగర్, శ్రీశైలం, తుంగభద్ర, సింగూర్, నిజామ్‌సాగర్, సోమశిల, కందలేరు ఒక ప్రాజెక్టు అని కాదు అన్నీ ప్రాజెక్ట్సులో ఎక్కడా నీళ్లు లేవు. ఎక్కడ కూడా మనం నీరు ఇచ్చే పరిస్థితిలో లేము. 83 మీడియం ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, 10,713 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్సు, అదే మాదిరిగా పంచాయితీరాజ్ చెరువులు అన్నీ పూర్తిగా ఎండిపోయాయి కనీసం పశువులకు కూడా నీరు ఇచ్చే పరిస్థితిలో లేము. మామూలుగా అయితే ఎండా కాలం వచ్చినప్పుడు కొద్దిగా పశువులకు నీళ్లు వుండేవి ఆ విధంగా అదుకొనే వాళ్లం . అది కూడా పూర్తిగా దెబ్బతినింది. ఈ రోజు వ్యవసాయ కూలీల గురించి చెప్పవలసిన పనిలేదు. ఇప్పటికే 10,479 బోర్సు ఎండిపోయాయి ఇంకా 5 వేల హ్యాబిటేషన్సులో రాబోయే రోజుల్లో ట్రాన్సుపోర్టేషన్ ఆఫ్ వాటర్ చేయవలసిన అవసరం వుంటుంది. ఇది ఇంకా పెరిగే అవకాశం కూడా వుంది. అదే విధంగా 77 మున్సిపాలిటీస్‌లో త్రాగునీటి సమస్య భయంకరంగా

వుంది . 1960-61 నుంచి మొత్తం ఇప్పటివరకు 32 శాతం రెయిన్‌ఫాల్ తక్కువ పడిన సంవత్సరం ఇది ఒక్క సంవత్సరమే. దాని తరువాత చూస్తే 1965-66లో 23 శాతం, 71-72లో 22 శాతం వర్షం పడింది. దాని కంటేకూడా మ్యాగ్జిమమ్ డిఫిసెట్ రెయిన్‌ఫాల్ ఈ సంవత్సరమే వచ్చింది. మొత్తం క్రాపు ఏరియాచూస్తే ఖరీఫ్ క్రాప్ మన దగ్గర ఫిగర్సు ఉన్నాయి ఇంకా రబీ రాలేదు ఫైనలైజ్ చేసుకోవాలి. 11.77 శాతం పంటలే పెట్టలేదు పంట పెట్టిన కూడా పూర్తిగా పోయాయి. ఇంకొక ప్రక్క ఫుడ్ గ్రెయిన్ ప్రొడక్షన్ చూస్తే 21 శాతం ఒక్క ఖరీఫ్‌లోనే షార్టుఫాల్ వచ్చింది. ఫుడ్ ప్రొడక్షన్ 21 శాతం ఎబ్‌నార్మల్ డిఫిసెట్ వచ్చింది. ఇందులోకూడా ప్యాడీ పూర్తిగా దెబ్బ తిన్నది. ప్యాడీ అయితే కంటెన్‌జన్సీ ప్లాన్ క్రింద కొంతవరకు వచ్చింది. నేను కూడా ఫిగర్సు అన్నీ క్యాలిక్యులేట్ చేసుకున్నప్పుడు 1960-61 నుంచి 2002-03 ఫిబ్రవరి వరకు 1000 మి.మి. కంటే తరువాత కొన్ని సంవత్సరాలు ఇక్కడ పడింది. ఆ విధంగా చూస్తే 1962-63లో 1066 మి.మి. 1975-76లో 1063 మి.మి. 1977-78 1002 మి.మి., 1983-84లో 1133 మి.మి., 1985-86లో 1085 మి.మి.1996-97లో 1016 మి.మి, 1998 -99లో 1055 మి.మి. వర్షం పడింది. కంటిన్యూగా మీరు ఒకసారి చూస్తే రెయిన్‌ఫాల్ మేజర్ డివియేషన్ ఎరాటిక్‌గా పడతావుంది. 45 సంవత్సరాలలో 25 సంవత్సరాలు కరువు ఫేస్ చేశాము. 25 సంవత్సరాలలో 12 సంవత్సరాలు కరువు వచ్చింది. ఈ 5 సంవత్సరాలలో 3 సంవత్సరాలు కరువు వస్తావుంది. ఇంకొక ప్రక్కన చూస్తే అగ్రికల్చర్ కనక్షన్సు విపరీతంగా పెంచుకున్నాము. అందరు సభ్యులు ఇక్కడ సభలో ఉన్నారు. నేను 20, 25 సంవత్సరాల వయస్సులో విలేజిలో ఉన్నప్పుడు ఎక్కడ చూసిన నీరు పుష్కలంగా ఉండేది, వాగులు అన్నీ కూడా బ్రహ్మాండంగా పారేటివి, అందరి ఊర్లలో కూడా బోర్లు లేదా లిఫ్టు ఇరిగేషన్ ఉండేది. మా సైడ్ అయితే మోటార్లు పెట్టి కపిళ్లు పెట్టి అక్కడ నుంచి నీళ్లు తోడే వాళ్లు. ఆ విధంగా చూస్తే స్ప్రింగ్ చానల్సు కొన్ని కొన్ని ప్రాంతాలలో అయితే చాలా పాప్యులర్‌గా స్ప్రింగ్‌చానల్సు అన్నీ, ఊటకాలువలు అన్నీ చాలా బాగుండేవి. ఊట కాలవులకు నీళ్లు వస్తే పట్టుకొనే వాళ్లం .ఇలాంటి పరిస్థితులలో పూర్తిగా మొత్తం చెరువు ఆపుకుంటున్నాము, దానికి పెద్ద ఇది చేస్తున్నారు. ఈ రోజు కాలువులు అన్నీ పూడ్చి వేశారు. వాటర్ కన్జర్వేషన్ వుంది దీనిని పూర్తిగా మర్చిపోయాము. ఆ విధంగా 1960-61లో 17,968 పంపు సెట్సు వుంటే 1971-72లో 2,12,204 పంపు సెట్సు , 1980-81లో 4,43,595 పంపు సెట్సు, 1990-91లో 11,93,363 పంపు సెట్సు, 1991-92లో12,73,392 పంపు సెట్సు, 2000-01లో 19,39,573 పంపు సెట్సు, ఇప్పటికి 22,42,275 పంపు సెట్సు ఇవి కాకుండా ఇల్లీగల్ కనక్షన్సు ఉండే పరిస్థితి వుంది. అదే మాదిరిగా జనాభా ఒకసారిచూస్తే 1960-61లో 3 కోట్ల 60 లక్షల మంది జనాభా, 1971-72లో 4 కోట్ల 35 లక్షల మంది, 1980-81 5కోట్ల 35 లక్షల మంది, 1991-92లో 6 కోట్ల 65 లక్షల మంది, 2001-02లో 7 కోట్ల 60 లక్షల మంది అంటే మోర్ ద్యాన్ డబుల్ అయ్యాము. ఇది ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. మనందరం కూడా సభా సమయాన్ని ప్రాపర్‌గా ఉపయోగించుకొంటే ప్రజలు హర్షిస్తారు. అట్లా కాకుండా బురద చల్లే కార్యక్రమం మనం చేస్తే తప్పకుండా ప్రజలకు మన మీద గౌరవం పోతుంది. ఈ వాస్తవాలు అన్నీ మనం చూసినప్పుడు ఒక ప్రక్క జనాభా పెరుగుతుంది. జనభా పెరిగే కొద్దీ అవసరాలు కూడా పెరుగుతున్నాయి. కొన్ని కొన్ని ప్రాంతాలు మనం చూస్తున్నాము. నీటి వినియోగం కూడా విపరీతంగా పెంచుకుంటూ నీటిని దుర్వినియోగం చేస్తున్నాము. వాటర్ కన్జర్వేషన్ ఎక్కడ పెరగడం లేదు. ఇటీవల కాలంలో 4.93 మీటర్లు ఒకప్పుడు వుంటే ఓవర్‌ఆల్‌గా 3,4 మీటర్లు ఉంటే ఈ రోజు 12 మీటర్లకు వెళ్లిపోయింది. గ్రౌండ్ వాటరు కూడా చాలా లోతుకు వెళ్లిపోయాము. ఆ విధంగా అనేక సమస్యలు వచ్చాయని మీకు తెలియచేసుకుంటున్నాను. భూగర్భ జలాలు పడిపోతున్నాయి చాలా సమస్యలు వస్తున్నాయి. మన రాష్ట్రంలోనే కాకుండా ఈ సంవత్సరం 15 రాష్ట్రాలలో కరువు చాలా తీవ్రంగా వుంది. రాజస్థాన్ ముఖ్యమంత్రిగారు కరువు చాలా భయంకరంగా ఉన్నదని మేము హ్యాండల్ చేయలేమంటూ అందరికి లెటర్సు రాసె పరిస్థితికి వచ్చారు. మనం పేపర్లో కూడా చూశాము. కరువు దేశం అంతా వచ్చే పరిస్థితికి వచ్చింది. కరువువల్ల వ్యవసాయం పూర్తిగా దెబ్బతింది. ఫారెస్టరీ , ఎనర్జీ, టూరిజం అన్ని రంగాలలో కూడా క్యాన్సర్ మాదిరిగా తయారై స్లో పాయిజన్ మాదిరిగా ఒక రంగమే కాకుండా అన్ని రంగాలు పూర్తిగా దెబ్బతిని ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం అవుతోంది. సైక్లోన్, ఫ్లడ్సు వస్తే ఒక వారం పది రోజులు బాధపడతాము. తరువాత అయినా మనం రికవరీ అవుతాము. కరువు వల్ల మనుష్యులను మనం చూస్తున్నాము తిండి, నీరు లేకుండా పశువులకు గడ్డి లేకుండా అంతా చాలా అవస్తపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో వాళ్లకి బాధకరమైన పరిస్థితి ఆ విధంగా చాలా అవస్థ

పడుతున్నామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ యొక్క కరువు ఈ మాదిరిగా ఎందుకు వచ్చింది. పాపులేషన్ విపరీతంగా పెరగడం, అర్బనైజేషన్ విపరీతంగా రావడం, డెమోగ్రఫీ క్వార్టర్సు మారడం, టెక్నాలజీ విపరీతంగా ఉపయోగించి కొంతవరకు పొల్యూషన్ రావడం, వాటర్ యూజ్‌ట్రెండ్సు కూడా మారాయి. సోషల్ బిహేవియవర్ మారి ఇవి అన్నీ రావడం జరిగిందని మీకు తెలియచేసుకుంటున్నాను. మనకు వచ్చే రెయిన్‌ఫాల్ ఎంతవరకు భూగర్భ జలాలను సేవ్ చేయగల్గుతున్నాము. ఈ సమస్య పట్ల ప్రతిఒక్కరు కూడా అవగాహన పెంచుకోవడం తప్ప రాజకీయం కోసం ఒకరి మీద ఒకరం కాకుండా రాబోయే జనరేషన్ హర్షించే విధంగా మనం ఆలోచించవలసిన అవసరం వుంది. సభలో మనం ఉన్నాము, మనందరం కూడా పాలసీ మేకర్సుగా ఉన్నాము. మనం అందరం కూడా ఆలోచించుకోవలసిన అవసరం వుంది. ఈ రోజు గవర్నమెంటులో ఎంఎల్‌ఏలు అందరం ఏమి చేయాలి?

సా. 5.50

ఈనాడు ఎమ్.ఎల్.ఎ.లుగా మనం దరం ఏమిచేయాలో ఆలోచించాలి. ప్రజల్లో అవగాహన పెరిగేవిధంగా సమస్యలపై ఏవిధంగా ఎడ్యుకేట్ చేయాలో ఆలోచించకపోతే చాలా సమస్యలు వస్తాయి. ఈ రోజు పొలిటీషియన్స్‌ను చూస్తున్నాము. 24 గంటలూ ఒకరినొకరు బ్లేమ్ చేసుకోవటం తప్పితే సమస్యలపట్ల పూర్తి అవగాహనతో ప్రజలకోసం ముందుకుపోయే పరిస్థితిలో లేము. మనకు ఉండే వనరులు తక్కువగా ఉన్నాయి. వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకుంటే తప్ప ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయలేము. ఈనాడు గవర్నమెంట్, అధికారయంత్రాంగం ఈ సమస్యపై స్పష్టమైన అవగాహనతో ఉంది. ఎక్కడికక్కడ క్రింది లెవెల్‌కు కూడా తీసుకుపోవలసిన అవసరం ఉన్నది. భగవంతుడు మనకు నీటి రిసోర్సెస్ ఇచ్చాడు. ఈ రాష్ట్రంలో ఉన్న నీటివనరులను సక్రమంగా ఏవిధంగా ఉపయోగించుకోవాలో ప్రతిఒక్కరూ ఆలోచించాలి.

మన దేశంలోనే కాదు ప్రపంచం మొత్తం నీటివనరుల వినియోగం ఒక పెద్ద సమస్యగా తయారైనది. ఇటీవల కొన్ని పేపర్లలో వచ్చింది. చైనాలో ' మైటీ ఎల్లో ' అనే రివర్ ఉంది. ఆ రివర్‌లో రెండు సంవత్సరాల్లో 85% ఫ్లో తగ్గిపోయింది. దీనివల్ల 8 మిలియన్ల జనాభా, అంటే 80 లక్షలమంది సఫర్‌కావటం, 63 లక్షల లైవ్ స్టాక్ పూర్తిగా దెబ్బతినే పరిస్థితికి వచ్చింది. ఆవిధంగా ఒక ఫేమస్ రివర్ ఎండిపోయిందనే ఆర్టికల్స్ వస్తున్నాయి. అదికాకుండా యునైటెడ్ నేషన్స్‌లో ఒక మాట చెబుతున్నారు. 2025 నాటికి సక్రమంగా చేసుకోకపోతే 2.7 బిలియన్ల మంది, అంటే సుమారు 270 కోట్ల మంది త్రాగునీటి సమస్యతో బాధపడతారని, ఆవిధంగా సమస్య జటిలమౌతుందని వారు చెప్పటం జరిగింది. ప్రపంచంలోని చెరువులన్నీ ఎండిపోయాయి. గ్లోబల్ వాటర్ పాలసిగురించి కొంతమంది చెబుతూ ఇండియా మరియు చైనాల్లో రాబోయే 10, 20 సంవత్సరాల్లో 20% ప్రొడక్షన్ తగ్గుతుందని, ప్రొడక్షన్ పెరిగే అవకాశం ఉండదని చాలా స్పష్టంగా చెబుతున్నారు. 1970లో యునైటెడ్ స్టేట్స్‌లోని ఫెడరల్ గవర్నమెంట్ 7 బిలియన్ డాలర్లు వాటర్ కన్‌జర్వేషన్ కొరకు ఖర్చుపెట్టి కొంతవరకు ముందుకుపోయారు. ఈనాడు ఈవిధంగా ప్రపంచం అంతటా ఛాలెంజెస్ ఉన్నాయి. మనకు కూడా ఛాలెంజెస్ ఉన్నాయి. ఇండియాలో మనం చూస్తున్నాము. దేశ ఆర్థిక పరిస్థితి చాలా అధ్వాన్నంగా తయారైనది. ఇండియా ఆర్థిక వ్యవస్థ పతనమయ్యే పరిస్థితి వచ్చింది. ఈరోజు మనం ఆలోచించుకోవలసిన పరిస్థితి ఉంది. షార్ట్ టర్మ్‌లో, లాంగ్ టర్మ్‌లో ఏమి చేయాలో ఆలోచించుకోవాలి.

హైదరాబాదు మున్సిపాలిటీలో, విశాఖపట్టణం మున్సిపాలిటీలో తీవ్రమైన నీటిఎద్దడి ఉన్నది. చిలకలూరిపేట, సత్తెనపల్లి, ఒంగోలు, మార్కాపురం, గుంతకల్, కదిరి, జనగాం, భువనగిరి, తిరుపతి మున్సిపాలిటీలలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉన్నాయి. ఎవరూ ఊహించని పరిస్థితి వచ్చింది. మన రిజర్వాయర్‌లోకి మామూలుగా నీరు వచ్చినప్పుడు ఇది కనపడలేదుగాని ఈరోజు నీరు లేకపోయేసరికి చాలా ఇబ్బందులు కనపడుతున్నాయి. ఈ విషయంలో అనేకసార్లు మనం కేంద్రప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తున్నాము. నేనుగాని, వచ్చిన సెంట్రల్ కమిటిగాని, ఢిల్లీలోని మన పార్లమెంట్ సభ్యులుగాని రిప్రజెంట్ చేయటం జరుగుతోంది. ఈనాడు మనం రూ.2,373 కోట్లు మంజూరుచేయమని అడిగాము. వ్యవసాయానికి రూ.420 కోట్లు ఇవ్వమని

అడిగాము, ఆ వివరాలు మీవద్ద ఉన్నాయి. 25 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వమని మనం కోరితే ఇప్పటివరకు 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చారు. కేంద్రప్రభుత్వంనుండి వచ్చేవరకు మనం ఏమాత్రం అశ్రద్ధచేయకుండా మన చేతుల్లో ఏమిఉందో అవన్నీ ప్రారంభించాము, మనం చేయవలసిన పనులన్నీ చేశాము.

అనంతపురం జిల్లాకు ఇన్‌పుట్ సబ్సిడి క్రింద రూ.63.75 కోట్లు ఇచ్చాము. సీడ్స్ సబ్సిడి క్రింద రూ.50 లక్షలు, యానిమల్ హజ్బెండ్రీకి రూ.20 కోట్లు, రూరల్ వాటర్‌సప్లై కొరకు రూ.121.85 కోట్లు, అర్బన్ వాటర్ సప్లై కొరకు రూ.39.95 కోట్లు , డ్రౌట్ పెన్షన్స్ కోసం రూ.21 కోట్లు ఇచ్చాము. అదేవిధంగా ఎస్.జె.ఆర్.వై. లో మెటీరియల్ కాంపొనెంట్‌కు రూ.25 కోట్లు ఇచ్చాము. మొత్తం కలిపి రూ.345.55 కోట్లు మనం ఇప్పటికే పే చేయటం జరిగిందని తెలియచేస్తున్నాను. ఆవిధంగా ఈ డబ్బును రిలీజ్ చేయటమే కాకుండా ఒక స్పష్టమైన వైఖరిని తీసుకున్నాము. ఈ సమస్యలవల్ల రైతులు ఇబ్బందులపాలయ్యారు, కష్టాలపాలయ్యారు. రైతుకూలీలకు ఇంకా ఎక్కువ కష్టాలు ఉన్నాయి. వారికి ఎక్కడా పనులు దొరకటంలేదు, వారిని కూడా ఆదుకోవాలి.

త్రాగునీటి ఎద్దడిన చాలా గ్రామాల్లో నేను చూస్తున్నాను. చాలా సమస్యలు వచ్చాయి. త్రాగునీటి సమస్యను మనం పరిష్కారం చేసుకోవలసిన అవసరం ఉంది. అందుకనే చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. త్రాగునీటి కోసం ఊరిలో బోరుపడితే బోరు వేయమని చెప్పాము. బోరులో నీరు రాదనే అనుమానం ఉంటే ప్రక్కన ఎవరైనా రైతులు ఉంటే రిక్విజిషన్‌పైన వారివద్దనుండి బోరు తీసుకుని, అవసరమైతే డబ్బులు పే చేసి ఆ బోరు వాడుకోమని చెప్పాము. అది కూడా కుదరకపోతే ఎంత దూరంనుండైనా సరే వాటర్ ట్రాన్స్‌పోర్ట్ చేయమని చెప్పాము. 3, 4 నెలలకు కాంటిన్‌జెన్సీ యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోమని చెప్పాము, టాంకర్స్ తయారుచేసుకోమని చెప్పాము. ఆవిధంగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. పనులగురించి చాలమంది క్రిటిసైజ్ చేశారు. క్రిటిసైజ్ చేయటం చాలా ఈజీ, చేయించటం చాలా కష్టం. ఇంతకుముందు పనికి ఆహారం పథకంలో కొన్ని అవకతవకలు జరిగాయని ఇదే అసెంబ్లీలో ఏవిధంగా మాట్లాడారో మనకు తెలుసు. మా మీద వేలెత్తి చూపించటంవల్ల మీకు ప్రయోజనం వచ్చిందని అనుకుంటున్నారుగాని రాష్ట్రానికి తీవ్ర నష్టాన్ని మీరు కల్గించారు. అది మీరు మరచిపోవద్దని కాంగ్రెస్‌పార్టీకి మనవిచేస్తున్నాను. మనం కష్టాల్లో ఉన్నాము. కష్టాల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిందిపోయి ఇట్లా చేస్తున్నారు. నిన్న కూడా మనం చూశాము. ప్రధానమంత్రిగారు ''ఆంధ్రరాష్ట్రంలో పనికి ఆహార పథకం బాగా జరిగింది'' అని అంటే అప్పుడు మీ సభ్యుడు ఇమ్మీడియెట్‌గా లేచి ''ఇక్కడ ఎక్కడ జరిగింది'' అని మాట్లాడగా ''మీరు మీ నాయకత్వం కోసం మాట్లాడుతున్నారు, నావద్ద కూడా ఇన్ఫర్మేషన్ ఉంది, ఆంధ్రరాష్ట్రంలో ఈ పథకం బాగా జరిగింది'' అని ప్రధానమంత్రిగారు చెప్పారు. ఇప్పుడైనా మీరు సహకరించండి. రాష్ట్రంలో ప్రజానీకం కష్టాల్లో ఉన్నప్పుడైనా రాజకీయం చేయకుండా అందరూ కలసి ముందుకుపోవాలని కోరుతున్నాను. ఈసారి చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. దానిని కూడా కొంతమంది క్రిటిసైజ్ చేస్తున్నారు. ఈసారి ఏపని జరిగినా పంచాయితీలలో మరలా మిడిల్ మ్యాన్, కాంట్రాక్టర్స్ రావటానికి వీలులేదు. పంచాయితీ అధ్యక్షునికే ఈ పనులు ఇవ్వాలి. ఆ పనులు తాలూకూ లెక్కలన్నీ సెక్రటరి వ్రాయటం, సూపర్‌వైజ్ చేయటం చేయాలి. వీరిద్దరే కాకుండా పంచాయితీల్లో ఉండే వార్డ్ మెంబర్స్‌లో 3 మెంబర్స్‌ను, బాగా ఉండే సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్‌లో ఇద్దరిని, అందరినీ కలిపి ఒక కమిటి వేసి వారందిరితో ఒక జనరల్ బాడీ పెట్టమంటే ఎందుకు జనరల్ బాడీ అనే పరిస్థితిలో ఉన్నారు. ఈరోజు పది రూపాయలు వచ్చినా, ఒక రూపాయి వచ్చినా, లక్ష రూపాయలు వచ్చినా ఒక్క పైసా కూడా దుర్వినియోగం కాకుండా ప్రజలకే వెళ్లాలనే ఉద్దేశ్యంతోనే జనరల్‌బాడీ సదస్సులు పెట్టమన్నాము. ఆవిధంగా వారిసే నిర్ణయించుకోమన్నాముగాని పైవారిని కానే కాదు. ఈరోజు వర్కింగ్ కమిటి పెట్టాము. వర్కింగ్ కమిటీకి చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము.

రాష్ట్రంలో ఉన్న 364 హేబిటేషన్స్‌కు ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా త్రాగునీరు ఇప్పటికే ప్రొవైడ్ చేస్తున్నాము. 3,147 పి.డబ్లు.ఎస్. స్కీమ్స్ డిఫంక్ట్ అయ్యాయి. అవన్నీ రెస్టోర్ చేపించాము. ఇవికాకుండా 3,056 పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్‌ను

ఆగ్మెంటేషన్ క్రింద తీసుకున్నాము. ప్రైవేట్ బోర్స్ రిక్విజిషన్‌క్రింద తీసుకోమంటే ఇప్పటివరకు 255 మాత్రమే తీసుకున్నారు. దీనిని పెద్దయెత్తున తీసుకోవలసిన అవసరం ఉన్నది. ఆవిధంగా కలెక్టర్లకు స్పష్టంగా చెప్పాము. 7 సంవత్సరాల్లో రూ.2629 కోట్లు గ్రామీణప్రాంతాల్లో త్రాగునీటికోసం మనం ఖర్చుపెట్టాము. ఆవిధంగా పెద్దయెత్తున మనం డబ్బులు ఖర్చుపెట్టాము. దాని ఫలితంగా చాలావరకు వాటర్‌స్కీమ్స్ వచ్చాయి. అయితే దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం వర్షాలు పడలేదు. వర్షాలు పడలేదు కాబట్టి కొన్ని సమస్యలు వచ్చాయి. పట్టణ ప్రాంతాల్లో కూడా గడచిన 7 సంవత్సరాల్లో మనం పెద్దయెత్తున రూ.505 కోట్లు ఖర్చుపెట్టాము. 24 వాటర్‌స్కీమ్స్ టేకప్ చేసి అందులో 16 పూర్తిచేశాము. కొన్ని కమిషన్ అయ్యాయి. 6 స్కీమ్‌లు పార్ట్‌లీ కంప్లీట్ చేశాము. ఆవిధంగా 7 సంవత్సరాలో రూ.666 కోట్లు ఈ టౌన్స్‌లో పెడుతున్నాము.

కృష్ణా వాటర్ హైదరాబాద్‌కు తీసుకువస్తున్నాము. రూ.800 ఖర్చవుతున్నప్పటికీ ఎట్టి పరిస్థితుల్లో 2004 మార్చ్ లోపల హైదరాబాద్‌కు కృష్ణావాటర్ తేవాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము. పనులు అప్పచెప్పటమే కాదు, పనులు కూడా జరుగుతున్నాయి, ప్రతి నెల సమీక్షిస్తున్నాము. ఎట్టి పరిస్థితుల్లో నీరు వచ్చితీరుతుందని తెలియచేస్తున్నాను. ఇంకొకప్రక్క విశాఖపట్టణంకు కూడా ఇదేమాదిరిగా సమస్య ఉంటే ఆ సమస్య కూడా పరిష్కారం చేసేందుకు స్టీల్‌ప్లాంట్, ఎన్.టి.పి.సి., మునిసిపల్ కార్పొరేషన్లతో కోఆర్డినేట్ చేసి డబ్బులు కూడా టైఅప్ చేసి ఆ పనులు కూడా స్టార్ట్ చేశాము. నవంబర్ లోపల ఎట్టి పరిస్థితుల్లో విశాఖపట్టణానికి త్రాగునీరు ఇచ్చేవిధంగా ముందుకుపోతున్నాము. ఆవిధంగా పనులు చేపట్టటం జరుగుతోంది. ఇవేకాకుండా అర్బన్ ఏరియాస్‌లో కొన్ని వాటర్ స్కీమ్స్ వచ్చాయి. వాటికి కూడా డబ్బులు శాంక్షన్ చేశాము. అవన్నీ కూడా ప్రారంభిస్తున్నాము. ఎన్నో సంవత్సరాలుగా పూర్తిగా నిర్లక్ష్యం చేయబడ్డవాటిని ఇటీవల 7 సంవత్సరాలలో పూర్తిచేసి మునిసిపాలిటీలలో, గ్రామీణప్రాంతాల్లో నీరు ఇచ్చినప్పటికీ ఒకేసారి 32% వర్షాలు పడకపోవటంవల్ల మనకు ఇబ్బందులు అధికమయ్యాయి.
సా. 6.00

ఆవిధంగా ఈ రోజు చూస్తే ఇప్పటివరకు transportation కొరకు పది కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. hiring charges కింద రు. 5 కోట్లు ఇచ్చాము. పట్టణ ప్రాంతాల్లో SS tanks fill up చేయడానికి రు.5.28 కోట్లు ఇచ్చాము. ఫ్లోరైడ్ అఫెక్టెడ్ ఏరియాస్‌లో ట్రీట్‌మెంట్ చేయడం కోసం రు.30.67 కోట్లు ఖర్చు పెట్టాము. అదేవిధంగా-ఈ రోజు వాటర్ సప్లయ్ విషయానికి వస్తే పట్టణ ప్రాంతాల్లో నార్మల్‌గా నీరు వస్తున్నవి 42 వున్నాయి. restricted water supply వున్నవి 74, daily water supply వున్నవి 46, రెండు రోజులకు ఒక సారి సప్లయ్ చేస్తున్నవి 45 వున్నాయి. మూడు రోజులకొక సారి సప్లయ్ చేస్తున్నవి మూడు మునిసిపాలిటీలున్నాయి. బాగా సమస్యలున్న చోట ట్యాంకర్స్ ద్వారా సప్లయ్ చేయమన్నాము. అదేవిధంగా మూగ జీవాల కోసం పశు గ్రాసం సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోమని చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చాము. అందుకోసం రు.25 కోట్లు సీడ్స్ కోసం పెట్టి ఇంప్లిమెంట్ చేయడం కోసం ఇచ్చాము. సీడ్స్ ఇవ్వడమే కాకుండా ఎక్కడ వీలైతే అక్కడ సాధ్యమైనంత ఎక్కువగా పశుగ్రాసం పెంచడానికి చర్యలు తీసుకోమన్నాము. ఎక్కడ తేమ వుంటే అక్కడ దున్ని గడ్డి వేయమన్నాము. ఆ విధంగా అనంతపురం, వరంగల్, మహబూబ్‌నగర్, ఖమ్మం , ప్రకాశం జిల్లాలలో ఈ పశుగ్రాసం బాగా పండించే పరిస్థితికి వచ్చారు. ఈ విధంగా ఎక్కడెక్కడ వాటర్ సోర్స్ వుందో, ఎక్కడెక్కడ అవకాశం వుందో,ఎక్కడ అనుకూలంగా వుంటే అక్కడ, ఎక్కడ వీలైతే అక్కడ ఈ గడ్డిని విరివిగా పెంచడానికి చర్యలు తీసుకోమన్నాము. ఆవిధంగా ఈ మార్చి నెలాఖరు వరకు గడ్డిని వీలైనంత మేరకు ఎక్కువగా పెంచినట్లయితే అలా పెంచినగడ్డిని అవసరమైన ప్రాంతాలన్నిటికి సప్లయ్ చేయమన్నాము. ఆవిధంగా అందరికీ స్పష్టమైన ఆదేశాలిచ్చాము. అదేవిధంగా కొంతమంది పశువుల క్యాంపులు ఏర్పాటు చేయమన్నారు. మార్చి 15 తరువాత distressed areas లో అవసరమైన చోట్ల ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోమన్నాము. వీటిని ఏర్పాటు చేయడంలోకూడా ఎటువంటి mis-use జరగకుండా అన్ని విషయాలలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోమని చాలా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాము. ఎందుకంటే రేపు ఈలాంటి విషయాలలో కూడా scandal జరిగిందని ఎవరూ ఎటువంటి విమర్శలు చేయడానికి తావు లేని విధంగా వ్యవహరించమని కూడా చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అదేవిధంగా price

monitoring on essention commidities సిస్టమ్ ద్వారా ఎప్పటికప్పుడు నిత్యావసర సరుకుల యొక్క సరఫరాల పైన, ధరల పైన పూర్తిగా నియంత్రణ పెట్టుకోవడం జరుగుతున్నది. నిత్యావసర సరుకులైన చింతపండు, మిరపకాయలు, పప్పులు, ఉల్లిపాయలు లాంటి ఎసెన్సియల్ కమూడిటీస్‌కు సంబంధించి సరఫరా అదేవిధంగా సప్లయ్ మొదలైన విషయాలకు సంబంధించి చీఫ్ సెక్రటరీని ఇన్‌వాల్వ్ చేయడం జరిగింది. వీళ్లైతే ఎప్పటికప్పుడుమార్కెట్ ఇంటర్‌వెన్షన్ చేసి అవసరమైన చర్యలు తీసుకోమని వాటి విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజల నుండి ఎటువంటి కంప్లెయింట్స్ లేనివిధంగా చేయమని చెప్పడం జరిగింది. అందువల్లనే ఈనాడు రెడ్ గ్రామ్ రు.23.95 ఉంది. వీటి విషయంలో ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తున్నాము. ధరలు ఎక్కడ ఏవిధంగా వున్నాయో ఎప్పటికప్పుడు ఇన్‌ఫర్‌మేషన్ తెప్పించుకుంటున్నాము. కేంద్రంతో కూడా సంబంధాలు పెట్టుకుంటూ కొరత ఏర్పడిన సందర్భాలలో ఇంపోర్ట్ చేసుకోవడానికి కూడా చర్యలు తీసుకుంటున్నాము. ఈరోజు గ్రౌండ్‌నట్ ఆయిల్ ధర చూస్తే రూ.58.26 పైసలు ఉన్నది. సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.50.13 ఉన్నది. పామాయిల్ రూ.40.17 ఉంది. ప్రజలకు కూడా తక్కువ ధర ఉన్న పామాయిల్‌ను ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకోమని చెప్పటం జరిగింది. అదేవిధంగా చింతపండు, మిరపకాయలు, ఉల్లిపాయలు వంటివాటికి ఎటువంటి కొరత లేకుండా తగినంత సంఖ్యలో సరఫరాచేస్తున్నాము. బియ్యం కూడా కిలో రూ.9 చొప్పున అన్ని ఫెయిర్ ప్రైస్ షాప్స్‌లోనూ, రైతుబజార్లలోనూ తగిన సంఖ్యలో నిల్వలు ఉంచి కుటుంబానికి 20 కిలోలవరకు ఇవ్వమని చెప్పాము. ఈ సంవత్సరం బియ్యంధరలు పెరగకుండా ఉండటానికి కారణం గత సంవత్సరం 31.5 లక్షల బియ్యం కేంద్రంనుండి మనకు వచ్చినందువల్ల ఆ బియ్యం ప్రజలవద్ద ఇంకా ఉన్నందువల్ల ఈ సంవత్సరం బియ్యం కొరత రాలేదు. ఈ సంవత్సరం కేంద్రంనుండి 5 లక్షల టన్నుల బియ్యం వచ్చింది. అందువల్ల బియ్యం నిల్వలు మనవద్ద సమృద్ధిగా ఉన్నాయి. ఎటువంటి కొరత రాలేదు. ఆవిధంగా ఆహారధాన్యాల విషయంలో ఎప్పటికప్పుడు ఇన్ఫర్మేషన్ తెప్పించుకుంటున్నాము, మానిటరింగ్ చేస్తున్నాము. ఈవిధంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ వారు మాట్లాడే మాటలు వింటే బాధ వేస్తోంది. ఈరోజు ప్రభుత్వ యంత్రాగాన్ని ప్రజలవద్దకు వెళ్లి వారి ఇబ్బందులు, సమస్యలను ఐడెంటిఫై చేసి వాటికి సంబంధించిన పరిష్కార చర్యలను చేపట్టమని చెబుతుంటే అధికారులందరినీ జన్మభూమికి పంపించారు, జన్మభూమికి కూడా కరువు వచ్చిందని విపరీతార్థాలు తీసి మాట్లాడితే చాలా బాధగా ఉన్నది. మీరు మంచి చేసే పరిస్థితి లేదు. మేము చేస్తే దానిపై విపరీతార్థాలు తీసి మాట్లాడతారు. మీరు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి మీకు తిట్టే స్వేచ్ఛ ఉన్నది. మేము అధికారంలో ఉన్నాము కాబట్టి దానిని స్వీకరించాలి. ఒకొక్కసారి మీరు చెప్పే మాటలకు వెంటనే సమాధానం చెప్పాలనిఅనిపిస్తుంది. కాని మీలాగ ఆ పని మేము చేయలేము. ఈనాడు కరువు పరిస్థితులపై ఒక ప్రత్యేక జన్మభుమి కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగాన్ని అంతా అప్రమత్తం చేసి ఈ కరువు పరిస్థితులు ఎదుర్కోవటానికి అమలుచేసే పనులు ఏవిధంగా ఉన్నాయి, ఆయా పనులకు సంబంధించిన కమిటీలు వేశారా, ఆ కమిటీలు చేస్తున్న పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా అనే విషయాలన్నింటినీ ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ పోతున్నాము. ఈనాడు కేంద్రనుండి వచ్చిన 5 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 1.70 లక్షల టన్నుల బియ్యాన్ని ఎస్.జె.ఆర్.వై. స్పెషల్ కాంపొనెంట్ క్రింద ఉపయోగించుకోటం జరుగుతోంది. అదేవిధంగా ఈ కరువు పరిస్థితులను ఎదుర్కోవటానిక రూ.341 కోట్లు ఇచ్చాము. ఈ కరువు పనులను మంజూరుచేసే విషయంలో ప్రతి కుటుంబంలోని ఒకరికి నెలలో కనీసం 15 రోజులపాటు పని కల్పించేవిధంగా చర్యలు తీసుకుంటున్నాము. ఒకే ఇంట్లో 5, 6 మంది ఉన్నప్పటికీ కనీసం ఒక్కరికైనా పని కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకునేవిధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుంది. ఎమ్.ఎల్.ఎ.లు కూడా శనివారం, ఆదివారంలలో వారివారి నియోజకవర్గాలలో ఆయా పనులు ఏవిధంగా జరుగుతున్నాయో చూడాలని కోరుతున్నాను. ఒకవేళ సరిగా చేయకపోతే దానిని కరెక్ట్ చేయటానికి సిద్ధంగా ఉన్నాము. ఈరోజు ఎవరు ఏమి చేసినా ప్రజలకు ఉపయోగపడాలన్నదే ప్రభుత్వ ధ్యేయం. ప్రజలకు ఉపయోగపడేవిధంగా మీరు చేసినా, మేము చేసినా ఒకటే. ఆ పనులవల్ల మాకే పేరు రావాలన్న భేషజం మాకు ఏమాత్రం లేదు. ఎవరు ఏమి చేస్తున్నారన్న సంగతి ప్రజలందరికీ బాగా తెలుసు. గతంలో హైదరాబాదులో వరదలు వచ్చినప్పుడుగాని, కడప మరియు నెల్లూరు జిల్లాల్లో కూడా వరదలు వచ్చినప్పుడుకాని రాష్ట్రంలో ఎక్కడ ఏవిధమైన ప్రకృతి భీభత్సాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా తక్షణమే స్పందించడం జరుగుతున్నది. ఆ విధంగా మేము వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవటం వల్లనే ఆయా జిల్లాల్లో తెలుగుదేశంపార్టీని ప్రజలు గెలిపించారు.

అధికారులను పంపాము. మినిస్టర్‌ని పంపాము. సమర్ధవంతంగా ఎదుర్కొన్నాము. దానికి ఆ నియోజక వర్గంలో బ్రహ్మాండమైన మెజారిటీతో తెలుగు దేశం పార్టీని గెలిపించాము. అనుమానం లేదు. మంచి పనులు చేస్తే, గెలవగలము అనేది ప్రగాఢమైన విశ్వాసం. ఈ రోజు ప్రజలు అర్ధం చేసుకుంటున్నారు కానీ కాంగ్రెస్ వారు మాత్రం అర్ధం చేసుకోలేకపోతున్నారు. కరవు సమస్య ఈ సంవత్సరం 23 జిల్లాలలో ఉంది. 1041 మండలాలలో సమస్య ఉంది. గ్రామ గ్రామాల సమస్య ఉంది. ప్రజానీకాన్ని కదిపితే చెబుతారు. కష్టాలలో ఉన్నాము, ఆదుకోవాలని కోరుతున్నారే తప్ప మరొక విధంగా చెప్పడం లేదు. ప్రజలు కష్టాలలో ఉన్నారు. ప్రజలు కష్టాలలో ఉంటే ప్రభుత్వానికి కూడా కష్టాలు ఉంటాయి. ప్రజలు ఆనందంగా ఉంటే ప్రభుత్వానికి సమస్యలుండవు. ప్రజలు బాగా ఉంటే, ఆర్ధిక వనరులు వచ్చే అవకాశం ఉంటుంది. ఎకానమీ పెరిగితే, ఉపాధి దొరుకుతుంది. నీరు ఇవ్వాలి. ఉపాధి కల్పించాలి. రైతులను ఆదుకోవాలి. సమస్యలుంటే ఆదాయం తగ్గుతుంది. ఎన్ని కోట్ల రూపాయలు ఇచ్చినా, మనకు వచ్చే ఆదాయం, వనరులు మొత్తం అడ్జస్ట్ చేసుకునే అవసరం ఉంటుంది. టీమ్స్ పోతున్నాయి. ఈ రోజు ఫైనలైజ్ చేస్తారు. చాలా స్పష్టంగా చెప్పాము. ఎక్కడయినా మామూలుగా వలసలు పోయేది కాక, మనం పని కల్పించకపోతే వలసలు పోతుంటే బాధ్యత తీసుకోవాలని చాలా స్పష్టంగా చెప్పాము. అవసరమయితే బియ్యం ఇస్తాము అన్నాము. డబ్బు ఇస్తాము అన్నాము. అంటే ఒక్కొక్కరు అంటారు, రు. 5 కోట్లు ఇస్తారా, రు. 10 కోట్లు ఇస్తారా అంటున్నారు. ఇక్కడ ఉండి, వారు కొంత అర్ధం చేసుకోవలసిన అవసరం ఉంది. ఆ ఊరిలో కొంత మందికి ఉపాధి కావాలి. వారి పేర్లు రాసుకోవాలి. ఒక ఇంట్లో అందరికీ ఇవ్వలేము. నాలుగయిదు నెలలు బతకాలి కనుక ఎంత మందికి ఉపాధి కల్పించాలి అనే వివరాలు పంచాయతీ సర్పంచ్ రాసుకోవాలి. మల్టీపర్పస్ ఐడెంటిటీ కార్డ్స్ డేటా ఉంది. దాని ప్రకారం ఎన్ని రోజులు పని కావాలి, ఎవరికి కావాలి, ఏం పని ఇచ్చారు అనే వివరాలన్నీ కంప్యూటరైజ్ చెయ్యాలని చెప్పాము.దాని వల్ల చాలా స్పష్టంగా తెలుస్తోంది. ఆ కుటుంబానికి ఎన్ని రోజులు పని ఇచ్చారనేది తెలుస్తుంది. అది కూడా చెయ్యాలని చెప్పాము. ఎక్కడా కూడా దుర్వినియోగం కాకుండా చెయ్యాలి. గతంలో కరవు వస్తే చూశాము. చరిత్రలో ఎప్పుడు కరవు వచ్చినా బ్రహ్మాండంగా ఆస్థులు కూడబెట్టుకున్నారు. ప్రజలు కష్టపడ్డారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చారు. చెరువులు, కాలువలు త్రవ్వుకున్నారు. కరవు నివారణ పనులు చేపట్టి, ముందుకు పోతున్న సందర్భాలున్నాయి. రాష్ట్ర ప్రజలను కోరుతున్నాము. ఖర్చు చేస్తున్న ప్రతి రూపాయి వాటర్ కన్సర్వేషన్‌కు ఖర్చు చెయ్యండి, రాబోయే రోజులలో కరవు నివారణ కోసం గ్రామస్థులంతా కూర్చుని ఏ విధంగా చెయ్యాలో, చెయ్యండని గ్రామస్థులను కోరాము. రాష్ట్రంలో చూస్తే వన సంరక్షణ సమితులు 6,726 సమితులున్నాయి. 13 లక్షల మంది బెనిఫిషరీస్ ఉన్నారు. అందులో ఎస్.సి, ఎస్.టిలున్నారు. 4.15 లక్షల మంది ఎస్.టిలు, 2.40 లక్షల మంది ఎస్.సిలున్నారు. పెద్ద యెత్తున్న చెయ్యడానికి 16,91,000 హెక్టార్స్‌లో ట్రీట్‌మెంట్ ఇవ్వాలని చెప్పాము. 2003-04 సంవత్సరంలో 233 కోట్ల రూపాయలతో నాబార్డ్, ప్రపంచ బ్యాంక్ ద్వారా అడవులను అభివృద్ధి చెయ్యడం కోసం కృషి చేస్తున్నాము. ఈ డబ్బు అవైలబిలిటీ ఉంటుంది. ఆ విధంగా చేస్తే, ఒక ప్రక్కన పని అవుతోంది, మరొక ప్రక్కన వాటర్ కన్సర్వేషన్ అవుతోంది. మరొక వైపు వివరాలకు నేను పోను కానీ ఇరిగేషన్ సబ్జెక్ట్ చాలా ముఖ్యమంటున్నారు. ఇంతకు ముందు ఏం చేశారు? ఏ విధంగా ముందుకు పోతున్నాము అనేది ఆలోచించాలి. దూరదృష్టితో ఆలోచించి,మన రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్స్‌ను పూర్తి చేసుకుంటూ, ఏ విధంగా ముందుకు పోవాలనేది ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

మైనర్ ఇరిగేషన్‌లో చాలా చెరువులకు పూడిక వచ్చింది. సిల్ట్ క్లియర్ చెయ్యాలని చెప్పాము. అన్ని చెరువులలో పూడికలు తియ్యాలి. ఆ విధంగా చేస్తే చాలా వరకూ ఉపయోగపడే పరిస్థితి ఉంది. చెయ్యాల్సిన అవసరం ఉంది. మైనర్ ఇరిగేషన్, పంచాయతీరాజ్ చెరువులు చాలా ఉన్నాయి. ఈ పంచాయతీరాజ్ చెరువులను పూర్తిగా రిపేర్ చేసే అవసరం ఉంది. కొన్ని ప్రైవేటువి ఉన్నాయి. కొన్ని తెగాయి. అవన్నీ రిపేర్ చేశాము. అక్కడక్కడ కొన్ని ఉన్నాయి. కొన్ని చేశాము. బ్రీచెస్ క్లోజ్ చేస్తే, రాబోయే రోజులలో వర్షాలు వస్తే, కనీసం నీరు నిలిచి, భూగర్భ జలాలు ఉంటాయి. నీరు-మీరు కార్యక్రమం గురించి చెబితే కాంగ్రెస్ పార్టీ వారు అవహేళన చేస్తారు. ఏదో నేరం చేసినట్లు చూసే పరిస్థితి ఉంది. దేశద్రోహం చేసినట్లు ఉంటుంది వారికి. వారు

ఒకసారి ఆలోచించాలి. ఈ డబ్బు ఉపయోగించి, వారి నియోజక వర్గాలను ఎంత బాగు చేశారో, చేసి చెప్పండి. అప్రిషియేట్ చేస్తాము. అంతే కానీ లేనిపోని వంకలు పెట్టవద్దు. వాటర్ కన్సర్వేషన్ చాలా ముఖ్యం. కొన్ని కొన్ని దేశాలలో వాటర్ కన్సర్వేషన్ చెయ్యకుండా, వాటర్ వాడితే పనిష్ చేస్తారు. ఏమయినా చెయ్యండి, ప్రభుత్వమే చెయ్యాలి, మేము ఫాలో కాము అనడం కరెక్ట్ కాదు. ప్రజల సహాయం, ప్రజా ప్రతినిధుల సహాయం కావాలి. అందరూ బాధ్యతతో పోతే తప్ప ఇది సాధ్యం కాదు. 10 సంవత్సరాలకు వాటర్ షెడ్ డెవలప్‌మెంట్ తీసుకుని 1997లో ప్రారంభించాము. 2 లక్షల హెక్టార్స్‌లో వాటర్ షెడ్ డెవలప్ చెయ్యాలని అనుకుంటున్నాము. ఇప్పటి వరకూ చూస్తే, 32 లక్షల 20 వేల హెక్టార్లలో 8,574 వాటర్ షెడ్స్‌ని డెవలప్ చేశాము. ఇది కాకుండా వన సంరక్షణ సమితులు పెట్టి 16 లక్షల 82 వేల హెక్టార్స్ డెవలప్ చేశాము. రు. 1100 కోట్లు ప్రస్తుతం వాటర్ షెడ్స్‌లో ఖర్చు చేశాము. నీరు-మీరు ద్వారా సైంటిఫిక్‌గా చెయ్యాలని ప్రోగ్రామ్ పెట్టుకుని ముందుకు పోయాము. 11,114 లక్షల క్యూబిక్ మీటర్స్‌లో రు. 16,269 కోట్లు ఖర్చు చేసి, ఈ కార్యక్రమం చేశాము. దీని వల్ల ఈ సంవత్సరం వర్షాలు పడి ఉంటే తప్పకుండా కొంత వరకు ఫలితాలు వచ్చేవి. ఈ సంవత్సరం పూర్తిగా వర్షాలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులు వచ్చాయి. పోయిన సంవత్సరం ఆర్.ఐ.డి.ఎఫ్-8 క్రింద రు. 201 కోట్లు అన్ని జిల్లాలలో ఖర్చు చేసి చెక్ డ్యామ్స్, పర్క్యులేషన్ ట్యాంకులు కట్టి, పెద్ద యెత్తున పనులు చేపట్టాము. చాలా వరకూ పనులు పూర్తి చేశాము. వీటి వల్ల రాబోయే రోజులలో ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ల్యాండ్-వాటర్-ట్రీ యాక్ట్, 2001 తెచ్చాము. అశోక్ గజపతిరాజుగారు చెప్పారు. అంతా యాక్సెప్ట్ చేశారన్నారు. అయితే ఇంప్లిమెంటేషన్‌లో ఇంకా పర్‌ఫెక్ట్‌గా చెయ్యాలి. ఇంకా బాగా చేస్తే తప్ప, ఫలితాలు వచ్చే అవకాశం లేదు. పట్టణ ప్రాంతాలలో కానీ గ్రామీణ ప్రాంతాలలో కానీ వాటర్ కన్సర్వేషన్ సరిగ్గా చెయ్యకపోతే మనం అనుకున్న ఫలితాలు రావు. ఇది కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. పవర్ విషయంలో చాలా స్పష్టంగా చెప్పాము. చాలా సార్లు మాట్లాడాను చాలా కంప్లయింట్స్ ఉన్నాయి. పవర్ బిల్స్ డ్యూస్ బలవంతంగా వసూలు చెయ్యడం కాక, పంటలు వస్తేనే కట్టమని చెప్పాము. 29 శాతం నవంబర్‌లో కలెక్షన్స్ వస్తే, 25 శాతం జనవరిలో చేశాము. బోర్‌వెల్స్ ఉపయోగించుకోని వారు వాటిని సరెండర్ చెయ్యాలని చెప్పాము. ఏ మాత్రం పెనాల్టీ లేదు. కావాలంటే తిరిగి కనెక్షన్స్ ఇస్తున్నాము. రు. 142 కోట్లు సర్‌ఛార్జ్ రైతులకు కానీ స్మాల్ కన్స్యూమర్స్ కోసం కానీ ఎక్స్‌టెన్షన్ ఇచ్చాము. వ్యవసాయ రంగం చూస్తే, పంటలు రావో అక్కడ డిఫర్‌మెంట్ ఇచ్చాము. పంటలు వస్తే కట్టాలని చెప్పాము. ఆ విధంగా రిక్వెస్ట్ చేశాము తప్ప, మరొకటి కాదు. ఈ రోజు రెండు విషయాలు ఆలోచిస్తే రాబోయే రోజులలో ఏ విధంగా చెయ్యాలనేది చూస్తే, ఇంకా నాలుగు నెలలు ఉంది – మార్చిలో ఉన్నాము, జులైలో వర్షాలు వస్తే, వ్యవసాయ పనులు ప్రారంభమవుతాయి. కొంత వరకూ పనులు చేసుకునే అవకాశం ఉంది. ఈ నాలుగు నెలలు ఏ విధంగా చెయ్యాలని ఆలోచిస్తున్నాము. ఒక అవగాహన తేవడానికి అందుబాటులో ఉన్న వనరులు రిలీజ్‌కి కార్యక్రమం తయారు చేశాము. ఇది వరకు ఏప్రెల్‌లో కాకుండా మార్చిలోనో, నవంబర్‌లోనే ఖర్చు చేయడం జరిగేదా. ఆ రకంగా కాకుండా రెగ్యులరైజ్ చేస్తున్నాము. ఏప్రెల్ 1వ తేదీకి డబ్బు రిలీజ్ చేసి, అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో పని కల్పించడం, ఎక్కడ అవకాశాలుంటే అక్కడ ఖర్చు చెయ్యాలని చెప్పాము. దీని వల్ల ఉపాధి కలిగే అవకాశముంది.

ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఎ.పి కమ్యూనిటీ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్, రివర్ వేలీ ప్రాజెక్ట్, ఆర్ఐడిఎఫ్- 5, 6లలో మొత్తం కలిపి రు. 36 కోట్ల బ్యాలెన్స్ ఉంది. రు. 52 కోట్లు ఫస్ట్ క్వార్టర్‌లో ఖర్చు చేసే అవకాశముంది.

సా. 6.20

అదే విధంగా కమీషనర్ రూరల్ డెవలప్‌మెంట్ చూస్తే, DPAP కాని DTP కాని IWDP కాని EAS కాని RIDF కాని RIDF6, RIDF8, APHM, WDM, WDF, DWMA మొత్తం కలిపి 42 కోట్ల యాభై లక్షలు వుంది. అదే మాదిరిగా 71 కోట్ల తొంభై లక్షల రూపాయలు ఫస్ట్ క్వార్టర్‌లో ఏప్రిల్ నుంచి రిలీజ్ చేస్తున్నాము. అదే విధంగా కమర్షియల్, పంచాయితీ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ చూస్తే JJSY, EFC లకు 54.34 ఉంది. 106.39 కోట్ల రూపాయలు మనము రిలీజ్ చేస్తున్నాము.

ఈరోజు ఏదైతే పంచాయితీలో ఉండే డబ్బులు కూడా, కష్టాలలో వున్నప్పుడు వారు కూడా పెట్టవలసిన అవసరం వుంది. ఏదో ఆ డబ్బును మళ్లీ పోస్ట్‌పోన్ చేసుకోవడమే కాకుండా వారి దగ్గర వున్న వనరులు మనం ఇచ్చే వనరులు అన్ని పెట్టి ఆ గ్రామంలో సకాలంలో ఆస్తులు క్రియేట్ చేస్తే ఉపాధి కలుగుతుంది, పేదవారికి లాభం కలుతుంది ఆ విధంగా చేయమని ఆదేశాలు ఇస్తున్నాము. సీజ మైనర్ ఇరిగేషన్, కన్‌స్ట్రక్షన్ రిస్టోరేషన్ ఆఫ్ మైనర్ ఇరిగేషన్ సోర్స్ , RIDF irrigation scheme SC, areasకి RIDF new minor irrigation, minor irrigation non plan maintenance చూస్తే 31కోట్ల 76 లక్షలు వుంది, ఇరవై ఎనిమిది కోట్ల తొంభై లక్షలు మళ్లీ మొత్తం ఫస్ట్ క్వార్టర్‌లో రిలీజ్ చేసే అవకాశం వుంది. అదే విధంగా నీరు మీరులో నేను ఈ రోజు కూడా నాబార్డ్ ఛైర్మన్‌తో మాట్లాడాను రెండు వందల కోట్ల రూపాయలు రాబోయే అయిదు, ఆరు రోజులలో రిలీజ్ చేసే అవకాశం వుంది. ఆ విధంగా RIDF క్రింద నీరు మీరు కోసం ఈచెక్ డామ్స్ కు రెండు వందల కోట్ల రూపాయలు వచ్చే అవకాశం వుంది. రూరల్ రోడ్స్ maintenance కోసం RIDF, PMGSY,minor irrigation, SSY ఇవన్నీ చూస్తే రెండు వందల నాలుగు కోట్ల రూపాయలు వున్నాయి. డెబ్బది రెండు కోట్ల రూపాయలు అధనంగా ఫస్ట్ క్వార్టర్‌లో మళ్లీ రిలీజ్ చేసే అవకాశం వుంది. అంటే ఆ డబ్బు అంతా కూడా ఫస్ట్ క్వార్టర్‌లో we are releasing that money. ఆ విధంగా మీరు ఆలోచిస్తే మొత్తం మూడు వందల ముప్పై ఎనిమిది కోట్ల నలుబది లక్షల రూపాయలు ఈరోజు వివిధ కార్యక్రమాలలో ఇప్పటికీ బ్యాలెన్స్ వున్నాయి. ఆ డబ్బులు అన్ని జిల్లాలలో availability గా వుందని స్పష్టంగా తెలియచేస్తున్నాను. అయిదు వందల ఎనభై ఏడు కోట్ల డెబ్బది రెండు లక్షల రూపాయలు అదనంగా రిలీజ్ చేస్తున్నాము. డబ్బులు దగ్గర అందరికీ క్లారిటీ వుండాలనే ఉద్దేశ్యంతో నేను ఈ ఫిగర్స్ మీకు ఇస్తున్నాను. ఆ విధంగా ఇంకా వంద కోట్ల రూపాయలు మార్కెట్ ఫండ్ నుంచి కాని ఆర్ అండ్ బి కాని పంచాయితీ రోడ్లకు ఇచ్చాము. అది కూడా అధనంగా వుంది మొత్తం సబ్జెక్ట్ వారీగా మీరు చూస్తే RWS కోసం గ్రామీణ ప్రాంతాల నీటి కోసం నూట నలభై నాలుగు కోట్ల డెబ్బది తొమ్మిది లక్షలు వుంది. ఫస్ట్ క్వార్టర్‌లో 185.49 కోట్ల రూపాయలు రిలీజ్ చేశాము. డ్రౌట్ కోసం 121.25 కోట్లు రిలీజ్ చేశాము. ఇప్పటికీ 58.6 కోట్లు ఖర్చు పెట్టారు. బ్యాలెన్స్ 63.24 కోట్లు వుంది. దీనికి అధనంగా డెబ్బది అయిదు కోట్ల రూపాయలు మళ్లీ కరవు ఫండ్స్ నుంచి ఈరోజు అందుబాటులో పెడుతున్నాము. ఈ విధంగా 467.52 కోట్ల రూపాయలు ఈరోజు రాష్ట్రంలో కరవు క్రింద కాని రెగ్యులర్ ప్రోగ్రామ్స్ క్రింద కాని త్రాగునీటి కోసం కాని గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులో పెట్టామని మీకు తెలియచేస్తున్నాను. అర్బన్ ఏరియాలలో కొత్త స్కీమ్స్ కొన్ని వచ్చాయి. అవన్నీ కూడా 505 కోట్ల రూపాయలు 38 వాటర్ స్కీమ్స్ కోసం కేటాయించాము. డ్రౌట్‌లో 35 కోట్ల రూపాయలు ఇచ్చాము. డ్రౌట్ ఎక్స్‌టెంట్ 31.91 కోట్ల రూపాయలు వుంది. బ్యాలెన్స్ ఇంకా మూడు కోట్ల నాలుగు లక్షలు వుంది. ఈరోజు మళ్లీ ఇరవై కోట్ల రూపాయలు అన్ని మున్సిపాలిటీలకు డబ్బులు శాంక్షన్ చేశాము. ఆ విధంగా అధనంగా ఇరవై కోట్ల రూపాయలు ఇస్తున్నామని తెలియజేసుకుంటున్నాను. హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ క్రింద ఇంతకు ముందు అయిదు కోట్లు ఇచ్చాము. 5 కోట్లు ఖర్చు పెట్టారు, ఇంకా పది కోట్లు కావాలని అడిగారు. ఇప్పుడు పది కోట్లు కూడా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్‌కి హైదరాబాద్‌కి ఇస్తున్నాము. ఇంతకు ముందు చెప్పిన employment generatonకి 338.93 కోట్ల రూపాయలు ఇప్పటికే వుంది. వంద రూపాయలు మార్కెట్ కమిటీ వుంది. 438.93 కోట్ల రూపాయలు రోడ్ల కోసం కేటాయించడం జరిగింది ఇదే కాకుండా ఫస్ట్ క్వార్టర్‌లో 387.72 కోట్ల రూపాయలు శాంక్షన్ చేస్తున్నాము. అంతేకాకుండా, RIDF ద్వారా రెండు వందల కోట్ల రూపాయలు వచ్చే అవకాశం వుంది. డ్రౌట్ క్రింద ఇరవై కోట్ల రూపాయలు ఇచ్చాము. పదమూడు వరకు ఖర్చు పెట్టారు. పద్నాలుగు కోట్ల రూపాయలు వున్నాయి. ఈరోజు మళ్లీ అధనంగా వంద కోట్ల రూపాయలు రిలీజ్ చేసి రాష్ట్రంలో ఎక్కడైనా సరే పనులకు డబ్బులు కావలన్నప్పుడు వున్న డబ్బులు చాలక పోతే ఇది extra గా పెట్టుకొని దీనికి ఇవ్వడం జరిగింది ఈ విధంగా రిలీజ్ చేసిన డబ్బులు చూస్తే 1140 కోట్ల 65 లక్షల రూపాయలు ఈరోజు పనుల కోసం, ఉపాధి కోసం ఇది కాకుండా మూడు లక్షల రూపాయలు బియ్యం కోసం వుంది. ఆ బియ్యం కాకుండా రెండు లక్షల పైన SDRF మామూలుగా రెగ్యులర్ గ్రాంట్‌గా వుంది. ఈ కార్యక్రమాలు మనం చేశాము. Animal Husbandryలో పశువుల కోసం కూడా మనము ఆలోచన చేశాము. అందుకని ఇరవై కోట్ల ఇచ్చాము. ఇప్పటివరకూ, నాలుగు కోట్ల తొంభై ఏడు లక్షలు ఖర్చు పెట్టారు. 12 కోట్ల 3 లక్షలు వుంది ఈరోజు మళ్లీ 25 కోట్ల రూపాయలు ఇస్తున్నాము. మొత్తం 40..03 కోట్ల రూపాయలు గడ్డి కోసం, మేత కోసం కావాలంటే ఫస్ట్ టైం చరిత్రలో పశువుల

కోసం నలభై కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది. మన కంటే ఇంకా తీవ్రంగా వున్న వేరే రాష్ట్రాలలో కూడా ఏమి ఇచ్చారో మీరే ఆలోచించండి? మీరే అర్థం చేసుకోండి? That is our commitment అని చెప్పి మరొకసారి మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా Agriculture Department కి ఇప్పటికీ 39 కోట్ల 12 లక్షల రూపాయలు వారి దగ్గర వుంది. సీడ్స్‌కి కేటాయించడం జరిగింది. ఆ విధంగా ఇచ్చాము. అన్నింటికంటే ముఖ్యమైనది కరవు. కరవు ఫించనులు వున్నాయి. కొంతమంది చాలా బాధ పడుతున్నారు. ఈరోజు ఒల్డేజ్ ఫించనులు వున్నాయి. వీటిని 15 లక్షల 19 వేలు ఇచ్చాము. 75 రూపాయలు ఇస్తున్నాము. కరవు కోసం మళ్లీ నాలుగు లక్షల పెన్షన్ల కొరకు ఇచ్చాము. విడో పెన్షన్ల కోసం ఒక లక్షా ఇరవై ఏడు వేల ఆరు వందల పదహారు ఇచ్చాము. డిసిబుల్డ్ ఫించనుకి 50 వేలు ఇచ్చాము. డ్రౌట్ ఫించనుకు నాలుగు లక్షలు ఇచ్చాము. మొత్తం చూస్తే 21 లక్షలు దగ్గర దగ్గర భారతదేశంలో ఏ రాష్ట్రం అయినా ఇచ్చిందంటే అది ఆంధ్రప్రదేశ్ అని తెలియచేస్తున్నాను ఈ రోజు పేద కుటుంబంలో ఒక ఫించనుతో 21 లక్షల మందిని ఆదకుంటున్నాము. అదే విధంగా అన్న యోజన క్రింద 6 లక్షల 22 వేల 800 కుటుంబాలను 35 కేజీల బియ్యాన్ని కేంద్రప్రభుత్వ సహకారంతో ముడు రూపాయలకు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా వారిని ఆదుకోవడం జరిగింది. అదే విధంగా యూనియన్ బడ్జెట్‌లో ఇంకా రెండు లక్షల మందికి మళ్లీ ఈ మూడు రూపాయలతో 35 కేజీలు ఇస్తునామన్నారు. అన్నపూర్ణ యోజన క్రింద పది కేజీల బియ్యాన్ని నెలకు ఇవ్వదలచి అక్కడ 93,200 వుంది. దీనిని కూడా ఇవ్వడం జరిగింది. చాలా వరకు కొన్ని గ్రామాలలో కొన్ని సమస్యలు వున్నాయి. ఆ విధంగా చూసినట్లయితే కొంతమంది పనికోసం వారి పెద్దవారిని వదలి పోతున్నారు. అలా వెళ్లడం చాలా బాధాకరం . కాబట్టి నేను, మా క్యాబినెట్ ఆలోచించి వారికి పని కల్పించడం జరిగింది. అదే విధంగా పది లక్షల మందికి నెలకి పది కేజీల చొప్పున 54 నెలలు ఉచితంగా బియ్యం ఇస్తున్నాము,ఇది ఫస్ట్ టైం . ఎందుకంటే ప్రజల బాధలను మనం అర్థం చేసుకోవాలి కదా. అందుకని పది లక్షలు ఇస్తున్నాము. అదే విధంగా 40 లక్షల 12 వందల 616 కుటుంబాలకు ఫించనులు, బియ్యం ఇచ్చిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కు దక్కింది. ఇవే కాకుండా ఈ రోజు మధ్యాహ్న భోజనం కూడా మనం ప్రవేశపెట్టాము. ఇది continue చేస్తున్నాము. ఇవన్నీ మనం చేస్తున్నాము. 5 లక్షల బియ్యం లో, మనకు కావాలంటే రెండు వేల 280 కోట్ల రూపాయలు అనేక కార్యక్రమాల ద్వారా వుంది. రాబోయే నాలుగు నెలలలో ఖర్చు పెట్టే అవకాశం వుంది.

సా.6.30

ఈరోజు 266 కోట్ల రూపాయలు కరువు కింద శాంక్షన్ చేస్తున్నాము . అలా ముందుకు పోతున్నాము . ఈ సందర్భంగా ఒక విషయం తెలియచేస్తున్నాను . తాత్కాలికంగా రాబోయే 4-5 నెలలు పేదవారిని ఎట్లా ఆదుకోవాలి, ఎట్లా పని కల్పించాలి, గడ్డి, నీరు గాని ఎలా ప్రొవైడ్ చేయాలని ఆలోచిస్తున్నాము . శాశ్వతంగా నివారించడానికి ఆలోచించవలసిన అవసరం వుంది . ఇరిగేషన్ ప్రాజెక్టులను అన్నిటిని ఒకసారి రెవ్యూ చేస్తున్నాము . కాబట్టి, ఈ సంవత్సరం ప్రభుత్వం ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రయారిటీ ఇస్తున్నది . ఇది కూడా ఆలోచించాలి . ప్రజలలో కుడా నీటి వినియోగం విషయంలో చైతన్యం తీసుకువచ్చి నీటి విలువను తెలియచేయాలి . దాని గురించి అందరం కూడా మాట్లాడుతున్నాము – మళ్లీ మర్చిపోతున్నాము . రేపు వర్షాలు పడినప్పటికి కూడా ప్రజలలో చైతన్యం రావడం లేదు . బాధ్యత పెరగడం లేదు . కష్టాలు వచ్చినప్పుడు బాధపడడం తప్ప శాశ్వతంగా నివారించడానికి అందరూ ఆలోచించలేకపోతున్నారు . ప్రపంచం మొత్తం చూస్తే, సముద్రం నీరు 93 శాతం వుంటె, 3 శాతం మాత్రమే మంచి నీరు వుంది . 3 శాతంలో కూడా 2 శాతం ఐస్ కప్పబడి వుంది . ఒకే ఒక్క శాతం మాత్రమే త్రాగడానికి నీరు మనకు లభిస్తున్నది . ఆ విధంగా ఆలోచిస్తే, రేన్ ఫాల్ చూస్తే, 41 శాతం ఎవాపొరేషన్‌లో పోతుంది . సాయిల్ మాయిస్చర్ 10 శాతం వుండాలి . గ్రౌండు వాటర్ 9 శాతం వస్తున్నది . ఈ విషయం ఆలోచించుకోవలసిన అవసరం వుంది . ఈ గ్రౌండు వాటర్‌ను రీఛార్జి చేయాలి . రీఛార్జి చేసే విధంగా ముందుకు పోతున్నాము . గ్రౌండు వాటర్‌కు సంబంధించి చాలా సమస్యలు వున్నాయి . కొన్ని కొన్ని మండలాల ట్రెస్. మండలాలు గా వున్నాయి . అక్కడ వర్షపాతం తక్కువగా వుంది . భూగర్భజలాలు ఉపయోగిస్తున్నారో అక్కడ అన్ని సమస్యలు వచ్చే అవకాశం వుంది . నేను అనంతపూర్, మహబూబ్‌నగర్ తిరిగాను . అనంతపూర్, మహబూబ్‌నగర్‌లో

తక్కువ వర్షపాతం వుంది . అనంతపూర్‌లో పంట పండిస్తున్నారు . ప్రజల్లో మార్పు రావాలి . సన్‌ఫ్లవర్ పెట్టారు . పర్సనల్‌గా చూశాను . 8 సార్లు వాటర్ ఫీడింగు ఇస్తే చాలు . వరి కంటె ఎక్కువ ఆదాయం వస్తుందని స్వయంగా రైతులు చెప్పారు . ప్రజలలో పంటలపై అవగాహన పెంచాలి . వారిలో చైతన్యం తేవాలి . శ్రీ అశోకగజపతిరాజుగారు ఒక మాట చెప్పారు . డబ్బులు లేకపోతే, అప్పు అయినాతెచ్చుకుంటాము . నీరు తెచ్చుకునే పంస్థితి లేదు . ట్రాన్సుపోర్టు చేయలేకపోతున్నాము . ఇరిగేషన్‌కు ఉపయోగించుకుంటూనే, భూగర్భజలాలు వినియోగం సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని వాటర్ షెడ్డులను నిర్మించుకున్నాము . గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో మనం ఇక్కడ నీరు ఎంత వుంది? ఏ పంటలు వేస్తున్నాము, ఏ విధంగా ఉపయోగించుకోవలో ఆలోచించాలి . ఈరోజు ఒక హెక్టారుకు నీరు వాడితే, సన్‌ఫ్లవర్‌గాని, వేరుశనగగాని, మేజ్‌గాని వేస్తే 2.5 ఎకరాలకు ఉపయోగపడే అవకాశం వుంది . డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పెడితే, నాలుగు హెక్టార్లకు ఉపయోగపడె అవకాశం వుంది . ఒక ఎకరం వరి వేస్తే నాలుగు ఎకరాలు డ్రై క్రాప్‌కు ఉపయోగించుకునే పరిస్థితి వుంది . ఎక్కడెక్కడ డ్రిప్ ఇరిగేషన్ పెట్టారో అక్కడ మంచి ఫలితాలు వచ్చాయి . ఏమాత్రం కూడా వేస్టుకాకుండా నీరును రూట్‌కు వదిలిపెట్టే పరిస్థితి వస్తున్నది . ఒక్క డ్రాప్ నీరు కూడా వేస్టుకాకుండా సద్వినియోగం అయ్యే పరిస్థితి వుంది . డ్రిప్ ఇరిగేషన్‌లో షుగర్‌కేన్ 3.52 హెక్టార్లు నీరు వాడుకు నే అవకాశం వుంది . కృష్ణా డెల్టాలో 80 లక్షలు వుంటె, ఈ కరువు లో కూడా 120 లక్షలు ఎకరాలు పండించారు . నీరును సమర్థవంతంగా ఉపయోగించారు . కరువు వచ్చినప్పటికి కూడా చాలా జాగ్రత్తగా వాడారు . ఒక విషయం ఆలోచించాలి . నీరుగాని, కరెంటుగాని, సహజవనరులుగాని, రాబోయే తరాలకు తెలియచేయాలి . అనంతపూర్ జిల్లాకు పోయాను . దారిలో చూశాను . ఇంట్లో లైట్లు వెలుగుతున్నాయి . అంతా వున్నారు . నేరుగా వెళ్లాము – ఆ రైతు ఏమి చేశాడంటె, పంపుసెట్లు పక్కన వుంటూ, లైట్లు వేసుకుని వున్నాడు . అడిగితే ఇంకొక లైటు కూడా లోపల వుందని చెప్పారు . ఆయనకు ఊరికే రావచ్చు . ఎంత ఎనర్జీ వాడుతున్నాము . రాత్రింబవళ్లు ఏ విధంగా ఉపయోగించారు, ఇవన్ని ఆలోచించాలి . చాలా గ్రామాలకు నేను పోయాను . పగటిపూట కూడా లైట్లు వెలుగుతుంటె, స్ట్రీటు లైట్లుగాని, వెలుగుతున్నాయి . బందు చేసే పరిస్థితి లేదు . ఊరికే రావడం లేదు కరెంటు . సేవింగ్ చేయకపోతే చాలా సమస్యలు వచ్చే అవకాశం వుంది . వాటిని కూడా ఆలోచించవలసిన అవసరం వుంది . ఎస్ఆర్ఎస్‌పిలో , గోదావరిలో, పెన్నాలో ఈ వాటర్ మేనేజ్‌మెంటు పెట్టారు . చాలా తక్కువ వాటర్‌తో ఎక్కువ పంటలు పండించి, ఉత్పత్తిని పెంచడం జరిగింది . బాగా చేశారని మీకు తెలియచేసుకుంటున్నాను . ఒక ఎగ్జాంపుల్ చెపుతున్నాను . కుప్పం నియోజకవర్గంలో స్టడి చేశాము . ఈ నియోజకవర్గంలో పంటలను మార్చగలిగాము . దాని వల్ల 6 వేల ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ వుంది . ఈ కరువు కాలంలో రెండు పంటలు పెట్టి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా చేసుకుంటున్నారు . ఎక్సుప్లోర్ బాగా చేశారు . వాటర్ సేవ్ చేశాము . ఏవరేజ్ నీటి వాడకం చూస్తే 11.3 వుంటె ఎకరాకు నేషనల్ లెవెల్‌లో 7 వుంది . స్టేట్‌లెవెల్‌లో 8.8 వుంది . మిర్చి విషయంలో 40 ఏవరేజ్ వుంది . నీటి వినియోగం పెరిగింది . స్టేటు లెవెలలో 91 ఎకరాకు వస్తే, పంట 8 మెట్రిక్ టన్నులు వస్తుంది . క్యాప్సికం అయితే 40 వాటర్ సేవింగ్సు వుంది . నేషనల్ లెవెల్‌లో 6.5 వుంది, స్టేటు లెవెల్‌లో 6.24 వుంది . 55 మెట్రిక్ టన్నులు పాప్‌కార్ను వస్తుందని తెలియచేస్తున్నాను . 45 శాతం వాటర్ సేవింగ్సు వచ్చింది . నేషనల్ లెవెల్‌లో 4 మెట్రిక్ టన్నులు వస్తే ఇక్కడ 12 మెట్రిక్ టన్నులు వచ్చింది . పప్పుదినుసులు 48 శాతం వాటర్ వుంది . వరల్డు లెవెల్‌లో 6.6 వుంటె, నేషనల్ లెవెల్‌లో 7 మెట్రిక్ టన్నులు వుంటె, స్టెట్‌లెవెల్‌లో 9.2 వుంది . ఈ విధంగా ఈ రోజు ఇక్కడ రైతాంగం కూడా 50 శాతం సబ్సిడీ ఇస్తున్నాముస . మొదలు ఒక ఎక్స్‌పెరిమెంటు కింద తీసుకున్నాము . కరువు కింద డబ్బులు ఖర్చు చేస్తున్నాము . అక్కడ ఎక్స్‌పెరిమెంటు సక్సెస్ అయింది . భారతదేశంలో చూస్తే, ఇటీవలి కాలంలో చైనాలో 2కోట్ల 50 లక్షల ఎకరాలు రాబోయే 5 సంవత్సరాలలో డ్రిప్ ఇరిగేషన్ పెడతామని ముందుకు వచ్చారు . ప్రపంచం మొత్తం రియలైజ్ అవుతున్నది . మనం కూడా కావాలి . ఇవన్నీ చేయగలగాలి . ఒకసారి ఆలోచిస్తే, 10 లక్షలు డ్రిప్ ఇరిగేషన్ వుంది . ఒక్క మహారాష్ట్రలో 4 లక్షల 50 వేలు వుంది . మన దగ్గర 1 లక్ష 68 వేలు వుంది . మొత్తం దేశం

అంతటా కలిస్తే 4 లక్షల కంటె తక్కువ వుంది . అమెరికాలో 20 లక్షలు డ్రిప్ ఇరిగేషన్ వుంది . ఆ విధంగా ఆలోచించవచ్చు . డ్రిప్ ఇరిగేషన్‌కు పెద్ద ఎత్తున పోతే తప్ప సమస్య పరిష్కారం కాదు .
సా.6.40

ఒక ప్రక్క వాటర్ కన్జర్వేషన్ చేసుకుంటూనే మరొక వైపు వాటర్‌ను సద్వినియోగం చేసుకోవడానికి వాటర్ మేనేజ్‌మెంట్ కోసం కాలువలు గాని, మనకుండే మిషన్స్, పంపుసెట్లను సక్రమంగా యూజ్ చేసుకుంటూ పెద్ద ఎత్తున ముందుకు పోవలసిన అవసరం వుంది. అందుకే ఎ.పి. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ఫేజ్-1 లో రాబోయే రోజుల్లో 6.25 లక్షల ఎకరాలలో అంటే 2.5 లక్షల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్‌ను చేపట్టడానికిప్రభుత్వం నిర్ణయించింది. Total cost of the Project is Rs.1120 crores.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డిః డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించిన టాస్క్‌ఫోర్స్ కు ముఖ్యమంత్రిగారు ఛైర్మన్ అయినందుకు కంగ్రాట్యులేషన్స్ చెబుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః థ్యాంక్యూ . ఆవిధంగా రూ. 1120 కోట్లతో ప్రాజెక్టు తయారుచేస్తున్నాం . ఎకరానికి యావరేజ్‌గా – పంటను బట్టి మారుతుంది – రూ. 50వేలు వరుసగా పెట్టుకున్నాం . 50 శాతం ప్రజల కాంట్రిబ్యూషన్ పెట్టాం, 50 శాతం మనం సబ్సిడీ ఇస్తున్నాం . బ్యాంకు లోను కూడా ఆర్గనైజ్ చేస్తున్నాం . ఫార్మర్ పే చేయవలసిన అవసరం లేదు. ఆ డబ్బులు వచ్చిన తర్వాత ఫార్మర్ దానికి రీ పే చేసే పరిస్థితి వస్తుంది. నేను కుప్పం నియోజకవర్గంలో పర్సనల్‌గా చూశాను. చాలా ఎగ్జాంపుల్స్ వున్నాయి. అక్క డ చూస్తే, ఎకరానికి రూ. 50 వేలు గాను అందులో రూ. 25వేలు సబ్సిడీ ఇచ్చి మరో రూ. 25 వేలు బ్యాంకు లోను క్రింద ఇప్పించాం . మూడు పంటలు పెట్టి ఒకే సంవత్సరం తిరిగి ఆ డబ్బు మొత్తాన్ని పే చేశారు. వారికి ఆదాయం వస్తే పే చేయడం పెద్ద కష్టమేమీ కాదు. మొత్తం ప్రాజెక్ట్ ఖర్చు రూ. 1120 కోట్లలో 50శాతం ఇవ్వడానికి నాబార్డు వాళ్లు కూడా ఒప్పుకున్నారు. ఐదు ఇన్‌స్టాల్‌మెంట్లలో వారికి తిరిగి పే చేయబోతున్నాం . డబ్బుల అరేంజ్‌మెంట్‌కు వాళ్లు ఒప్పుకున్నారు. ప్రిన్సిపల్ అగ్రిమెంటుకు కూడా ఒప్పుకోవడం జరిగింది. బ్యాంకులను కూడా పిలిపించి మాట్లాడాను. మిగతా 50 శాతం ఎమౌంటును ఇవ్వడానికి బ్యాంకులు ముందుకు వచ్చాయి. దేశంలో డ్రిప్ ఇరిగేషన్ చాలా తక్కువగా వుంది. కెపాసిటీ రూ.400 కోట్లు, 500 కోట్ల కంటె టర్నోవర్ లేదు. దీన్ని రూ. 1150 కోట్లకు తీసుకపోవాలి. దేశమంతా డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవాలి. డిమాండు బాగా పెరిగే అవకాశం వుంది. ఇంకా కంపెనీలను ప్రమోట్ చేస్తే డ్రిప్ బాగా పెరుగుతుంది. మన రాష్ట్రంలో వుండే 625 స్ట్రెస్ మండలాలలో మండలానికి వెయ్యి ఎకరాల చొప్పున 6.25 లక్షల ఎకరాలు ఫేజు-1 క్రింద పెడుతున్నాం . స్ట్రెస్ మండలాల లిస్ట్ మీదగ్గర వుంది, కాబట్టి ఆలోచించుకుని వాటిని మానీటర్ చేసుకోమంటున్నాను. ఒకసారి డ్రిప్ ఇరిగేషన్ పెట్టి వెళితే దాన్ని మెయిన్‌టెయిన్ చేసుకోకుంటే, అవగాహన లేకుంటే అది కొలాప్స్ అవుతుంది. అందుకే ఒక పద్ధతిని ఆలోచించాం . ఎవరైతే మాన్యుఫ్యాక్చరర్స్, సప్లైయర్స్ వున్నారో వాళ్లు డ్రిప్ ఇరిగేషన్ పెడితే వాళ్లకు 50శాతం మొత్తాన్ని బెనిఫీషియరీస్ బ్యాంకులో లోన్ తీసుకుని ఇస్తారు, మిగతా 50 శాతం నాబార్డు ద్వారా మనం తీసుకుని వాళ్లకు ఇస్తాం . కాని ఐదు సంవత్సరాలు వాళ్లు మనకు గ్యారంటీ ఇవ్వాలి. ఈ ఐదు సంవత్సరాలూ వారే మెయిన్‌టెయిన్ చేయాలి డ్రిప్‌ను. ఆగ్రో ఎకనామిక్ ప్రాక్టీసెస్, పోస్ట్ హార్వెస్టింగ్ టెక్నాలజీ, మార్కెటింగ్, డ్రిప్ నిర్వహణ తదితర వాటన్నింటినీ పెట్టి వాళ్లకే బాధ్యత అప్పజెప్పతున్నాం . ఎవరైతే దీనికి వస్తున్నారో వాళ్లకే ఇస్తున్నాం . చాలా మంది సుముఖంగా వున్నారు. నేను పిలిపించి మాట్లాడాను . పూర్తి రెస్పాన్సిబిలిటీ తీసుకుంటున్నారు, ఎక్స్‌టెన్షన్ వర్క్ కూడా వారే చేయడానికి ముందుకు వచ్చారు. అందులో కూడా ఏదైతే పంట వస్తుందో దానికి మినిమమ్ ప్రొడక్టివిటీ పెట్టాం, ఎనర్జీ సేవింగ్, అలాగే నీటి ఆదా ఈవిధంగా మూడు క్లాజులను పెట్టుకుని, మినిమమ్ మాగ్జిమమ్ పెట్టుకుని ఎవరైతే బాగా పని చేస్తారో వాళ్లను ప్రోత్సహించాలనుకుంటున్నాం . ఆవిధంగా ఈ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేసుకుంటున్నాను. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ – హార్టికల్చర్ ను ఇన్‌ఛార్జ్‌గా పెడుతున్నాం . అదే జిల్లాస్థాయిలో అయితే పి.డి. – డిపిఎపి ను ఇన్‌ఛార్జ్‌గా పెడుతున్నాం . ఇప్పుడు వుండే బోర్‌వెల్స్, ట్యూబ్

వెల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ వీటన్నింటినీ డ్రిప్‌కు లింక్ చేస్తాం . హార్టికల్చర్, సెరికల్చర్, షుగర్‌కేన్, వెజిటబుల్స్ తదితర పంటలు, ఐ.డి. క్రాప్స్ వీటన్నింటినీ ఈ స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ రెండింటికీ కనెక్ట్ చేస్తున్నాం . భారతదేశం మొత్తంలో డ్రిప్ క్రింద పది లక్షల ఎకరాలుంటే కేవలం ఒక్క ఫేజులోనే రాష్ట్రంలో 6.25 లక్షల ఎకరాలకు రూ. 1120కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ ప్రాజెక్టును మొదలు పెడుతున్నాం . Finally we need to recognize that drought is not only a national disaster. But it is obvious by now that historically humanity has brought drought upon itself. Royal Geography society Magazine లో చెప్పినట్లుగా ఇది నేచర్ వల్ల రాలేదు. మానవుల తప్పు కూడా వుంది. అత్యంత ఆశ వుంది, అందుకనే దేశంలో, ప్రపంచంలో మనం కరువుకు కారణం అవుతున్నాం . ఎక్కడ తుఫాను వచ్చిన ఏదో అనుకోకుండా వచిందని అనుకుంటాం గాని కరువు వస్తే మాత్రం దానికి మనమందరమూ కారణం . మనమందరమూ సరిగా చేస్తే కొంతవరకు కరువును ఎదుర్కోవడానికి అవకాశం వుంది. ఏవిధంగా ఆలోచించాలో ఆవిధంగా ఆలోచించి ముందుకు పోవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను. There is an uncommon opportunity today to reduce human suffering if political will, professional skill and people's action are brought together. పొలిటికల్ విల్ అయితే వుంది, ప్రొఫెషనల్ స్కిల్ కూడా తీసుకుంటున్నాం, పీపుల్స్ యాక్షన్ కావాలంటే మీరందరూ సహకరించాలి . అందరూ భాగస్వాములు కావాలి, ఆవిధంగా కాగలిగితే తప్పకుండా ఈరోజు కాకపోయినా ఐదారు సంవత్సరాలలో human suffering ను కంట్రోల్ చేయడానికి అవకాశం వుంది. డ్రిప్ ఇరిగేషన్ ఫేజ్-1 గురించి మాత్రమే చెప్పాను. నేను ఈ విషయాలన్నింటినీ కేంద్రంలో వున్న ప్రధానమంత్రిగార్కి, డెప్యూటీ ప్రైమ్ మినిష్టర్‌గార్కి, అలాగే ఫైనాన్స్ మినిష్టర్‌గార్కి చెబితే, వాళ్లు ఏమన్నారంటే దీనికి నేషనల్ లెవెల్‌లో ఒక రిపోర్టు తయారు చేయండి, అవసరమైతే ఏమేమి కన్‌సెషన్స్ ఇవ్వాలో ఆలోచించుదామన్నారు. దుర్వినియోగం లేకుండా సద్వినియోగం అయ్యేదానికి లాంగ్ రేంజ్‌లో సస్టెయినబిలిటీ వచ్చే ఒక మోడల్ ను ఇవ్వమన్నారు. అవసరమైతే డ్రిప్ ఇరిగేషన్‌లో ఉపయోగించే ఎక్విప్‌మెంట్స్‌కు సంబంధించి ఎక్సైజ్ డ్యూటీ, ఇన్‌కమ్ ట్యాక్స్, సేల్స్‌ట్యాక్స్ మొదలైన వాటిని మినహాయింపుగా ఇస్తే, ఇంకొక ఐదు, పదివేలు ఖర్చు తగ్గే అవకాశం వుంది. దాన్ని కూడా ఆలోచించాలి. ఏదో సబ్సిడీ వస్తుంది కదా అని ఒకసారి దాన్ని పెట్టి దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసేలా చూడవలసిన అవసరం వుంది. అధ్యక్షా, ఈ దేశంలో వనరులు లేక కాదు, వున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నాము. నేను ఈ సభలో రాజకీయాలు మాట్లాడడం లేదు. మీరు దయచేసి అర్థం చేసుకోవాలి. ప్రజలు సమస్యల్లో వున్నారు, కష్టాలలో వున్నారు. ఎక్కడ చూసిన వర్షాలు లేక నీరు లేక, పనులు లేకపోవడం వల్ల చాలా బాధల్లో వున్నారు. వాళ్లు hardships లో వున్నపుడు ఆదుకోవలసిన బాధ్యత మనందరి మీదా వుంది. ఈరోజు నేచర్ ఫెయిల్ అయింది. ప్రకృతి చిన్నచూపు చూసింది. దీనివల్ల బలహీన వర్గాలు, పేదవాళ్లు, vulnerable sections వీరందరూ బాధపడే పరిస్థితి వుంది. డబ్బున్న వారికి సమస్యలేదు, డబ్బుతో తమ అవసరాలు తీర్చుకోగలరు. కాని నిరుపేదలే దీని వల్ల బాగా సఫర్ అయ్యే అవకాశం వుంది. ఈరోజు మనం కూడా దానికి యాడ్ చేసే పరిస్థితికి రావద్దని, కావాలని రాజకీయాలు చేసుకుని వారు కష్టాలలో వుంటే ఒక కన్‌ఫ్యూజన్‌ను క్రియేట్ చేసి, లేనిపోని విమర్శలు చేసి వాళ్లు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి తేవద్దని ఇక్కడ వుండే నాయకులను, రాష్ట్ర నాయకులను, అన్ని రాజకీయ పార్టీలను కోరుతున్నాను. ఈరోజు రాజకీయ పార్టీలు గాని, ప్రజాప్రతినిధులు గాని, అడ్మినిస్ట్రేషన్ గాని మనమందరమూ ఒకటిగా కలిసి ఈ సమస్యను ఎదుర్కోవలసిన అవసరం వుందని తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వ యంత్రాంగానికి కూడా చాలా స్పష్టంగా చెప్పాను. ప్రజలు కష్టాలలో వున్నారు, మీరు ఏమాత్రం ప్రమత్తంగా వుండడానికి వీలులేదు, ఎక్కడైనా ప్రమత్తంగా వుంటే ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని యంత్రాంగానికి చాలా స్పష్టంగా చెప్పాం . ఎప్పుడైనా తుఫాను, వరదలు వచ్చినపుడు ప్రభుత్వం చాలా కఠినంగా ఉంటుంది. కఠినంగా వుంటే తప్పు వారు చేయలేరు గనుక ఒకసారి పని అప్పజెప్పితే ఆ పని చేసే వరకు వాళ్లను బాధ్యులను చేసి పనిని పూర్తి చేస్తున్నాం . అదే టాస్క్‌ను ఇక్కడ కూడా ఇస్తున్నాం . ఏ అధికారైనా సరే సరిగా నీరు ఇవ్వలేకపోయినా, ట్రాన్స్‌పోర్టేషన్‌ను అరేంజ్ చేయకపోయినా, పని కల్పించలేకపోయినా, వున్న డబ్బులు సద్వినియోగం చేయకపోయినా కఠినమైన చర్యలు తప్పవని చాలా స్పష్టంగా చెప్పాం . మీరు కూడా పూర్తిగా సహకరించాలని కోరుతున్నాను. ఈరోజు ఇక్కడ మానవత్వం వుంది, ఈరోజు

మనమందరమూ ఇక్కడ వున్నది రాజకీయాల కోసం కాదు. మనలో మానవత్వం వుంది. ప్రజలు ఈనాడు కష్టాలలో వున్నారు అలాంటి వారిని ఎంతవరకు ఆదుకోగలమో అంతవరకు ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. ఈరోజు మన ముందున్న సమస్య చాలా పెద్ద సమస్య . చాలా జటిలమైన సమస్య. నేనేదో చాలా సింపుల్‌గా చెప్పడం లేదు. అందరూ కూడా రాత్రింబవళ్లు కష్టపడితే తప్ప ఈ పరిస్థితిని అధిగమించలేము. ఏ పార్ట్‌లోగాని, ఎక్కడైనా సరే అధికారులు ప్రమత్తంగా వున్నపుడు నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తే తప్ప ఈ పరిస్థితిని ఎదుర్కోవడం సాధ్యం కాదని తెలియజేసుకుంటున్నాను. ప్రభుత్వం ఈ విషయంలో చాలా స్పష్టంగా వుంది. నేను చాలాసార్లు మంత్రులతో చెప్పాను, అధికార యంత్రాంగానికి, కలెక్టర్లకూ చెప్పాను. ఎక్కడా కూడా ప్రమత్తత, అశ్రద్ధ లేకుండా ప్రతి ఒక్కరు పని చేయవలసిన అవసరం వుంది. మామూలు పరిస్థితుల్లో ఒకటి, రెండు ల్యాప్సెస్ వుంటే ఫర్వాలేదు గాని ఈరోజు కష్టాలలో వున్న ప్రజలను ఒక స్ఫూర్తితో ఆదుకోవడానికి ముందుకు రావలసిన అవసరం వుంది. ఆవిధంగా అడ్మినిస్ట్రేషన్ ముందుకు పోవాలని, ఆవిధంగా వెళ్లడం కోసం ఈ ప్రభుత్వం ఎలాంటి ఎఫర్ట్స్ ను కూడా స్పేర్ చేయం .
సా.6.50

ఎవరు అప్రమత్తత చూపించినా, అశ్రద్ధ చూపించినా వారిని వదిలిపెట్టము. ఆ విధంగా ప్రతి ఒక్కరి దగ్గర పనులు చూపించి రాష్ట్రంలో ఎక్కడైతే కష్టాలు ఉన్నాయో అక్కడ వారిని ఆదుకోవడానికి ముందుకు పోతాము అని తెలియజేస్తున్నాను. ఇంకో పక్క చూస్తే కేంద్రం ఈ రోజు మనకు 5 లక్షల టన్నుల బియ్యం ఇచ్చారు. ఇంకా డబ్బు ఇవ్వలేదు. ఈ రోజు కొంత డబ్బు ఇవ్వవలసిన అవసరం ఉంది. 40 సంవత్సరాలలో ఎప్పుడూ లేనంత పెద్ద సమస్య ఇప్పుడు ఉంది. ఆ విధమైన సమస్యను ఆదుకోవాలన్నప్పుడు కేంద్రం కూడా ఉదారంగా ముందుకు రావలసిన అవసరం ఉంది. నేను కేంద్రాన్ని కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ హౌస్ తరఫున ఒక తీర్మానం ప్రవేశపెడుతున్నాను. ఈ తీర్మానం ద్వారా కేంద్రాన్ని మళ్లీ రిక్వెస్ట్ చేసి వారిని కూడా ఆర్థిక సహాయం చేయమని కరవులో ఉన్న ప్రజలను ఆదుకోమని మీ ద్వారా కోరుతున్నాను. ఈ తీర్మానం చూస్తే ---

Madam Speaker, I beg to move:

"That this House unanimously expresses its serious concern over the severe drought situation prevailing in the State and conveys its heartfelt sympathies to the affected people, particularly the vulnerable sections of the Society. This House also unamiously requests the Government of India to provide adequate and timely assistance to combat this severe drought. Government of India is also requested for release of cash assistance of Rs.2374 crores and 20 lakh tonnes of rice."

అధ్యక్షా, మనం చేసే పనులు చేస్తూనే కేంద్రంపైన వత్తిడి తీసుకుని వచ్చి ఆ విధంగా వారిని కూడా సహాయం చేయమని మరొకసారి కోరుతూ, ఆ విధంగా ఈ తీర్మానం అందరూ కూడా ఏకగ్రీవంగా సపోర్టు చేయాలని మరొకసారి కోరుతున్నాను.

MADAM SPEAKER: Motion moved.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఈ తీర్మానం విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా 20 లక్షల టన్నుల బియ్యం అడిగారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, మనం క్లారిఫికేషన్స్‌కు వెళ్లే ముందు ఈ తీర్మానం మీద ఫ్లోర్ లీడర్స్ మాట్లాడిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- తీర్మానం అయిపోయిందని వారు అనుకుంటున్నారు.

మేడమ్ స్పీకర్:- తీర్మానం పైన మీ అభిప్రాయాలు చెప్పిన తరువాత క్లారిఫికేషన్స్‌కు నేను ఎలౌ చేస్తాను.

DR.Y.S.RAJASEKHARA REDDY:- "This House also unamiously requests the Government of India to provide adequate and timely assistance to combat this severe drought. Government of India is also requested for release of cash assistance of Rs.2374 crores and 20 lakh tonnes of rice." మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. ఇంకా ఎక్కువ అడిగినా కూడా మాకు అభ్యంతరం లేదు. పోయినసారి కంటే తీవ్రమైన కరవు ఉంది. పోయిన సంవత్సరమే 31.50 లక్షల టన్నుల బియ్యం వచ్చినప్పుడు ఇవ్వాళ అంతకంటే ఎక్కువ వెళ్లవలసిన అవసరం ఉంది. ఇంకా అంతకంటే ఎక్కువ అడగమని చెబుతున్నాము. అలాగే వచ్చిన బియ్యం సక్రమంగా వాడబడేట్లు చూడాలి. పోయిన సంవత్సరం జరిగిన బ్యాడ్ ఎక్స్‌పీరియన్సెస్‌తో జాగ్రత్తగా ఉండమని కోరుతున్నాను. పవర్ డ్యూస్ 30 శాతం మాత్రమే వసూలు చేస్తున్నాము పోయిన మూడు మాసాలలో అని చెప్పారు.

మేడమ్ స్పీకర్:- రిజల్యూషన్ పైన ఫ్లోర్ లీడర్స్‌కి అవకాశం ఇచ్చిన తరువాత మీరు చెబుదురు కాని. I will ask all the other Floor Leaders to speak.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి:- అధ్యక్షా, పోయిన సంవత్సరం 31.50 లక్షల టన్నులు వచ్చాయి. మాకేమీ అభ్యంతరం లేదు. ఈ సంవత్సరం వచ్చిన 5 ల. ట లతో కలిపి కనీసం 45 లక్షల టన్నులు అయినా ఇవ్వమని అడగండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి కరవును ఆదుకోవడానికి మన దగ్గర ఉండే రీసోర్సెస్ మనం సద్వినియోగం చేసుకుంటూనే ఇంకా అధికంగా నిధులు కావాలని అదే రకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పనికి ఆహారం పథకం క్రింద బియ్యం ఏవైతే వారు సరఫరా చేస్తున్నారో ఇప్పుడు ఇచ్చిన బియ్యం కంటే అదనంగా 20 లక్షల టన్నుల బియ్యం కావాలని చెప్పి అదే రకంగా డబ్బులు రు.2374 కోట్లు కావాలని చెప్పి ఏదైతే కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నామో ఈ రిజల్యూషన్‌ను వేము మా పార్టీ తరపున బలపరుస్తున్నాను. ఈ ఇచ్చిన నెంబరు ఏదైతే ఉన్నదో దీనిని మనం పెంచుకోవడమే కాకుండా మనం అడిగిన దానికి అక్కడి నుంచి వచ్చేట్లు అందరమూ కలసి కట్టుగా ఈ ఫిగర్ ఖచ్చితంగా వచ్చేట్లు కృషి చేయాలి. వచ్చిన దానిని మనం సరైన దానిలో పర్మనెంట్ స్కీమ్స్, పర్మనెంట్ ప్రాజెక్ట్స్, పర్మనెంట్ అసెట్స్ క్రియేట్ చేసుకోవడానికి అందరమూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. రిజల్యూషన్‌ను మా పార్టీ తరపున బలపరుస్తున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాము. దీనికి సంబంధించి అదనంగా రెండు అంశాలను దీనిలో జోడిస్తే మంచిగా ఉంటుందని కోరుతున్నాను. 20 లక్షల టన్నులు అంటున్నారు. పోయిన సంవత్సరం 31 లక్షల టన్నులు తీసుకున్నాము. ఇప్పుడు అంత కంటే సివియర్ డ్రౌట్ ఉంది. దీని విషయం ఒకసారి ఆలోచించినట్లయితే మంచిగా ఉంటుంది. రెండవ విషయం. వడ్డీ రాయితీలకు సంబంధించి పూర్తిగా మాఫీ చేస్తున్నటు పార్లమెంట్‌లో ప్రకటించినది పత్రికలలో వచ్చింది చదివాను. 20 శాతం అన్నారు. దానితో రైతు డైలమాలో ఉన్నాడు. ఏ రకమైన డైరెక్షన్ రాలేదు. ఖచ్చితంగా ఎప్పటిలోగా ఇస్తారు? బ్యాంకర్ బాధలలో బ్యాంకర్ ఉంటే మనం కేంద్రప్రభుత్వానికి సంబంధించి తీసుకు రావలసిన అవసరం ఉంది. అంతే కాకుండా రిజల్యూషన్ పెడుతున్నాము. ఏ రాష్ట్రం మమ్ములను అడగలేదని సాక్షాత్తు ఉప ప్రధాని గారే అన్నారు. కాబట్టి దీనిలో అది జోడించినా బాగుంటుంది. ఏది ఏమైనా సరే అసిస్టెన్స్ క్రియేట్ చేయడంలో గతంలో కొన్ని తప్పిదాలు దొర్లాయి. అలా కాకుండా చూడాలి. మెషిన్లతో కాకుండా వాస్తవంగా లేబర్‌కి ఇప్పించే

విషయంలో ఇంకా కాంకరెంట్‌గా చేయాలి. అఖిల పక్షంతో ప్రతి వారానికి ఒకసారి మీటింగ్ పెట్టి చేయాలని ఫిబ్రవరిలో 350 జీఓను విడుదల చేసినట్లు చూపించారు. దానిని కఠినంగా అమలు చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. చంద్రశేఖర రావు(సిద్ధిపేట్):- అధ్యక్షా, కరవు విషయంలో సభ యునానిమస్‌గా స్పందించినట్లయితే బాగుంటుంది అని నేను సూచన చేశాను. ముఖ్యమంత్రి గారు చాలా మంచి ప్రతిపాదన తెచ్చారు. నాకు ఉన్న అవగాహన మేరకు 20 లక్షల టన్నుల గురించి మన గవర్నమెంట్ యొక్క రిక్వెస్ట్ పెండింగ్‌లో ఉంది. గవర్నమెంటాఫ్ ఇండియా దగ్గర ఆల్‌రెడీ ఉంది. అది మెచ్యూర్ అయితే అడిషనల్‌గా మళ్లీ కావాలంటే అడగవచ్చు. ఉన్న పరిస్థితిని బట్టి చూడవచ్చు. ఏదైతే రిక్వెస్ట్ పెండింగ్‌లో ఉందో దానిని ఎక్స్‌పీడిషియస్ గా క్లియర్ చేస్తూ మనకు రైస్ ఇవ్వాలని ఈ రిజల్యూషన్ as it is గా పాస్ చేస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, నోముల నర్సింహయ్య గారు చెప్పినట్లు ఇంటర్‌స్టేట్ నేను కూడా ప్రధాన మంత్రి గారితో మాట్లాడాను. అప్పుడు కూడా రిక్వెస్ట్ చేశాను. ప్రధానమంత్రి గారు ఆరోజున ఎనౌన్స్ చేసిన దానికి ఇంప్లిమెంటేషన్‌కు తేడా వచ్చింది అని నేను వారి దృష్టికి తీసుకు వచ్చాను. ఆ విధంగా ఏదైతే 20 పర్సెంట్ ఏ విధంగా ఉందీ అంటే ఈ five years చేసిన దానిలో వన్ ఇయర్ రైటాఫ్ అంటే 5 సంవత్సరాలు రీ షెడ్యూల్ చేసిన దానిలో వనియర్ రైటాఫ్ క్రింద 20 పర్సెంట్ పెట్టారు. ఆ విధంగా ఆర్డర్సు వచ్చాయి. ఇది కరక్టు కాదు అని వారి దృష్టికి తెచ్చాను. ఈ తీర్మానంలో అవసరం అయితే అది కూడా యాడ్ చేద్దాము. ఏదైతే ప్రధాన మంత్రి గారు చెప్పారో దాని ప్రకారం వన్ ఇయర్ రైటాఫ్ చేయమని ఈ తీర్మానంలో యాడ్ చేద్దాము. అది కూడా బాగుంటుంది. మీరు అందరూ ఒప్పుకుంటే తీర్మానంలో ఎమెండ్‌మెంట్ క్రింద యాడ్ చేసినా బాగుంటుంది. అది కూడా పెడదాము. అది ఉంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, యాడ్ చేయడంలో నాకేమీ అభ్యంతరం లేదు. చేయాలి. కానీ మనం అడిగేది వారు చెప్పింది ఒకటేనని చెప్పి నేను అనుకుంటున్నాను. వారు చెప్పిన దానిలో ఇంప్లిమెంటేషన్‌లో వ్యత్యాసం ఉంటే ఖచ్చితంగా అడగవలసిన అవసరం ఉంది. అడుగుదాము. ఆ రోజున అద్వానీ గారి దగ్గర అడిగినప్పుడు నేను ఉన్నాను. అడిగిన తరువాత ఔను ఈ విషయం దృష్టికి తేలేదు అన్నారు. తరువాత డిస్కషన్ చేసినప్పుడు వన్ ఇయర్‌కి ఎక్జంప్షన్ ఇస్తాము అని చెప్పాము. ఈ వన్ ఇయర్ ఎక్జంప్షన్ ఇస్తే దానిని రీషెడ్యూల్ చేయాలన్నప్పుడు ఆ తరువాత వచ్చే నాలుగు సంవత్సరాలలో ఏదైతే ఉన్నదో ఆ నాలుగు సంవత్సరాలు కాలిక్యులేట్ చేసి ఇది ఎక్జంప్షన్ చేసినప్పుడు వన్ ఇయర్‌ది టోటల్‌గా ఎక్జంప్షన్ వస్తుంది. కాబట్టి కాలిక్యులేషన్స్‌లో తేడా ఉన్నట్లయితే దానిని ఖచ్చితంగా అడుగుదాము. కాని వారు ఇచ్చిన ఇంప్లిమెంటేషన్‌లో అర్థం చేసుకోవడంలో డిఫరెన్స్ ఉంది అని నా అభిప్రాయం. ఏమైనా కూడా వ్యత్యాసం ఉంటే దానిని అడగవచ్చు. దానిన రెక్టిఫై చేయడానికి మా పార్టీ నుంచి అడగడానికి స్పష్టంగా దానికి అనుకూలంగా ఉన్నాము.
రా.7.00

రైతాంగం చాలా ఆందోళనతో వున్నారు.. 3-4 సంవత్సరాల నుంచి పంటలు పూర్తిగా పోయాయి . నేను ప్రధాన మంత్రికి డ్రిప్ జరిగేషన్ గురించి చెప్పాను . వారు ఎగ్జామిన్ చేస్తామన్నారు . రైతులు ఇబ్బంధుల్లో వున్నారు, వారిని కాపాడే పరిస్థితి లేదా, రుణాలు రిషెడ్యూలు అయినా చేయండని మనమందరం కూడా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి . ఆ విధంగా ప్రయత్నం చేస్తాము . ఎమెండుమెంటు పెట్టాల్సిన అవసరం వుంది . I am requesting the House to unanimously recommend it. అదే మాదిరిగా, 45 లక్షలు అన్నారు . దేశం అంతటా వుంది . 45 లక్షలు కరెక్టు కాదు . ఎదుర్కొందాము . మళ్లీ ప్రయత్నం చేస్తాము . అవసరం అయితే ఎలా చేయాలి అని పార్లమెంటు మెంబర్లను ముందుకు పోవాలని చెప్పుతాము . అందరం కలిసి చేద్దామని తెలియచేసుకుంటున్నాను . ఎక్కడా మెషీన్స్ వాడడం లేదు . మెషీన్సును పూర్తిగా బాన్ చేశాము . చాలా స్పష్టంగా ఆదేశాలు ఇచ్చాము . మెషీన్సు ఉపయోగిస్తే ఏక్షన్ తీసుకుంటాము .

సమస్య లేదని తెలియచేసుకుంటున్నాను . ఎక్కడైనా పెద్ద పెద్ద రోడ్డు వర్క్స్ ఊర్లల్లో జరిగితే, పంచాయతికి ఇవ్వాలి అంటున్నాము . వారిని చేయమంటున్నాము . ఏమాత్రం అవకతవకలు లేవు . సర్పంచ్ కొల్యూడ్ అయితే తప్ప . అధికారం వారికి ఇచ్చినప్పుడు బాధ్యత కూడా వారు తీసుకోవాలి . ఎక్కడ అయినాసరె, మనుషులను పెట్టి పని చేయకుంటె, దుర్వినియెగం చేస్తే, వారిపై చర్య తీసుకుంటాము . విలేజి కమిటి, పంచాయతి రాజ్ సెక్రటరి వారిపై చర్యలు తీసుకుంటారు . హౌసులో కూడా యునానిమస్‌గా రావాలని కోరుతూ, మరొక్కసారి మీ అందరికి నమస్కారం చేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

## ప్రభుత్వ తీర్మానము
## కరువు పీడిత ప్రాంతాలలోని రైతులను ఆదుకోవడానికి కొన్ని చర్యలను తీసుకొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతు

SRI N. CHANDRABABU NAIDU:In view of the opinion expressed by the opposition leaders, I beg to move the resolution afresh:

"That this House unanimously expresses its serious concern over the severe drought situation prevailing in the State and conveys its heartfelt sympathies to the affected people, particularly the vulnerable sections of the Society. This House also unanimously requests the Government of India to provide adequate and timely assistance to combat this severe drought. Government of India is also requested for release of cash assistance of Rs.2374 crores and 20 lakh tonnes of rice. The House further resolves to request the Government of India to waive interest on all agricultural loans."

MADAM SPEAKER: Motion moved. The question is:

"That this House unanimously expresses its serious concern over the severe drought situation prevailing in the State and conveys its heartfelt sympathies to the affected people, particularly the vulnerable sections of the Society. This House also unanimously requests the Government of India to provide adequate and timely assistance to combat this severe drought. Government of India is also requested for release of cash assistance of Rs.2374 crores and 20 lakh tonnes of rice. The House further resolves to request the Government of India to waive interest on all agricultural loans."

(Pause)

The motion was adopted and the resolution was passed.

డా . వై.ఎస్ . రాజశేఖరరెడ్డి ః– వచ్చిన బియ్యం, డబ్బు సక్రమంగా వాడుకోవాలనే కదా ఎమెండుమెంటు ..... అధ్యక్షా, ఇవాళ రైతాంగం కరెంటు బిల్లులు కట్టలేక దయనీయస్థితిలో వున్నారు. ఒక్క కరీంనగర్ జిల్లాలో కరెంటు బిల్లులు , కోపరేటివ్ సొసైటీ బకాయిలు కట్టలేక 13 మంది ఆత్మహత్యలు చేసుకున్నారని రిపోర్టు వుంది . పుంఖానుపుంఖాలుగా ఆత్మహత్యలు జరుగుతున్నాయి . గవర్నమెంటు ఏమో, నిజాన్ని దాచిపెడుతున్నది . ముఖ్యమంత్రిగారు ఏమో గడచిన మూడు రోజులుగా ..... వీపై చెప్పండి ముఖ్యమంత్రిగారూ .....అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఏమో 3 మాసాలుగా 29 శాతం 30 శాతం వసూలు అవుతున్నాయి . కాబట్టి, బలవంతపు వసూల్లు లేవంటున్నారు . ప్రాక్టికల్‌గా జరగడం లేదు .

అక్కడ బలవంతపు వసూల్లు చేస్తున్న కార్యక్రమం జరుగుతున్నది . అందుకు నేను కోరుతున్నాను – I am quoting yesterday's Eenadu. బాంబెలో, ఈ ఏడాదిలో అక్కడ మహారాష్ట్రలో సుశీల్‌కుమార్ షిండే ప్రభుత్వం రు . 800 కోట్ల రూపాయలు కరెంటు బకాయిలను రద్దు చేసే ఆలోచన దాదాపుగా పూర్తి చేసింది . A formality to go before the Cabinet. వారు చేస్తున్నారు కాబట్టి, ఇక్కడ కూడా చేయాలని నేను కోరడం లేదు . ఎవరి ప్రయారిటీస్ వారికి వుంటాయి . మళ్లీ ఇప్పుడు కూడా మనవి చేస్తున్నాను . అక్కడ రైతాంగం యొక్క పరిస్థితి మనకంటె మేలు అయిన విధంగా వుంది . అక్కడ రైతంగం ఈమేరకు ఆత్మహత్యలు చేసుకోలేదు . అక్కడ కంటె చాలా భయంకరమైన పరిస్థితిలో మనం వున్నాం . కాబట్టి మీరు చూపే 30 శాతం వసూల్లు చాలా ప్రాక్టికల్‌గా ఇబ్బంధికరమైన పరిస్థితి వుంది . మీరు ఈ రాష్ట్రానికి సంబంధించి కరెంటు బకాయిలను ఇప్పుడు వున్న తీవ్రమైన కరువు పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, ఆ బకాయిలను వేవ్ చేస్తారా? పూర్తిగా రద్దు చే స్తారా లేదా? లేదు, అని సమాధానం రానీయకుండా, వారి పరిస్థితి భయంకరంగా వుంది . దయచేసి, ప్రత్యేకమైన ఆలోచన చేసి, వారికి వున్న ఇబ్బంధుల నుండి కాపాడాలని కోరుతున్నాను . అక్కడ మహారాష్ట్ర ఎలక్ట్రిసిటి బోర్డుకు గవర్నమెంటు 7 వేల కోట్లు సబ్సిడీ ఇచ్చింది . వారియొక్క ఆర్థిక పరిస్థితి కూడా మనకంటె ఏమైన మేలు అయిన పరిస్థితిలో లేదు . అయినా కూడా కరెంటు బకాయిలు రద్దు చేస్తున్నారు . మీరు కూడా అటువంటి కార్యక్రమం చేయాలని, ఈ ఆంధ్ర రాష్ట్రంలో రైతుల తరఫున సవినయంగా వేడుకుంటున్నాను . Please consider it. అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించిన రుణాలు కూడా వసూళ్లు ఏమాత్రం తగ్గడం లేదు . తప్పనిసరిగా బలవంతపు వసూళ్లు చేస్తున్నారు . నిన్నకూడా వారు మీ దగ్గరికి వచ్చారు . ములుగు నుంచి ఒక గిరిజన రైతు వారికి సంబంధించిన ఇంటిలో సామాన్లు తీసి, ట్రాక్టరులో వేసి, వారిని కూర్చోబెట్టుకుని వెళ్లారు . మీరు ఫొటోలు చూశారు . నంబర్లు వేసి సామాన్లు జప్తు చేస్తున్నారు . దాని వల్ల ఆ గిరిజనుడు ఆత్మహత్య చేసుకున్నాడు . కోపరేటివ్ డిపార్టుమెంటు వారు ఏమి చెప్పుతున్నారంటె, మీరు వసూలు చేస్తే తప్ప మీకు జీతాలు తీసుకునే పరిస్థితి లేదు అని అంటున్నారు . It is an absolute paradox. వారికి జీతాలు రావు కాబట్టి, యధావిధిగా వసూలు చేసే కార్యక్రమం చేస్తున్నారు . Total ban on any sort of recoveries from cooperative loans-- ఖచ్చితంగా వెంటనే నిరవధికంగా వాయిదా వేసే కార్యక్రమం ఈ హౌసు నుంచి సిగ్నల్స్ పంపించండి? ఖచ్చితమైన ఉత్తర్వు పంపించండి? చాలా అవసరం . ఇంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . ఆకలిచావులు చస్తున్నారు . పట్టించుకోకపోతే, చాలా బాధాకరమైన విషయం . తీవ్రమైన కరువు వచ్చింది . ఇన్స్యూరెన్సు క్లేయిమ్ చేసుకునే పద్ధతి ఎఫెక్టివ్‌గా చేయాలి . చాలా సార్లు గవర్నమెంటు ప్రీమియం చెల్లించడం లేదు . మార్జిన్ మని ఇచ్చి వీరందరికి తప్పనిసరిగా ఇన్స్యూరెన్సు వచ్చే ఏర్పాట్లు చేయండి? ఇన్స్యూరెన్సు లేనిచోట్ల, పంట నష్టం అయినా మళ్లీ ఇచ్చి అమలు పర్చండి, మళ్లీ పంట వేసుకోవడానికి ఏర్పాట్లు చేయవలసిన అవసరం వుంది . ఇది తప్పనిసరిగా కావాలి . పంట నష్టంగాని, ఇన్స్యూరెన్సుగాని ఏది అయినా జూన్ మాసం లోపు వచ్చే ఏర్పాటు చేయండి? అట్లాగే, రైతులకు సంబంధించిన కరెంటు 31 మార్చి తరువాత అసలు కరెంటు ఇవ్వమని చెప్పుతున్నారు . మొన్న సుబ్బారాయుడు గారిని అడిగితే, రైతులు పంట పోకుండ చూస్తామన్నారు . 31 తరువాత కరెంటు ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తారా లేదాయని అంటె, సరైన జవాబు రాలేదు . మీరు 9 గంటలు రెండు విడతలుగ ఇస్తామంటున్నారు . గతంలోలాగా 13 గంటలు , కాంగ్రెసు పార్టీ ఇచ్చేది, కనీసం మీరు 9 గంటలు అయినా సక్రమంగా ఇచ్చే కార్యక్రమం చేయాలి . అఫిషియల్‌గా ఇచ్చేది 7 గంటలే . నిజానికి 5 గంటలు కూడా రావడం లేదు . అది కూడా రెండు విడతలుగా వస్తున్నది . 31 మార్చి తరువాత తప్పనిసరిగా కనీసం 9 గంటలు , రెండు విడతలుగా అయినా ఇవ్వండి?

రా.7.10

అధ్యక్షా, నేను ''ఈనాడు '' బెంగళూరు ఎడిషన్ ను కోట్ చేస్తున్నాను . ఎందుకంటే మీరు కర్ణాటకతో పోల్చారు కాబట్టి . '' అక్కడ నిరంతరం విద్యుత్, ఇక్కడ నిరవధిక అవస్థ బెంగళూరుతో సహా కర్ణాటకలో ఎప్పుడు కరెంటు ఉండదు. కర్ణాటకలో ఎప్పుడూ వ్యవసాయానికి 9 గంటలపాటు కరెంటు ఇవ్వరు, మన రాష్ట్రంలో కరెంట్ సరఫరా బాగుంటుంది అని కర్ణాటకతో

పోల్చడం ప్రభుత్వానికి అలవాటు. కరెంటు ఉత్పత్తి కష్టాలు వాళ్లకూ ఉన్నాయి, వాళ్లూ చాల విద్యుత్ నష్టపోయారు, కాని ఖర్చు ఎక్కువ అయినా సరే భరించడానికి సిద్ధ పడాలి, నిరంతరం సరఫరా ప్రకటించాం, కరెంట్ ధర ఎక్కువ అయినా సరే తాల్చేరు, కోలారు కొత్త లైను నుండి తూర్పు గ్రిడ్‌కు కరెంట్ తీసుకొంటాం ''అని వారి యొక్కఆలోచన. మనమేమో ధర ఎక్కువ అని ఎన్.టి.పి.సి.విద్యుత్ వాడకంలో కోత పెట్టాం, ఆగష్టులో 24 గంటలు .......సరే దాని తరువాత వ్యవసాయానికి ఏడెనిమిది గంటల పాటు కరెంట్ ఇస్తామన్నారు. అది కూడ సరిగ్గా ఇవ్వడం లేదు. రాబోయే వేసవిలో ఇంకా కోత తప్పదని ముందే హెచ్చరిస్తున్నారు. కాబట్టి మార్చి 31వ తేది తరువాత కూడ, ఎందుకంటే ఇంకా పండ్ల తోటలు, స్టాండింగ్ క్రాప్స్ ఉన్నాయి, కాబట్టి మీరు బెదిరించే కార్యక్రమం పక్కన పెట్టండి, కొత్త పైరులు వేసుకోవద్దని మీరు బెదిరించుకొంటే బెదిరించుకోండి కాని ఇంకా కొన్ని చోట్ల కొంత నీళ్లు ఉన్నాయి, ఇంకా కొన్ని పంటలు ఎండిపోలేదు కాబట్టి, అటువంటి పండ్ల తోటలను రక్షించుకోవాలి కాబట్టి నీళ్లు ఉన్న చోట అయినా మీరు కరెంట్ ఇచ్చి, నీళ్లు ఉన్న చోట తోటలను రక్షించుకోవడానికి మీరు తప్పనిసరిగా కరెంట్ సప్లయ్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయండి . షుగర్ కేన్ క్రాప్ కూడ ఉంది. మీరు తప్పనసరిగా, ఇంతకు ముందే ఇస్తామని చెప్పినట్లుగా, తొమ్మిది గంటల పాటు కరెంట్‌ను మార్చి 31వ తేదీ తరువాత కూడ కంటిన్యూ చేయమని సవినయంగా మరొక్కసారి రైతాంగం తరఫున మిమ్ములను వేడుకొంటున్నాను.

అట్లాగే అధ్యక్షా, చాల మంది వలస వెళ్లిపోతున్నారు, వాళ్ల పెద్దలను ఇళ్ల దగ్గరే వదిలేసి వెళ్లిపోతున్నారు, భోజనాలు కూడ సరిగ్గా దొరకడంలేదని కనీసం ఇప్పటికైనా ఒప్పుకున్నారు. ఇన్నాళ్లు వలసలే లేవని చెప్పారు. ఆకలి చావులు లేవని అన్నారు. ఇవ్వాళ అటువంటి చోట్ల ఎక్కడెక్కడ అవసరమో, అక్కడ ప్రతి చోట, ఒకవేళ కాంగ్రెస్సో, కమ్యూనిస్టో గంజి కేంద్రాలు పెడితే పెట్టవచ్చు, కాని ప్రతి చోట పెట్టే పరిస్థితి మాకూ లేదు అక్కడ గంజి కేంద్రాలను ఏర్పాటు చేయాలి దానిని గవర్నమెంట్ చేయవలసిన అవసరం ఉంది. మీరు గంజి కేంద్రాలు పెట్టండి. లేదూ, గంజి కేంద్రాలు ఎందుకు మేము భోజనాలే ఏర్పాటు చేయిస్తాం అని తమిళనాడులో పెట్టినట్లుగా పెడతామంటే మాకేమి అభ్యంతరం లేదు. అయితే అక్కడ కొంత కాలం ఆ విధంగా భోజనాలు పెట్టారు. తరువాత కొంత ఇబ్బంది వచ్చి, 10, 20 కేజీల చొప్పున బియ్యం ఇస్తామని చెప్పారు. వీ వెల్‌కమ్ ఇట్. ఎవరికి అవసరమో తప్పనిసరిగా వారందరికీ బియ్యాన్ని ఇక్కడ కూడ ఇచ్చే ఏర్పాటు చేయండి లిమిటేషన్స్ ఏవీ లేకుండా .

అధ్యక్షా, అల్టిమేట్‌గా మీరు పనుల గురించి చాల చెప్పారు. The proof of pudding is eating. వలసలు పోయిన వారు వెనక్కి వస్తే మేము సంతోషిస్తాం . ముఖ్యమంత్రిగారి స్వంత నియోజకవర్గం కుప్పం నుండే దాదాపు 45 వేల మంది వలసలు పోయారు. ఇది మేము చెపుతున్నది కాదు, పత్రికల్లో వచ్చింది. అదే విధంగా మహబూబ్‌నగర్ జిల్లాలో 13 లక్షల మంది వలసలు పోయారు. వీటిలో పది పర్సెంట్ అటు ఇటూ ఉండవచ్చు, Just we are only quoting the figures.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

అయ్యా, విప్‌గారు (శ్రీ ఇ. దయాకర్‌రావునుద్దేశించి ) మీకు అసలు కరవే లేదు, మీరు చాల సుభిక్షంగా ఉన్నారు, అందుకే వలసలు పోతున్నారంటే, చేయి అలా వెనక్కేసుకొని హాయిగా కూర్చొని ఎవరు వలసలు పోతున్నా మీకు లెక్కేలేదు, కాని మాకు లెక్క ఉంది . వారి బాధలను గుర్తించే, ఆలోచించే ఆర్ధ్రత మాకు ఉంది.

అధ్యక్షా, బయట పోయిన వారికి కూడ పనులు దొరకడంలేదు. ఈవేళ ఇక్కడ దాదాపు 1100 కోట్ల రూపాయాలు విలువ చేసే పనులను ఇప్పిస్తామని చెప్పారు. గత నవంబర్ సెషన్‌లో కూడ రూ.450 కోట్లు ఇచ్చేస్తామన్నారు. ఆ 450 కోట్ల రూ.లను నిజంగా ఇచ్చి ఉండి ఉంటే, ఈవేళ ఇన్ని లక్షల మంది వలసలు పోయేవారే కాదు. గడిచిన నాలుగు మాసాలుగా కరవు పేరుతో ఒక్క పని కూడ జరగలేదు నాకు తెలిసి. The proof of pudding is eating. మీరు పనులు చేయిస్తే, గ్రామాల్లో

పనులు కల్పించి ఉండి ఉన్నట్లయితే, వలసలకు వెళ్లవలసిన అవసరం ఉండదు . ఎవరికి ఉంటుంది అధ్యక్షా ? నేను కేవలం విమర్శించాలని విమర్శించడం లేదు. వెళ్లిన వారు వెనక్కి వచ్చే ఏర్పాట్లు చేయంచండి.

మంచి నీటికి సంబంధించి కొంత ఏదో ఎక్కువుగానే కేటాయించమని చెప్పారు. ఇప్పటికీ చాల భయంకరంగా ఉంది. మీరు చెప్పిన మేరకు నేను, మొన్న శనివారం, ఆదివారం కొన్ని గ్రామాలకు పోయి వచ్చాను. ఒక్కొక్క గ్రామంలో మంచి నీరు ఏ మాత్రం దొరకడం లేదు. అర్ధరాత్రో అపరాత్రో రాత్రి 12 గంటలకు కరెంట్ వచ్చేవరకు కాచుకొని, 12 గంటలకు, ఊర్లో మంచి నీళ్లు దొరకడం లేదు కాబట్టి, రెండు, మూడు కిలోమీటర్లు పోతున్నారు. తీరా వెళ్లాక, కరెంట్ రాకపోతే వారే అక్కడే తెల్లారే వరకు కూర్చొనే పరిస్థితి ఉంది. మంచి నీళ్లు తెచ్చుకోవడం అంటే వాళ్ల యొక్క దైనందిన కార్యక్రమాల్లో అతి ప్రధానమైన కార్యక్రమం అయిపోయింది. కార్వాన్, అసెంబ్లీ నియోజక వర్గాల్లో కూడ నేను చూశాను. ఎంత భయంకరమైన పరిస్థితి ఉందంటే అంత భయంకరంగా ఉంది. కృష్ణా నదీ జలాలను తీసుకొని వచ్చే ఏర్పాటు తీసుకొన్నామని చెప్పారు. కనీసం ఏడెనిమిది సంవత్సరాల తరువాత అయినా ఇప్పుడు ఏదో కార్యక్రమం అనౌన్స్ చేశారు. వీ వెల్‌కమ్ ఇట్. మీరు చేయండి. ఇదే నాలుగు సంవత్సరాల ముందు చేసి ఉండి ఉంటే ఈ సమస్య ఉండేది కాదు కదా అని మా బాధ . వాటెవర్ ఇట్ ఈజ్, ఇప్పటికైనా మీరు చేస్తున్నారు, వీ అప్రిషియేట్. కాని ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో టెంపరరీగా అన్ని పాజిబుల్ మెజర్స్ తీసుకోండి. తప్పనిసరిగా ఈ మంచి నీటి సమస్యను తీర్చడానికి అట్‌మోస్ట్ ఇంపార్టెన్స్ ఇవ్వండి. స్వతంత్ర భారత చరిత్రలో ఏ ఒక్క రాష్ట్రం కూడ కేవలం గడ్డి లేదూ దాణ కొరకే 40 కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టిన రాష్ట్రం లేదని ఇప్పుడే అంటున్నారు. ఎక్కడ ఇచ్చారో ఏమో నాకు అయితే తెలియదు. ఇప్పటికైనా కనీసం నాకు తెలిసి నాలుగైదు లక్షల పశువులు కబేళాలకు పోయాయి ఈ మూడు నాలుగు నెలల్లో . ఎన్నో లక్షల పశువులు కబేళాలకు పోతే, మనుష్యుల ఉసురే కాదు అధ్యక్షా, పశువుల ఉసుర్లు కూడ తగులుతాయి మనకు. పశువులను కూడ కాపాడుకోవలసిన అవసరం ఉంది. 40 కోట్ల రూ.లు పెట్టారండీ. ఏ విధంగా ఈ 40 కోట్ల రూ.లు పశువులకు ఉపయోగపడతాయో చెప్పండి. మేము గత నవంబర్ సెషన్‌లోనే అడిగామా లేదా ? పశుగ్రాసంకు విపరీతమైన కొరత ఉంటుందని చెప్పామా లేదా ? ఆ రోజున పశుగ్రాసానికి సంబంధించి డబ్బులు లేవు, at the most, I can supply seed అని చెప్పారు. ఈ రోజు కూడ మీరు అదే చెపుతున్నారు సీడ్ ఇస్తామని. లేదూ అవసరమయితే ఫారెస్టులో గడ్డి కోయిస్తామంటున్నారు. గడ్డికి అప్పుడూ లేవు , ఇప్పుడూ లేవూ డబ్బులు. పశువులు కనీసం కబేళాలకు తరలిపోకుండా ఉండేందుకు మీరేదైనా చేస్తే, ప్రభుత్వం ఏద్దైన చేస్తున్నది అనుకొంటారు లేకపోతే అనుకోరు.

అధ్యక్షా, వాటర్ కన్సర్వేషన్ గురించి నీరు-మీరు ప్రోగ్రామ్‌ను మీరు విపరీతంగా విమర్శిస్తున్నారని అంటున్నారు. అధ్యక్షా, the idea behind it is.....కాని ఇంప్లిమెంట్ పోర్షన్ దటీజ్ ఆల్ ది ప్రాబ్లమ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, బాధ్యత కల్గిన ప్రతిపక్షాలు ఇదే ప్రోగ్రామ్‌ను వారి నియోజకవర్గంలో నిర్వహించి, మేము బ్రహ్మాండంగా చేశాం అని చెప్పండి, ఐవిల్ బీ వెరీ హ్యాపీ. అంతేకాని క్రిటిసైజ్ చేయడం కరెక్టు కాదు. క్రిటిసైజ్ చేయడమే మీ బాధ్యత అనుకొంటున్నారు. అందుకనే నేను చెపుతున్నాను, మీరు అక్కడ ఉన్నారు, మీ నియోజకవర్గంలో బాగా ఇంప్లిమెంట్ చేసి, మోడల్‌గా ఉండి మీరు నాకు చెపితే , అది చూసి నేను రాష్ట్రం మొత్తం అంతా ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తాను. అట్లా కాకుండా కేవలం విమర్శ కొరకే మీరు క్రిటిసైజ్ చేస్తున్నారనే విషయాన్ని అర్థం చేసుకోండి.
రా.7.20

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మీరు కూడా శాసనసభ్యులు కాబట్టి మీరు చెప్పింది అక్కడ జరుగుతోందేమో నాకు తెలియదు. ఈ ప్రక్కన ఉన్న శాసనసభ్యులకు మాత్రం ఎక్కడా జరగలేదు. మేమసలు శాసనసభ్యులుగా గుర్తించబడటం లేదు. ఒక సభలో మాత్రం తప్పదు కాబట్టి రాజ్యాంగబద్ధం కాబట్టి గుర్తిస్తున్నారంతే. అక్కడ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జులే

శాసనసభ్యులుగా వ్యవహరిస్తున్నారు. వారు చెప్పినట్లే అవుతున్నాయి. కాంట్రాక్టర్లు కూడా వారే. ఏ మేరకు జరుగుతున్నాయో మీకు తెలుసు. మీరు రూ.1600 కోట్లు ఖర్చు చేసి వుంటే ఈవేళ వాటర్ లెవెల్ ఇంత భయంకరంగా తగ్గిపోయి ఉండేది కాదు. ఎందుకు తగ్గాయి వాటర్ లెవెల్స్? కర్ణాటకలో ఇంతకంటే తక్కువ ఖర్చు చేసి, వాటర్ కన్సర్వేషను చేయడం జరుగుతోంది. అక్కడ డీసిల్టింగ్ ప్రోగ్రాం జరుగుతోంది. ప్రతి ట్యాంకులో రెండు మూడు మీటర్లు ఎస్టిమేట్ వేసుకుని, ఎంత అవసరం ఉందో అంత డీసిల్టింగ్ చేస్తున్నారు. ఇక్కడ 'నీరు-మీరు' కార్యక్రమంలో నాలుగు పూడికలు తీసి, ముఖ్యమంత్రి గారు ప్రారంభోత్సవం చేసి వెళ్లిపోతారు. తర్వాత ఎవరూ పట్టించుకోరు. బిల్లులు మాత్రం వస్తాయి. నేనిప్పుడు దాని గురించి ప్రస్తావించను. మొత్తం మీద వాటర్ కన్సర్వేషను గురించి ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు రియలిస్టిక్‌గా ఆలోచన చేస్తున్నారు, బాగుంది. డ్రిప్ ఇరిగేషను గురించి గవర్నరు అడ్రసులో రూ.1200 కోట్లతో కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అయితే రూ.100 కోట్లు బడ్జెటులో కేటాయించారు. మిగిలిన రూ.1100 కోట్లు ఎక్కడ నుంచి తెస్తారు? నాకు తెలియదు. Fine. Whatever it is. నాకు అభ్యంతరం లేదు. మేము అడిగేది, గడచిన 3 సంవత్సరాలలో డ్రిప్ ఇరిగేషనుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మనకు ఇస్తున్న డబ్బుకు మనం మ్యాచింగ్ మనీ కట్టలేక వాడుకోలేకపోయాం. ఇది నిజం కాదా? ఇప్పుడు పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. ఆ రోజే చేసి వుంటే ఈ పాటికి చాలా మంది రైతాగం బాగుపడి ఉండేవారు. ఆ రోజెందుకు చేయలేకపోయారు? ఈ డ్రిప్ ఇరిగేషనులో మీరిచ్చే మేలు నేరుగా రైతుకు ఇచ్చే విధంగా చేయండి. మధ్యలో కన్సల్టెంట్సు వద్దు. కుప్పంలో కన్సల్టెంట్సుకు రూ. 16 కోట్లు దోచి పెట్టారు. కన్సల్టెంట్సు కాకుండా నేరుగా రైతుకు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, గత నెల 17వ తేదీ నుంచి డ్రాట్ విషయం గురించి చర్చించాలని అడుగుతూ వచ్చాం. నిన్న, ఈవేళ చర్చించి, రైతులకు సంబంధించిన కొన్ని విషయాలు డ్రింకింగ్ వాటర్, ఫాడర్ వంటివి ప్రభుత్వం డిక్లేర్ చేయడం చాలా సంతోషకరమైన విషయం. అందుకనే త్వరగా చర్చకు తీసుకోవాలని మేము పదే పదే అడుగుతూ వచ్చాం. ముఖ్యమంత్రి గారి దృష్టికి రెండు మూడు విషయాలు తెస్తాను.

పనికి ఆహార పథకం వల్ల గ్రామాలలో పనులు చేపట్టారు. మునిసిపాలిటీలలో కూడా అదే రకమైన పరిస్థితులు ఉన్నాయి. కొన్ని పనులు మునిసిపాలిటీలలో కూడా తీసుకోడానికి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా క్రాప్ ఇన్సూరెన్సు విషయంలో గవర్నమెంటు ప్రీమియం చెల్లించకపోవడం వల్ల అనేకమంది రైతులు ఇబ్బంది పాలవుతున్నారు. కనీసం ఈ సంవత్సరం కాకపోయినా, వచ్చే సంవత్సరమైనా ఈ సమస్య రాకుండా చూడాలని కోరుతున్నాను.

ఈ కరువులో రైతులు ఆధారపడింది డైరీ మీద. దీని మీద ఆధారపడిన వాళ్లకు వేస కాలంలో రేటు పెంచుతున్నాం. కాని ఈ సంవత్సరం తగ్గించారనే అభిప్రాయం రైతులకు ఉంది. దానిని పెంచినట్లయితే గ్రామాలలో పేదవాళ్లను ఆదుకున్నవాళ్లం అవుతాము. కాబట్టి పాల సేకరణ ధర పెంచాలి.

తర్వాత, బోర్‌వెల్సు విషయంలో వాటర్ తగ్గిపోయింది. ప్రత్యేకంగా హైదరాబాదు చుట్టుపక్కల ఎక్కడైతే 200 లేక 300 అడుగులకు రెస్ట్రిక్షన్సు పెట్టవచ్చుగానీ 100 అడుగుల లోపు లోకల్‌గా ఉన్న వాళ్లు చట్టం వచ్చింది కాబట్టి బ్లాక్‌మెయిల్ చేస్తున్నారు. కొందరు అనవసరంగా రిప్రజెంటేషన్సు ఇస్తున్నారు. మనం సప్లయి చేయడం లేదు. సప్లయి చేసే వాళ్లు ఈ క్లాజును అడ్డం పెట్టుకుని, కొన్ని చోట్ల మిస్‌యూజ్ చేస్తున్నారు. మిస్‌యూజ్ కాకుండా టోటల్‌గా ప్రైవేటు వాళ్లు నీళ్లు సప్లయి చేయడానికి అవకాశం కల్పించాలి.

కరువు విషయంలో మండల జిల్లా స్థాయిలో అఖిలపక్ష కమిటీలు రెగ్యులర్‌గా జరిగేలా చేస్తే, సోషల్ ఆడిటింగ్ మానిటర్ సక్రమంగా ఉంటుంది. ఆ రకంగా జరిగేటట్లు చూడాలి.

చెరువుల లోతు చేయడం, డీపెన్ చేయడం, పూడికలు తీసే విషయంలో ఇంతకు ముందు మనం డబ్బు ఇచ్చి తీయించాము. అన్ని చోట్లా అవకాశం లేకపోవచ్చును. రంగారెడ్డి జిల్లా చుట్టుపక్కల చెరువులకు ఆక్షను పెట్టాము. ఒక్కొక్క చెరువుకు రూ.2 లక్షలు, 3 లక్షలు, 5 లక్షలు వచ్చింది. వాటిని ఆక్షను పెట్టి, అదే డబ్బును చెరువు కట్ట బలోపేతం చేయడం కోసం చేశాం. సగం గ్రామ పంచాయతీలకు ఇచ్చాం. ఆ రకంగా ఎక్కడైతే అవకాశం ఉందో ఆ చెరువులలో ఉండే మట్టిని ఆక్షను చేయాలి. మంచి స్కీము మా వద్ద ఇంప్లిమెంటు చేశాము. ప్రాబ్లెమ్సు లేవు. మిగతా చోట్ల ఆలోచన చేయాలి.

బయోమాస్ చెట్లు పెంచాలని అనుకుంటున్నాం. బయోమాస్ ప్లాంట్సు వల్ల చాలా నరుకుతున్నారని పేపర్లలో వచ్చింది. అది సక్రమంగా ఉందా లేదా అన్నది ఆలోచించాలి.

17వ జన్మభూమి మిగతా దానిలో మంచినీళ్లకు డబ్బు అడిగేము. Sky is the limit అన్నారు. డి.డి.లు ఇచ్చాము. ఇంతవరకూ నా నియోజకవర్గంలో డబ్బు రిలీజు కాలేదు. మాకింతవరకూ రాలేదు. ప్రపోజల్సు ఇచ్చాము గాని ఇంతవరకూ రాలేదు. డీడీఆర్‌సీలో కూడా చెప్పాము. కాని రాలేదు.

ఈరోజు గ్రామ పంచాయితీలలో డ్రాట్ పనులు చేయాలని చెబుతున్నారు. మొత్తం స్టేట్ లెవెల్లో స్టాంపు డ్యూటీ నెలవారీగా ఏ నెల కానెల డబ్బు వాళ్లకు వచ్చేది. సెప్టెంబరు నుండి గ్రామ పంచాయతీలకు ఇది రాలేదు. సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నుంచి డైరెక్టుగా గతంలో వచ్చేది. ఇప్పుడు ట్రెజరీ నుంచి తిరిగి రావాలి. దీనికి నాలుగైదు నెలలు పడుతోంది. గ్రామ పంచాయతీలు కరువు పనులు చేయాలంటే వెంటనే వారికి డైరెక్టుగా ట్రాన్స్‌ఫర్ అయ్యేట్లు చేయాలి.

వైట్ రేషన్ కార్డులు పూరెస్ట్ ఆఫ్ ద పూర్ ని కొంతమందిని సెలక్టు చేసి, ఇంతకు ముందు ఇచ్చే 25 కేజీలు కాకుండా దానిని ఇంకా పెంచి, కనీసం టెంపరరీగా రెండు మూడు నెలలకైనా ఆలోచించాలి.

మంచి నీటి విషయంలో గ్రామాలలో కరెంటు ఇస్తే మోటర్సు పని చేస్తాయి. మంచినీళ్లు పట్టుకుంటారు. మధ్యాహ్నమో ఎప్పుడో ఇస్తే పని చేసుకోడానికి బయటకు పోయే వారికి ఇబ్బంది అవుతోంది. మెదక్‌లో మంచినీళ్లు లేక దహన సంస్కారాలు కూడా వాయిదా వేసుకున్నారన్న వార్త పేపర్లో చూశాము. కాబట్టి అలా కాకుండా చూడాలని కోరుతున్నాను.

కేంద్ర ప్రభుత్వం 'అంత్యోదయ' పథకం డిక్లేర్ చేశారు. దానిని వెంటనే అమలు చేయాలి. గ్రామాల నుంచి వలస పోయే వారి లిస్టు ఒకటి ఏప్రిల్ నాటికి ప్రకటిస్తే, తర్వాత ఎక్కువయ్యారో తక్కువయ్యారో క్లారిటీ ఉంటుంది. ఏప్రిల్ ఫస్టు నాటికి క్లారిటీ తీసుకుని డాటా తీసుకుని ప్రకటించాలి.

పశువుల విషయంలో సంతలలో నిఘా పెట్టి ఎవరు అమ్ముతున్నారో, ఎందుకు అమ్ముతున్నారో అని వాచ్ చేయాలని కోరుతున్నాను.
రా. 7.30

అదే సందర్భంగా శాశ్వత పద్ధతిలో గ్రామాలలో పక్కా భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం గట్టిచర్యలు తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారికి నేను తమరిద్వారా కొని ప్రత్యేకమైన సూచనలు చేయదలచుకున్నాను . నేను నిన్న ప్రస్తావించిన కొన్ని విషయాలు ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు లేదు . ఒకటి రేషన్ కార్డులకు సంబంధించి డోర్‌లాక్ ఉంటే కూపన్లు ఇవ్వకుండా ఆపివేశారు . వలసలో పోయిన ఇండ్లు కాబట్టి మినిమం ఒక్కొక్క మండలానికి 2, 3 వందలు ఉన్నాయి . కొత్త వి 15 లక్షలు వున్నాయి . ఇవి కూడా ఇప్పించడానికి ప్రయత్నం చేస్తే మంచిదే . డోర్‌లాక్ ఉన్నవాటికి వెంటనే ఇప్పించేందుకు ఆర్డర్లు ఇవ్వకపోతే జె . సి గారితో అనేకసార్లు మాట్లాడాము . మంత్రిగారితో మాట్లాడినా ప్రయోజనం లేదు . దయచేసి చూడండి . రెండవ విషయం ముఖ్యమంత్రిగారు చెప్పినదాని ప్రకారం 10 లక్షల కుటుంబాలకు బియ్యం ఇచ్చామని చెప్పారు . మనవారు అటుపక్షం, ఇటు పక్షం వారు చెప్పనా వ్యవసాయ కార్మికులు 35, 40 లక్షల కార్మికులు బయటకు వెళ్లినట్లు మనకున్న సమాచారం . మీరు 10 లక్షలు అంటున్నారు . గంజికేంద్రాలు అంటే కొంతమందికి ఎబ్బెట్టుగా ఉండవచ్చు గానీ గ్రామాలలో పరిస్థితిని బట్టి చెప్పాము . బియ్యం ఇస్తామని అంటున్నారు . 40 లక్షల కుటుంబాలకు ఇవ్వడానికి అధికారులను పంపుతున్నారు కాబట్టి వారిని ట్రేసవుట్ చేసి ఇప్పించితే ప్రయోజనం ఉంటుంది . దీనిపై ముఖ్యమంత్రిగారు స్పెసిఫిక్‌గా ఒక ఆలోచన చేసి మంచి మెసేజ్ పంపాలి . పశువులకు సంబంధించి నీళ్లు పెట్టడానికి గాడి కట్టడానికి మా జిల్లా కలక్టరుగారు ఏర్పాటుచేస్తామని గ్రామపంచాయతీలకు సర్క్యులర్ పంపారు . నా సూచన ఏమిటంటే గ్రామపంచాయతీలకు డబ్బు కట్టాలంటే సిద్ధంగా లేరు . మంచినీళ్లకు డబ్బు కట్టండి అంటే సాధ్యం కాదు, అనేకరకాల గ్రామాలు ఉన్నాయి . మేము స్టేట్ పోర్షన్ ఇంత ఎమౌంట్ ఇస్తాము, మండల్ నుండి, జడ్‌పి నుండి కొంత, కొంత పెట్టండి, గ్రామ పంచాయతీ ఇంత పోర్షన్ పెట్టండి అని చెప్పండి . దీనితో ఖచ్చితంగా గాడి కట్టించడానికి గ్రామస్థులు, రైతులు పట్టుబట్టడానికి అవకాశం ఉంటుంది . అమలులో కొంత మేలు జరుగుతుంది . మనం డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా, వారితో చేయించడానికి , మేలు చేయడానికి అవకాశం ఉంటుంది . ముఖ్యమంత్రిగారికి బాగా తెలుసు . బాగా నెట్‌వర్క్ ఉన్న పత్రిక ఈనాడు పత్రిక . వాళ్లు 3 హెచ్‌పి ని 5 హెచపిగా కన్వర్ట్ చేసి సుమారు రు 125 కోట్లు వసూలు చేస్తున్నట్లు ఇచ్చారు . తమరికి నేను ఈ పేపర్ కటింగ్స్ ఇవ్వాల్సిన అవసరం లేదు . పెద్ద నెట్‌వర్కు మీకు ఉంది . రైతులకు సంబంధించి నా స్వంత విషయం చెప్పాను . ఆ విధంగా కన్వర్ట్ చేసి స్యుమోటోగా వసూలు చేస్తున్నారు . దీనిని ఆపించండి . మూడవ విషయం . పంట పండించినందుకు బిల్ కట్టండి అంటున్నారు . దీనికి ప్రాతిపదిక చెప్పండి . 50 బస్తాలు పండే పంట 5 బస్తాలు పండినా కట్టాలని అంటే సరికాదు . 50 శాతం కంటే ఎక్కువ పండినప్పుడే వసూలు చేయండి . అధికారులను విశ్లేషించి వసూలు చేయమని చెప్పండి . దయచేసి ముఖ్యమంత్రిగారు దీనిపై క్లారిటీ ఇవ్వాలని కోరుతున్నాను . స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి ముఖ్య మంత్రిగారు శ్రద్ధ పెట్టాలి . బిసి విద్యార్థుల ఫీజు మాఫీ చేయాలి . స్కాలర్‌షిప్స్ ఇంతవరకు వారికి రాలేదు . కుటుంబాలు బయటకు వెళ్లి వున్నాయి . వారు చదువు సాగించుకునే పరిస్థితి లేదు . ఒక నల్గొండ జిల్లాలోనే 1 కోటి 83 లక్షల రూపాయలు ఇవ్వాలి . వీటిని రెగ్యులర్‌గా ఇచ్చేందుకు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను . వృత్తిదారులకు సంబంధించి చేనేత కార్మికులు దగ్గర నుండి రెండున్నర కోట్ల రూపాయల విలువ చేసే బట్ట ఖరీదుచేశారు . భూమన్నగారిమీద వత్తిడి చేసిన తరువాత భూదాన్ పోచంపల్లిలో ఆత్మహత్యలు చేసుకుంటున్నా రు . ఏమిటి అంటే రెండున్నర కోట్ల బట్ట వాపసు పంపి లోపం జరిగింది అని తానులు కట్ చేసి ముక్కలు చేసి ముద్రలు వేశారు . అది తీసుకుంటే అమ్ముడుపోతుందా ? వీరిలో మాస్టర్ వీవర్స్ కొంతమంది వున్నారు . పేద వారు కొంతమంది వున్నా రు . తక్షణం పరిశీలించి వాళ్ల డబ్బులు వారికి ఇవ్వండి . ఇంకా రాష్ట్రంలో చేనేత కార్మికులు ఉన్న జిల్లాలో కరువు పెన్షన్లు అదనంగా ఇప్పించండి . రు 86 కోట్లు గొర్రెల పెంపకానికి ఉంటే అనుబంధ పరిశ్రమ కు రు 6 కోట్లు ఇప్పించారు . చిన్న నీటి వనరులకు చెప్పారు . మనవైపు గోదావరి రెండుసార్లు సముద్రంలో కలుస్తున్నది . దానిని ఎట్లా ఆపుతారు ? మేము అందరం సహకరించుతాము . ఎక్కడో పెట్టే డబ్బు డైవర్ట్ చేయండి . దీనికి అన్ని పార్టీలను కూర్చోబెట్టండి . ఇది ఎప్పటివరకు చేస్తారు . ఈ విషయం ఢిల్లీ వరకు తీసుకుని వెళ్లి

వత్తిడితేవడానికి ఆ రకంగా ఈ చర్య జరిగేవిధంగా చూడండి . జివో 920 కి సంబంధించి రెవిన్యూ మంత్రిగారు చదివి లేదని అంటున్నారు . ఇది కాంక్రీట్‌గా ఉండాలని స్పెసిఫిక్‌గా చెబుతున్నాను .

శ్రీ కె చంద్రశేఖర రావు : అధ్యక్షా, కరువు పరిస్థితి ఎదుర్కునే విషయంలో ప్రభుత్వం ముందుకు వచ్చి 2, 3 నిర్ణయాలు చాలా పాజిటివ్‌గా చేశారు . దానికి గవర్నమెంట్‌ను అభినందిస్తున్నాను . వలస వెళ్లిన వారు అంత ఇంత అనే వివరాలు అవసరం లేదు . లెక్కలు తీసుకుంటే తేలుతుంది . మహబూబ్ నగర్ జిల్లాలో కొంత పర్మినెంట్‌గా ఉంటే, కొంత టెంపరరీగా ఉంటుంది . మా జిల్లాకు ఉన్న స్పెషాలిటీ ఇది . పదివేలు అటు ఇటు కావచ్చు . గౌడ్‌గారు డిసెషన్ తీసుకున్నారు . వారిని అప్రిషియేట్ చేస్తున్నాను . ఇంకొక చక్కటి నిర్ణయం చేశారు . ప్రసుతం రిలీజ్ చేసింది కాక ఇంకా కొంత బ్యాలెన్స్ ఉంటే రిలీజ్ చేసి వర్క్ జరిగేవిధంగా చూస్తామని అన్నారు . మంచి నిర్ణయం . డిపార్ట్‌మెంట్ భేషజాలు మీకు తెలియంది కాదు . మీరు సిద్ధిపేట వెళ్లినపుడు పట్టణప్రజలు మీకు చెప్పకుంటే వెంటనే ఇనస్ట్రక్షన్స్ ఇచ్చారు . రూరల్ వాటర్‌సప్లయి ఉంది ఇవ్వమని చెప్పారు . ఆ తరువాత 20 రోజులకు నేను వెళితే సిఎం గారు వచ్చి చెప్పినా ఇవ్వడంలేదు, వారంరోజులకు ఒకసారి ఇస్తున్నారు అని చెప్పారు . మళ్లీ సిఇలతో మాట్లాడి గందరగోళం చేస్తే కొంత సమస్య సాల్వ్ అయింది . కాంప్రహెన్సివ్ పిడబ్ల్యు ఎస్ స్కీములు ఉన్నచోట , గ్రామాలలో పిడబ్ల్యు ఎస్ స్కీములు ఉన్నచోట రెండు స్టేజిలలో పంపింగ్‌చేసి ఇచ్చే స్కీములు ఉన్నాయి . వీటికి పవర్ సమస్య వలన కొంత ఇబ్బంది కలుగుతున్నది . ముఖ్యమంత్రిగారి లెవెల్లో ఆర్ డబ్ల్యు ఎస్ డిపార్ట్‌మెంట్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ పవర్ డిపార్ట్‌మెంట్ కో ఆర్డినేషన్‌తో ఒక మీటింగ్ పెట్టి కరక్టు చేయాలని ఇనస్ట్రక్షన్స్ ఇస్తే సమస్య తీవ్రత తగ్గుతుంది . దీనిపై ఆలోచించాలని కోరుతున్నాను . మునిసిపాలిటీలకు డబ్బులు ఇస్తున్నామని చెబుతున్నారు చాలా సంతోషం . దీనిపై గవర్నమెంట్ స్ట్రిక్ట్‌గా పోవాలి . ప్రతి మునిసిపాలిటీ ట్రాన్స్‌కోకు విద్యుత్ బకాయి పడి వుంది . ట్రాన్స్‌కో వారు ఈ బిల్లులకు కాచుకుని కూర్చున్నారు . కాబట్టి ప్రభుత్వం మునిసిపాలిటీలకు ఇచ్చే డబ్బు ట్రాన్స్‌కో బిల్లులు చెల్లించే విధంగా కాకుండా , మంచినీటి సమస్యను ఎదుర్కోడానికి ఇచ్చిన ఈ డబ్బు దానికే వాడాలని ప్రభుత్వం కఠినంగా ఆదేశాలు ఇస్తే ప్రజలకు ఉపయోగం కలుగుతుంది . ప్రతిపక్ష నాయకులు రాజశేఖర రెడ్డిగారు చెప్పింది కరక్టు . కోపరేటివ్ బ్యాంకు వారు పెట్టుకున్న కొన్ని సంస్కరణల ఫలితంగా అప్పుల వసూలు చేసే బిల్లు కలక్టరు ఇంత పర్సంట్ కలక్షన్స్ తెస్తేనే జీతాలు ఇస్తామని అన్నారు . వాడికి భోజనం పోతుంది కాబట్టి వారు గందరగోళ ం చేస్తున్నది వాస్తవం . మీ అధికారులు ఏమి చెబుతున్నారో తెలియంది కాదు . వాళ్ల దగ్గర డబ్బులు లేవు . వీళ్లు వెళ్లి బలవంతం చేస్తే హెరాస్‌మెంట్ అవుతుంది, అపఖ్యాతి ప్రభుత్వానికి వస్తుంది . మీరు వెళ్లినా వాళ్లు ఇచ్చేది లేదు . మీరు పుచ్చుకునేది లేదు . అందువలన ఈ నాలుగుమాసాలు వీకర్ సెక్షన్స్ హౌసింగ్ లోన్లు వారు పేదప్రజలు కాబట్టి వసూలు చేసినా ఇవ్వరు . హెరాస్‌మెంట్ అవుతుంది . గందరగోళం అవుతుంది . దానిని కూడా ఈ 2, 3 మాసాలు ఆపితే బాగుంటుంది .

రా.7.40

ఇక నెంబర్ 2 ఏమిటంటే, హౌజింగ్ లోన్స్. మనం లోన్స్ ఇచ్చేదే వీకర్ సెక్షన్స్ వారికి. వారు వీకర్ సెక్షన్స్ పీపుల్ కాబట్టి వీరు వసూలు చేసినా, వారు ఇవ్వరు, హరాస్‌మెంట్ అవుతుంది, గందరగోళం అవుతుంది కాబట్టి ఈ 3, 4 నెలలైనా హౌజింగ్ లోన్స్ డెఫర్ చేస్తే బాగుంటుంది, దానిని కన్‌సిడర్ చేస్తారా అనేది మీ రిప్లయ్‌లో చెప్పాలని కోరుతున్నాను.

ఇక లాస్ట్ పాయింట్, నరసింహయ్య గారు చెప్పారు, పవర్ బిల్స్ గురించి. పవర్ బిల్స్ వసూలుకు సంబంధించి పంటలు పండిన వారు కట్టాలి అంటే, 4 ఎకరాలు వున్న వాడికి 4 కుంటలలో కూడా పండే పరిస్థితి లేదు. కరువు కాబట్టి పశువులకు ఏదైనా మేత వస్తుందనే ఉద్దేశ్యంతో రెండు మళ్లు వేసుకుంటే, దానిని పంట క్రింద తీసుకుని హరాస్ చేసే అవకాశం కూడా వుంది కాబట్టి అది మంచి పద్ధతి కాదు. కాబట్టి ఈ పవర్ బిల్స్‌ను ఈ సీజన్‌లోనైనా మీరు మాఫీ చేస్తారా లేదా అనేది చెప్పాలి.

శ్రీ ఇ.దయాకర రావు ః మేడమ్ స్పీకర్, పశువుల కోసం ముఖ్యమంత్రిగారు రు.40 కోట్లు ప్రకటించారు, చాలా సంతోషం. ముఖ్యంగా ట్రాన్స్‌పోర్ట్ కూడా ఫ్రీగా వచ్చేటట్లు చూడాలి. లారీలతో తీసుకువస్తే యాక్సిడెంట్స్ జరిగే అవకాశం వుంది. అందుకని, దూర ప్రాంతాల నుంచి ట్రైన్స్‌లో తీసుకొచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఇక రెండో విషయం ఏమిటంటే, చెరువుల పూడిక మా ఏరియాలో బాగా జరుగుతోంది. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు ప్రకటించిన వెంటనే మా ఏరియాలో వున్న 'మారి', 'బాలవికాస్' స్వచ్ఛంద సంస్థలు ఆ కార్యక్రమంలో బాగా పాలు పంచుకుంటున్నాయి. మారి స్వచ్ఛంద సంస్థ ఇప్పటికే 20 ట్యాంకులను సెలక్ట్ చేసుకుని, లేబర్‌తో బాగా పనులను చేయిస్తున్నది. బాల వికాస్ స్వచ్ఛంద సంస్థ వారు కూడా బాగా చేస్తున్నారు.

మా దగ్గర వున్న స్వచ్ఛంద సంస్థలు జిల్లాలో వున్న వారందరినీ కూర్చోబెట్టి మాట్లాడి పనులు చేస్తున్నారు. వారు కొంత ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా కొంత ఖర్చు పెట్టాలి. లేబర్ ద్వారా పని చేయించడానికి సిద్ధంగా వున్నారు. ఈ స్వచ్ఛంద సంస్థలను అన్ని జిల్లాలలోనూ ఉపయోగించుకుంటే ఈ పథకం ఇంకా బాగా సక్సెస్ అవుతుంది. మా ఎం.ఎల్.ఎ.లము అందరమూ ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకుంటున్నాము.

ఇంకొక విషయం, ఇప్పుడు గంజి కేంద్రాల గురించి చాలా మంది చెప్పారు. ఈ రోజులలో గంజి త్రాగే పరిస్థితులలో ఎవరూ లేరు.

శ్రీ నోముల నర్సింహయ్య ః అసలు గంజి కేంద్రాలంటే ఏమిటో తెలుసుకో. గంజి కేంద్రాలంటే అక్కడ గంజి త్రాగరు.

శ్రీ ఇ.దయాకర రావు ః తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత అందరూ పూటకింత అన్నం తింటున్నారు. కాని గంజి జోలికి ఎవరూ పోవడం లేదు. అందుకు ముఖ్యమంత్రి గారిని రాష్ట్ర ప్రజల తరపున నేను అభినందిస్తున్నాను. వారు గంజి కేంద్రాలని కించపరిచారు కాని ముఖ్యమంత్రి గారు బియ్యం ఇవ్వడం చాలా హర్షించదగ్గ విషయం. ఈవాళ అందరికీ అన్నం పెట్టిన ఘనత చంద్రబాబు నాయుడికే దక్కుతుంది.

ఇంకొక విషయం, మధ్యాహ్న భోజన పథకం చాలా సక్సెస్‌ఫుల్‌గా జరుగుతోంది. పేద స్కూల్ పిల్లలు, ఈ కరువు రోజులలో కూడా, స్కూల్‌లోనే కడుపునిండా అన్నం తింటున్నారని ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సక్సెస్‌ఫుల్‌గా మధ్యాహ్న భోజన పథకాన్ని పెట్టినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

**( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )**

ఇంకొక విషయం కూడా మేడమ్, ఇంతకు మునుపు నర్సింహయ్య గారు, ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లుగా, గ్రామ పంచాయతీల, మండలాల నిధులు డైవర్ట్ కాకుండా, వాటిని కూడా ఉపయోగించుకునేటట్లుగాను, లేబర్‌తో పనులు చేయించాలని, ప్రభుత్వం సర్క్యులర్ పంపిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను.

మంచినీరు గురించి ఇంతకు ముందు ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. బావులు త్రవ్వే పరిస్థితి లేదు. గ్రామాలలో చాలా ఇబ్బందులు వున్నాయి, బోర్లు పడే పరిస్థితి లేదు. అందుకని రైతుల దగ్గర 1, 2 మంచినీటి బావులు వుంటాయి. వారిని రిక్వస్ట్ చేసి ఆ బావులను, బోర్లనూ తీసుకోవాలి. అవి దాదాపు 2, 3 కిలోమీటర్లు వుంటున్నాయి. అధికారులు బావుల కోసం తిరుగుతున్నారు. కాబట్టి ఆ 2, 3 కిలోమీటర్ల మేరకు ఆ పైప్ లైన్‌ను టెంపరరీగా వేసి వారికి నీరు ఇప్పించే ఏర్పాట్లు చేయాలి. ఇంకొక విషయం, సెంట్రల్ గవర్నమెంట్ స్వజలధార పథకం క్రింద కొన్ని నిధులను మంజూరు చేయడం జరిగింది, ఇంకా

మంజూరు అవుతాయని చెబుతున్నారు. వాటిని త్వరగా తెచ్చుకుని ఆ పనులను చేప ట్టినట్లయితే ఇంకా బాగా మంచినీరు అందించడానికి అవకాశం వుంటుందని తెలియజేస్తున్నాను.

**( అంతరాయం )**

శ్రీ జి.గడ్డెన్న (ముథోల్)॰ అధ్యక్షా, కొంచం హౌజ్‌ను కంట్రోల్ చేయండి. కొంచం ఆలస్యమైనా మీ మాట దక్కించుకున్నారు, చాలా థాంక్స్. నేను వచ్చి మీతో మాట్లాడినపుడు నాకు అవకాశం ఇస్తారా ఇవ్వరా అనే భయంతో వచ్చాను. అయినా నేను ముందే నిర్ణయించుకున్నాను. ఒక సీనియర్ మెంబర్‌నైన నాకు అవకాశం ఇవ్వకపోతే తెల్లవారే వరకైనా సరే లేచి నిలుచునే వుండాలనుకున్నాను. ఏది ఏమైనా సంతోషం అమ్మా, ....... సారీ, అమ్మా అంటే తప్పు కాబట్టి, సంతోషం అధ్యక్షా.

నేను ఎక్కువ మాట్లాడేది లేదు. కరువు గురించి నేను మాట్లాడాలనుకున్నాను. కాని ఇప్పుడు ఆ విషయాలను ప్రక్కన పెట్టేసాను. ఎందుకంటే ముందుగా మాట్లాడడం వేరేగా వుంటుంది, ఇప్పుడు మాట్లాడితే ....

మేడమ్ స్పీకర్ ః మీరు క్లారిఫికేషన్ అడగండి. మీరు ఇప్పుడు మాట్లాడే దానివల్ల ఏమైనా ఉపయోగం వుందా ?

శ్రీ జి.గడ్డెన్న ః ఇంత తొందర పెడితే ఎట్లా ? సరే, మీరు చెబుతున్నారు కాబట్టి నేను షార్ట్‌కట్‌లో పోతాను. గౌరవ ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా సలహా ఇచ్చే శక్తి నాకు లేదు కాని ఒక రిక్వస్ట్ చేసే హక్కు నాకు వుంది కాబట్టి ఓన్లీ టు పాయింట్స్ చెబుతాను. వారికి తెలియదని కాదు, కరువు గురించి ఏదైతే ఒక రిజల్యూషన్ పాస్ అయిందో, అందుకో కొన్ని విషయాలను చెప్పదలచుకున్నాను. అవి ఏమిటంటే, రాజకీయాలలో అందరినీ ఇన్‌వాల్వ్ చేసి ముందుకు పోతే బాగుంటుంది. అందుకని నా సలహా అని అనను కాని, రిక్వస్ట్ ఏమిటంటే, అపోజిషన్ లీడర్స్ అందరినీ తమరు పిలిచి, వారితో కూడా మాట్లాడాలి, వారి సలహాలు కూడా తీసుకోవాలి. రాష్ట్ర ప్రజల గురించి సెంటర్‌ని మనం బియ్యం కాని, డబ్బు కాని అడుగుతున్నాము. తమరు ఇందాక మాట్లాడుతూ మాట్లాడుతూ, నేను ఇందాక లెక్క పెట్టాను, కనీసం 10 సార్లు రాష్ట్ర ప్రజలు అన్నారు. నేను చాలా సంతోష పడ్డాను. ఇప్పుడు మీకూ, మాకూ అందరికీ పరీక్షా టైమ్.

దురదృష్టవశాత్తు మనకు డ్రౌట్ వచ్చింది. మీరు ఇప్పుడు చెప్పిన అంకెలను చూస్తే, అనకూడదు కాని ఇంకొక రెండు సార్లు కరువు వచ్చినా ఆ నిధులు సరిపోతాయని అనిపిస్తోంది. కాని ఈ డబ్బులు పేపర్లమీదే వుంటాయి. మాకు ఎక్కడా నీటి చుక్క లేదు. గోదావరి కూడా ఎండిపోయింది. ఎక్కడా నీరు లేదు. వాగులలో, వంకలలో ఎక్కడా నీరు లేదు. ఎటు చూసినా ప్రజలు త్రాగడానికి నీరు కావాలని అడుగుతున్నారు. మనుషులకూ, పశువులకూ నీరు లేదు. చేపలు పట్టుకుని బ్రతికే బెస్తవారు, నీళ్లు లేకపోవడం వల్ల ఆ చేపలన్నీ చచ్చిపోయి, దుర్భరమైన పరిస్థితులలో వున్నారు.

ఈ రకమైన పరిస్థితులలో వున్నారు కాబట్టి తొందరగా యాక్షన్ తీసుకుని ప్రజలను ఆదుకున్నట్లయితే, మా ముఖ్యమంత్రి గారు మమ్మల్ని కరువు కాలంలో ఆదుకున్నారనే మంచి పేరు తెచ్చుకునే టైమ్ మీకు వచ్చింది కదా సార్. మీరు మంచి పేరు సంపాదించుకోవాలంటే, తొందరగా డబ్బును రిలీజ్ చేయాలి. మా కలెక్టర్ గారు కూడా ఒక మంచి డెసిషన్ తీసుకున్నారు. పంచాయతీలలో ఎంత డబ్బు వుందో అది ఖర్చు పెడతామని అన్నారు.

రా.7.50

ఈ జిల్లాలో ఎంత ఖర్చు పెట్టినా ఇప్పుడు మాకు నూటికి 90 గ్రామాలకు నీరు లేదు. మనుషులకు, పశువులకు త్రాగడానికి నీరు లేదు. ఇక పెద్దలువారేమి చేస్తారో. కేంద్ర ప్రభుత్వంతో చర్చించే అంశాలు ఏమయితే ఉన్నాయో, వాటికి

సంబంధించి ముందుగా అందరు ఫ్లోర్ లీడర్స్‌తో సమావేశమయి వారందరితో క్షుణ్ణంగా చర్చించి వారి సలహా, సూచనలను గైకొని కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తే చాలా బాగుంటుంది. ఎందుకంటే కేంద్రంలో ప్రధాన మంత్రి వాచ్‌పేయిగారికి మన ముఖ్యమంత్రికి బాగా దగ్గర సంబంధం ఉంది. అందరికి తెలిసిన విషయమే. వీరు చెబితే కాదనే శక్తి వారికి లేదు. కాబట్టి ఫ్లోర్ లీడర్స్ అందరిని కాంగ్రెస్, బిజెపి, యంఐయం వారందరితో చర్చించి ప్రజలకు ఏమి చేస్తే బాగుంటుందని ఆలోచించి ముందుకు సాగాలి. అప్పులవాళ్లు రైతులను తెగ ఇబ్బంది పెడుతున్నారు. రాత్రికి రాత్రి కరెంటుకి సంబంధించి ఒక్కో అధికారి ఐదుగురి మీద కేసు పెట్టాలట. వీరి పాలనలోరైతులను జైలుకు పంపుతున్నారు. వీరు రైతులు, రైతులుఅని అంటూ ఉంటారు. వీరి కాలంలో వీరి హయాంలో రైతులు జైలుకి పోతే వీరికి మంచి పేరు వస్తుందా, మాకు మంచి పేరు వస్తుందా?

రైతు జైలుపాలయ్యాడంటే ఇక ఈ ప్రభుత్వం ఎందుకు? అటు తెలుగుదేశం, ఇటు కాంగ్రెస్ మనందరం అన్ని పార్టీలవారు కర్షకులు, కార్మికులు ఓట్లతోనే ఇక్కడకు వచ్చాము. వారినే మరచిపోతే ఎలా? మళ్లీ ఏడాదికి వారి దగ్గరలే వెళ్లాలి. కొంత మంది అంటున్నారు బాబుగారు ఏడాది తరువాత వచ్చేట్లు లేరంటున్నారు, కొందరు ఉందంటున్నారు, కలో, అబద్ధమో, దేవుడికి తెలియాలి. ఏడాదికి పెడతారో, ఏడాదిన్నరకు పెడతారో ఆ సంగతి వేరు. అప్పుడు మాత్రం ఎవరి డబ్బా వాళ్లు కొట్టుకుంటారుకానీ ఇప్పుడు మాత్రం జవాబుదారీగా, హృదయంలోనుండి, దేవుణ్ణి ముందు పెట్టుకొని రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలవారు అభివృద్ధి ఫథంలోకి నడవాలి. ఏ రాజకీయం వద్దు, అవినీతి వద్దు. వారూ, మేము అందరం కలిసి చేయాలి. మేము ఎంత చేసినా కూడా చంద్రబాబు నాయుడు నీళ్లు తెప్పించారని అంటారు, కాబట్టి ఆ పేరు వారు ఎందుకు తెచ్చుకోరు. వారిని ఆ ప్రయత్నం చేయమనండి. ఇందుకుగాను నేను ఉర్దూలోని ఒక మంచి షేర్‌ను వినిపిస్తాను. హోంశాఖామాత్యులు గౌడ్‌గారు దీనిని తెలుగులోకి తర్జుమా చేస్తారు, ఎందుకంటే వారు తర్జుమా చేయడంలో హుషారు.

خودی کو کر بلند اتنا کہ ہر تقدیر سے پہلے
خدا بندے سے خود پوچھے' بتا تیری رضا کیا ہے

వారిని ప్రజలు అడగాలి. దేవుడు చంద్రబాబునాయుడుగారు బాగా సేవ చేశారని అనాలి. బీదలందరూ ఆశిస్తున్నారు. మంచి చేసి మళ్లీ ముఖ్యమంత్రిగా ఉండమనండి. దేవుడు కలలోకి వచ్చి ప్రజలను ఆదుకోవాలని అనాలి. అలానే ఉండాలి, అలానే ఉండాలని ప్రజలు అనాలి. ఆ విధంగా వారిని చేయమనండి...

( అంతరాయం )

నేను ఉండమంటే ముఖ్యమంత్రిఅని కాదు. ఇంద్రసేనారెడ్డిగారు ఏదో అంటున్నారు. అందరూ లైవ్‌గా టి.విలో చూస్తున్నారు. ఏది మాట్లాడాలో అదే మాట్లాడాలి, అంతకన్నా ఎక్కువ మాట్లాడరాదు. మా నోటికి కంట్రోల్ ఉంది, వీరికి లేదు. నేను కాంగ్రెస్ సభ్యుణ్ణి. రాజశేఖరరెడ్డిగారినిముఖ్యమంత్రి కావాలని అంటాను. వీరిని అనడం లేదు.

( అంతరాయం )

మట్లాడడానికి ఎక్కువ సమయం తీసుకోవడం భావ్యం కాదు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. అందుకు ధన్యవాదాలు. అందర్ని ఇన్‌వాల్వ్ చేయాలని కోరుతున్నాను. కరువు ప్రాంతంలో కమర్షియల్ బ్యాంక్ బకాయిలు, కరెంటు బకాయిలు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మాఫీ చేయాలని కోరుతున్నాను. పేద రైతాంగం చాలా మంది ఉన్నారు. కాబట్టి ఇవన్నీ కూడా మాఫీ చేస్తే బాగుంటుంది. ముఖ్యమంత్రిగారి ఫోటో ప్రతి రైతు పెట్టుకుంటాడు. అందరికి మేలు చేయమనండి

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

ఇది ఫ్రీ కరెంటా? మనం ఇస్తాము కానీ వారెందుకు ఇస్తారు.

( సభలో నవ్వులు )

నీరు మీరు మొదలయిన మంచి ప్రోగ్రామ్స్ చేశారు. నేను ఒక సలహా తమ ద్వారా వారికి చేయదలచాను. పంచాయితీరాజ్ చెరువులు, మైనర్ ఇరిగేషన్ చెరువులు తీశారు. ఒకసారి అవి నిండితే క్రింద పొలం పండే పరిస్థితి లేదు. అందులో సిల్ట్ వచ్చింది. ఇక శత్రువులుగా చెట్లు వచ్చాయి. దానివల్ల నీరు చాలా తగ్గుతోంది. కొంచెం సిల్ట్ తీయలేము. కట్టపెంచి చెరువు ఒకసారి నిండితే పంట పండేటట్లు చేయాలి. కోట్లాది రూపాయల చెరువులు ఉన్నాయి. 500 ఎకరాలకు ఆయకట్టు ఉంటే 200 ఎకరాలకే పారుతుంది, అంటే సగమే. ఇది ఆలోచించవలసిన విషయమే.

ఇక విద్యార్థులు. ఈ విద్యార్థులే రేపటి భవిష్యత్తు. బస్సుపాసు ఫీ మాఫీ చేయాలి. వారంతా పేదవారు. ఈ కరువు ప్రాంతాల వారు. ఈ రైతుల వద్ద డబ్బు లేదు. పిల్లలను చదివించడం వారికి ఇబ్బంది. పంచాయితీలలో కరెంటు బావులు ఉన్నాయి. కరెంటు లేకపోతే అవి కూడా ఎండపోతున్నాయి. బోర్లు పడయినాయి. కాబట్టి జనరేటర్ ఉండాలి. కొంత వరకూ ఉపయోగకరంగా ఉంటుంది. మనకు గ్రౌండ్ వాటర్ కావాలి. చెక్ డ్యామ్స్ కడుతున్నారు. చెరువులు ఏర్పాటు చేస్తే గ్రౌండ్ వాటర్ వస్తుంది. పశువులకు సంబంధించి ట్యాంకుల కట్టి నీటిని అందచేయాలి. మేము కలెక్టర్‌గారిని అడిగితే త్రాగునీటికి దాదాపు రు.రెండు కోట్ల వరకూ వచ్చిందంటారు. ఇక్కడ నీరు ఇచ్చిన ఫిగర్స్ చూస్తే నోట్లో నీరే వస్తుంది. అక్కడకు పోతే పని అవుతుందో, కాదో? అది వారిని చెప్పమనండి. ఈ కరువులు రెండు రకాలు. ఒకటి ఎండు కరువు, రెండవది పచ్చి కరువు. మనది ఆశారహితం కరువు. దాదాపు రు3 వేల వరకూ ఎకరానికి ఖర్చు పెట్టినా పంట ఎండిపోతోంది . రు.3 వేలుఖర్చు పెడితే ఎకరానికి కనీసం రు.2 వేలు, రు.1 వెయ్యివరకూ రావాలి. ఇప్పటివరకు ఏమీ లేదు.
రా.8.00

ప్రత్తి స్ప్రే కొట్టి కొట్టి చచ్చారు. కానీ ప్రత్తి పంట పండలేదు. గోదావరి ఎండిపోయింది. హాస్టళ్లలో, స్కూళ్లలో, బస్ స్టాండ్స్‌లో నీరు లేదు. నీటిని అందించండి. మీకు మంచి పేరు వస్తుంది. బిలో పావర్టీ లైన్ వారికి రేషన్ కార్డులు ఈ కరువు కాలంలో ఇస్తే ఉపయోగం ఉంటుంది. ప్రతి ఊరు మీరు పర్యటించి పర్యవేక్షించేకంటే, ప్రతి జిల్లా ఎమ్.ఎల్.ఏ., ఎం.పి. జిల్లాపరిషత్ ఛైర్మన్‌తో మీరు జిల్లాల వారిగా సమావేశాన్ని ఎర్పాటు చేసుకొని, కరువుపై చర్చించి తగు చర్యలు గైకొంటే బాగుంటుంది. డ్వాక్రా మహిళలతోచేయిస్తామని చెపుతున్నారు. దాని వల్ల ఏమి జరుగుతుంది. వారు సభలకు వస్తారు. వెళ్లిపోయేప్పుడు వారికి భోజనం దొరకనందుకు తిట్టుకొంటూ వెళుతున్నారు. మీరు ప్రతి జిల్లా మీటింగ్‌ని పెట్టండి. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూన్నాను.

శ్రీ టి.జీవన్ రెడ్డి :- ఈ సహకార ఋణాలకు సంబంధించి, రాష్ట్ర ప్రభుత్వం గతంలో One time settlement పేరుతో అవకాశం కల్పించినప్పటికి, ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోలేక పోయారు. ఇది డిసెంబరు 2002 తోనే ముగిసింది అనుకొంటాను. ఈ One time settlement ని మరొక సంవత్సరంకి పొడిగించి on par with nationalised banks చేయాలి. మన సహకార బ్యాంకు 1997-98 కంటే మూడుసంవత్సరాల ముందు, ఓవర్ డ్యూ అయితేనేమి ఆ అవకాశం కల్పించబడింది. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా రైతులకు One time settlement payment అవకాశం తిరిగి ఒక సంవత్సరం వరకు పొడిగించే విధంగా చర్యలు తీసుకోవడంతోబాటు On par with nationalised banks చే

సి ఆదుకోవాలని కోరుతున్నాను. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రంలోకరువు విలయ తాండవం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం ఖరీఫ్ ఋణాలపై ఇంట్రస్ట్ వెయివ్ చేసింది. అది రన్నింగ్ ఇయర్‌లో తీసుకొన్న ఋణాలకు మాత్రమే వర్తిస్తోంది. గతంలో తీసుకొన్న ఋణాలకు ఆ అవకాశం లభించలేదు. గతంలో ఋణాలు పెంచితే, రైతాంగం ఋణాలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నది. రైతులందరికి వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించడంతోబాటు, బలవంతంగా ఋణాలను వసూలు చేయవద్దని ప్రకటించింది. పంటలు పండించిన వారి దగ్గరే అడగాలని చెప్పారు. కరీం నగర్ జిల్లాలో సారంగాపూర్ మండలంలో పోచారం గ్రామంలో వంగపల్లి హనుమంతరావు అనే రైతు ఫిబ్రవరి 25వ తేదీన సహకార బ్యాంకు అధికారులు బలవంతంగా జప్తు చేస్తామని బెదిరించడంతో ఆయన కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య చేసుకొన్నారు. స్థానిక ఆర్.డి.ఓ. విచారణ చేయడం జరిగింది. విచారణ చేస్తే గత మూడు సంవత్సరాల నుండి ఎస్.ఆర్.ఎస్.పి. క్రింద టెయిల్ ఎండ్ ప్రాంతంలో ఉండడం వల పంటలు పండలేదని రిపోర్టు ఇచ్చారు.

(మైక్ కట్ చేయబడింది.)

బలవంతపు వసూళ్లను కరీంనగర్ జిల్లాలో నిలిపివేయాలని కోరుతూ ఈ పిటీషన్‌ని ముఖ్యమంత్రి గార్కి మీ ద్వారా పంపిస్తున్నాను.

డా.ఎమ్.ఎస్. పార్థసారధి(కదిరి) :- అధ్యక్షా, ఈ కరువుతోబాటు అనేక రకాలైన సమస్యలు వస్తున్నాయి. తలపుల మండలం, సోమాలపల్లి గ్రామంలో ఈ ఒరోజు మధ్యాహ్నం జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 120 ఇళ్లు కాలిపోయాయి. గ్రామాల్లో ఇటువంటి సంఘటనలు పునరావృత్తమయ్యే పరిస్థితి వచ్చింది. దీని గురించి ప్రభుత్వం ప్రత్యేకమైన రిజర్వు నిధులు పెట్టి వెంటనే నిధులను ఇస్తారా? వారికి ఐ.ఎ.వై. క్రింద గృహాలను ఎలాగూమంజూరు చేస్తారు. రెండు, మూడురోజుల్లో వాటిని ప్రారంభించాలని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి ( తాడిపత్రి):- అధ్యక్షా, స్ప్రింక్లర్ మరియు డ్రిప్ ఇరిగేషన్ గురించి నా ప్రసంగంలో స్పష్టంగా చెప్పాను. అనంతపూర్‌లో నిర్భందంగా స్ప్రింక్లర్ మరియు డ్రిప్ ఇరిగేషన్ ని అమలు చేస్తారా ? లేదా? మా జిల్లాని ప్రతి సంవత్సరం కరువుజిల్లాగా ప్రకటించి ఈ సభలో డిస్కస్ చేయడం జరుగుతోంది. జిల్లాలో వెంటనే రిలీఫ్ రావడానికి ఇది మంచి మార్గం. మీరు దీనిని సమర్థిస్తున్నారు కాబట్టి, అనంతపుర్‌లో ప్రత్యేకంగా తీసుకొని అక్కడ నిర్భందంగా ప్రతి బావి, ప్రతి బోరు వెల్ కూడా స్పింక్లర్ సిస్టమ్‌ని నిర్బంధంగా వసూలు చేయడానికి ప్రభుత్వం ఏమైనా యాక్ట్ చేస్తుందా? చేస్తే మిగతా జిల్లాల కంటే ఎక్కువ సబ్సిడీ ఇవ్వాల్సిన అవసరం ఉంది. 90 శాతం సబ్సిడీ ఇచ్చి ఆ స్ప్రింక్లర్ మరియు డ్రిప్ ఇరిగేషన్ అమలు పరుస్తారా? లేదా?

అనంతపూర్ జిల్లాకి ప్రత్యేకమైన ప్యాకేజీ ఇచ్చారు. దురదృష్ట వశాత్తు ఒక్క పైసా బడ్జెటులో కేటాయించలేదు. ఖర్చు చేయలేదు. ఈసారి ఈబడ్జెటులోకేటాయింపులు పెంచి ఖర్చు పెట్టడానికి అవకాశం ఉందా? లేదా ?

శ్రీ కొండబాల కోటేశ్వరరావు (మధిర):- అధ్యక్షా, ప్రధానంగా త్రాగునీటి సమస్యను తీర్చడానకి, బోర్‌వెల్స్‌ని ఎక్కడికక్కడ అవసరమైన చోట రిపేర్స్‌కి గాను ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు అప్పగించిన ట్లు చెపారు. గ్రామ పంచాయితీలు క్లిష్ట పరిస్థితులు ఉన్నాయి. వెంటనే మరమ్మత్తులుచేయలేని పరిస్థితులు ఉన్నాయి. ఆర్.డబ్లు.ఎస్. డిపార్ట్‌మెంట్ ద్వారా వెంటనే మరమ్మత్తులు చేసి చర్యలు తీసుకొంటే బాగుంటుందని సూచిస్తున్నాను. ఓల్డేజ్ పేరంట్స్‌కి పది లక్షల మందికి పది కేజీల ఉచిత బియ్యాన్ని ఇచ్చే కార్యక్రమం చేపట్టినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గ్రామాల్లో ఉండే

వికలాంగులకు, చేతకాని వారికి, నిస్సహాయులైన వారికి ఇదే పథకం క్రింద కన్సిడర్ చేయాలని సూచిస్తున్నాను. త్రాగునీటి సమస్య ఉంది. మేజర్ రిజర్వాయర్స్‌లో నుండి చెరువులు నింపడానికి నీటిని ప్రభుత్వం వదులుతోంది. దానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా చెరువులు ఇంకా అలాగే ఉన్నాయి. కొన్ని చెరువులకు నీరు వస్తోంది. దీనిని పది రోజులపాటు కొనసాగించాలని కోరుతన్నాను. ముఖ్యమంత్రి గారి ప్రత్యేక కృషి వల్ల పొగాకు సమస్యను సాల్వ్ చేసినందుకు పొగాకు రైతుల తరఫున ముఖ్యమంత్రి గార్కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రా.8.10

(అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- చిన్నా రెడ్డి గారూ రాసి పంపించండి. మంచి సలహాలు అయితే డెఫినెట్‌గా తీసుకుంటాము. మంచి సలహాలు ఎవరిచ్చినా తీసుకుంటాము. అలాగని ఆచరణ సాధ్యంగాని సలహాలు ఇస్తే మాత్రం కష్టం అవుతుంది.

అధ్యక్షా, చాలా మంది మళ్లీ కొన్ని సూచనలు చేశారు. కొన్ని ఇష్యూలూ రైస్ చేశారు. పోయిన సంవత్సరం 5.5 శాతం కోపరేటివ్ వాళ్లకు మనం వడ్డీ రిబేటు ఇచ్చాము. ఆ విధంగా పోయిన సంవత్సరం రూ. 89 కోట్లు కోపరేటివ్ రుణాలకు వడ్డీ రిబేట్ ఇవ్వడం జరిగింది. అంతకు ముందు 15 శాతం వడ్డీ వుంటే దానిని 12 శాతం వడ్డీగా తగ్గించడం జరిగింది. ఓవరాల్‌గా రూ. 89 కోట్లు ఇచ్చి, ఉన్న రుణాలపై వడ్డీ మాఫీ చేసి కన్సెషన్ ఇచ్చాము. అంటే ప్రతి ఒక్కరికీ 5.5 ఇచ్చాము. కోపరేటివ్ రుణాలను రీ షెడ్యూల్ చేయమని చెప్పాము. ఎక్కడా కూడా బలవంతంగావసూళ్లు లేకుండా వీలైనంతవరకు పాత బకాయిలు వుంటే వెళ్లి ఎవరైనా పే చేస్తే తీసుకో కూడదని స్పష్టంగా చెప్పాము. దీని గురించి మళ్లీ ఒకసారి రివ్యూ చేసి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసుకుంటున్నాను.

ఇంకొక ప్రక్కన పవర్ గురించి చెప్పాము. కర్ణాటక, మహారాష్ట్ర లో అక్కడ యూనిట్‌కి 90 పైసలు వసూలు చేస్తున్నారు. ఆ విధంగా అక్కడ మనకంటె ఎక్కువ రేటు వసూలు చేస్తున్నారు. మనం 31 పైసలు వసూలు చేస్తున్నాము. నేను ఇంతకు ముందు చెప్పాను, రూ. 140 కోట్లు ఏదైతే సర్‌ఛార్జ్ ఉందో అది డొమెస్టిక్ గానీ, అగ్రికల్చర్ గానీ పూర్తిగా మాఫీ చేశాము. డొమెస్టిక్ అయితే 100 యూనిట్స్ వుండే వాళ్లందరికీ అది వర్తింపచేశాము . ఈ రోజు డొమెస్టిక్ గానీ, అగ్రికల్చర్‌లో గానీ రూ. 927 కోట్లు మనకు బకాయిలు రావాలి. రూ.142 కోట్లు సర్‌ఛార్జ్ వేసినా , ఇంకా రూ. 680 కోట్లు ఈ రెండు సెక్టార్స్ నుంచి బకాయిలు రావలసి వుందని తెలియజేస్తున్నాను. రేటు చూస్తే 29 శాతం అంటే రూ . 13.7 కోట్లు నవంబరులో మనం కలెక్టు చేశాము. డిసెంబరులో రూ. 14.16 కోట్లు కలెక్ట్ చేశాము. జనవరిలో రూ. 12.67 కోట్లు కలెక్టు చేయడం జరిగింది. దివాకర రెడ్డి గారు మాట్లాడుతూ వారి జిల్లా లో రూ. 20 కోట్లు కలెక్టు చేశామన్నారు. మాకు వచ్చిన డబ్బు ఇది. కాబట్టి అది వర్తించదు. ఏదైనా ఉంటే అది వేరే, గానీ అది ఏమీ లేదని తెలియజేస్తున్నాను. ఆ విధంగా పోయిన సంవత్సరం చాలా వరకు వసూలు చేశాము. కానీ ఈ సంవత్సరం డ్రౌట్ లో ఎక్కడా బలవంతపు వసూళ్లు లేవు. ఇది చాలా స్పష్టంగా చెప్పాము. ఎవరయితే పే చేస్తున్నారో వారికి 4 లేక 5 ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా సరెండర్ చేసే వారికి కూడా సరెండర్ ఇచ్చాము. ఇంకా ఎవరైనాకట్టలేక పోయినట్లయితే దానిని ఏ విధంగా చేయాలో ఆలోచిస్తున్నాము. మరో సూచన వచ్చింది. పూర్తిగా డ్రౌట్ వున్న చోట్ల దీనిని గురించి ఆలోచించవలసిందిగా సూచన చేశారు. ఆ విధంగా స్ట్రెస్ వున్న మండలాలు వుంటే వాటిలో ఏ విధంగా చేయాలో ఆలోచించడం జరుగుతుంది.

కానీ ఒకటి మనకు ఈ సంవత్సరం ఎడిషినల్‌గా రూ. 800 కోట్లు పర్చేజ్ కోసం ఖర్చు పెట్టాము. ఆ విధంగా హైడల్ పవర్ పూర్తిగా దెబ్బతినడం జరిగింది. మనకు ఇబ్బంది అయినపుడు చేయడం జరిగింది. మార్చి 31 నుంచి కరెంటు పూర్తిగా ఇవ్వమని చెప్పడం లేదు. కానీ మళ్లా కత్తెర పంటలు పెట్టి , మూడవ పంటలు వేయడం అంటే ప్రాబ్లెం అవుతుంది. అందువల్ల మేము దానిలో స్పష్టంగా వున్నాము. హార్టీకల్చర్ పంటలను తప్పకుండా కాపాడతాము.

వలసల లెక్కల గురించి కొందరు చెబుతున్నారు. ఒక జిల్లాలోనే 13 లక్షల మంది కరువు మూలంగా వలసలు పోయారని చంద్రశేఖర్ రావు గారు అన్నారు. వారు చెప్పింది వాస్తవం . చాలా జిల్లాలలో నేను దీనిని చూశాను. విశాఖపట్నం నుంచి పనులకోసం ఈస్టు గోదావరికి వలస పోతున్నారు. ఆ విధంగా పనుల కోసం ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి పోయే అవకాశం వుంది. ఆ విధంగా పోయిన వారు కాకుండా మొత్తం వలసలకు పోయిన వారి లిస్టు తయారు చేయవలసిందిగా చెప్పడం జరిగింది. ఎవరైతే ఆ విధంగా కరువు ప్రాంతం నుంచి మరొక చోటకు వలస పోయారో, ఆ ప్రాంతాల వారి కుటుంబాలలోని ముసలి, వికలాంగులు, పనిచేయలేని వారు వున్నట్లైతే వారందరికీ 10 కెజిల బియ్యం ఇవ్వవలసిందిగా చెప్పడం జరిగింది. ఆ ఊరిలో పనులు కల్పించడం,60 సంవత్సరాలు పైబడి పనులు చేయలేని స్థితిలో వున్న వారికి, పిల్లలు లేని వారికి, వికలాంగులకు అందరికీ బియ్యం యివ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను.

నర్సింహయ్య గారు మాట్లాడుతూ గంజి కేంద్రాల గురించి చెప్పారు. నిజమే ఆరోగ్యానికి అవి మంచివే. కానీ ఈ రోజు గంజి కేంద్రాల గురించి అందరూ మరచి పోయారు. మా తెలుగుదేశం పార్టీ వచ్చిన తర్వాతం అందరూ బియ్యం తినడానికి అలవాటు పడిపోయారు. ఇప్పుడు రాగులు, సజ్జలు తినే పరిస్థితులలో ఎవరూ లేరు. రాష్ట్రంలో ఫస్ట్ టైమ్ అందరికీ అన్నం పెట్టింది, టిడిపి ప్రభుత్వమేనని కూడా తెలియజేస్తున్నాను.

(అంతరాయం )

లక్ష్మయ్య గారూ , మీకు ప్రక్కన ఏమి జరుగుతున్నా తెలియదు. ఇంతకు మునుపు మీ నాయకుడు కూడా చెప్పారు. అక్కడ ఏమీ లేదని అన్నారు. ఫ్రంట్ లైన్‌లో చాలా క్లియర్‌గా రాశారు చూడండి. మహారాష్ట్రలో అదీ విదర్భ రీజన్‌లో 90 మంది కాటన్ రైతులు ఆత్మహత్యల చేసుకోవడం జరిగిన వార్తలు వచ్చాయి. అవన్నీ మీకు కనపడవు. మీరు మీ కన్వీనియన్స్ ప్రకారం మాట్లాడతారు తప్ప మీకు వ్యతిరేకమైనవి వుంటే ఏమీ మాట్లాడకుండా తప్పించుకుంటారని తెలియజేస్తున్నాను.

అదే విధంగా డ్రిప్ ఇరిగేషన్ విషయంలో మాట్లాడుతూ డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయని అడిగారు. నేను నా స్పీచ్‌లో చెప్పాను. నాబార్డ్‌ను మనం అడగడం జరిగింది. ఆర్ఐడిఎఫ్ కింద నాబార్డ్ ద్వారా 50 శాతం వారు ఇస్తున్నారు. దానిని మనం రీషెడ్యూల్ మీద ప్రతి సంవత్సరం వన్ ఫిఫ్త్ పే చేయడం జరుగుతుంది. మిగిలినది బ్యాంకుల నుంచి తీసుకుంటున్నాము. ఇంతకు ముందు దివాకర రెడ్డి 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ సక్సెస్ కాలేదని చెప్పారు. ఎప్పుడయితే ఉచితంగా ఇస్తున్నామో అప్పుడు అవినీతి చేరడంతో చాలా సమస్యలు వచ్చాయి. అందుకోసం ఈ రోజు కన్సల్టెన్స్‌ను పెట్టాము. అంటే ఒకటి కన్సల్టెంట్ కాదు ఎవరైతే మ్యానుఫ్యాక్చరర్స్ ఉన్నారో వాళ్లనే పెట్టుకుంటున్నాము. చేయమని చెబుతున్నాము. ఇంతకు మునుపు గైడ్‌లైన్స్ చెప్పారు. డ్రిప్ ఇరిగేషన్ కాకుండా 5 సంవత్సరాల మెయిన్టెనెన్స్ గ్యారంటీ ఇస్తున్నాము. వారికే ఎక్స్‌టెన్షన్ ఇస్తున్నాము. మినిమం ప్రొడక్టివిటీ ఎంత వుండాలి? ఏ పంటలు, ఎంత వుండాలి అని గైడ్‌లైన్స్ పెట్టి తయారు చేస్తున్నాము. చాలా మంది ముందుకు వచ్చారు. దీని వల్ల చాలా వరకు ఉపయోగపడే పరిస్థితి వుందని తెలియజేస్తున్నాను. దివాకర రెడ్డి గారు చెప్పిన విషయం చాలా బాగుంది. అనంతపురంలో వారు చెప్పిన ప్రకారం అందరు ఎమ్ఎల్ఏలు ముందుకు వచ్చినట్లైతే నాకు చాలా సంతోషం . వారు చెప్పిన విధంగా ముందుకు వస్తే అనంతపురం జిల్లాలో ప్యాడీ బ్యాన్ చేస్తే చాలా

బాగుంటుంది. కంపల్సరీగా డ్రిప్ ఇరిగేషన్ ఒక ఎకరానికి 4 ఎకరాలకు ఉపయోగపడుతుంది. లాంగ్ రేంజ్‌లో బాగా ఉపయోగపడుతుంది. మీ ఎమ్ఎల్ఏలందరూ ఆదర్శంగా వుంటే నేను అనంతపురం జిల్లాలో ప్యాడీని బ్యాన్ చేయడమే కాకుండా పెద్ద ఎత్తున డ్రిప్ ఇరిగేషన్ ప్రారంభిస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించినందుకు థాంక్స్ చెబుతున్నాను. మా వరకు మా కాంగ్రెసు ఎమ్ఎల్ఏ లు అందరం మీరు డ్రిప్ ఇరిగేషన్ 90 శాతం కాదు 80 లేక 75 శాతం ప్రత్యేకంగా అనంతపురం జిల్లాలో కన్సర్న్ చేసి మీరు యాక్ట్ అమెండ్‌మెంట్ తీసుకు రండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేమందరం , ఒక్క కాంగ్రెసు పార్టీ ఎమ్ఎల్ఏలమే కాదు అనంతపురం జిల్లాకు చెందిన all the MLAs డెఫినెట్‌గా ఒప్పుకుంటాము. కాల్వల కింద కొన్ని చోట్ల ప్యాడీ వేయక తప్పని పరిస్థితి వుంది. Saline lands వున్నాయి. ఆ ల్యాండ్స్ కాకుండా సైంటిస్ట్‌లు ఈ ల్యాండ్‌లో ఖచ్చితంగా వరే వేయాలని చెప్పిన ల్యాండ్స్ కాకుండా ఇతర పంటలు వేయండి, పంటలు పండించ వచ్చు అని చెప్పారో వాటిలో మేము డ్రిప్ ఇరిగేషన్ పెట్టి ప్యాడీ బ్యాన్ చేయడానికి మాకు అభ్యంతరం లేదని తెలియజేస్తున్నాను. దయచేసి వీలైతే ఈ అసెంబ్లీలో మీరు యాక్ట్ అమెండ్‌మెంట్ తీసుకు రండి. But you must be generous regarding this.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, అక్కడ శాసన సభ్యులు అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ ఇస్తున్నది. మిగిలిన 50 శాతం రైతు కోసం బ్యాంకు లోను తీసుకుంటున్నాము. వారు ఓ సి లు అయితే కొంత రేటు 10 శాతం కట్టాలని పెడుతున్నాము తప్ప, 40 శాతం మనం ఇస్తున్నాము. ఇంకా కావాలంటే ఎస్‌సి లకు, పేద వారికి బ్యాంకు నుంచి 50 శాతం ఇప్పిస్తున్నాము. ఒక్క పైసా కూడా వారు పెట్టే పని లేదు. ఎవరైతే ట్రెయినింగ్ లేని మ్యానిఫ్యాక్చరర్స్ ఉన్నారో వారు నాబార్డ్ ఏ ఏ పంటలు వేసుకోవాలో ఏ విధంగా చేయాలో అన్నీ అవన్నీ చూస్తాము. వారికి వచ్చిన పంటల నుంచి తర్వాత వారు డబ్బు కట్టుకో వచ్చు. అంటే 4 లేక 5 సంవత్సరాల కట్టుకో వచ్చు. వారి జేబులో నుంచి ఒక్క పైసా కూడా పెట్టనవసరం లేదు. మొత్తం టై అప్ చేశాము. మా కుప్పంలో ఆ విధంగా చేశాము. దివాకర రెడ్డిగారూ మీరు ఒకసారి చూడాలి. ఒక ఫార్మర్ బాగా చేసుకుంటే చాలా బాగుంటుంది. మా కుప్పంలో ఒక రైతు ఒక్క సంవత్సరంలో మొత్తం డ్రిప్ ఇరిగేషన్ ఖర్చు పెట్టి పెట్టాడు. ఇప్పుడు అతను చాలా హ్యాపీగా ఉన్నాడు. ఇది వాస్తవం . 50 శాతం పేదలకు ఎస్.ఎస్.ఎఫ్‌డిసి ఇచ్చాము. దానిని అందరూ అలవాటు చేసుకోవాలి. అది మనకు ఈ రోజు అలవాటు అయితే రేపు మీరే దానిని అప్రిషియేట్ చేస్తారు. ప్రాక్టికల్‌గా పెడదాము. తర్వాత డిస్కస్ చేద్దాము. ఏ విధంగా చేయడానికైనా నేను ప్రజల కోసం సిద్ధంగా వున్నాను. దయచేసి వారిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :- అధ్యక్షా, మీ దృష్టికి తీసుకు వచ్చేది ఏమంటే, మాకూ న్యాయం చేసుకోవాలనే తపన, ఆవేదన తప్ప మరొకటి కాదు. ముఖ్యమంత్రి గారూ, ఇప్పటికే అనంతపురం జిల్లాలో 60 శాతం డ్రిప్ ఇరిగేషన్ కోసం అప్లికేషన్స్ పెట్టుకున్నారు. కాబట్టి దీనిని మీరు 50 శాతం చేయాలన్నది న్యాయం కాదు. సమంజసమైనది కాదు. మిగతా జిల్లాలతో అనంతపురాన్ని కూడా ఒకే గాటికి కట్టడం న్యాయమైనది కాదు. కాబట్టి You please enhance it and make amendment within the law. We have no objection. మీరు ఈ అసెంబ్లీలోనే, ఈ సెషన్‌లోనే ఈ చట్టాన్ని తీసుకు రావాలని కూడా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు :- అధ్యక్షా, నేను ఇచ్చిన దానిని గురించి ఇది చేయడం లేదు. మేము డ్రిప్ ఇరిగేషన్‌ను అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఎక్కువ పెట్టాలని అనుకుంటున్నాము. ఎందుకంటే అక్కడ తక్కువ వర్షపాతం వుంది. అదే విధంగా 625 స్ట్రెస్ మండల్స్ ఉన్నాయి. అవి కూడా సైంటిఫిక్ ఇవాల్యూషన్ చేశాము. ఏ జిల్లాలో ఈ స్ట్రెస్ మండలాలు ఉన్నాయో వాటిని తీసుకుని క్రాప్ పాట్రెన్‌ను మార్చడానికి ఆలోచిస్తున్నాము.

రా.8.20

ఇది సక్సీడ్ కాగల్గితే ఫేజ్ 1, ఫేజ్ 2 తరువాత మళ్లీ తీసుకుంటాము. అదే విధంగా 5,6 సంవత్సరాలలో 30,40 లక్షల ఎకరాలకు డ్రిప్ ఇగిరేషన్ వస్తే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుంది. ముఖ్యంగా బిల్లు తీసుకొని వద్దాము, నేను బిల్లు ప్రిపేర్ చేయమంటాను, మీరందరూ ఒప్పుకుంటే ఈ సెసెషన్‌లోనే పెడతాను. వ్యవసాయ దారులను ఫోర్సు చేసి ట్రైనింగ్ ఇచ్చి పగడ్బందిగా చేయవలసి ఉన్నది. పెద్ద సమస్య కూడా లేదు ఎందుకంటే మ్యానిఫ్యాక్చరింగ్ పోతున్నాము. గ్యారెంటి పెట్టుకున్నాము, ఏ పంటలు వేయాలో చెబుతున్నాము, మనం ప్రొడక్టివిటి గ్యారెంటీ ఇస్తున్నాము. ఎక్స్‌టెన్షన్ ఆఫ్ వర్క్సు టైమ్ టు టైమ్ ఇస్తున్నాము. అతని రిస్కూ లేదు. ఇవి అన్నీ చేసుకోగల్గితే ఆదాయం వస్తుంది. నీళ్లు ఎనారమస్‌గా మనం సేవ్ చేసే అవకాశం ఉంటుంది. ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము.

(అంతరాయం)

పంట మార్కెటింగ్ ఫెసిలిటీస్ ఉన్న పంటకే పోతాము. దయచేసి అర్థం చేసుకోవాలి మీకు పంటలే రానప్పుడు , పంటలు రాలేదని బాధ పడుతూ పంటలు రాకమునుపే మార్కెటింగ్ అంటే సమస్యలు వస్తాయి. అందుకనే ఫార్వర్డు , బ్యాక్‌వర్డు ఇంటిగ్రేషన్ , పంటలు బాగా వచ్చినప్పుడు ఎక్స్‌పోర్టుకు కూడా పోతుంది. అనంతపూర్‌కి బెంగుళూరు దగ్గర బెంగుళూరు నుంచి ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు, ఈజీగా ఎక్స్‌పోర్టు చేసే అవకాశం వుందని మీకు తెలియచేసుకుంటున్నాను. ఈ రోజు కుప్పం నుంచి చాలా దేశాలకు ఎక్‌పోర్టు పోతున్నాయి. ఆ విధంగా స్పెషల్ ఎకనమిక్స్ జోన్సు క్రియేట్ చేసి ముందుకు పోతున్నాము. ఇన్సూరెన్సు ప్రిమియం గురించి చెప్పారు, దానిని కూడా వీలైనంతవరకు ఆటోమేటిక్‌గా మనం పే చేస్తున్నాము ఎక్కడ కూడా పెద్ద ఇబ్బంది లేదని మీకు తెలియచేసుకుంటున్నాను. అదే విధంగా మున్సిపాలిటిస్‌కు కొన్ని వర్క్సు ఇవ్వాలన్నారు, ఈ రోజు మున్సిపాలిటీస్‌లో ఎక్కువ మైగ్రేషన్ వస్తుంది లేనిపోని సమస్యలు వస్తున్నాయి. గ్రామ ప్రాంతాలలో వర్క్సు క్రియేట్ చేస్తే మున్సిపాలిటీస్‌లో మైగ్రేషన్ తగ్గుతుంది, దానిని కూడా ఎగ్జామిన్ చేస్తాము. మిల్కు రేటు తగ్గించలేదు, ఇటీవల కాలంలో కొంత సమస్య వస్తే మళ్లీ చేశాము. ఏ సొసైటీలో పే చేసే కెప్యాసిటీ లేకపోతే మనం సబ్సిడీ ఇచ్చాము ఆ విధంగా ఇది కంటిన్యూ చేస్తున్నాము. హైద్రాబాదులో ప్రయివేటు పీపులు విషయం చెప్పారు, నేను స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాను, ఆ విధంగా మనం ముందుకు పోతున్నాము. ఇవి అన్నీ కూడా మధ్యవర్తులు ఎవరు చేయడంలేదు నేరుగా పంచాయితీకే పోతున్నాయి. దాదాపు అన్నీ పంచాయితీలలో చేస్తున్నారు కాబట్టి ఎక్కడ మిస్‌యూజ్ అయినా ఎవరు సరిగా చేయకపోయినా మనం యాక్షన్ తీసుకొనే అవకాశం ఉంటుంది. జిల్లా స్థాయిలో 15 రోజులకు ఒకసారి ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమన్నాము. సిల్టు క్లియరెన్సు గురించి చెప్పారు, ఇది చాలా సంతోషం. సిల్టు క్లియరెన్సులో మీరు చెప్పినవి అన్నీ రాగల్గితే చాలా సంతోషం . కరీంనగరలో ఎక్స్‌పరమెంటు కూడా చేశారు. రైతులు ముందుకు వచ్చి డొనేషన్సు ఇచ్చి నీరు మీరు ప్రోగ్రాము క్రింద చెరువుల్లో సిల్టు తీయడం, కెంచస్‌కు పోవడం ఆ విధంగా వారు ఆక్షన్ చేసి వారు చేసుకున్నా లే కపోతే ప్రజలు డబ్బులు ఇచ్చి ఆ డబ్బులుకూడా యాడ్ చేసుకొని గ్రామాల్లో పనులు చేసుకుంటే చాలా సంతోషం . వాటర్ కన్జర్వేషన్ ఈ నెల 22 వతారీఖున వరల్డు వాటర్ డే వుంది ఆ రోజున రెండు గంటలు మీరు పర్మిషన్ ఇస్తే దీని పైన ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని చర్చిస్తే చాలా బాగుంటుంది. ఆ విధంగా ఒక ఎంఫసైజ్ వస్తుంది. స్టాంప్ డ్యూటీ గురించి చెప్పారు. స్టాంపు డ్యూటీ కాకుండా వాళ్లకు రావలసిన రిజిస్ట్రేషన్‌లో సర్‌చార్జ్ వుంది వాళ్లకి ఇస్తున్నాము, షేర్ వాళ్లకి ఇవ్వవలసిన అవసరం వుంది. అది ఎక్కడైనా ఇవ్వకపోతే వెంటనే నేను ఆర్డర్సు ఇస్తాను. అ విధంగా ఎప్పటికప్పుడు ఇస్తారని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. స్టాంపు డ్యూటీ కూడా ఆటోమ్యాటిక్‌గా వాళ్లకి ఇస్తారు. వాళ్లకి ఎక్కడన్నా అలాంటి ప్రాబ్లమ్ ఉంటే నేను రెవ్యూచేస్తాను. రెవ్యూ చేసి ఇమీడియట్‌గా ఇస్తాము. పశువుల సంతలో ఎప్పటికప్పుడు ఎనలైజ్ చేసుకుంటూ డిస్ట్రెస్ సేల్ వుంటే కారణం ఏమిటి? అవి అన్నీ ఎనలైజ్ చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. రేషన్ కార్డ్సు విషయంలో చాలా స్పష్టంగా చెప్పాము 4,5 సార్లు వెరిఫై చేసి ఎక్కడైనా సమస్యలు వస్తే

తప్పా ఒకవేళ మనుష్యులు లేకపోయి అదర్‌వైజ్ ఇస్తున్నాము. వాటిని కూడా నేను ఆదేశాలు ఇస్తున్నాను. మెటీరియల్ దీంట్లో కూడా పెట్టుకొని క్యాష్ కాంపొనెంటు కావాలంటే ఇక్కడ ఇచ్చే మెటిరీయల్ కాంపొనెంటు మనం రైతులకు ఇవ్వవచ్చు. ఆ విధంగా అన్నీ ప్రాంతాలలో చేసుకోమని ఆదేశాలు ఇస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. స్కాలర్‌షిప్ విషయం చెప్పారు. ఈ సంవత్సరం స్కాలర్ షిప్పు అన్నీ ఇవ్వమని చెప్పాము మళ్లి ఒకసారి నేను రెవ్యూచేస్తాను అని మీకు తెలియచేసుకుంటున్నాను. పవర్, ఆర్‌డబ్లుఎస్, పబ్లిక్ హెల్తు ఇలాంటి వాటిలో తెఫ్టింగ్ ఉన్నపుడు ఏ విధంగా ఇది కంట్రోల్ చేయాలనేది చేయడం కోసం వారు అందరితో కూడా కోఆర్డినేషన్ మీటింగ్ పెట్టి డైరక్షన్ ఇస్తున్నామని మీకు తెలియచేసుకుంటున్నాను. హౌసింగ్‌లో లోన్‌లో కూడా బలవంతపు వసూలు లేకుండా చాలా స్పష్టంగా చెప్పాము. నేను ఆదేశాలు ఇస్తున్నానని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. సుజల ధార విషయం కూడా చెప్పారు. దీంట్లో ఎక్కువ వస్తే బాగుంటుందని చెప్పారు. దగ్గర ఉండే బోర్ అన్నా రిక్విజిషన్ క్రింద తీసుకోమని అన్నారు అవి కూడా తీసుకుంటామని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇప్పటికే 80 కోట్ల రూపాయలు శాంక్షన్ అయినది, మళ్లీ ఫాలోఅప్ చేస్తున్నాము. ఎక్కువ డబ్బులు వస్తే చాలావరకు ఉపయోగపడుతుంది. ఈ కరువులో చాలావరుకు మనకు ఉపయోగపడుతుందని నేను మీకు తెలియచేసుకుంటున్నాను. గడ్డన్న గారిని అప్పుడప్పుడు ప్రక్కనే ఉన్న మహారాష్ట్ర పోయి రమ్మంటాను, అక్కడ ఎంత పవర్ ఇస్తున్నారు? పనులు ఎట్లా జరుగుతున్నాయి? మన రాష్ట్రంలో ఎట్లా జరుగుతున్నాయి వారికి తెలుస్తుంది. దానికి మాత్రం ఒప్పుకోవడం లేదు. నేను ఎప్పుడు పొమ్మనా అక్కడ ఫర్వాలేదు అని చెప్పి నాకు ఎడ్వైజ్ ఇస్తావుంటారు, ఇప్పుడు కూడా వారు చెప్పింది రిలీజ్ ఆఫ్ పండ్సు గురించి చెప్పారు. నేను రిలీజ్ ఆఫ్ ఫండ్సు గురించి రేపే మా వాళ్లకు చె బుతాను, మా మినిష్టర్సు కూడా ఇప్పుడే చెప్పారు, ఎల్లుండి మేము మీటింగ్ పెట్టుకుంటాము స్పష్టమైన ఆదేశాలు ఇస్తాము. వీలైనంతవరకు రేపు సాయంత్రమే జి.ఒ.లు ఇవ్వడానికి నేను ప్రయత్నం చేస్తాను. జి.ఒ.లే కాకుండా డబ్బులు కూడా ఎప్పటికప్పుడు మానటరింగ్ చేస్తాము, మినిష్టర్సు కూడా ఫీడ్ బ్యాక్ ఇస్తారు ఆ విధంగా మానటరింగ్ చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను. చెరువుల గట్లు ఎత్తు పెంచమని చెప్పారు అది కూడా చాలా మంచి సజిషన్, గ్రామస్థులను ముందుకు రమ్మని మనం ఇచ్చే డబ్బులు ఉపయోగించుకొని అవసరమైతే అదనంగా ఇచ్చేదానికి పంచాయితీలు ముందుకు వస్తే ఇంకా చాలా బాగుంటుంది. ఈ చెరువులు అన్నీ పంచాయితీల ఆధీనంలో ఉన్నాయి. మైనర్ ఇరిగేషన్ అయితే మనం చేయవచ్చు, పంచాయితీ చెరువులు, ప్రయివేటు చెరువులు కాని వాళ్ల చేస్తే బాగుంటుంది. పంచాయితీలు జనరేటర్ కొనడానికి అధికారాలు ఇవ్వమన్నారు కొనుక్కోమని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని మీకు తెలియచేసుకుంటున్నాను. అందరు కూడా నీటి కోసం టాప్ ప్రయారిటీ ఇవ్వమన్నారు, ఇవ్వవలసిన అవసరం వున్నది. రాష్ట్ర మొత్తం మీద త్రాగు నీటికి ప్రయారిటీ ఇచ్చి ఎక్కడికక్కడ మానిటర్ చేస్తున్నాము. మళ్లీ నేను అందరికి చెబుతున్నాను ఊర్లో బోరు పడితే బోరు కాని రిపేరు అయితే వెంటనే చేయడం, ప్రక్కనే రిక్విజిషన్ తీసుకోవాలంటే తీసుకొని ట్రాన్సుపోర్టేషన్‌కు ఎంత ఖర్చు అయినా మళ్లీ స్కాండిల్‌గా తయారు కాకుండా కావాలని సొంత మనుష్యులని డబ్బులను దుర్వినియోగం చేయకుండా జన్యుయన్‌గా ఎంత ఇవ్వాలనో అంత ఇచ్చి అవసరమైతే ఇంకా 10, 20, 30 కోట్ల రూపాయలు ఇవ్వడానికి నేను సిద్దంగా ఉన్నాను. ఆ విధంగా మీరందరు చొరవ తీసుకోగల్గితే ప్రజలయొక్క బాధలు తగ్గిస్తామని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. ఒన్ టైమ్ సెటిల్‌మెంటు గురించి చెప్పారు, ఇది నా బార్డు స్కీమ్ మళ్లీ వాళ్లను అప్రోచ్ కావాలి, వాళ్ల ఒప్పుకుంటే మనం ఇవ్వడానికి అవకాశం ఉంటుంది.

(అంతరాయం)

నేను నా బార్డుతో టేకప్ చేస్తానని చెప్పి మీకు తెలియచేసుకుంటున్నాను. బోర్‌వెల్సు అన్నీ మెయిన్‌టైన్‌నెస్ అంత కూడా పంచాయితీలకు ఇచ్చాము వాళ్ల చేయలేరు ప్రభుత్వం చేస్తే బాగుంటుందని సజిషన్ ఇచ్చారు. అది కూడా ఆలోచిస్తే కరువులో ఉన్నాము కాబట్టి పంచాయితీలకు ఇస్తే వాళ్ల మెయిన్‌టైన్ చేయకుండా పోయే పరిస్థితి రాకుండా ప్రస్తుతానికి మనమే మెయిన్‌టైన్ చేసి ఈ కరువు అయిపోయిన తరువాత మళ్లీ వాళ్లకి ట్రాన్సఫర్ చేస్తామని మీకు తెలియచేసుకుంటున్నాను.

కదిరి నియోజకవర్గంలో ఫైర్ యాక్సిడెంట్సు గురించి చెప్పారు అట్లాగే నేను ఆదేశాలు ఇస్తానని మీకు తెలియచేసుకుంటున్నాను. ఇప్పుడు అనేక పనులు చేస్తూ ముందుకు పోతున్నాము, మనం రైతు, రైతుకూలీలను, ప్రజలను ఈ యొక్క కరువు బాధల నుంచి కాపాడాలని అంతవరకు కాపాడడం కోసం అన్నీ విధాల ప్రయత్నం చేస్తామని చెప్పి మీకు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి: అధ్యక్షా,ప్రొటస్టు చేస్తున్నాము, శాసన సభ్యులందరం కూడా కరువు చాలా దారుణంగా వుంది, ఈ సంవత్సరం రుణాలు మాఫీ, కోపరేటివ్ బ్యాంక్ డ్యూస్ కట్టలేని పరిస్థితులలో వాటిని వాయిదా వేయాలని ఈ సభ మొత్తం అడిగిన తరువాత ప్రభుత్వం స్పందించనందుకు, అట్లాగే వేసిన పంటలో 10 పైసలు కూడా వెనక్కురాని పరిస్థితులలో ఒక్క రూపాయి కూడా నేటివరకు పంట నష్టం ఇవ్వనందుకు,ఆకలి చావులు, రైతుల ఆత్మహత్యలు ప్రతి రోజు పేపర్లో వస్తున్నా ఎక్స్‌గ్రేషియా ఇచ్చే దానికి ప్రభుత్వం స్పందించనందుకు, చేనేత కార్మికులకు, హార్టీజాన్సుకు, రజకులకు ఎవ్వరికి కూడా కరువులో ఈ కార్యక్రమం చేపడుతున్నామని స్పెసిఫిక్‌గా చెప్పనందుకు, అగష్టు ఒకటవ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కరువు వుందని స్పష్టంగా చెప్పిన తరువాత కూడా అందరం ప్రజాప్రతినిధులం వారి, వారి, జిల్లా కలెక్టర్ల దగ్గర పశుగ్రాసం విషయం చెప్పిన తరువాత ఈ నాటి వరకు పశుగ్రాసం పశువులకు డిస్ట్రిబ్యూట్ చేయనందుకు, 3 ½ లక్షల పశువులు కళేబరాలకు పోవడానికి దోహదం చేసినందుకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరసిస్తున్నాము.

రా.8.30

అదేవిధంగా రూ.5 లక్షల మెట్రిక్ టన్నుల విలువైన బియ్యం ఉన్నప్పటికీ ఈనాటివరకు కరువు పనులు చేయనందుకు నిరసనగా మేము కాంగ్రెస్‌పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంలో ''షేమ్, షేమ్'' అని నినాదాలు చేసుకుంటూ కాంగ్రెస్‌సభ్యులు సభనుండి వాకౌట్‌చేశారు.)

శ్రీ నోముల నరసింహయ్య: 3 హెచ్.పి.ని 5 హెచ్.పి. అని చెబుతున్నారని ముఖ్యమంత్రిగారికి చెప్పాను. 3 హెచ్.పి.గా ఉన్న వాటిని 5 హెచ్.పి.గా కన్వర్ట్ చేసి లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. పరిశీలించమంటే పరిశీలించటంలేదు. రైతులపై రూ.125 కోట్ల భారంపడుతోంది. ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు మొండి వైఖరిని మాని ఆ భారం తొలగించాలి. కరువు పనులు వెంటనే చేపట్టటానికి ప్రత్యేకమైన చర్యలే మీ లేవు. చేపడుతున్నామని చెబుతున్నప్పటికీ చేపట్టటంలేదు. 10 లక్షలమందికి బియ్యం ఇస్తామని అంటున్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని 40 లక్షలమందికి ఇవ్వాలి. కరువు పనులు కాగితాల మీదే ఉంటున్నాయి, ప్రజలలోకి పోవటంలేదు. కరువు విషయంలో ఊదరగొట్టటం తప్ప గ్రామాలకు చేరలేదు. అధికారులవద్ద అయిదు పైసలు లేదు. మాటలకు, చేతలకు పొంతన లేదు. అందుకని ఈ విషయంలో నిరసనను తెలియచేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(ఈ సందర్భంగా సి.పి.ఐ (ఎమ్) సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ప్రతిపక్షాలు ఎప్పుడూ రాజకీయం చేస్తాయనేదానికి ఇది ఒక చక్కని ఎగ్జాంపుల్. ఈరోజు మీరు చూశారు. ఏ రాష్ట్రంలో కూడా ఇవ్వని విధంగా ఒక ప్యాకేజ్ తీసుకువచ్చాము. త్రాగునీరుగాని, పనులు కల్పించటంగాని, పశువులకు గడ్డి కల్పించటంగాని, 10 లక్షలమంది పేదవారికి 10 కిలోల బియ్యం ఉచితంగా ఇస్తామనటంగాని, ఉన్న డబ్బు రిలీజ్ చేస్తామని చెప్పటంగాని చేశాము. వారిచ్చిన సజెషన్స్ అన్నీ ఎగ్జామిన్ చేసి అన్నీ పరిష్కారం చేస్తానని చెప్పాను. కాంగ్రెస్‌పార్టీ అనంతపురం విషయం చెబితే దానిని కూడా ఒప్పుకుని నేను అన్నీ మాట్లాడితే వారు ఏ పాయింట్ మీద వాకౌట్

చేశారో అర్థంకావటంలేదు. రాజకీయ దురుద్దేశ్యం తప్ప మరొకటి లేదు. నేను ఈ రాష్ట్ర ప్రజలకు ఒకటే మనవిచేయదలచుకున్నాను. నేను, ఈ ప్రభుత్వం కమిట్మెంట్‌తో రాష్ట్ర ప్రజలకోసం, రైతుల కోసం, రైతు కూలీల కోసం, పేదవారికోసం పనిచేస్తున్నాము. ఎలాంటి ఒత్తిడులు వచ్చినా, ఎంత రాజకీయం చేసినా తలవొగ్గే ప్రసక్తేలేదు. రాష్ట్ర ప్రజలకు ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. రాజకీయాలకు అతీతంగా ముందుకురండి. ఈ నాలుగు నెలలు పేదవారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. రాజకీయాలు చేసేవారినిగురించి మీరు ఆలోచించుకుని ఈ కష్టాలనుండి బయటపడటానికి రాజకీయాలకు అతీతంగా ముందుకురావాలని కోరుతున్నాను. మేమందరం సమిష్టిగా కృషిచేసి ఈ ఇక్కట్లనుండి రాష్ట్ర ప్రజానీకాన్ని ఆదుకుంటామని ఈ సభద్వారా రాష్ట్ర ప్రజానీకానికి విజ్ఞప్తిచేస్తున్నాను.

MADAM SPEAKER: The House is adjourned to meet again at 8.30 a.m. tomorrow i.e., 7-3-03.

(Then the House adjourned at 8.34 p.m. to meet again at 8.30 a.m. on 7-3-03)

-------★-------